సాహితీ వాహిని
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD,RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
28-11-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 298, పేజీలు : 16 వెల : 6.50

ఉత్తరకాశీ టన్నెల్ వద్ద వర్టికల్ డ్రిల్లింగ్

ఇజ్రాయెల్, హమాస్ మధ్య కాల్పుల విరమణ పొడిగింపు

5లో



సోమవారం తిరుమల ఆలయంలో ధ్వజస్తంభానికి మొక్కుతున్న ప్రధాని మోడీ

# తిరులేశుని దర్శించిన ప్రధాని మోడీ

## నుదుటిన తిరునామం,సంప్రదాయ దుస్తుల్లో ప్రధాని

## వెంకన్న దర్శనంతో దివ్యానుభూతి

**తిరుమల,నవంబరు 27ప్రభాతవార్తప్రతినిధి:** 140కోట్లమంది భారతీయులకు మంచి ఆరోగ్యం, శ్రేయస్సు అభివృద్ధి కలగాలని తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు భారత ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. దైవభక్తి కలిగిన మోదీ తిరుమలలో నుదుటిన తిరునామం,తెల్లటిపంచ సంప్రదాయదుస్తులు ధరించి సోమవారం ఉదయం రచన అతిధిగృహం నుండి శ్రీనివాసుడి ఆలయం వద్దకు చేరుకున్నారు. క్షేత్రసంప్రదాయం పాటిస్తూ తొలుత వరాహస్వామిని దర్శించుకుని వెంకన్న ఆలయం వద్దకు రాగానే మహాద్వారం వద్ద టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోపలకు చేరుకున్న ప్రధాని తోలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం ఆనందనిలయంలోని వేంకటేశ్వరస్వామి మూలవిరాట్టును దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి శ్రీవారి తీర్థప్రసాదాలు, 2024నూతన సంవత్సరం క్యాలండర్,డైరీ,పంచగవ్యాలను, స్వామివారి చిత్రపటం అందజేశారు. శేషవస్త్రంతో ప్రధానిని ఆలయ అర్చకులు సత్కరించారు. ప్రధాన మంత్రి హోదాలో మోడీ నాల్గవసారి తిరుమలకు వచ్చారు. 2015,2017,2019లో ఏడుకొండల వేంకన్నను దర్శించుకున్నారు. నిర్ణీతసమయం కంటే అరగంటముందుగానే స్వామివారిని దర్శించుకుని అతిధిగృహంకు చేరుకున్నారు. ప్రధాని తిరుమల పర్యటన పూర్తిగా పోలీసు,భద్రతా బలగాల పహారాలో సాగింది. తిరుమల ఆలయంలో ఉద్యోగులను డ్యూటీపాస్ ఉన్నవారినే అనుమతించారు. ఎన్ఎస్‌జి ఐజిసురేష్, రాష్ట్రఅదనపు డిజి శరత్‌బాబ్జి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, అనంతపురంరేంజి డిఐజి ఆర్‌ఎన్ అమ్మిరెడ్డి, తిరుపతి జిల్లా ఎస్పి పి.పరమేశ్వరరెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, టిటిడి సివిఎస్ఒ నరసింహాకిశోర్, టిటిడి విజిలెన్స్ బలగాలు పూర్తిగా భద్రతలో నిమగ్నమయ్యాయి.

# రిపబ్లిక్‌డే నాటికి అంబేద్కర్ స్మృతివనం

## విజయవాడలో 125 అడుగుల విగ్రహం ఏర్పాటు

## సామాజిక న్యాయ ప్రతిమగా నిర్మాణం

## కన్వెన్షన్ సెంటర్ కూడా నిర్మిస్తున్నాం: సిఎం జగన్

**విజయవాడ,నవంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక న్యాయప్రతిమగా విజయవాడలో అంబేద్కర్ భారీ విగ్రహ నిర్మాణం జరుగు తుందని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఉద్ఘాటించారు.జనవరి 15 నాటికి నిర్మాణం పనులను పూర్తి చేసి.జనవరి24న ప్రారంభోత ్సవానికి అంబేద్కర్ విగ్రహం, స్మృతివనం సిద్ధమవుతాయన్నారు.అంబేద్కర్ విగ్రహం పీఠం ఎత్తు 81అడుగులు, విగ్రహం ఎత్తు 125 అడుగులని వివరించారు.మొత్తం విశ్వం దృష్టిని ఆకర్షించే దిశలో స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ అంబేద్కర్ విగ్రహంను తీర్చిదిద్దుతున్నామన్నారు. మంగళవారం సీఎం జగన్ తన మజిలీ కార్యా లయంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు పనుల పురోగతిపై సమీక్షను నిర్వహించారు.ఈ సం దర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ స్మృతివనం నిర్మాణం చారిత్రాత్మకమైందన్నారు.ఇది అత్యం తప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు అన్నారు.సామాజిక న్యాయస్ఫూర్తిగా మనం ఈ విగ్రహాన్ని నిలుపు తున్నామన్నారు.ఈ విగ్రహం స్మృతివనం గమ నించినప్పుడు రాజ్యాంగం మనకు కల్పిన హక్కు లు, ప్రపంచానికి తలమానికమైన ప్రజావ్యవస్థ స్ఫూరణకు రావాలన్నారు.రాజ్యాంగ ఔన్నత్యం, ప్రజాస్వామ్య విలువలకు ప్రేరణగా నిలిచే గొప్ప కట్టడం ఇదన్నారు.ప్రజల మధ్య ఐక్యత, సుహృద్భావ వాతావరణాన్ని, సామరస్యాన్ని పెంపొందించడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుందన్నారు.నిర్దేశించుకున్న గడువు లోగా అంబేద్కర్ విగ్రహం,స్మృతివనం పనులను పూర్తి చేయాలన్నారు. వచ్చే రిపబ్లిక్‌డే నాటికి పూర్వయ్యే విధంగా పనులు చురుగ్గా జరగాలన్నారు. కన్వెన్షన్ సెంటర్ పనులు కూడా పూర్తి కావాలన్నారు. స్మృతివనం ప్రాంగణమంతా పచ్చదనం ఉట్టిపడేలా మంచి ఉద్యా నవనాన్ని తీర్చిదిద్దాలన్నారు.నడకదారిపొడువునా గ్రీనరీ (పచ్చదనం) ఉండేలా చూడాలని ఆదేశాలు ≫2





సోమవారం విజయవాడలో అంబేద్కర్ స్మృతివనంలో పరిశీలిస్తున్న మంత్రుల బృందం

# యువ క్రీడాకారుల కోసం 'ఆడుదాం..ఆంధ్ర'

## గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్రీడా పోటీలు

## డిసెంబరు15నుంచి ఫిబ్రవరి 3దాకా అతిపెద్ద టోర్నమెంట్: సిఎం జగన్

**విజయవాడ,నవంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** క్షేత్రస్థాయి నుంచి యువతలో నిభిడీకృతమైన క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాన్ని ఏర్పాటు చేసామని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు.మన రాష్ట్రంలోనే అతిపెద్ద రాష్ట్ర వ్యాప్త క్రీడా టోర్నమెంట్‌గా ఇది నిలుస్తోందన్నారు.మన యువతకు అత్యుత్తమ అవకాశంగా ఈ కార్యక్రమం ఉంటుంది.రాష్ట్రంలోని ప్రతి సచివాలయం పరిధిలో ఆటలు నిర్వహించబడుతున్నా యన్నారు. మన యువత జాతీయ,అంతర్జాతీయ రంగాల్లో అత్యుత్తమ క్రీడాకారులుగా మారాలన్నారు.మన దేశపు తదుపరి క్రీడా చాంఫియన్లుగా మన యువత మారాలన్నారు. ఇందుకు ఆడుదాం,ఆంధ్రా కార్యక్రమాన్ని వేదికగా చేసుకోవాలన్నారు.ఇప్పుడే ఆడుదాం ఆంధ్రా వెబ్‌లో పేరు నమోదు చేసుకోవాలన్నారు. 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో రాష్ట్ర ప్రభుత్వం క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ,ఖో-ఖో అనే అయిదు క్రీడాంశాలకు ప్రాధాన్యతను ఇస్తూ పోటీలు నిర్వహిస్తుంది.గ్రామ,మండల,నియోజకవర్గం.జిల్లా,రాష్ట్రస్థాయిల్లో ఇవి ఉంటాయి,యోగా, టెన్నికాయిట్,మారథాన్ వంటి వాటిని కూడా స్ఫూర్తిదా యకంగా నిర్వహిస్తుంది.డిసెంబర్ 15 నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు మొత్తం 51రోజులపాటు 15,004 గ్రామ సచివాలయాల్లో 1,5లక్షల మ్యాచ్‌లు,680 మండలాల్లో 1,42 లక్షల మ్యాచ్‌లు,175నియోజకవర్గాల్లో 5,250, జిల్లా స్థాయిలో 26 చోట్ల 312, చివరిగా రాష్ట్రస్థాయిలో 250,మొత్తంగా అన్ని స్థా ≫2





అధికారులతో సమీక్ష జరుపుతున్న మంత్రి సురేష్

# డిసెంబర్‌కు మరో 68 వేల టిడ్కో ఇళ్లు

## మంత్రి ఆదిమూలపు సురేష్

**ఒంగోలు, నవంబర్27, ప్రభాతవార్త ప్రతినిధి:** నిర్ధేశించిన లక్ష్యం మేరకు టిడ్కో ఇళ్లను త్వరగా పూర్తిచేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అధికారులను ఆదేశించారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన ఆధికారులతో సమీక్ష జరిపారు. ఇప్పటికే 54 ప్రాంతాల్లో 81,474 ఇళ్లను ప్రారంభించి, లబ్దిదారులకు అందజేయటం జరిగిందన్నారు. డిసెంబర్‌నాటికి లక్ష 50 వేల ఇళ్లు ≫2



# లోకేష్ 'యువగళం' మళ్లీ ప్రారంభం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , నవంబర్ 27, ప్రభాతవార్త:** సంక్షోభాలు, పోరాటాలు టిడిపికి కొత్త కాదని ఎన్టీఆర్ దగ్గర నుండి చంద్రబాబు వరకూ అనేక సంక్షోభాలు చూసామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర సోమవారం పునం ప్రారంభం చేశారు. పొదలాడ నుంచి 10.19 నిమిషాలకి ముహుర్త ంగా ప్రారంభించారు. అక్కడ నుంచి తాటిపాక సెంటర్ చేరుకుని బహిరంగ సభలో ఆయన మాటా్లడుతూ ముందుగా పాదయాత్రకు 79 రోజులు బ్రేక్ ఇచ్చినందుకు మీరు నన్ను క్షమించాలని ప్రజలను కోరారు. ఒక పక్క యువగళం, మరోపక్క చంద్రబాబు భవిష్య త్తుకి గ్యారంటీ, మరో పక్క పవన్‌కళ్యాణ్ వారాహి యాత్ర జరుగుతుండగా ఈ కార్యక్రమాలు ఆపాలనే అక్రమ కేసులు బనాయించారని వైఎస్సా ర్‌సిపి అధినేత జగన్‌పై ధ్వజమెత్తారు. చంద్రబాబు అరెస్టుపై గ్రామస్థాయి నుండి మొదలు పెట్టి ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాల్లో కూడా చంద్రబాబుకి మద్దతుగా ఉద్యమాలు జరిగాయన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్, దేశంలో ఉన్న అనేకమంది నేతలు చంద్రబాబుకి మద్దతు ఇచ్చారని భయం మన బయోడేటాలో లేదని ప్రకటించారు. ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో జనవరి 27న నేను యువగళం పాదయాత్ర ప్రారంభించానని 400 రోజులు 4000వేల కిలోమీటర్లు పాద ≫2

## బిసి, ఎస్సీ, ఎస్టీలకు

# 50% రాజ్యాంగ పదవులు



సోమవారం తాడిపత్రిలో జరిగిన సాధికార బస్సు యాత్రలో పాల్గొన్న నాయకులు

## సామాజిక సాధికారత వైఎస్ జగన్ వల్లే జరిగింది

## రాయలసీమలో 8 ఎంపి స్థానాలు ఉంటే 5 ఎస్సీ, బిసిలకే ఇచ్చారు

## తాడిపత్రి బస్సు యాత్రలో మంత్రి ఆలమూరు నాగేశ్వరరావు వెల్లడి

**అనంతపురం, నవంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏలూరులో జరిగిన బిసి డిక్లరేషన్‌లో 50 శాతం రాజ్యాంగ పదవులు బిసిలకే ఇస్తానన్న జగనన్న హామీ మేరకు పదవులు ఇచ్చారని మంత్రులు ఆలూరు నాగేశ్వరరావు, ఉషాశ్రీ చరణ్‌లు పేర్కొన్నారు. వెస్ఆర్‌సిపి సాధికార సామాజిక బస్సు యాత్రలో భాగంగా తాడిపత్రిలో బస్సు యాత్రను చేపట్టారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్రకు మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆలమూరు నాగేశ్వరరావు, ఉషాశ్రీ చరణ్ అనంతపురం, హిందూపురం, బాపట్ల ఎంపిలు తాలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, నందిగామ సురేష్, అనంతపురం, రాయదుర్గం, పెనుకొండ ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, శంకర్‌నారాయణ,వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, రాష్ట్ర పాఠశాల విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, రాష్ట్ర మైనార్టీ కారో ్పరేషన్ అధ్యక్షులు నదీమ్, రజక అభివృద్ధి సంస్థ చైర్మన్ చాకలి రంగన్న, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత, యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్‌యాదవ్, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కూరగాయల మార్కెట్ సీమపంలోని ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ≫2



# 4 నుంచి పార్లమెంటు

## 2న అఖిలపక్ష భేటీ

**న్యూఢిల్లీ, నవంబర్ 27:** పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారైన విషయం తెలిసిందే. డిసెంబర్ 4వ తేదీన సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో డిసెంబర్ 2వ తేదీన అఃలపక్ష సమావేశానికి కేంద్రం పిలు పునిచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం తరఫున పార్లమెంటరీ వ్యవహా ≫2



## చంద్రబాబు బెయిలు రద్దుపై

# నేడు 'సుప్రీం'లో విచారణ

**విజయవాడ,నవంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఏపీ హైకోర్టు ఈ నెల 20వ తేదిన ఇచ్చిన సాధారణ బెయిల్‌ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భారత అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది.ఈ పిటిషన్‌పై ఈ నెల 28వ తేది మరగళవారం సుప్రీం కోర్టు విచారణ నిర్వహించే అవకాశాలున్నాయి. జస్టిస్ బేలా ఎం,త్రివేది, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ నేతృత్వంలో 16వ కోర్టులో ఐటం నెంబరు 64కింద ఈ కేసు లిస్టు అయింది. స్కిల్ కేసులో చంద్రబాబు అవినీతికి పాల్పడి,ఆ నిధులను తెలుగుదేశం పార్టీ ఖాతాలకు మళ్లించారనేందుకు సీఐడీ ఎలాంటి ఆధారాలు సమర్పించలేదంటూ చంద్రబాబు తరపు న్యాయవాదులు ఏపీ హైకోర్టు ్టలో వాదించారు.సీఐడి న్యాయ వాదులు తమ వాదనను విన్పించారు. అయితే ఆరోగ్యకారణాలు,చంద్రబాబు తరపు న్యాయవాదుల వాదనలను పరిగణనలోకి తీసుకుని ఏపీ హైకోర్టు చంద్రబాబుకు సాధారణ బెయిల్ ఇచ్చింది.అయితే సందర్భంలో హైకోర్టు న్యాయమూర్తి మిని ట్రయలహా నిర్వహించడంతో పాటు,వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవడంలో పొరబడిందని,అందువలన చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని కోరుతూ ఏపీ సీఐడీ సుప్రీం కోర్టును ఈ నెల 21 ఆశ్రయంచింది,మెరిట్స్‌పై అభిప్రాయం వ్యక్తం చేయడం ద్వారా హైకోర్టు తన పరిధిని ఉల్లంఘించిందని, చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని సీఐడీ భారత అత్యున్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించింది.ఇదే క్రమంలో చంద్రబాబుకేసుల్లో సుప్రీంకోర్టు ధర్మాసనం క్వాష్ పిటిషన్ అంశంలో తీర్పును ఇప్పటికే రిజర్వు చేసింది.ఈ తీర్పు ఈ నెలాఖరుకు వెలువడే అవకాశం ఉంది.ఎందుకంటే చంద్రబాబు పైబర్‌నెట్ కేసులో ముందస్తు బెయిల్‌పై పిటిషన్‌పై విచారణను ఈ నెల 30కి వాయిదా వేసింది.ఈ లోపుగా క్వాష్ పిటిషన్‌పై తీర్పును వెలువరిస్తామని స్పష్టం చేసింది.

**చంద్రబాబు,కొల్లు రవీంద్రల ముందస్తు బెయిల్‌పై తీర్పు రిజర్వు చేసిన ఏపీ హైకోర్టు**

మద్యం కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు,మాజీ మంత్రి కొల్లు రవీంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై హైకోర్టులో వాదనలు ముగిసాయి.తీర్పును ఉన్నత న్యాయస్థానం రిజర్వు చేసింది.ఈ కేసులో తుది తీర్పు వచ్చే వరకు తొందరపాటు చర్యలొద్దని ఏపీ సీఐడీని హైకోర్టు ఆదేశించింది.ఈ నెల 23న జరిగిన విచారణలో చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాదులు నాగముత్తు, దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు.మద్యం దుకాణాల లైసెన్స్ దారులకు 2015-17సంవత్సరాల్లో ≫2



సోమవారం తిరుమలలోని రంగనాయకుల మండపం వద్ద ప్రధాని మోడీకి వేదాశీర్వచనం చేస్తున్న వేదపండితులు

# నేడు 'సుప్రీం'లో విచారణ

≫ప్రివిలేజ్ ఫీజు విధింపు నిబంధన తొలిగింపునకు ప్రతిపాదించిన ఫైలు అప్పటి సీఎం చంద్రబాబు వద్ద వెళ్ళలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్ళారు. అప్పటి ఎక్సైజ్ శాఖ మంత్రి, కమిషనర్ స్ధాయిలో నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. ఫైలును ఆర్ధికశాఖకు పంపక పోవడాన్ని సీఐడీ ఆక్షేపించడం సరికాదని, ఈ విషయంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నిర్ణయం తీసుకోవాలన తెలిపారు. అందుకు అప్పటి సీఎం, మంత్రిని బాధ్యులను చేమడం సరికాదన్నారు. పిటిషనర్‌పై దురుద్దేశపూర్వకంగా కేసునమోదు చేసారని, ముందస్తు బెయిల్‌మంజూరు చేయాలని కోరారు. ఈ కేసులో హైకోర్టు నేడు తీర్పును రిజర్వు చేస్తూ తొందరపాటు చర్యలు వద్దని సీఐడీని హైకోర్టు ఆదేశించింది. గత ప్రభుత్వ హయంలో మద్యం కంపెనీలకు అనుచిత లబ్ది చేకూరేలా నిర్ణయాలు తీసుకున్నారన్న ఆరోపణల తో బేవరేజేస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి ఫిర్యాదు ఆధారంగా చంద్రబాబు, కొల్లు రవీంద్ర, ఎక్సైజ్ శాఖ కమిషనర్‌పై సీఐడీ కేసు నమోదు చేసింది.

# యువ క్రీడాకారుల కోసం 'ఆడుదాం..ఆంధ్ర'

≫ యిల్లో 2.99లక్షల మ్యాచ్‌లు నిర్వహించనుంది. ఈ రోజు సోమవారం నుంచి ఆటలకు రిజిస్ట్రేషన్లు ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఈ పోటీల ముగింపు విశాఖ పట్టణంలో జరుగుతుంది. 15ఏళ్ళకుపైబడిన వారు సచివాలయాలతో పాటు, నిర్దేశిత వెబ్ 1902 నంబరు ద్వారా పేరు నమోదు చేసుకోవచ్చు. ఆడుదాం ఆ ంధ్రా రిజిస్ట్రేషనరులు సందర్భంగానే సీఎం జగన్ వై(ట్విటరు)వేదికగా రాష్ట్ర యువతకు తన సందేశాన్ని ఇచ్చారు. క్రీడలు మనిషికి మధ్య మానవీయ సంబంధాలను వృద్ధి చేయడంతో పాటు, మనం రాష్ట్రానికి చేయాల్సిన బాధ్యతను గుర్తు చేస్తాయన్నారు. మన క్రీడాకారులు బాడ్మింటిన్, హాకీ, అర్చరీ, క్రికెట్, కబడ్డీ, చెస్‌లతో సహా అనేక క్రీడాంశాల్లో జాతీయ, అంత అంతర్జాతీయ స్ధాయిలో గుర్తింపును పొందారన్నారు. వాళ్ళు ఆయా దేశాల్లో పోటీల్లో పాల్గొని పథకాలు సాధిస్తుంటే ఎంతో సంతోషంగా ఉంటుందన్నారు. రాష్ట్రం నుంచి మరింత మంది క్రీడాకారులు తయారు కావాలని, దేశంలోనే మన రాష్ట్రానికి మంచి గుర్తింపు రావాలన్నది తన తలంపు అన్నారు. ఈ క్రీడలకు సంబంధించి స్ఫూర్తిదాయకమైన మస్కట్‌ను మన శాప్ రూపొందించిందనా ్నరు. ఎంపిక చేసిన క్రీడలే కాకుండా ఇతర ఆటల్లో ప్రతిభావంతులను ప్రోత్స హిస్తామన్నారు. ఆడుదాం, ఆంధ్రాలో క్రీడాకారులు తమ పేర్లు ్ల విధిగా నమోదు చేసుకోవాలన్నారు. మనం పూర్వ ప్రాథమిక విద్యాస్ధాయి నుంచి పాఠశాలల్లో క్రీడా స్ఫూర్తిని కలిగించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆడుదాం. ఆంధ్రాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# అంబేద్కర్ స్మృతివనం

≫జారీ చేసారు. పనులు నిర్దేశించుకున్న గడువులోగా కచ్చితంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చరిత్రలో విజయవాడకు ఒక ప్రాధాన్యత ఉంది, అది మరింతగా పెరగాలన్నారు. ఇదే సందర్భంలో కృష్ణలంక ప్రాంతంలో నిర్మించిన రక్షణగోడ పొడువునా 1.2 కిలో మీటర్లు సుందరీకరణ పనులపై పలు ప్రతిపాదనలను సీఎం జగన్ అధికారుల ద్వారా తెలుసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి కోట్టు సత్యనారాయణ, పురపాలక, పట్టణాభివృద్ది శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, సాంఘిక సంక్షేమశాఖా మంత్రి మెరుగు నాగార్జున, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై. శ్రీలక్ష్మి, ఏపీఐఐసీ ఎండీ ప్రవీణ్‌కుమార్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు, విజయవాడ మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఇతర ఉన్నతాధికారులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

**అంబేద్కర్ స్మృతివనం పనులను పరిశీలించిన మంత్రుల బృందం:** విజయవాడలో ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం, స్మృతివనం పనులను రాష్ట్రమంత్రులు, అధికారుల బృందం పరిశీలించింది. అత్యంత భారీ ఎత్తున నిర్మిస్తున్న ఈ స్మృతివనం పనులు దాదాపు పూర్తయ్యాయి. నిజానికి నవంబరు26న ఈ విగ్రహావిష్కరణ జరగాల్సి వుంది. అయితే స్మృతివనంలో సమావేశ ప్రాంగణం, గ్రంథాలయం. చారిత్రక ఘట్టాల చిహ్నాలు పూర్తి స్ధాయిలో ఏర్పాటయిన తరువాతనే స్మృతివనాన్ని అందుబాటులోకి తీసుకుని రావాలని ఆదేశించడంతో ఆ దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. స ్మృతివనం నిర్మాణం పనులను పరిశీలించిన తరువాత ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, సాంఘిక సంక్షేమశాఖా మంత్రి మెరుగు నాగార్జున మీడియాతో మాట్లాడుతూ విజయవాడలో అంబేద్కర్ స్మృతివనం ప్రపంచ పర్యాటక ప్రదేశంగా మారుతుందన్నారు.

జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ బీవీ విజయశాంతి, ఎస్‌సీ కమీషన్ సభ్యులు కాశే పులా ్లరావు, దళిత ఛాంబర్ ఆఫ్ కామర్స్ స్టేట్ కోఆర్డ ినేటర్ కేవీ రమణరావు, మేదర సురేష్, కేసీపి ప్రాజెక్టు సీఎండీ కె, అనిల్‌కుమార్, డైరెక్టర్ వాసుదేవరావు, సీఇ నరసింహారావు, ప్రాజెక్టు మేనేజర్లు కె. కృష్ణమోహన్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ 'యువగళం' మళ్లీ ప్రారంభం

≫యాత్ర చెయ్యాలని నిర్ణయించుకుని కుప్పం నుండి పాదయాత్ర ప్రారంభించానన్నారు. అనేక రంగాల వారితో ముఖాముఖీ సమావేశాలు జరిపి టిడిపి, జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే వారి కష్టాలు తీరుస్తానని భరోసా ఇచ్చానన్నారు. ప్రతీ వంద కిలోమీటర్ల పాదయాత్రకు గుర్తుగా ప్రత్యేక హామీలు ఇవ్వడం జరిగిందని పాదయాత్ర అడ్డుకుంటే దండయాత్రేనని వైసిపికి హెచ్చరించారు. వాలంటీర్లు, నాయకులు, నామీద కేసులు పెట్టారని అయినా యువగళం, ఆగలేదని, స్కిల్ కేసులో ముందు 3వేల కోట్ల్లు అవినీతి అన్నారని ఆ తర్వాత 370 కోట్లే అన్నారని ఇప్పుడు 27 కోట్లు అంటున్నారన్నారు. అవి కూడా పార్టీ అకౌంట్‌లోకి వచ్చాయి అంటున్నారని అవి మా కార్యకర్తలు సభ్యత్వం కోసం చెల్లించిన రుసుమని లోకేష్ పేర్కొన్నారు. 53 రోజులు చంద్రబాబుని జైల్లో బంధించారని న్యాయానికి సంకెళ్ళ్లు వేశారని ఒక్క ఆధారం అయినా చూపించారా అవినీతి జరిగినట్లు రుజువు చెయ్యగలిగారా అని జగన్‌పై దుమ్మెత్తి పోశారు. నాపై కూడా అనేక కేసులు పెట్టారని సిఐడి విచారణకు పిలిచారని ధైర్యంగా వెళా ్లనని, ఏం పికు్కంటారో పికో్కమని చెప్పానన్నారు. తాను తప్పు చేస్తే చంద్రబాబు నన్ను వదిలిపెట్టరని ఆఖరికి మా అమ్మ భువనమ్మ, నాభార్య బ్రాహ్మణిపై కూడా కేసులని భయపె ట్టారన్నారు. ఆ మంత్రులకు భయం పరిచయం చేసే బాధ్యత నాదని అయినా మన పోరాటం ఆగలేదన్నారు. ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎన్ని ఇబ్బందులు పడినా ఓర్చుకున్నామని జైలర్ ఎవరో తెలుసా చంద్ర బాబు మీ తాట తీస్తారు ఇది ఖాయం రాసిపెట్టుకోండంటూ సవాల్ విసిరారు. పేదలకు కట్టిన ఇళ్ళ్లు ఎన్నో తెలుసా పూర్తి అవ్వనవి కూడా లెక్కేస్తే 450 కూడా ఉండవు. పేదలకు కట్టే ఇళ్లు చిన్న పిల్లాడు చిటికిన వేలితో తోస్తే పడి పోతాయని ఉద్యోగస్తులను వేధిస్తున్నారని వారంలో సీపీఎస్ రద్దుచేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదని ఆరోపించారు. ఇప్పుడు జిపిఎస్ అంటూ కొత్త డ్రామా అని పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఎ, డీఏలు పెండింగ్ పెట్టా ్టడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లు ్లలు కూడా ఇవ్వడం లేదన్నారు. జీఓ 79 రద్దు చేస్తాం. అలవెన్స్ యదాతథంగా ఇస్తామన్నారు. బీసీలు పడుతున్న కష్టాలు నేను చూశాను. 26వేల బీసీలపై అక్రమ కేసులు, నిధులు, కుర్చీలు లేని కార్పొరేషన్లని ఎద్దేవా చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపకులాల వారీగా నిధులు, బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్ట ం తీసుకొస్తామన్నారు. 27 దళిత సంక్షేమ కార్యక్రమాలు రద్దుని ఇదేనా దళితులకు ఇచ్చే గౌరవమని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులను వేధించిన వారిని కఠినంగా శిక్షిస్తామని రద్దు చేసిన 27 దళిత సంక్షేమ కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తామని లోకేష్ ప్రకటించారు. జిలా ్ల ప్రజలు చూపించే మమకారం, వెటకారం రెండూ సూపర్ అన్నారు. ఎన్నికల ముందు రాజోలు నియోజకవర్గానికి అనేక హామీలు ఇచ్చిన జగన్మోహనరెడ్డి పట్టి ్ంచుకోలేదన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి 5గురు మంత్రులు అయ్యారని కానీ జిల్లాకి చేసింది సున్నా అని ఒక మంత్రి పేషీలో జీతాలు ఇవ్వలేదని పేషీకి తాళం వేశారని ఇంకో మంత్రి ఖజానాకు కన్నం వేస్తే ఉద్యోగం పోయిందని మిగిలిన వాళ్లకు అసలు వారి శాఖ ఏంటో కూడా తెలియదని విమర్శించారు.



తాడిపత్రి బస్సుయాత్రకు హాజరైన జనసందోహం

# 50% రాజ్యాంగ పదవులు

≫మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రారంభించారు. అనంతరం శ్రీ ఉగ్రామలింగేశ్వర స్వామి ఆలయంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైఎస ఆర్‌సిపి కార్యాలయం వద్ద నుంచి సామాజిక బస్సు యాత్ర ప్రారంభమైంది. ఎమ్మెల్యే పెద్దారెడ్డి కుమారులు హర్షవర్ధన్‌రెడ్డి నుంచి సాయిప్రతాప్‌రెడ్డిలో పాదయాత్రతో సుమారు 2వేల మంది కార్యకర్తలు కలిసి వైఎస్‌ఆర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసి బస్సు యాత్ర సభ ప్రాంగణానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డి ముఖ్య అతిథులందరూ బస్సు యాత్రలో బయల్దేరి సిద్ది భాష దర్గా వద్దకు వచ్చిన వెంటనే ఎమ్మెల్యే పెద్దారెడ్డి కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ దర్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అక్కడ గజమాలవేసి ముఖ్య అతిథులను సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి కారుమూరి నాగేశ్వ రరావు మాట్లాడుతూ ఏలూరు బిసి డిక్లరేషన్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పూర్తి స్థాయిలో అమలు చేశారన్నారు. యాదవ కులానికి గుర్తింపు ఇచ్చిన లుగురు ఎమ్మెల్యేలు నలుగురు ఎమ్మెల్సీలు ఇచ్చిన ఘనత జగన్ మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. చంద్రబాబు నాయుడు బిసిలను రాజ్య సభకు పంపలేదన్నారు. చంద్రబాబు సిద్ధాంతం దాచుకో..దోచుకో అన్నారు. నాలుగున్నర సంవత్సరాలలో సామాజిక సాధికారత అంటే ఏంటో జగన్‌మోహన్‌రెడ్డి చేసి చూపించా రన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఇంగ్లీష్‌లో మాట్లాడుతుంటే ప్రపంచమంతా ఏపి వైపు చూస్తోందని వారిని చూసి చంద్రబాబు సిగ్గుపడాలన్నారు. మంత్రి ఉషాశ్రీ చరణ్ మాట్లాడుతూ. ఎస్సీ, ఎస్టీ, బిసిలు ఎలాంటి రాజకీయ కుటుంబం నుంచి రాక పోయినప్పటికీ తమ పార్టీలో సీట్లు ఇచ్చి గెలిపించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలందరి వద్దకు నేరుగా వెళ్తున్నాయన్నారు. తాడిపత్రిలో జెసి సోదరులు బిసి, ఎస్సీ, ఎస్టీలు అంటే తక్కువ చూపు చూసేవారని కురవ కులంలో పుట్టిన తనకు రాజకీయ అనుభవం లేకపోయినా ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిపించి మంత్రి పదవి కట్టబెట్టారన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి వైఎస్‌ఆర్‌సిపి పార్టీకి ఓట్లు వేసి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసి పెద్దారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. వైఎస్‌ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, యాదవ కార్పోరేషన్ చైర్మన్ హరీష్ యాదవ్, ఎంపి తలారి రంగయ్యలు మాట్లాడుతూ రావాలి జగన్ కావాలి జగన్ అనే నినాదంతో ప్రజల్లో ఉత్సాహాన్ని నింపారన్నారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల సమయంలో చైర్మన్ స్థానాన్ని సంవత్సరానికి ఒకరికి కేటాయిస్తానని జెసి ప్రభాకర్‌రెడ్డి ప్రకటించి హామీని తుంగలో తొక్కారన్నారు. ఎన్నికల సమయంలో యాక్టింగ్ చేసుకుంటూ సేవ్ తాడిపత్రి అని కన్నీరు కారుస్తూ ప్రజల వద్దకు వెళ్లి వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన టిడిపి నాయకులందరిని తీసుకొని ఒక చోట సమావేశపరిచి తాము పార్టీ మారమని ముస్లింలచే ఖురాన్, క్రైస్తవులచే బైబిల్, హిందువులచే భగవద్గీతపై ప్రమాణం చేయించి మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారన్నారు. మీరు ఎవరైనా చైర్మన్ అయితే ఎమ్మెల్యే భయపెట్టి పదవి నుంచి దించేస్తారని కౌన్సిలర్లకు చెప్పి తానే మున్సిపల్ చైర్మన్‌గా కొనసాగుతున్నారన్నారు.

# మరో 68 వేల టిడ్కో ఇళ్లు

≫అందించటం లక్ష్యం అని తెలిపారు. అందులో భాగంగా మరో 68,526 ఇళ్లు పూర్తిచేసి లబ్దిదారులకు అందించటం జరుగుతుందన్నారు.. ఈమేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.. ప్రస్తుతం 24వేల ఇళ్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించటంతో వెంటనే ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు.. లబ్దిదారులకు ఇళ్లు అప్పగించే చోట్ల రోడ్లు, డ్రైనేజీ, నీటి సరఫరా, విద్యుత్ వంటి ఇతర అన్ని మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని అధికారులను ఆదేశించారు.. సమావేశంలో టిడ్కో ఎండి సిహెచ్. శ్రీధర్, సిఇ మరియన్న ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి చెల్లుబోయిన వేణుకు అస్వస్థత

**విజయవాడ, నవంబరు27, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ సమాచార శాఖ మంత్రి చెల్లు ్లబోయిన వేణుగోపాల కృష్ణ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆయన నేడు రామచంద్రాపురం నుంచి తిరుపతి వెళ్తున్నారు. మంగళగిరి సమీపంలో ఉన్నట్లుండి ఛాతీ భాగంలో నొప్పి అన్పించడంతో వెంటనే ఆయనను విజయవాడ జీజీహెచ్‌కు తీసుకుని వెళ్ళారు. అక్కడ ఆయన వైద్యుల చికిత్స అందించడంతో తెరుకున్నారు. ఆయన హృద్రోగ సమస్యతో ఇబ్బందిపడలేదని, జీర్ణసంబంధ సమస్య కారణంగా ఇబ్బంది పడ్డారని జీజీహెచ్ వర్గాలు తెలిపాయి. అయితే ఆయనను మెరుగైన చికిత్స కోసం బంధువులు విజయవాడ శివారు మణిపాల్ ఆస్పత్రికి తీసుకుని వెళ్ళారు. ఆస్పత్రిలో ఆయన ఐసియులో ఉంచి 24గంటలు పరిశీలించాలని వైద్యులు సూచించారు. ఆయనకు విశ్రాంతి అవసరమని స్పష్టం చేసారు.
పరిస్థితిని బట్టి ఆయనను మంగళవారం





సాయంత్రం గాని, బుధవారం ఉదయంగాని డిశ్చార్జి చేస్తారు. ఇక ఆయనకు గుండెనొప్పి సమస్య రాలేదని ఆయన కుమారుడు చెల్లుబోయిన నరేన్ తెలిపారు.

# 4 నుంచి పార్లమెంటు

≫ రాల మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రకటించారు. ఉదయం 11 గంటలకు అఃలపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సాధారణంగా పార్లమెంట్ సమావేశాలకు ఒకరోజు ముందు అఃల పక్ష సమావేశం జరుగుతుంది. అయితే ఈ సారి డిసెంబర్ 3వ తేదీన అయిదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్న నేపథ్యంలో పార్లమెంట్ సమావేశాలకు రెండు రోజుల ముందు అన్ని పార్టీలలతో సమావేశం నిర్వహించారు. తృణమూల్ ఎంపి మహువా మొయిత్రాపై క్యాష్ ఫర్ క్వారీ ఆరోపణలపై ఎథిక్స్ కమిటీ నివేదికను కూడా ఈ సెషన్‌లో లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. ప్యానెల్ సిఫార్సు చేసిన బహిష్కరణ అమలులోకి రాకముందే సభ నివేదికను ఆమోదించాల్సి ఉంటుంది. డిసెంబర్ 4వ తేదీ నుంచి 22 వరకు మొత్తం 19 రోజులు 15 సిట్టింగులతో ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. ఈ సమావేశాల్లో కీక బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఐపిసి, సిఆర్‌పిసి ఎవిడెన్స్ యాక్ట్‌ల సవరణలకు సంబంధించిన బిల్లులు చర్చకు రానున్నాయి. ఈ బిల్లులకు సంబంధించిన మూడు నివేదికలు ఇప్పటికే కేంద్ర హోంశాఖ స్టాండింగ్ కమిటీకి చేరాయి. అదేవిధంగా పార్లమెంట్‌లో పెండింగ్‌లో ఉన్న చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇతర ఎలక్షన్ కమిషనర్‌ల నియామకానికి సంబంధించిన బిల్లులపై కూడా ఈ సమావేశాల్లో చర్చ జరగనుంది. వాస్తవానికి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రతి యేడాది నవంబర్ మూడో వారంలో ప్రారంభమై క్రిస్మస్ పండుగకు ముందు ముగుస్తాయి. కానీ ఈ సారి అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆలస్యంగా పార్లమెంట్ వింటర్ సెషన్ మొదలవుతున్నది. ఎప్పటిలాగే క్రిస్మస్ పండుగకు ముందు సెషన్ ముగియనుంది.

## వారం - వర్జ్యం

తేది : 28-11-2023, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, కార్తీకమాసం, దక్షిణాయనం, శరదృతువు, బహుళపక్షం
బ.పాడ్యమి మ.2.05, రోహిణి మ.1.31, వ.రా.7.13-8.51, దు.ఉ.8.33-9.18 2) రా.10.38-11.29
శుభసమయం ఉ.7.00-7.45, అనురాధ కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** పనులపట్ల మీ శ్రద్ధ తగ్గినట్లు అనిపిస్తుంది. అయినప్పటికీ అదృష్టం అండగా నిలుస్తుంది. వస్తులాభం.

**వృషభం:** ఇతరులకు మీ వంతు సహాయ సహకారాలను అందిస్తారు. నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు.

**మిథునం:** కోర్టు వ్యవహారాలలో అనుకూలమైన మార్పులు చోటు చేసుకుంటాయి.

**కర్కాటకం:** అనుకూలమైన ఓ సమాచారాన్ని సకాలంలో అందుకుంటారు.

**సింహం:** శ్రమకు తగిన గుర్తింపును పోరాడి తెచ్చుకుంటారు. ఆశించిన సెలవులు మంజూరవుతాయి.

**కన్య:** ఆదాయ మార్గాలు వృద్ధి చేసుకునే విషయమై దీర్ఘాలోచనలు సాగిస్తారు. దైవ దర్శనం.

**తుల:** వృత్తి వ్యాపారాభివృద్ధికి దోహద పడే ప్రణాళికలను అమలు పరుస్తారు.

**వృశ్చికం:** మధ్యవర్తిత్వాలు లాభించవు. సన్నిహిత వర్గం అందుబాటులో ఉంటారు.

**ధనుస్సు:** షేర్లు, భూముల క్రయవిక్రయాలలో స్వల్ప లాభ సూచన. ఒప్పందాలు లాభిస్తాయి.

**మకరం:** నూతన గృహం కొనుగోలు యత్నాలు దాదాపు పూర్తవుతాయి.

**కుంభం:** శాస్త్రసాంకేతిక విషయాలపైన ఆసక్తిని చూపుతారు.

**మీనం:** నేడు జరిపే విచారణలు, సంప్రదింపులు, సంభాషణలు అనుకూలఫలితాలను ఇస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:27/11/23

DAY - SINGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 527263
2nd Prize Rs.7000/- 59726
3rd Prize Rs.3500/-
13017 27563 27986 40187 49783
54602 54753 58242 74033 89035
4th Prize Rs.200/-
1098 1496 2288 3196 5183 5472 6127
6340 8193 8639
5th Prize Rs.100/-
0308 0711 0946 3453 4537 5961 6811
7223 7319 7404
6th Prize Rs.50/-
0034 0745 2063 4410 5955 7028 8273
0081 0765 2323 4524 5978 7087 8486
0110 0786 2450 4549 6043 7155 8616
0155 0811 2457 4666 6170 7290 8712
0166 0984 2601 4700 6334 7538 8930
0209 1089 2715 4852 6400 7890 8951
0294 1338 2755 4980 6421 7916 9283
0346 1342 3382 5002 6500 7926 9797
0360 1404 3502 5202 6568 7951 9898
0378 1493 3545 5341 6621 7960 9915
0398 1569 3569 5390 6723 8059
0451 1574 3592 5451 6739 8067
0518 1767 4333 5679 6806 8124
0579 1953 4395 5748 6823 8231
0663 2032 4409 5849 6864 8263

DAY - KUIL SERIES Dr No:215
1st Prize Rs.100000/- 651138
2nd Prize Rs.7000/- 73976
3rd Prize Rs.3500/-
00898 02570 17407 36854 46305
58086 66259 66554 81214 94309
4th Prize Rs.200/-
1506 1739 2380 4239 5085 6831 9740
9805 9830 9887
5th Prize Rs.100/-
0962 2103 2150 4829 5851 5865 6186
7347 8352 8847
6th Prize Rs.50/-
0024 1863 3118 4352 5591 7415 8839
0042 1865 3124 4376 5817 7416 8864
0222 1976 3172 4538 5844 7582 8954
0257 2135 3236 4572 5888 7759 8995
0295 2289 3331 4613 6075 7965 9118
0343 2329 3399 4704 6276 8007 9233
0733 2527 3415 4726 6605 8062 9404
1093 2594 3489 4859 6619 8104 9628
1288 2689 3506 4882 6629 8145 9899
1313 2744 3511 5098 6642 8174 9917
1455 2749 3717 5124 6946 8212
1540 2880 3757 5185 7110 8271
1560 2888 3818 5285 7192 8370
1736 2927 4145 5452 7292 8415
1850 3062 4314 5582 7397 8456

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:27/11/23

DAY - ROSA SERIES Dr No:215
1st Prize Rs.100000/- 841390
2nd Prize Rs.7000/- 36079
3rd Prize Rs.3500/-
00508 04882 11037 13116 16210
21113 24307 46911 65442 86757
4th Prize Rs.200/-
3020 3936 3976 4456 5479 5610 6168
6600 7693 8565
5th Prize Rs.100/-
0038 1945 2810 3553 5216 5831 6328
6916 7160 7456
6th Prize Rs.50/-
0009 1648 2703 4375 5749 7167 8489
0120 1686 2963 4461 5794 7351 8677
0162 1730 3295 4488 5796 7374 8751
0236 1775 3310 4732 6094 7447 8955
0311 1883 3348 4908 6098 7478 9109
0525 1933 3467 4999 6113 7728 9450
0951 2032 3567 5042 6115 7811 9456
1128 2036 3702 5090 6202 8015 9523
1152 2099 3767 5104 6323 8093 9568
1264 2162 3988 5187 6347 8178 9769
1271 2460 4002 5240 6423 8259
1301 2498 4010 5441 6476 8352
1421 2629 4082 5519 6543 8409
1467 2665 4087 5742 6763 8440
1596 2674 4157 5744 6867 8444

DAY - DEAR SERIES Dr No:215
1st Prize Rs.100000/- 972625
2nd Prize Rs.7000/- 48436
3rd Prize Rs.3500/-
08970 11105 13267 15370 27894
47536 47754 55673 60088 90487
4th Prize Rs.200/-
0410 0993 2045 3880 4647 5690 6381
7720 7849 8757
5th Prize Rs.100/-
1528 1766 2519 3014 3946 3988 5698
5702 7270 7663
6th Prize Rs.50/-
0060 1618 2655 4730 5786 7295 8885
0111 1648 2667 5228 5903 7306 8926
0118 1703 3099 5232 6026 7463 9173
0136 1876 3442 5287 6093 7511 9278
0142 2014 3572 5294 6195 7709 9503
0185 2128 3643 5353 6332 7816 9514
0397 2171 3743 5413 6506 7828 9540
0522 2190 3812 5561 6515 7880 9543
0671 2232 3845 5629 6550 8129 9705
0912 2330 3999 5641 6688 8166 9993
0965 2344 4013 5716 6701 8352
0969 2441 4310 5746 6953 8597
1248 2443 4522 5755 7152 8600
1300 2603 4595 5759 7195 8606
1522 2645 4660 5765 7274 8822

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:27/11/23

DAY - THANGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 216649
2nd Prize Rs.7000/- 81628
3rd Prize Rs.3500/-
00906 10778 12089 23122 28516
32064 67485 68179 79924 80910
4th Prize Rs.200/-
1401 3256 4941 5135 6054 6279 6582
6966 7443 8051
5th Prize Rs.100/-
1092 1204 1266 2158 2405 4150 4905
5130 5390 6884
6th Prize Rs.50/-
0029 1723 3606 5359 6625 7692 8984
0189 1872 3884 5415 6676 7729 9018
0369 1878 4012 5464 6772 7766 9041
0459 1972 4134 5510 6801 7801 9259
0612 2027 4314 5758 6862 8067 9268
0689 2093 4573 5881 7046 8138 9337
0791 2130 4666 5945 7073 8148 9398
1005 2500 4700 6107 7154 8183 9454
1184 2634 4779 6238 7155 8235 9497
1371 2807 4933 6268 7383 8388 9705
1374 2895 4985 6301 7420 8685
1391 3114 4996 6307 7428 8710
1550 3155 5046 6510 7453 8875
1636 3257 5054 6538 7467 8921
1658 3457 5121 6562 7505 8947

DAY - VAIRAM SERIES Dr No:74
1st Prize Rs.50000/- 768251
2nd Prize Rs.7000/- 65789
3rd Prize Rs.3500/-
00091 14331 14990 31211 48514
50206 56027 70744 80300 84519
4th Prize Rs.200/-
0190 2521 2817 3672 5463 6997 7534
9230 9621 9763
5th Prize Rs.100/-
0317 1627 1642 2728 3796 3964 7053
8139 8367 9475
6th Prize Rs.50/-
0120 1051 2435 4185 5404 7302 9013
0196 1096 2522 4227 5412 7328 9161
0221 1100 2580 4319 5713 7480 9170
0276 1107 2684 4326 5830 7557 9231
0298 1138 2938 4334 5999 7686 9268
0382 1348 3042 4418 6183 7700 9500
0479 1531 3112 4421 6311 7962 9593
0488 1534 3134 4426 6482 8104 9651
0588 1574 3416 4595 6533 8186 9708
0677 1591 3425 4755 6608 8372 9941
0735 1727 3431 4765 6674 8416
0845 1986 3475 4796 6722 8419
0857 2303 3570 5200 7198 8528
0944 2360 3716 5267 7269 8566
0988 2398 3918 5351 7281 8992

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:27/11/23

DAY - NALLANERAM SERIES Dr No:215
1st Prize Rs.50000/- 526145
2nd Prize Rs.7000/- 71993
3rd Prize Rs.3500/-
00814 02432 13098 17554 18510
20848 27349 35806 41460 98689
4th Prize Rs.200/-
0393 0758 1054 1479 3453 4112 6338
7867 9247 9573
5th Prize Rs.100/-
1916 1924 2000 3216 3320 4157 4889
5570 6357 9081
6th Prize Rs.50/-
0038 1811 3621 4999 6879 7967 8948
0200 1910 3718 5088 6920 8068 9129
0205 1956 3766 5165 6962 8143 9219
0305 1992 3870 5184 7068 8177 9382
0506 2001 3874 5457 7072 8212 9471
0509 2490 4225 5508 7193 8245 9474
0604 2631 4230 5611 7239 8403 9500
0720 2632 4349 5689 7305 8462 9534
0749 2758 4380 5814 7376 8463 9854
0908 2946 4412 6029 7441 8489 9863
0978 3118 4423 6159 7688 8560
1067 3250 4482 6295 7732 8602
1746 3280 4549 6482 7791 8658
1774 3292 4717 6663 7932 8896
1804 3525 4834 6706 7942 8943

DAY - MANI SERIES Dr No:74
1st Prize Rs.50000/- 965550
2nd Prize Rs.7000/- 85596
3rd Prize Rs.3500/-
12756 49313 59511 61503 70994
80859 86520 89636 91274 96073
4th Prize Rs.200/-
0557 0708 3323 3375 3938 4883 6566
8292 8470 8957
5th Prize Rs.100/-
0881 2182 3657 5994 6917 7175 7824
7854 9243 9877
6th Prize Rs.50/-
0000 1087 2814 4010 5661 7978 9046
0060 1104 2870 4059 5701 8004 9103
0099 1189 3000 4204 5918 8105 9179
0100 1413 3055 4388 6132 8155 9197
0108 1416 3066 4672 6180 8203 9207
0122 1431 3093 4740 6342 8224 9229
0176 1485 3163 4772 6824 8322 9323
0186 1487 3272 4846 6947 8351 9447
0189 1641 3355 4854 7034 8403 9553
0222 1800 3518 4936 7348 8510 9781
0296 1889 3575 5000 7390 8568
0401 2197 3703 5024 7693 8683
0629 2206 3806 5386 7768 8905
0742 2713 3967 5569 7835 8955
0940 2743 3978 5577 7913 8994

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:27/11/23

DAY - KUMARAN SERIES Dr No:215
1st Prize Rs.50000/- 955717
2nd Prize Rs.7000/- 46264
3rd Prize Rs.3500/-
00629 04119 05100 16727 24713
54554 67780 74935 85201 88983
4th Prize Rs.200/-
1927 2002 2106 2959 4606 5217 5537
8009 9817 9873
5th Prize Rs.100/-
1680 1790 1849 3260 3974 4843 5652
9013 9758 9959
6th Prize Rs.50/-
0142 2130 3759 5331 6920 7954 9259
0176 2169 3813 5340 7066 7998 9397
0407 2176 4030 5399 7079 8253 9446
0415 2185 4149 5410 7101 8476 9492
0786 2314 4287 5416 7208 8628 9497
0897 2362 4293 5523 7238 8680 9616
1025 2376 4324 6045 7367 8684 9678
1031 2510 4359 6096 7369 8761 9942
1232 2627 4377 6132 7410 8812 9960
1336 3007 4398 6191 7450 8973 9995
1414 3017 4416 6218 7484 9063
1460 3126 4418 6330 7526 9102
1807 3145 4614 6338 7680 9116
1959 3186 4891 6674 7755 9185
2036 3347 5218 6771 7787 9235

DAY - VISHNU SERIES Dr No:215
1st Prize Rs.50000/- 836633
2nd Prize Rs.7000/- 52305
3rd Prize Rs.3500/-
14438 26303 28244 32629 36336
39832 43442 60986 66519 73192
4th Prize Rs.200/-
0462 1937 3863 4473 6822 7545 8022
8114 8846 9359
5th Prize Rs.100/-
0180 0408 1179 1809 6028 8193 8312
8879 9757 9992
6th Prize Rs.50/-
0007 1806 3038 4601 6268 7764 9197
0148 1928 3146 4624 6329 7910 9198
0528 1943 3219 4876 6355 7944 9278
0839 1962 3282 4886 6478 8202 9316
0993 2019 3396 5029 6578 8252 9550
1087 2066 3488 5089 6594 8335 9595
1195 2170 3553 5471 6763 8427 9735
1241 2292 3875 5704 6871 8689 9834
1296 2363 3879 5820 6901 8750 9889
1458 2657 3910 5876 6963 8850 9929
1461 2799 4026 5986 7250 8853
1504 2838 4037 5997 7292 8954
1607 2886 4276 6008 7474 8981
1651 2933 4298 6038 7704 9004
1767 3003 4427 6070 7708 9157

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:27/11/23

DAY - SWARNALAXMI SERIES Dr No:215
1st Prize Rs.50000/- 258433
2nd Prize Rs.7000/- 82105
3rd Prize Rs.3500/-
14233 25303 36616 47730 58821
69941 71714 82547 82962 93169
4th Prize Rs.200/-
2026 3436 3644 6159 6920 7950 8223
8353 8550 9562
5th Prize Rs.100/-
0349 1154 3322 3359 4489 5155 6081
7576 7913 8904
6th Prize Rs.50/-
0032 1475 3251 4963 6138 7452 9102
0063 1650 3646 5039 6341 7599 9138
0171 1782 3671 5074 6343 7771 9177
0193 1866 3676 5133 6365 7806 9307
0224 1918 3685 5316 6527 8153 9379
0460 2046 3739 5370 6623 8197 9458
0499 2283 4024 5468 6886 8309 9486
0622 2605 4057 5477 6974 8352 9620
0695 2629 4280 5508 6984 8459 9793
0790 2633 4384 5625 7105 8523 9886
0856 2668 4435 5858 7200 8544
1091 2757 4440 5908 7249 8571
1110 2797 4543 5921 7265 8676
1198 2983 4679 6024 7349 8678
1290 3153 4826 6048 7387 8975

DAY - LION SERIES Dr No:74
1st Prize Rs.50000/- 946707
2nd Prize Rs.7000/- 68970
3rd Prize Rs.3500/-
13834 24419 35217 46131 57253
68652 79338 81236 92389 92983
4th Prize Rs.200/-
0425 1785 1879 2343 2999 4330 6268
9018 9596 9701
5th Prize Rs.100/-
0020 0980 2189 3174 3428 4367 5119
7161 7344 9961
6th Prize Rs.50/-
0280 2140 3822 4851 6190 7058 9295
0359 2144 3832 4884 6240 7251 9340
0483 2206 3940 4993 6417 7444 9349
0807 2523 3985 5026 6465 7571 9359
0879 2641 3993 5059 6500 8125 9449
0880 2657 4031 5204 6618 8180 9513
1128 2751 4040 5308 6661 8181 9524
1139 2793 4053 5477 6666 8283 9777
1238 2896 4078 5513 6755 8301 9917
1360 3198 4120 5711 6780 8660 9998
1412 3382 4149 5761 6839 8806
1575 3611 4645 5860 6899 8817
1656 3659 4742 5864 6941 8838
1697 3706 4774 6095 6952 8953
1831 3780 4783 6109 7024 9271

28-11Pg3exHMNWJQE-ff:Layout 1 1/1/02 6:47 AM Page 1



# వాయులింగేశ్వరుని దర్శనం కోసం జనం జాతర

## - వర్షంలోను శివయ్య దర్శనానికి నిరీక్షణ



**శ్రీకాళహస్తి, నవంబర్ 27 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజులుగా భక్తులు కడలి తరంగాల్లా కదలి వస్తున్నారు. ఓవైపు కార్తీకమాసం వరుస సెలవులతో ఆలయానికి భక్తులు తండోపతతండాలుగా వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి నుంచి పట్టణంలో వర్షం కురుస్తుండడంతోపాటు సోమవారం ఓమోస్తారు వర్షం పడడంతో ఆలయంలో వెలసిన స్వామిఅమ్మవార్ల దర్శనానికి తండోపతండాలుగా జనం విచ్చేశారు. దీంతోఆలయం భక్తులతో కిక్కిరిసింది. ఎటు చూసినా భక్త జనమే. ఎటు చూసినా వాహనాల రద్దీయే కనబడింది. వరుస సెలవులతో జిల్లాలోని ఆలయాలు కిట కిట లాడుతున్నాయి. వర్షం కురుస్తున్నా లెక్క చేయక భక్తులు కదలి వచ్చారు. దాంతో వాయులింగేశ్వరుని దర్శనం కోసం భక్త జనులు సతమతమయ్యారు. ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలకు భక్తులు కదలి వచ్చారు. నెల రోజులుగా జనం లేక వెల వెల బోయిన ఆలయం కార్తీకమాసంతో ప్రతిరోజు భక్తులతో కళ కళ లాడుతుంది, అధికారికంగా అందించిన సమాచారం మేరకు 30వేల మంది దర్శించుకున్నారు. ఆలయంలో డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, ఎఇఓలు ధనపాల్, ఎఇఓ సతీష్‌మాలిక్‌లు ఎవ్వరైనా టిక్కెట్లు కొనుగోలు చేయాలని ఆదేశించటంతో ప్రత్యేక ప్రవేశ టిక్కెట్లు రికార్డు స్థాయిలో అమ్ముడు పోయాయి. ఓవైపు కార్తీక మాసం కావడంతో సోమవారం దీపాలు వెలిగించేందుకు భక్తులు స్థానికంగానే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి రావడంతో దీపాల వెలిగింపుకు దేవస్థానం ఓ ప్రత్యేకషెడ్డును ఏర్పాటు చేయడంతో దీపాలు వెలిగించే మహిళా భక్తులకు ఎలాంటి ఇబ్బందుల లేకుండా చేశారు.

**బస సదుపాయం ఓ సమస్య:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్దలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని, ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు. గతంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో ఇఓ కొత్తగా వచ్చిన ఇఓ రామారావు భక్తులకు ప్రసాదాల అందుబాటుకు సంబంధించి పరిశీలించుకున్నారు. అయితే ఆదివారం రాత్రి నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు. శివయ్యా! ఇదెక్కడి జనం అంటూ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. నెల రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగుతుంది. తిరుమలేశుని దర్శనం సులభతరం చేయటంతో ఇంకా రద్దీ పెరిగింది. ఓ వైపు బస్సులు, మరో రైళ్ళలో ఇంకొక వైపు కార్లలో తండోపతండాలుగా భక్తులు శివయ్య కరుణ కోసం పరుగులు తీస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపురేఖలుమార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది.

**సామన్య భక్తుల తిప్పలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది. దేవస్థానంకు సంబంధించిన గదులు పరిమితంగా ఉన్నాయి. వాటికి సంబంధించి కూడా సమాచారం లేదు. దాంతో ఆటోల డ్రైవర్ల ఇష్టారాజ్యంగా మారింది. లాడ్జిల యజమానులతో కాంటాక్టు పెట్టుకొని నిలువునా దోచుకుంటున్నారు. భక్తుల నుంచి దోచుకకుంటున్న సొమ్మును లాడ్జిల యజమానులు సగం, ఆటోల డ్రైవర్లు సగం అంటూ పంచుకుంటూ నిలువు దోపిడి చేస్తున్నారు. భక్తుల ఆవేదనను పట్టించుకునే దిక్కు లేదు. ఆదివారం రాత్రి భక్తులు పోలో మని వచ్చారు. వచ్చిన వారికి తిండి కోసం ఉన్న కొన్ని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో కనీసం అల్పాహారం కూడా దొరక్క తిప్పలు పడ్డారు. కనీసం టీ కూడా దొరకని స్థితి. ఆలయానికి వచ్చే భక్తులకు కృష్ణారెడ్డి మండపంలో సమాచారం అందించి అక్కడే సెంట్రల్ రిసెప్షన్‌ను ఏర్పాటు చేస్తే కొంత వరకు ప్రైవేటు దోపిడి నుంచి భక్తుల్ని కాపాడిన వారౌతారు.


**పార్కింగ్ కోసం తిప్పలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేయటానికి సరైన సదుపాయం లేదు. సన్నిధివీధిలో ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ సదుపాయం కల్గించారు. దేవస్థానం ముక్కుపిండి పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప సదుపాయాలే కల్పించకపోవడం శోచనీయం.

# తిరుమల సమాచారం

## వైకుంఠద్వారం - దాతలకు మహాలఘుదర్శనం

### - డిసెంబర్ 21నుండి 24వతేదీవరకు, 30నుండి జనవరి 1వరకు గదులు ఇవ్వరు

**తిరుమల,నవంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో అత్యంత పవిత్రమైన వైకుంఠద్వార దర్శనానికి సంబంధించి డిసెంబర్ 23వతేదీ నుండి పదిరోజులుపాటు భక్తులను అనుమతినివ్వనున్నారు. ఈ సమయంలో టిటిడికి పలు ట్రస్టులు, పథకాలకు విరాళాలిచ్చిన దాతలకు కల్పించే సౌకర్యాలను కుదించారు. డిసెంబర్ 23వతేదీ ,24తేదీల్లో వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాలకు ముందు 21వతేదీ నుండి 24వరకు, తిరిగి డిసెంబర్ 30, 2024 జనవరి 1వతేదీల్లో దాతలకు, వారి సిఫార్సులతో వచ్చేవారికి గదులు కేటాయించరు. మిగతా రోజుల్లో దాతలు యధావిధిగా గదులు బుక్‌చేసుకోవచ్చని టిటిడి తెలిపింది. ఆన్‌లైన్‌లో దర్శనం బుక్‌చేసుకున్న దాతలను 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన క్యూలైన్ ద్వారా దర్శనానికి అనుమతినిస్తారు. దాతలందరికీ జయవిజయుల వద్దనుండి మహాలఘులో వైకుంఠద్వార దర్శనం చేయిస్తారు.



# మేకిన్ ఇండియా నుండి మేక్‌ఫర్ ద వరల్డ్ స్థాయికి భారత్ : డాక్టర్ సతీష్‌రెడ్డి

**విజయవాడ(గన్నవరం), నవంబర్ 27, ప్రభాతవార్త :** మన దేశం మేకిన్ ఇండియా నుండి మేక్‌ఫర్‌ధవరల్డ్ స్థాయికి చేరటానికి ఎంతో దూరంలేదని కేంద్రరక్షణశాఖ శాస్త్రసాంకేతిక సలహాదారు, ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ సతీష్‌రెడ్డి అన్నారు. ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ ఇంజనీర్స్ ఆంధ్రప్రదేశ్‌శాఖ, మాలక్ష్మీగ్రూప్ సంయుక్త ఆధ్వర్యంలో ఆత్మనిర్భర్ భారత్ దిశగా రక్షణ పర్యావరణ వ్యవస్థ అభివృద్ధి అనేఅంశంపై యార్లగడ్డ శ్రీరాములు 20వ ధార్మిక ఉపన్యాస కార్యక్రమం సోమవారం ఉదయం విజయవాడలోని ఓప్రయివేటు హోటల్‌లో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సతీష్‌రెడ్డి మాట్లాడుతూ పరిశోధనసంస్థలు, విద్యాసంస్థలు, పరిశ్రమల సహకాంతో రక్షణరంగంలో ఆత్మనిర్భర్ భారత్ సాధ్యమేనని వివరించారు. జాతీయభద్రతకు అవసరమైన రక్షణ వ్యవస్థల అభివృద్ధిలో ఆత్మనిర్భర్ స్వావలంబన అత్యంత కీలకమైందని, రక్షణపరిశోధన, అభివృద్ధిసంస్థ(డిఆర్‌డిఓ) ఈక్రమంలో ప్రధానపాత్ర పోషిస్తుందన్నారు. క్షిపణులు, అధునాతన రక్షణ సాంకేతికతలను అందిపుచ్చుకోవటంలో భారతదేశం ఎన్నో విజయాలను సాధించిందన్నారు. అంతర్జాతీయ రక్షణ విపణిలో మన దేశం ముఖ్యమైనశక్తిగా ఎదగటానికి నిరంతరం పరిశోధన, అభివృద్ధి అత్యావశ్యకమన్నారు. మిషన్‌శక్తి విజయం సామూహిక బలానికి నిదర్శనంగా ఆయన పేర్కొన్నారు. చిన్న తరహా పరిశ్రమలకు రక్షణ పరిశోధన రంగం ప్రత్యేక చేయూత నిస్తుందని తెలిపారు. అభివృద్ధి ఉత్పత్తి భాగస్వాములుగా దేశవ్యాప్తంగా 107సంస్థలకు 90 రకాల ఉత్పత్తులలో సాంకేతికతను బదలాయిస్తున్నామని వివరించారు. దేశంలోని 15 అత్యున్నత విద్యాసంస్థలతో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఫర్ డిఫెన్స్ ఇండస్ట్రియల్ పేరిట డిఆర్‌డిఓ భాగస్వామ్య ఒప్పందం చేసుకుందని చెప్పారు. రక్షణ పరిశోధన ఫలితాలు కేవలం ఆరంగానికే పరిమితం కాలేదని వ్యవసాయం, మౌళిక సదుపాయాలు ఆరోగ్యరంగంలలో కూడా ఇవి ప్రధాన భూమికను పోషిస్తున్నాయని వివరించారు.



శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ సతీష్‌రెడ్డి తదితరులు

# కార్తీక పున్నమి శోభ, శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తులు



కృష్ణానది తీరం కార్తీక దీపాలు వెలిగిస్తున్న దృశ్యం

**విజయవాడ,నవంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** కార్తిక పౌర్ణమి(మిగులు),సోమవారం కావడంతో ఏపీలోని శైవక్షేత్రాల్లో శివనామ స్మరణ మారుమ్రోగింది. నది తీరాల్లోను వేకువ జాము నుంచే దీప శోభ కన్పించింది. కొబ్బరి దొప్పల్లో తైలదీపాలను మహిళా భక్తులు నదుల్లో వదిలిపెట్టారు. నదీమ తల్లికి పూజలు చేసారు. తీరాల్లో కొందరు భకు లు పురోహితుల సహకారంతో దీపార్చనలు, ప్రత్యేమక పూజలు చేసారు. కొన్ని ప్రాంతాల్లో తమ, తమ నమ్మకాలను అనుసరించి పలువురు భక్తులు సముద్ర స్నానాలు చేసారు. సైకత శివలింగ అర్చనలు నిర్వహించారు. విజయవాడ నగరంలో కృష్ణానదిలోకి వివిధ ఘాట్‌ల వద్ద పలువురు పుణ్యస్నానాలు, దీపారాధనలు చేసారు. అనంతరం శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి వారిని దర్శించి పూజలు చచేసారు. శ్రీశైలం, శ్రీకాళహస్తి, ద్రాక్షరామం, భీమవరంలో శైవాలయాల్లో భక్తులు పొటేత్తారు. రాజమండ్రి తదితర ప్రాంతాల్లో భక్తులు గోదావరి నదిలో పుణ్యస్నానాలు చేసారు. దైవదర్శనం చేసుకునా న్నరు. రాష్ట్రం మంతటా వేకువ జాము నుంచే శివాలయాల్లో భక్తులు శివలింగాకృతిలోను, వివిధరీతుల్లో ప్రమీదలు అమర్చి, దీపారార్చనలు చేసారు. కొన్ని దేవాలయాల్లో ఈ రాత్రికి జ్వాలా తోరణాలు ఏర్పాటు చేసారు. పలు దేవాలయాల్లో కార్తీక పున్నమి. సోమవారాలను పురస్కరించుకుని కోటి లింగార్చనలు చేసారు.

పొన్నూరు, ముకా ్యల, కాకాని తదితర శైవక్షేత్రాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. కర్నూలు, నంద్యాల, ఉమ్మడి గోదావరి జిల్లాల్లో శైవక్షేత్రాలు భక్తులతో సందడిగా కన్పించాయి. కాకినాడ జిల్లా అన్నవరంలో కార్తీక పున న్మి సందర్భంగా భక్తులు విశేషంగా తరలివచ్చారు.

ఆయా ప్రాంతాల్లోని వైష్ణవాలయాల్లోను కార్తిక పున్నమి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి.

# ఎసిబికి పట్టుబడ్డ డిప్యూటీ తహసీల్దార్, వీఆర్వో

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కిర్లంపూడిగ్రండేపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త** : కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం సోమరాయణ ంపేటకు చెందిన బుద్ధ జయ ఆదినారాయణ అనే రైతుకు పట్టాదారు పాసు పుస్తకం ఇచ్చేందుకు కిర్లంపూడి డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు, వీఆర్వో వై.లక్ష్మీదేవి రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో ఆ రైతు ఏసీబీని ఆశ్రయించారు. ఏసీబీ అడిషనల్ ఎస్పీ సౌజన్య నేతృత్వంలో పాలెం గ్రామంలో రైతు వద నుండి డబ్బులు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా దాడి చేసి డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు, విఆర్వో వై.లక్ష్మీదేవిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏసిబి అడిషనల్ ఎస్పి సౌజన్య మాట్లాడుతూ సోమరాయణం పేటకు చెందిన రైతు స్పందనకు ఫిర్యాదు చేయడంతో ముందుగా వేసిన పథకం ప్రకారం రైతుతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం రూ.23వేలు రూపాయలు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా దాడి చేసి డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు, విఆర్వో వై.లక్ష్మీదేవిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరినైనా లంచం అడిగితే రాజమండ్రిలో ఏసిబి కార్యాలయంలో సంప్రదించవచ్చునని, లేని పక్షంలో స్పందనలో ఫిర్యాదు చేయవచ్చునన్నారు. లంచం తీసుకున్నా, లంచం అడిగి లబ్ధిదారులను ఇబ్బందులు పెట్టినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌తో టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట, నవంబర్ 27, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పునః ప్రారంభించిన యువగళం పాదయాత్రలో టిడిపి జాతీయ కోశాధికారి, ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కూడా పాల్గొన్నారు. సోమవారం తూర్పుగోదావరి జిల్లా రాజోలు వద్ద కొనసాగుతున్న పాదయాత్రలో కొన్ని కిలోమీటర్లు తాతయ్య పాదయాత్రచేశారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇంతకాలం వంచన, మోసాలు, అవినీతి, అక్రమ పనులకు ఆలవాలంగావున్న ఆంధ్రప్రదేశ్‌కు రాబోవు రోజుల్లో మంచి జరుగాలంటే భవిష్యత్తుకు గ్యారెంటీ కావాలంటే, మహిళలు అన్ని రంగాల్లో అభ్యున్నతి సాధించాలంటే నారా చంద్రబాబునాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. పాదయాత్రలో తాతయ్యతోపాటు మున్సిపల్ కౌన్సిలర్ స్పేరం సైదేశ్వరరావు, ఇరి నరసింహారావు, టిడిపి నాయకులు గెల్లా వైకుంతేశ్వరరావు, కావేటి కోటి పాల్గొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ వాలంటీర్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తున్నారని విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ టిడిపి నాయకులు సోమవారం జగ్గయ్యపేట తహసీల్దార్ మాన్నే సూర్యారావుకు వినతిపత్రం సమర్పించారు. జగ్గయ్యపేట ప్రాంతంలో వాలంటీర్లు ప్రజల్ని భయపెడుతూ, బ్లాక్‌మెయిల్ చేస్తూ అమ్మఒడి, పింఛన్లు, ఆసరా వంటి పథకాలు రావాలంటే సహ కరించాలని బలవంతపెడుతూ వేలిముద్రలు స్వీక రించటంతోపాటు ఓటిపి కూడా చూస్తారన్నారు.

# అభివృద్ధే జగన్ ప్రభుత్వ పరమావధి

## ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, నవంబర్ 27, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అద్వితీయంగా నిర్వహించటమే పరమావధిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పరిపాలన కొనసాగుతోందని ఈక్రమంలో కోట్లాది రూపాయల నిధులతో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని ప్రభుత్వవిప్, టిటిడి బోర్డు డైరెక్టర్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను తెలిపారు. సోమవారం పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. 31వ వార్డులో రూ.75 లక్షలతో నిర్మించబోవు కమ్యూనిటీ భవనం, జాతీయ రహదారిపక్కన రూ.35 లక్షలతో నిర్మించనున్న మినీపార్కు, 150 అడుగుల ఎత్తున జాతీయ జెండా స్థూప నిర్మాణ పనులను ఆయన మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్రతో కలిసి పరిశీలించారు. జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి మరొక కొత్త హంగు రాబోతోందని రూ.12 లక్షలతో వాటర్ ఫౌంటేన్ నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని అన్నారు. తెలుగుదేశం పార్టీ వారు ఓటర్ల పరిశీలన పేరుతో ప్రజల వ్యక్తిగత సమాచార వివరాలను చట్టవిరుద్ధంగా సేకరిస్తున్నారని వైఎస్ఆర్‌సిపి నాయకులు జగ్గయ్యపేట తహసీల్దార్ మన్నే సూర్యారావుకు సోమవారం ఫిర్యాదుచేశారు.

# మృత్యుంజయునికి ప్రత్యేక అభిషేకాలు

**శ్రీకాళహస్తి, నవంబర్ 27 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయ స్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు. ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడశాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు. ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు, గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప, దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.



**3వేలకు పైగా రాహుకేతు పూజలు-విశేష సంఖ్యలో అభిషేకాలు..** శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం రికార్డు స్థాయిలో పూజలు, అభిషేకాలు జరిగాయి. సుమారు 30వేల మందికి పైగా భక్తులు దర్శనం చేసుకున్నారు. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఛైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు, ఆలయ ఇఓ కెఎస్.రామారావులు పర్యవేక్షించారు. ఆలయంలో రుద్రహోమం 3, నిత్యకళ్యాణం 8, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం 72, సుప్రభాతసేవ 28, చండీహోమం 9, శనీశ్వరస్వామి అభిషేకాలు 10, అర్చనలు 126, అక్షరాభ్యాసాలు 1, స్వామిఅమ్మవార్ల అభిషేకాలు 281, మృత్యుంజయస్వామి అభిషేకాలు 4, ఆశీర్వాదం 1, గోపూజ 47 మంది జరిపించుకోగా, రాహుకేతు పూజలను పరిశీలిస్తే రూ.500లు రాహుకేతు పూజలు 2460, రూ.750 పూజలు 923, రూ.1,500పూజలు 286, రూ.2500పూజలు 190, రూ.5వేల పూజలు 63 జరిగనట్లు అధికారులు వివరించారు. ఇక ప్రసాదాలు లడ్డు, వడ, పులిహోర, జిలేబి, పెద్దలడ్డులు కలపి మొత్తం 36,475కొనుగోలు చేయగా, శీఘ్రదర్శనం 2664మంది, ప్రత్యేకదర్శనం 3024మంది దర్శించుకున్నారు. కేశఖండన కర్ణభూషణాలు 106 జరిగనట్లు దేవస్థానం ప్రకటించింది.

# శ్రీగురుధామ్‌లో కన్నుల పండువగా కార్తీక పౌర్ణమి జ్వాలా తోరణం

**జగ్గయ్యపేట, నవంబర్ 27, ప్రభాతవార్త :** కార్తీక పౌర్ణమి సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బలుసుపాడు గ్రామంలోని శ్రీగురుధామ్‌లో విశేషమైన కార్యక్రమాలు సంప్రదాయసిద్ధంగా వైభవంగా జరిగాయి. సోమవారం ఉదయం అభిషేకాది అర్చనలు, ప్రత్యేక పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ప్రముఖ తాత్వికులు, శ్రీగురుధామ్ వ్యవస్థాపకులు, డాక్టర్ అబ్దుల్ కలాం అంతర్జాతీయ పురస్కార గ్రహీత గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురుదంపతుల ఆధ్వర్యంలో శ్రీశివానందగురు ఎడ్యుకేషనల్-కల్చరల్ ట్రస్టు ప్రతినిధులు ఏర్పాటుచేసిన జ్వాలా తోరణ ప్రవేశం, మీనాక్షి-సుందరేశ్వరుల కళ్యాణ వేడుక కార్యక్రమాలు పండు వెన్నెల్లో అద్వితీయంగా జరిగింది. గెంటేల ఆనంద శంకర-వెంకట హర్షిత పీటలపై ఆశీనులై కళ్యాణ వేడుకను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్తీక దీపోత్సవం, క్షీరామృతపాన కార్యక్రమాలను భక్తులు నిర్వర్తించి సద్గురు మూర్తిని దర్శించుకున్నారు. వెంకటరమణ భక్తులకు కార్తీక పౌర్ణమి సందేశం అందిస్తూ అనుగ్రహభాషణ చేశారు. మన ఆనందాన్ని ప్రపంచానికి, ఇతరులకు అందించటమే జ్యోతి ప్రజ్వలనలోని అంతర్యమని పేర్కొన్నారు. మంచి ఆలోచనే శివార్చన, దీపారాధన, జాగరణ అవుతుందన్నారు. మనసు పవిత్రంగా ఉండటమే కావాల్సిందని, పరమాత్మ ఏమి ఇచ్చినా దాన్ని స్వీకరించే విధంగా మనసు ఉండాలన్నారు. ప్రతి మనసులో అంతరాత్మ ప్రభోదించే మంచి ఆలోచనే శివార్చనగా దీపారాధనగా, జాగరణగా అంతరంగంలోని పవిత్రతకు సంకేతంగా నిలవాలన్నారు. మనలోని జ్యోతికి ప్రతీకగా దీపాలు వెలిగిస్తామన్నారు.

# భక్తి శ్రద్ధలతో గిరి ప్రదక్షిణ - వేలాదిగా తరలివచ్చిన భక్తులు

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 27, ప్రభాతవార్త** కార్తీకమాసం పౌర్ణమి సందర్భంగా బెజవాడ దుర్గమ్మ ఆలయం వద్ద భక్తులు సోమవారం పెద్ద ఎత్తున తరలివచ్చి గిరి ప్రదక్షణలు చేశారు. ముందుగా శ్రీ స్వామి అమ్మవార్లను పల్లకిలో వేంచేపు చేసి ఆలయ పాత గాలిగోపురం వద్ద వేంచేసి యున్న శ్రీ కామధేను అమ్మవారి వద్దనుండి గిరి ప్రదక్షిణను భక్తుల జయ జయ ధ్వానాల మధ్య ప్రారంభించారు. వేదమంత్రాల పఠనం, దుర్గమ్మ నామస్మరణలతో కుమ్మరిపాలెం మీదుగా నాలుగు స్తంబాల సెంటర్, సితార, కబేళా, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణవీధి, ఘాట్‌రోడ్డుల మీదుగా తరలి తిరిగి ఆలయానికి చేరుకున్నారు. కార్యక్రమంలో ట్రస్ట్‌బోర్డు మెంబర్‌లు, ఇంజనీరింగ్ అధికారులు, ఎఇఓ పి చంద్రశేఖర్, ఇతర ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రదక్షిణలో ఆద్యంతం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల నడుమ శ్రీ స్వామి అమ్మవార్లకు అడుగడుగునా టెంకాయలు, హారతులు సమర్పించి మొక్కుకున్నారు.

**- దుర్గమ్మ సేవలో విఐపి:** దుర్గమ్మను సోమవారం మాజీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్ ఆర్ అండ్ డి చైర్మన్, కేంద్ర రక్షణ మంత్రి సాంకేతిక సలహాదారు డా. జి. సతీష్‌రెడ్డి రాష్ట్ర మంత్రి రోజా దర్శించుకున్నారు. దుర్గమ్మ దర్శనం చేసుకున్న ఆయనకు వేదాశీర్వచనం తో పాటు ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అధికారులు అందజేశారు.



అలంకృతులైన మల్లేశ్వర స్వామివార్లు

**- తిథి ద్వయం పౌర్ణమి సందర్భంగా భక్తుల రద్దీ:** బెజవాడ దుర్గమ్మ ఆలయంలో కార్తీక పౌర్ణమి మిగులు తిథి సందర్భంగా భక్తుల సందడి పెరిగింది. భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చి దుర్గమ్మను దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఇఓ కెఎస్ రామారావు పలు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్ష కుంకుమార్చన, శ్రీచక్రనవణార్చన, చండీహోమం, శాంతికళ్యాణం, ఇతర ఆర్జిత సేవలలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**- వేదోక్తంగా సహస్ర లింగార్చన:** అర్చకస్వాములు లోకసంక్షేమార్థం సహస్ర లింగార్జనను సోమవారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో అర్చించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు.

ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు.

అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు.

భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు.

**- మధురంగా సాగిన శివ లీలామృత ప్రవచనాలు:** దుర్గమ్మ ఆలయంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు డా చింతా వెంకట శివరామకృష్ణ కుమార్ ప్రవచించిన శివ లీలామృతం భక్తులను భక్తి తన్మయత్వంలో ఓలలాడించింది.

# న్యాయ సేవా రత్న అవార్డు అందుకున్న విశ్రాంత జిల్లా జడ్జి కిష్టప్ప



**అనంతపురం, నవంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో** జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీ, ఆంధ్రభవన్‌లో ఈ నెల 26న జరిగిన ప్రత్యేక కార్యక్రమంలోలీగల్ సర్వీసెస్ రైట్స్ ప్రొటెక్షన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ బిసి క మిషన్ సభ్యులు రిటైర్డ్ జిల్లా జడ్జి యం.కిష్టప్పకి ఆంధ్రాభవన్ అధికారులు న్యాయసేవా రత్న అవార్డు ఇచ్చి సత్కరించారు. ఇదే కార్యక్రమంలో సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్టు తిప్పినేని రామదాసప్ప నాయుడు రాసిన పేదల న్యాయమూర్తి కిష్టప్ప పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కడప, చిత్తూరు, అన్నమయ్య, అనంతపురం జిల్లాల నుంచి బిసి, సంఘాల ప్రముఖులు పిబి లక్ష్మీప్రసన్నకుమార్, మానిగే భాస్కరనాయుడు, పాతపాళెం సభాపతినాయుడు, కొల్లి దేవేంద్ర, ఆంధ్రభవన్ డియస్‌పిఎస్ మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
నిట్ నం.34 to 37/TO/EE/R&B/TKL/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన తేది: 25.11.2023
టెక్కలి R&B డివిజన్‌లో అద్దె ప్రాతిపదిక వాహనాల యొక్క 4 పనులకు రూ.5.60 లక్షలు మొత్తానికి ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. ఆన్‌లైన్‌లో బిడ్స్ జారీ చేయు తేదీ : 28.11.2023 ఉ.10.00గం. నుండి 04.12.2023 మ.3.30గం. వరకు. ఇ-ప్రొక్యూర్‌మెంట్ NIT వివరాలు, మరియు బిడ్ డాక్యుమెంట్లు http://www.apeprocurement.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, R&B డివిజన్, టెక్కలి.
DIPR.No. 11794/CL/Advt/1/1/2022-23 తేది: 27.11.2023

28-11Pg4 :Layout 1 1/1/02 6:47 AM Page 1



వార్త

మనుషుల వెనుక చెప్పే మాటలను వారి ముఖాల మీదనే చెబితే సమాజం నిలబడడం కష్టం.

- బాల్జాక్

## విషమిస్తున్న విషసంస్కృతి!


ఆటపాటల్లో, విద్య, వైద్య, సాంకేతిక రంగాల్లో దేశయువత ఎంతో కీర్తిప్రతిష్టలు సంపాదించింది.భారత్‌ను ప్రపంచ పటంలో విశిష్టస్థానంలో ఉంచుతున్నదని ఒకపక్క సంతోషిస్తుంటే మరొకపక్క అనైతిక కార్యక్రమాలకు మాదక ద్రవ్యాల రవాణా, వినియోగం, వ్యాపారాలకు దేశాన్ని అడ్డాగా మారుస్తున్నారనే ఆవేదన వ్యక్తం అవుతున్నది. దేశంలో ఇటీవల పట్టుబడుతున్న మాదకద్రవ్యాల విక్రయాలు, అక్రమ మద్యం సరఫరాలతో పెరుగుతున్న నేరాలు దేశప్రతిష్టను మంటగల్పుతున్నాయనే ఆవేదన వ్యక్తం అవుతున్నది. అందులోనూ ఇటీవల పట్టుబడుతున్న భారీస్థాయి మాదకద్రవ్యాలు, రవాణా చేస్తున్న కొందరు విద్యార్థుల, మరికొందరు సినీ, రాజకీయ ప్రముఖుల పేర్లు వింటుంటే విస్మయం కలుగుతుంది. ఈవ్యాపారం లో కీలకపాత్ర వహిస్తున్న నైజీరియన్లు పట్టుబడుతున్న ప్పుడు ఎందరి పేర్లో వెలుగులోకి వస్తున్నాయి. అయితే సాక్ష్యాధారాలు లేకపోవడంతో వెల్లడించలేకపోతున్నట్లు చెబుతున్నారు.మానవ సమాజాన్ని కాటేస్తున్న ఈ మాదక ద్రవ్యాల వ్యాపారం దేశవ్యాప్తంగా చాపకింద నీరులా విస్తరించిపోతున్న విషయం ఏనాడో గుర్తించారు.మరొకపక్క గంజాయి లాంటి మత్తుపదార్థాల ఉత్పత్తులు తెలుగు రాష్ట్రాల్లో భారీగా జరుగుతున్నాయి. ప్రధానంగా ఖమ్మం, వరంగల్‌తోపాటు శ్రీకాకుళం, విజయనగరం,విశాఖపట్నం తదితర జిల్లాల్లో సాగు విస్తారంగా పెరిగిపోతున్నది. గతంలో కొందరు రాజకీయ నాయకుల పాత్ర ఉన్నట్లు కూడా వెలుగుచూసింది. ఇక కొకైన్,బ్రౌన్‌షుగర్, చెరీస్ వంటి మాదకద్రవ్యాల వినియోగం అదుపు లేకుండా పెరిగిపోతున్నది. గతంలో ఎక్కడో మూలనో, సందు గొందుల్లో ఎంతో రహస్యంగా ఈ వ్యాపారం జరిగేది. మాదకద్రవ్యాలు విక్రయించేవారు కానీ, వాడకందార్లు కానీ పోలీసులు అంటే హడలెత్తిపోయేవారు. పట్టుబడితే జీవిత కాలం జైలులోనే ముగిసిపోతుందని భయపడేవారు. రానురాను పోలీసులన్నా, ఎక్సైజ్ అధికారులన్నా భయభక్తులు సన్నగిల్లడం చట్టంలో లొసుగులతో తప్పించుకోవడంసుల భం అనే భావన పెరిగిపోవడంతో క్రమేణా ఒక వ్యూహం ప్రకారం వాడకందారులను పెంచుకుంటున్నారు.ఈవ్యాపారం బాగా లాభసాటిగా మారిపోవడంతో యువత ఇందులో ప్రవేశిస్తున్నది. ఈ మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. అందులోనూ మధ్య తరగతి, ఎగువ మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారే. సమాజంపై ఎంతటి తీవ్ర ప్రభావం చూపుతున్న ఈ మద్యం, మాదకద్రవ్యాల వినియోగాన్ని, వ్యాపారాన్ని పాలకులు నిరోధించడంలో విఫలమవుతున్నారేమోన నిపిస్తున్నది. ఈ అనర్థాలన్నింటికి మూలం మద్యం అనేది కాదనలేని వాస్తవం. కానీ ప్రభుత్వాలకు మద్యాదాయమే మహా ప్రసాదంగా మారిపోయింది. యేడాది యేడాదికి పెంచుకుంటూపోతున్నారు.సమాజం ఏమైనా ప్రజారోగ్యం ఏమైనా తమకేమి అన్నట్లు ఆదాయమే లక్ష్యంగా ప్రభుత్వాలు దిగజారిపోయాయి.మద్యం వ్యాపారుల మధ్య పోటీపెట్టి రుసుము పెంచుకుంటున్నారు. దీంట్లో పెట్టిన పెట్టుబడిని తిరిగి రాబట్టుకునేందుకు కొందరు వ్యాపారులు నక్షత్రహోటళ్లు, క్లబ్‌లు, పబ్ యజమానులు వినియోగదారులను ఆకర్షించేందుకు రకరకాల పద్ధతులను అవలంబిస్తున్నారు. అందులో భాగంగా ఎక్కువ కిక్ ఇచ్చేందుకు మద్యంలో, సిగరెట్‌లలో మాదకద్రవ్యాలను నింపి అందిస్తున్నారు. దీనికితోడు దేశంలోని కొన్ని నగరాల్లో రష్యా, ఉజ్బెకిస్థాన్ తదితర దేశాల నుంచి అందమైన యువతులను తీసుకువచ్చి నాట్యం పేరుతో అర్ధనగ్నంగా చిందులు వేయిస్తున్నారు.మద్యం, మాదకద్రవ్యాల మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియకుండా పోతున్నది. గతవారంలో ఆంధ్రప్రదేశ్ ప్రకాశంజిల్లాలో ఒక మెడికల్ కాలేజీలో విద్యార్థుల మధ్య ఏర్పడిన వివాదం ఎంతటి తీవ్ర పరిస్థితులకు దారితీసిందో చూస్తుంటే ఆవేదన కలగకతప్పదు. మెడిసిన్ లాంటి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్న విడియోను టీవీల్లో చూసినవారంతా విస్తుపోతున్నారు.అక్కడే కాదు ఆతర్వాత కర్నూలు జిల్లాలో ఒక కాలేజీలో విద్యార్థుల వద్ద మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. ఇక నక్షత్రాల హోటళ్లలో, క్లబ్‌ల్లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొనడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. అదే నాగరికత అనిభావించి అందులో మునిగితేలుతున్నారు. పండుగల సందర్భంగా కొందరు పబ్ యజమానులు ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక కార్యక్రమాల్లో ప్రదర్శిస్తున్న నృత్యాలు, వెకిలి చేష్టలు విషసంస్కృతికి పరాకాష్టగా చెప్పొచ్చు. మొత్తం మీద ఇదే మనసంస్కృతిగా భావించేదురదృష్టపు రోజులు దాపురించాయి.నగరాల్లోనే కాదు పట్టణాలుదాటి క్రమేపీ జిల్లాలు, మండలాలు, చివరకు గ్రామాలకుకూడా ఈ పాశ్చాత్య సంస్కృతి ప్రభావం సోకుతుంది. గ్రామీణ జనజీవన స్రవంతిలో భాసిల్లుతున్న మనసంస్కృతి,సంప్రదాయాలు నాగరికత వెల్లువలో కొట్టుకుపోతున్నాయి.వాటి స్థానంలో డిస్కో, కేబరే, క్లబ్, రికార్డు డాన్సులు ప్రత్యక్షమవుతున్నాయి. ఇందులో మాదకద్రవ్యాలు చోటు చేసుకుంటుండడంతో యువత బలైపోతున్నది. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఈ సంస్కృతి అంతకంతకు మించిపోతున్నది. మరొకపక్క లైంగిక నేరాలు పెరిగిపోతున్నాయి. దేశవ్యాప్తంగా జరుగుతున్న హత్యల్లో సెక్సువల్‌కు సంబంధించిన నేరాలు అధికశాతం ఉన్నట్లు పోలీసుల రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఈ నేరాలు పెరగడానికి ఈ విషసంస్కృతి కూడా ఒకకారణమని అధికారులుకూడా అంగీకరిస్తున్నారు. ఈ విషసంస్కృతిని రూపుమాపేందుకు ప్రభుత్వంతోపాటు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, మేధావులు నడుం కట్టాలి. ప్రజల భాగస్వామ్యమే మన సంస్కృతి పరిరక్షణకు ఏకైక మార్గం.

ధర్మాత్ముడైన మనిషి మంచి గంధపు చెట్టు వంటివాడు. తనను నరికే గొడ్డలికి కూడా అది సువాసన ఇస్తుంది.



తులసీదాస్

మన జీవితాలను ప్రకాశవంతం చేసుకోవచ్చని మహాత్ముల జీవితాలు గుర్తు చేస్తాయి.



లాంగ్‌ఫెలో

## ప్రజావాక్కు



### నాయకులు సర్దుకుపోవాలి

కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు,అసమ్మతి అసంతృప్తి, అవగాహనారాహిత్యం వంటివిఎక్కువగా ఉంటాయి. ఎన్నికల్లో విజయం సాధించిపార్టీ అధికారంలోకివస్తే ముఖ్యమంత్రి పదవి కోసం కొట్టుకోవటం వలనఇవన్నీ మరింత ఎక్కువ అవుతాయి. ఈకారణంగా ప్రభుత్వాలు కూడా పతనమవుతుం టాయి. ఆ మధ్య కర్ణాటక,మధ్యప్రదేశ్,పంజాబ్‌రాష్ట్రాలలో అదే జరిగింది. అయితే తెలంగాణలో అలాజరగకుండా జాగ్రత్తపడాలి. రాష్ట్రంలో ఒకవేళ పార్టీ అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి పదవి కోసం కొట్లాడుకోవడం, అసమ్మతినిరాజేయటం, అసంతృప్తితో పార్టీకి రాజీనామా చేయడం వంటి పనులకు స్వస్తి పలకాలి. ముఖ్యమంత్రి ఎవరైనా వారికి మద్దతు పలికి పాలనలో వారికి సహకారం అందించాలి. ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి. అవినీతికి తావులేని స్వచ్ఛమైన పాలన అందించాలి. అలాఅయితేనే బట్టి విక్రమార్క చేసిన పాదయాత్రకి, రేవంత్‌రెడ్డి, బిఆర్‌ఎస్ ప్రభుత్వంపై చేసిన పోరాటాలకి, కొనుగోలు వ్యూహాలకు, కార్యకర్తలు పడ్డ శ్రమకి తగిన ఫలితం లభించినట్లు అవుతుంది.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### తారుమారైన అంచనాలు

భారత్ క్రికెట్ జట్టు 1983,2011 వరల్డ్ కప్ మ్యాచ్‌లనే కాకుండా ఇంకా చాలా వన్డే మ్యాచ్‌లను శనివారం తేదీల్లో ఆడి గెలిచింది.టీమ్ ఇండియాకి శనివారం అచ్చొచ్చినరోజు. 2023 వరల్డ్ కప్‌ఫైనల్ మ్యాచ్‌ను కూడా శనివారం నిర్వహించి ఉంటే బాగుండేది. శనివారం సెంటిమెంట్‌తో భారత జట్టు వరల్డ్ కప్‌ను కచ్చితంగా గెలుచుకుని ఉండేది. అది జరగలేదు. టీమ్ ఇండియా కోట్లాది మంది భారతీయులను తీవ్ర నిరాశకు గురిచేసింది. స్వదేశంలో అదీ ప్రధానమంత్రి పేరుతో ఉన్న మైదానంలో టీమ్ ఇండియా ఓడిపోయింది. వరల్డ్‌కప్ ప్రారంభానికి చాలాముందునుంచే ఈమెగా టోర్నమెంటు విజేతలం మనమే వరల్డ్‌కప్ మనదే అంటూ ఎంతో నమ్మకంతో చెప్పుకుంటూ వచ్చారు. అయితే చివరికి ఏమైంది అంచనాలు తప్పయ్యాయి.

-మిథునం, హైదరాబాద్

### విచ్చలవిడిగా వీధికుక్కలు

విచ్చలవిడిగా వీధి కుక్కలు పట్టణాల్లో, గ్రామాల్లో విస్తరించి ఉన్నాయి. కావున వెంటనే అధికారులు, ప్రభుత్వం వాటిపై చర్యలుతీసుకోవాలి.పెద్దవాళ్ళ,చిన్నపిల్లలు స్కూల్ నుండి వచ్చే వాళ్లకు చాలా భయంగా మారింది. కుక్కలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి.

- దేవులపల్లి రమేశ్, నంగునూర్, సిద్ధిపేటజిల్లా

### మద్దతుగా నిలవాలి

భారత రాజ్యాంగం ప్రకారం 25 సంవత్సరాలు నిండిన వారు ఎవరైనా సరేఎన్నికల్ల పోటీ చేయవచ్చు.కానీ ఇప్పుడున్న సమాజంలో డబ్బు బలం లేకుండా ఎన్నికల్లో పోటీ చేయడం కష్టం. అందువల్ల యువత రాజకీయాల్లోకి రాలేకపోతున్నారు. ఒకవేళ స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగిన వారిపై కొంత మంది రాజకీయ నాయకులు వారికున్న అధికారమదంతో దాడులు చేయించడం, వేధింపులకు గురి చేయడం వంటి నీచమైన పనులు చేస్తున్నారు. ప్రస్తుతమున్న అసమర్థ రాజకీయ నాయకుల పనితీరుకు ఇది నిదర్శనం. ఇందుకు కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తోన్న శిరీష అనే అమ్మాయే ఇందుకుఉదాహరణ. ప్రస్తుతం తనుఇలాంటి వేధింపులనే ఎదుర్కొంటోంది.అందరి నాయకులవలె ఎన్నికల్లో గెలవడానికి అడ్డదారులు తొక్కి,కోట్ల రూపాయలను ఖర్చు చేయకుండా ప్రజలు ఇచ్చి చందాలతో ఎన్నికల ప్రచారం చేస్తూ నేటి యువతికి ఆదర్శంగా నిలుస్తోంది. అసలు తను గెలుస్తుందో లేదో తనకే తెలీదు.కానీ ప్రచారంలో ప్రజల నుంచి ఎక్కువ ఆదరణ వస్తుండడంతో ఇతర పార్టీల అభ్యర్థులు తనకి అడ్డంకులు సృష్టిస్తున్నారు.రాజకీయం అనేది వారసత్వం కాదు. అది పౌరసత్వం అనే విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### ఆశపోతుల ఆరాటం

అసెంబ్లీ ఎన్నికల్లో కాకుంటే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశాలు ఉంటాయి.కాని అవకాశాల కోసం ఎవరూ ఎదురు చూడడంలేదు. తమకంత ఓపిక లేదన్నట్టుగా ప్రవర్తిస్తున్నారు. టికెట్ ఇవ్వలేదని తెలిసిన వెంటనే కోపోద్రేక్తులు అవుతున్నారు. సొంత పార్టీ వారినే తిడుతూ నిన్నమొన్నటి వరకు విమర్శించిన పార్టీలోకి వెళ్లి చేరుతున్నారు. వీరు నిజంగా పార్టీ విధేయులై ఉంటే ఇలా ఎప్పటికీ చేయరు. టికెట్ ఎవరికిచ్చినా పార్టీ గెలుపుకోసం పనిచేస్తారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### కబ్జాలను అరికట్టండి

గత కొన్నేళ్లుగా పలువురు చెరువులను ఆక్రమించుకుంటున్నారు. యంత్రాలు పెట్టి చదును చేసి నిర్మాణాలను చేపడుతున్నారు. భూముల ధరలు పెరగడంతో చివరికి రహదారులను కూడా కబ్జా చేసి దారుణాలకు పాల్పడుతున్నారు.స్థానిక అధికారులు సర్వేచేసి ఆక్రమణలను తొలగించాలి.భూ కబ్జాలు చేసి స్థిరనివాసం ఏర్పర్చుకుంటున్నవారిని కఠినంగా శిక్షించాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా


ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# తగ్గిపోతున్న గుణాత్మక రాజకీయాలు!

**నేర చరిత ఉన్న రాజకీయ నాయకులకు పార్టీ టికెట్లు ఇవ్వకుండా ఎన్నికల సంఘం కూడా తగుచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. రాజకీయాల్లో డబ్బు, మద్యం తీసుకోకుండా ప్రతి ఒక్కరూ విధిగా బాధ్యతలు నిజాయితీగా ఓటు వేసినప్పుడే ప్రశ్నించడానికి అవకాశం ఉంటుంది. పనిచేయకుండా అమలు కాని వాగ్దానాలు ఇస్తే ఓటర్లు కూడా ఓడిస్తారనేటువంటి ఒక అభిప్రాయాన్ని కూడా రాజకీయ నాయకుల్లో బలంగా కలిగిస్తే ఓటర్లు కొంత విజయం సాధించినట్లే. ఓ రకంగా గుణాత్మక రాజకీయాలు కూడా రాజకీయాలను ప్రభావితం చేయడంతోపాటు సుపరిపాలనను కూడా కొంతవరకు ఉపయోగపడతాయనే అంశాన్ని ప్రతి ఒక్కరు గ్రహించి ముందు ఓటుని నిజాయితీగా బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.**

డాక్టర్ కందగట్ల శ్రవణ్‌కుమార్

తెలంగాణలో నేటి పరిస్థితుల్లో రాజకీయాలు అనేక మలుపులకు దారి తీస్తున్నాయి. ఎందుకంటే 1980-90 సంవత్సరాలలో రాజకీయాలు చాలా గుణాత్మకంగా ఉన్నాయి. కానీ ఇప్పుడు అవి గుణాత్మకంగా కంటే 'పరిమాణాత్మకంగా' మారుతున్నటువంటి తరుణం నేడు కనిపిస్తుంది. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదం నుండి ప్రజలు ఎన్నికలకు వాడుకునే ఓటు బ్యాంకుగా మారుతున్నటువంటి రాజకీయాలు నేడు తెలంగాణలో చూస్తున్నాం. రాజకీయాలంటే డబ్బు, మద్యం, పలు ప్రలోభాలకు గురి చేయడం, అమలు చేయని వాగ్దానాలు, హామీలు ఇవ్వడం, అవసరాల కోసం పార్టీలు మారడం వారి గెలుపుకై మరొక పార్టీని నిందించడం, కుల,మతాల విద్వేషాలను రెచ్చగొట్టడం,అవసరమైనప్పుడు వాటిని మచ్చిక చేసుకోవడం లాంటి అనేక అంశాలు నేడు రాజకీయాల్లో చూస్తున్నాం. కానీ ఇలాంటి రాజకీయాలు దీర్ఘకాలికంగా ఎటువంటి ప్రయోజనాలను ఇవ్వవు. సమాజంలో ఉన్నటువంటి నేటి యువత వీటిని గమనిస్తూ రాజకీయాలు అంటే ఇదే అనే సందేహంలో కూడా ఉండే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా తెలంగాణ లాంటి రాష్ట్రంలో గత పదేళ్లలో జరుగుతున్నటువంటి రాజకీయాలు అనేక పరిణామాలకు చోటు చేసుకున్నాయి. ఈ పరిణామాల దృష్ట్యా గుణాత్మక రాజకీయాలు తెలంగాణలో తగ్గిపోతున్నాయని ప్రజలలో నేడు చర్చ జరుగుతుంది. సాధారణంగా చాలా కాలం నుండి రాజకీయాల్లో పోటీ చేసే అభ్యర్థుల్లో ఎక్కువ శాతం మంది నేరచరిత నేపథ్యం ఉన్న అభ్యర్థులకు పార్టీలు టికెట్స్ కేటాయిస్తున్నాయి. ఇటీవల 'ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్' ప్రకటించినటువంటి నివేదిక ప్రకారం 119 నియోజకవర్గాల్లో బిఆర్‌ఎస్, కాంగ్రెస్,బిజెపి,ఎంఐఎం ఈ నాలుగు పార్టీల నుండి మొత్తం 360 మంది అభ్యర్థులు పోటీలో ఉంటే వారిలో 226మందికి నేరచరిత్ర ఉంది అని పేర్కొన్నారు. బిఆర్ ఎస్‌లో 50 మందిపై 120కేసులు నమోదు అయితే, కాంగ్రెస్ పార్టీలో 84 మందిపై 540 కేసులు, బిజెపిలో 78 మందిపై 549 కేసులు, ఎంఐఎంలో ఆరుగురుపై 11 కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. అయితే నేరచరిత్ర ఉన్న అభ్యర్థులకు టికెట్లు ఇవ్వడం వల్ల ప్రజల్లో నాయకులపై పార్టీలపై విశ్వాసం తగ్గిపోయే అవకాశం ఉంది. సమాజంలో ఉన్న ప్రజలకు యువతకు పార్టీలపై అభ్యర్థులపై నమ్మకం సన్నగిల్లే ప్రమాదం కూడా ఉంటుంది. కాబట్టి రాజకీయ పార్టీలు మంచి అభ్యర్థులను తమ అభ్యర్థులుగా ప్రకటిస్తే మంచిదని ప్రజలు చాలారోజుల నుంచి అభిప్రాయపడుతున్నారు.ఎన్నికలంటే డబ్బుతో కూడుకున్న వ్యవహారం అని పోటీ చేయడానికి అభ్యర్థులలో లక్షల్లో కాకుండా కోట్లలో ఆదాయం ఆస్తులు ఉండాలనే భావన నేటి యువతలో, ప్రజల్లో కూడా ప్రస్తుత పార్టీలు ఒక అభిప్రాయాన్ని ఏర్పరుస్తున్నాయి. ఎందుకంటే ఒకప్పుడు తక్కువ ఖర్చుతో పోటీచేసి అభ్యర్థి గుణగణాలు, వెనుక ఉన్న పార్టీ బట్టి గెలిచేవారు. కానీ ఇప్పుడు ఓటర్లకు డబ్బు, మద్యం, పలు, అవసరాలు తీర్చి ఓటు బ్యాంకులు సాధించుకోవాలని పలు పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. కాబట్టి ఎన్నికల్లో ఖర్చుచేసే డబ్బు కూడా విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా ఇది తెలంగాణ రాష్ట్రంలో ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువ ఉందని తెలుస్తుంది. ఎందుకంటే ఉత్తరాది రాష్ట్రాల్లో ఒక ఎమ్మెల్యే కావడానికి లక్షల్లో మాత్రమే ఖర్చుచేస్తే సరిపోతుంది. కానీ తెలంగాణ లాంటి రాష్ట్రంలో లక్షల్లో ఖర్చు చేసినా కనీసం కార్పొరేట్ కూడా అవ్వలేరని ముఖ్యంగా ఇది తెలంగాణ రాష్ట్రంలో ఇతర రాష్ట్రాల కంటే ఈపరిస్థితి ఎక్కువ ఉందని తెలుస్తుంది. ఈ మధ్య కాలంలో ఎన్నికల సంఘం ఐదురాష్ట్రాలు ఎన్నికల కోడ్ సందర్భంగా తనిఖీల్లో విలువైన వస్తువులు, నగదు,మద్యం,డ్రగ్స్, ఆభరణాలు స్వాధీనం చేసినట్టు పేర్కొంది. అందులో అత్యధికంగా తెలం



గాణలోనే దాదాపు 659 కోట్ల నగదును పట్టుకున్నారని తెలిసింది. అంటే దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో పట్టుకున్న నగదు కానీ, ఖర్చుపెట్టే డబ్బు కానీ ఎక్కువ ఉందని అర్థమవుతుంది. ఇలా కొనసాగితే సామాన్యులు, మధ్యతరగతి ప్రజలు ఎన్నికల్లో పోటీచేసే అవకాశం లేకుండాపోతుంది. ప్రజాస్వామ్యంలో సాధారణ మనిషి కూడా పోటీ చేసేస్థాయికి ఎదిగినప్పుడే ఆ రాజకీయాలు గుణాత్మకంగా సాగినట్టుకానీ ఆ పరిస్థితులు నేడు తెలంగాణలో కనిపించడం లేదు.అమలు కానీ హామీలు, వాగ్దానాలు ఈ మధ్య అన్నిపార్టీలు ఒక పార్టీనిచూసి మరొకటి ప్రజలకు అధికారంలోకి వస్తే అమలు కానీ ఉచిత హామీలు, వాగ్దానాలు చేస్తూ ప్రజలను సోమరులుగా చేసే తప్పుడు హామీలను కూడా ఇస్తున్నాయి. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి, దేశఆర్థిక, సామాజిక పరిస్థితులను మార్చడానికి కావలసినటువంటి కొన్ని పథకాలు, ప్రజాసంక్షేమం కోసం కొన్ని విధానాలను ప్రజలు కోరుకుంటున్నారు అవి కాకుండా కులాలవారీగా, మతాలవారీగా, సంఘాల వారీగా పలువాగ్దానాలు అన్ని పార్టీలు ఇస్తున్నాయి. వాటి అమలు సాధ్యాసాధ్యాలని పట్టించుకోవడం లేదనే విమర్శ అన్ని పార్టీలకు ఉంది. రాజకీయాల్లో పోటీ చేసే అభ్యర్థులు కానీ పార్టీ ముఖ్య నాయకులు తమ పార్టీ అధికారంలోకి వస్తే ఏం చేస్తుంది? ఎలా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లుతుంది? అని ఒక దూరదృష్టితో కూడిన విజన్‌ని ప్రజల్లో చెప్పకుండా ఇతర పార్టీలను దూషిస్తూ, ఇతర పార్టీలకు సంబంధించినటువంటి అంశాలను ఎక్కువగా ఫోకస్ చేస్తూ వ్యక్తిగత విమర్శలు, దూషణలు తోటే ప్రచారాన్ని చేస్తున్నాయి. ప్రజలకు చేయాల్సినటువంటి పనులను గాలికి వదిలేసి ఎక్కువ మంది నాయకులు పక్కపార్టీలను నిందిస్తూ ప్రచారాన్ని సాగిస్తున్నాయి. దీనివల్ల ప్రజలు ఏం కోరుకుంటున్నారు, వారికి ఏంచేయాలనే ఒక లక్ష్యం పూర్తిగా అందరికి చేరదు. ఎందుకంటే రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలకంటే సామాజిక సంక్షేమం కోసం చెప్పే మాటలే ప్రజల్ని ఆలోచింపచేస్తాయి. ఎన్నికలంటే ప్రచారాలు ఓటు బ్యాంకును తమ వైపునకు తిప్పుకునే విధంగా చేసే వాగ్దానాలు, హామీలు డిక్లరేషన్లు ఉంటాయి. ప్రజలు కూడా వీటిని తమ ప్రాంతాలకు సంబంధించినటువంటి అభివృద్ధి కోణంలోనే చూడాలేతప్ప కుల, మత, సంఘాలవారీగా తమ అవసరాలు తీర్చేవిధంగా గానీ, డబ్బు కోసం, మద్యం కోసం ఓటు వేస్తే ఐదు సంవత్సరాలు బాధపడాల్సివస్తుంది.పోటీచేసే వ్యక్తి బలమైన వ్యక్తి లేకపోతే బలమైన పార్టీ నుండి వచ్చాడా అనే విషయాన్ని ఆలోచించకుండా గెలిపిస్తే మంచి చేస్తాడా? మన సమస్యలపై పోరాడుతాడా అనే విషయాన్ని గమనించి డబ్బు తీసుకోకుండా నిజాయితీగా ఓటు వేసే చైతన్యం ఓటర్లలో మరింత రావాల్సిన అవసరం ఉంది. కొంతమంది ప్రలోభాలకు లొంగి డబ్బు తీసుకొని ఓటు వేస్తే ఆ ప్రభావం మీద ప్రజలందరిపై కూడా పడే ప్రమాదం ఉంది. చివరగా పది సంవత్సరాలకు ముందు ఉన్న రాజకీయాలకు నేటి రాజకీయాలకు చాలా వ్యత్యాసం ఉందని చాలా మంది ప్రజలు బాధపడుతున్నారు. ఎందుకంటే అప్పుడు, ఇప్పుడు జరుగుతున్నటువంటి వ్యత్యాసాన్ని ప్రజలు గమనించారు. రాజకీయాలంటే కేవలం ప్రజలని ఐదేళ్లకోసారి తప్పుడు వాగ్దానాలు ఇస్తూ ఓట్లుపడే వరకు వారికి కావలసిన హామీలు ఇస్తూ తర్వాత గాలికి వదిలేసే రాజకీయ వ్యవస్థ ఉన్నంతకాలం ఈ సమాజంలో రాజకీయాల పట్ల అందరికీ మంచి అభిప్రాయం ఏర్పడదు. అదే విధంగా పనిచేయని సంక్షేమం కోసం పోరాడని, అమలు కానీ హామీలను ఇస్తున్న రాజకీయ నాయకులను, పార్టీలను చిత్తుగా ఓడించాల్సినటువంటి బాధ్యత ఓటర్లపై కూడాఉంది. నేర చరిత ఉన్న రాజకీయ నాయకులకు పార్టీ టికెట్లు ఇవ్వకుండా ఎన్నికల సంఘం కూడా తగుచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. రాజకీయాల్లో డబ్బు, మద్యం తీసుకోకుండా ప్రతి ఒక్కరూ విధిగా బాధ్యతలు నిజాయితీగా ఓటు వేసినప్పుడే ప్రశ్నించడానికి అవకాశం ఉంటుంది. పనిచేయకుండా అమలు కాని వాగ్దానాలు ఇస్తే ఓటర్లు కూడా ఓడిస్తారనేటువంటి ఒక అభిప్రాయాన్ని కూడా రాజకీయ నాయకుల్లో బలంగా కలిగిస్తే ఓటర్లు కొంత విజయం సాధించినట్లే. ఓ రకంగా గుణాత్మక రాజకీయాలు కూడా రాజకీయాలను ప్రభావితం చేయడంతోపాటు సుపరిపాలనను కూడా కొంతవరకు ఉపయోగపడతాయనే అంశాన్ని ప్రతి ఒక్కరు గ్రహించి ముందు ఓటుని నిజాయితీగా బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

# అక్షరాస్యత శాతాన్ని పెంచడం ఆవశ్యకం

డి.జె.మోహన్

ఒక వ్యక్తి ఆర్థిక, సామాజిక, సాంఘిక అభివృద్ధి ఆ వ్యక్తి విద్యాస్థాయి మీద ఆధారపడి ఉంటుందనేది కాదనలేని నిజం. ఇది వ్యక్తికే కాకుండా కుటుంబానికి, ప్రాంతానికి, దేశానికి, ప్రపంచానికి ఆపాదించవచ్చు. అభివృద్ధి చెందిన దేశాలలో ఉండే ప్రజల అక్షరాస్యతా శాతం కచ్చితంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో నివసించే ప్రజల అక్షరాస్యత కంటే ఎక్కువగానే ఉంటుంది. అక్షరాస్యతా శాతాన్ని లెక్కించడానికి అక్కడ ఉండే ప్రజలలో చదవడం, రాయడం వచ్చే వారిని అక్షారస్యులుగా పరిగణిస్తున్నారు. ఇది ఒకకోణం మాత్రమే. మరో కోణంలో చూస్తే ఇప్పుడున్న ప్రపంచ ప్రజల ఆలోచనా సరళిలో విప్లవాత్మకమైన ఆధునిక పోకడలు వచ్చిచేరాయి. అందువలన అక్షరాస్యులు నిర్వచనాన్ని మార్చవలసిన అవసరం ఉంది. కానీ ఇప్పుడున్న గణాంకాలన్నీ కూడా కేవలం పై రెండు అంశాల ప్రాతిపదికనే లెక్కించబడ్డాయి. ముందుగా ఈ గణాంకాలు ఎలా ఉన్నాయో చూస్తే ప్రపంచవ్యాప్తంగా 2020 సంవత్సరం ప్రాతిపదికగా సుమారు 763 మిలియన్ల మంది యువకులు,పెద్దలకు ప్రాథమిక అక్షరాస్యతా నైపుణ్యాలు లేవు.15 సంవత్సరాలపైబడి ఉండే పురుషుల అక్షరాస్యతా రేటు 90 శాతం కాగా, స్త్రీలు 82.7 శాతంతో పురుషుల కంటె కొంచెం తక్కువ శాతంతో వెనుకబడి ఉన్నారు. దేశానికి, దేశానికి ఈ గణాంకాలలో కొంత తేడా ఉండడం మనం గమనించవచ్చు. ఈ గందరగోళానికి కారణం చాలా దేశాలు ప్రతిసంవత్సరం తమ అక్షరాస్యతను నివేదించవు. అలాగే చాలా దేశాలు అక్షరాస్యతగా అర్హత పొందే వాటిపై సరిపోలని నిర్వచనాలను కలిగి ఉన్నాయి. అభివృద్ధి చెందిన దేశాలు దాదాపు ఎల్లప్పుడూ 96శాతం లేదా అంత కంటే ఎక్కువ వయోజన అక్షరాస్యత రేటును నమోదు చేస్తుంటే దీనికి విరుద్ధంగా తక్కువ అభివృద్ధి చెందిన దేశాలు సగటు అక్షరాస్యత రేటు 65శాతం మాత్రమే నమోదు చేశాయి. నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్(ఎన్.ఎస్.ఓ)వారు విడుదల చేసిన డేటా ప్రకారం 2021 నాటికి భారతదేశ సగటు అక్షరాస్యత రేటు 77.70 శాతంగా నమోదయింది. ఇందులో పురుషులు 84.70శాతం స్త్రీలు70.30శాతంగా ఉన్నారు. అలాగే 2019-21లో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్.హెచ్.ఎఫ్.ఎస్)-5 విడుదల చేసిన గణాంకాల ప్రకారం 15 నుండి 49 సంవత్సరాల వయస్సుగల పురుషులలో 87.4 శాతం, మహిళల్లో 71.5శాతం అక్షరాస్యత కలిగి ఉన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశ మొత్తం జనాభాలో 76.34 కోట్ల మంది అక్షరాస్యులు ఉన్నారు. వీరిలో పురుషులు 43.46 కోట్లు కాగా మహిళల 32.8 కోట్ల మంది ఉన్నారు.దేశం మొత్తం అక్షరాస్యత శాతం 72.9 శాతం. ఇందులో పురుషుల అక్షరాస్యత రేటు 80.89 శాతం, స్త్రీల అక్షరాస్యతరేటు 64.64శాతం జాతీయస్థాయిలో 16.25శాతం పాయింట్లు లింగ వ్యత్యాసాన్ని ఇదిసూచిస్తుంది.రాష్ట్రాల వారీగా చూసుకుంటే కేరళ 96.2 శాతంతో అత్యధిక అక్షరాస్యత రేటు కలిగిన రాష్ట్రంగానూ,ఆంధ్రప్రదేశ్ 66.4 శాతంతో చివరనఉంది. ఆంధ్రప్రదేశ్‌లో పురుషుల అక్షరాస్యత రేటు 73.4 శాతం, స్త్రీల అక్షరాస్యత రేటు 59.5 శాతంగా నమోదు చేయబడింది. తెలంగాణలో సగటు అక్షరాస్యతరేటు 72.8 శాతం వీరిలో పురుషుల అక్షరాస్యతా రేటు 80.5శాతం,మహిళల అక్షరాస్యతరేటు 65.1 శాతంగా ఉంది. మనదేశంలో మొత్తం అక్షరా స్యత రేటు 77.7 శాతం. ఇందులో గ్రామీణ ప్రాంతాల రేటు 73.5 శాతంగానూ, పట్టణ ప్రాంతాలరేటు 87.7శాతంగా ఉంది. గ్రామీణప్రాంతంలో ప్రాథమిక స్థాయివరకు 20.9శాతం,అప్పర్ ప్రైమరీవరకు 17.2 శాతం సెకండరీ,హైయర్ సెకండరీ వరకు 24.9శాతం, గ్రాడ్యుయేషన్ వరకు 5.7శాతం చదివిన వారు ఉన్నారు. ఇదే పట్టణ ప్రాంతాలలో తీసుకుంటే ప్రాథమికస్థాయివరకు 14.7శాతంఉన్నతస్థాయి వరకు 14శాతం,సెకండరీ స్థాయి వరకు 35.8శాతం, గ్రాడ్యుయేషన్ స్థాయివరకు 21.7శాతం మంది చదివినవారు ఉన్నారు.మనదేశం వందశాతం అక్షరాస్యత రేటు సాధించడానికి ఎన్నోసవాళ్లు ఎదుర్కోవాలి.అన్నిటికన్నా పెద్దసవాళ్లు పేదరికం, ఆర్థిక అసమానత. పేదలు కేవలం పొట్ట పోషించుకోవడం పైనే దృష్టి పెడతారు.అలాగే గిరిజన ప్రాంతాలలో నివసించే ప్రజలు, సామాజికంగా కట్టు బాట్లు, మూఢనమ్మకాలు ఎక్కువగల కొన్ని వర్గాలలో బాలికలను బడికి పంపించరు. అధిక జనాభా కూడా ఒక అడ్డంకిగా నిలుస్తుంది. విద్య ఉమ్మడి జాబితాలో ఉన్న కారణంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపై ఎక్కువ బడ్జెట్‌ని కేటాయిస్తున్నాయి. అందరికి పాఠశాలను అందుబాటు లోకి తెచ్చింది. అయినా ప్రజలలో అవగాహన, చైతన్యం లేనంత వరకూ వందశాతం అక్షరాస్యత సాధించడం కష్టం. ●

# ఆర్థిక విధానాల్లో లోపంవల్లే పెరుగుతున్న పేదరికం!



సిహెచ్ వి ప్రభాకర్‌రావు

ఎన్నికలు రాగానే అన్ని పార్టీలకు, నాయకులకు ప్రజల పేదరికం, సమస్యలు గుర్తుకొస్తాయి. అన్ని రోజులు ఒకేలా ఉండయని, ప్రజలు కూడా ఎంతో కొంత తమ బాగోగుల గురించి ఆలోచిస్తారనే ఇంగితజ్ఞానం లేని రాజకీయ పార్టీలు, ఓట్లు దండుకోవడానికి ఎన్ని పాట్లుపడాలో అన్నీ ఫీట్లు వేస్తారు. ప్రతి మనిషికి కావాల్సిన కూడు, గుడ్డ, నీడ కల్పించడంలో విఫలం అయిన ప్రభుత్వాలు, మళ్లీ ఎన్నికల్లో అవే హామీలను కొత్త పేర్లతో గుప్పిస్తూ ప్రజలను మోసం చేయడానికి ధైర్యంగా ముందుకు వస్తున్నాయి. పింఛన్లు, రైతుబంధు, దళిత బంధు, బిసిబంధు, మరో బందు అనే పేర్లతో ప్రజలకు వ్యక్తిగత సహాయం చేసి, ఎన్నికల్లో లబ్ధి పొందాలనే లక్ష్యంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్న రాజకీయ పార్టీలకు సరైన ఆర్థిక విధానాలు లేకపోవడంతో, దేశ ప్రగతి తిరోగమన దిశలో సాగుతుందనే ప్రచారం జరుగుతుంది.ఆర్థిక విధానాలలో ముందుచూపులేని ఉపాధి కల్పన విధానాలు లేకపోవడమే యువతకు, నిరుద్యోగులకు శాపంలా మారింది. కాంగ్రెస్, బిజెపి పార్టీలు గత 75సంవత్సరాలుగా కేంద్రంలో కాంగ్రెస్, తెలుగుదేశం, బిఆర్‌ఎస్, డిఎంకె, సమాజ్‌వాది పార్టీ, ఆర్‌జెడి, కమ్యూనిస్టుపార్టీలు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నా, రోజురోజుకూ దేశంలో పేదరికం పెరిగిపోతుంది. గతంలో ఇందిరా గాంధీ పేదరికాన్ని నిర్మూలించాలి అనే నినాదంతో అధికారంలోకి వచ్చినా, ఆ తరువాత కాలంలో మారిన ప్రపంచ పరిస్థితుల నేపథ్యంలో ఆర్థిక సరళీకరణ విధానాల నేపథ్యంలో ప్రచారం పెరిగింది. ప్రసార, సమాచార మాధ్యమాల పెరుగుదలతో ప్రపంచమంతా ఒక కుగ్రామంలా మారిందనే ప్రచారం జరుగుతుంది.కానీ అదే కాలంలో పేదరికం కూడా అంతకంటే వేగంగా పెరుగుతుంది. భారతదేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేని పనులను చేసి, ప్రజలకు మరింత ఉన్నతమైన జీవితాన్ని అందిస్తాననే హామీతో అధికారంలోకి వచ్చిన బిజెపి పాలనలో గత తొమ్మిదిన్నర ఏళ్లలో దేశంలో పేదరికం పెరిగింది. కానీ తగ్గలేదు. అంకెల గారడీతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేసినా, ఇటీవల దేశప్రధానే స్వయంగా 80కోట్ల మంది ప్రజలకు ఉచితంగా మరో ఐదేళ్లపాటు ప్రతి ఒక్కరికి ఐదు కిలోల బియ్యం ఇస్తామని చేసిన ప్రకటనే దేశ ప్రజల ఆర్థిక స్థితికి అద్దంపడుతుంది. అధికారంలో ఉన్నవారు ఎవరైనా క్షేత్రస్థాయిలో జరుగుతుంది మాత్రం ఒకటే. పేదవారి



జీవితాలు మరింత పేదరికంలో మగ్గిపోవడమే.భారతదేశ ఆర్థిక ప్రగతి శరవేగంతో పరిగెడుతుందని, ప్రపంచంలో ఐదోవ ఆర్థిక వ్యవస్థగా ఏదిగామని, మరో రెండేళ్లలో ఐదు ట్రిలియన్లకు ఎదుగుతామని, ఇదో గొప్ప విజయమని బిజెపి ప్రభుత్వం, నాయకులు ప్రచారం చేసుకొంటున్నారు.అలాగేరాష్ట్రాలలో ఉన్న ఆయా పార్టీల ప్రభుత్వాలు కూడా తమహయాంలో రాష్ట్ర ప్రగతి మూడుపువ్వులు, ఆరుకాయలుగా ఎదిగిందని ప్రజలు ఎంతో అభివృద్ధి చెందారని ప్రకటించుకొంటున్నాయి. దేశం ప్రపంచంలోనే గొప్పగా అభివృద్ధి చెందుతుందనే ప్రచారం జరుగుతున్నా వాస్తవానికి దేశంలో ప్రజల పరిస్థితి రోజురోజుకూ దిగజారిపోతుందని ప్రభుత్వ లెక్కలే చెపుతున్నాయి.ఐక్యరాజ్యసమితి, ఐఎంఎఫ్ కానీ దేశంలోని గణాంకశాఖ విడుదల చేస్తున్న వివరాలను పరిశీలించినా ఈ విషయం స్పష్టం అవుతుంది. ఈ నేపథ్యంలో దేశంలోని ఐదురాష్ట్రాల ఎన్నికల్లో నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యాయి. తెలంగాణలో మరో రెండు,మూడు రోజుల్లో ఎన్నికలు జరగబోతున్నాయి. అన్ని మిజోరాం మినహా మిగతా నాలుగు రాష్ట్రాలలో బిజెపి, కాంగ్రెస్ పోటీ చేస్తుంది. తెలంగాణలో మాత్రం బిఆర్‌ఎస్ అధికారంలో ఉండి, కాంగ్రెస్‌తో పోటీ ఇస్తుంది. అన్ని పార్టీల ఎన్నికల మేనిఫెస్టోలుచూస్తే, పేర్లు మారి పథకాలు ప్రకటించారే కానీ మూల సమస్యలైన నిరుద్యోగం, పేదరికం విషయంలో ఎలాంటి ప్రయోజనాత్మక కార్యక్రమాలు చేపడతామనే అంశాన్ని మాత్రం దాటవేస్తున్నాయి. మహిళలకు వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు ఇప్పుడు ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని మరింత పెంచుతామనే హామీ తప్ప యువతకు, నిరుద్యోగులకు శాశ్వత సంపాదన కలిగించే పథకాలు ఏవీ ఈ ఎన్నికల ప్రణాళికలో లేకపోవడం, ఆయా పార్టీలకు సరైన ఆర్థిక విధానాలు లేవని, తాత్కాలికంగా కొన్నివర్గాలకు లంచంగా, సంక్షేమ పథకాల పేర ఇచ్చి, అధికారంలోకి రావడమే పార్టీల పరమావధిగా కనబడుతుంది.పేదల దుస్థితిని ఆర్థిక దృష్టితో కాకుండా, మత,జాతుల పేర కూడా కొన్ని పార్టీలు విభజించి, ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నాయి. ఒక పార్టీని బూచిగా చూపి మరోపార్టీ అల్పసంఖ్యాకులను, దళితులను,విడదీసి, ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారు. ఆర్థికంగానే కాకుండా విద్య, వైద్యంలో కూడా పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయి. పేదరికానికి విద్య ప్రధానం అన్నమాట కూడా నిజమే. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినా, ఇంకా వీరికి సరైన విద్యావకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. ఎన్నికల ప్రణాళికలో ఎన్ని హామీలు ఇచ్చినా, నిజాయితీతో ప్రజలలోని పేదరికాన్ని తొలగించిన రోజే దేశ, రాష్ట్ర ప్రగతికి అవకాశం ఉంటుంది. సరైన ఆర్థిక విధానాలు లేక రోజురోజుకూ సంక్షేమ పథకాల వ్యయం పెరిగిపోయి, ఆర్థిక పరిస్థితి దిగజారిపోయి, దేశమే పేద దేశంగా మారి, మళ్లీ యాభై దశకంలోని పరిస్థితి రాకుండా చూడవచ్చని పరిశీలకులు భావిస్తున్నారు. ●

28-11Pg5exHMNWJQE:Layout 1 1/1/02 5:47 AM Page 1



# ఇజ్రాయెల్-హమాస్ కాల్పుల విరమణ పొడిగింపు?

## సజావుగా సాగిన బందీల విడుదల



**జెరుసలేం, నవంబరు 27:** హమాస్-ఇజ్రాయెల్ మధ్య మరికొంత కాలం కాల్పుల విరమణ కొనసాగే అవకాశాలున్నాయి. ఆదివారంరాత్రి హమాస్ నుంచి కాల్పుల విరమణ పొడిగింపు ప్రతిపాదన రాగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కూడా కొంత సానుకూలంగానే స్పందించారు. తొలుత అంగీకరించిన నాలుగు రోజుల కాల్పుల విరమణ, బందీల మార్పిడి ఒప్పందం కాలాన్ని మరింత పొడిగించాలని ఆదివారం రాత్రి హమాస్ కోరింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ విషయాన్ని టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్ కథనంలో పేర్కొంది. తాత్కాలిక కాల్పుల విరమణ మరికొంతకాలం పొడిగించాలని తాము ఆశిస్తున్నట్లు పేర్కొంది. ఇజ్రాయెల్ జైళ్లలో మగ్గుతున్న మరింత మంది పాలస్తీనీయులను విడిపించడం కోసం దీనిని కోరుతున్నట్లు పేర్కొంది. ఇప్పటికే కుదుర్చుకున్న సంధి గడువు సోమవారం రాత్రితో ముగియనున్నది. ఇప్పటికే ఖతార్, పశ్చిమ దేశాల మధ్యవర్తిత్వంతో ఇజ్రాయెల్-హమాస్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. అక్టోబరు 7న హమాస్ కిడ్నాప్ చేసిన వారిలో దాదాపు 50 మంది మహిళలు, పిల్లలను వదిలిపెట్టగా ఇక ఇజ్రాయెల్ జైళ్లలోని 150 మంది పాలస్తీనా వాసులను విడుదల చేయాల్సి ఉంది. కాగా ఆదివారంనాటికి 39 మందిని హమాస్, 117 మంది ఇజ్రాయెల్ విడుదల చేసినట్టయింది. ఇక ఈ ఒప్పందాన్ని మరికొంత కాలం కొనసాగించాలంటే హమాస్ ప్రతిరోజు 10 ఇజ్రాయెలీలను విడిచిపెట్టాల్సి ఉంది. ప్రతి ఒక్క బందీకి బదులుగా ముగ్గురు పాలస్తీనా వాస్తులను ఇజ్రాయెల్ విడిచిపెట్టాల్సి ఉంటుంది.

అంతకుముందు హమాస్ ప్రతినిధి ఒకరు ఓ ఆంగ్ల వార్తాసంస్థతో మాట్లాడుతూ తమ గ్రూపు కాల్పుల విరమణను మరో రెండు నుంచి నాలుగు రోజులు పొడిగించుకోవాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ లెక్కన హమాస్ మరో 40 మంది వరకు బందీలను విడుదల చేసేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ కూడా ఇటీవల మాట్లాడుతూ సంధి కొనసాగడం, ఆగిపోవడం అనేది కేవలం హమాస్‌పై ఆధారపడి ఉందని ఇజ్రాయెల్‌పై కాదని పేర్కొన్నారు. ఈ సంధితో హమాస్ బలపడుతుందని తెలిసినా కానీ, బందీల సురక్షిత కోసం ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అంగీకరించారని పేర్కొన్నారు. మరోవైపు హమాస్ ప్రకటన వచ్చిన కొద్దిసేపటికే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఓ విడియో సందేశం విడుదల చేశారు. తాను సంధి పొడిగింపునకు సానుకూలంగానే ఉన్నట్లు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌కు వెల్లడించానని తెలిపారు. ఒక్కసారి సంధి ముగిశాక ఐడిఎఫ్ భూతల ఆపరేషన్ పునఃప్రారంభమవుతుందన్నారు. ఇక హమాస్‌ను గాజాలో నామరూపాల్లేకుండా చేస్తామని వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో తాము విజయం సాధిస్తామన్నారు.

# లెస్బోస్ ద్వీపం సమీపంలో మునిగిపోయిన కార్గోషిప్

## 14 మంది గల్లంతు



**ఇస్తాంబుల్, నవంబరు 27:** 'టైటానిక్' సినిమాలో ఆ భారీ నౌక ఎలా మునిగిందో అందరూ చూసే ఉంటారు. అది ఒక మంచుకొండను ఢీకొని సముద్రంలో మునిగింది. సరిగ్గా అలాంటి సీన్ మరోసారి పునరావృతమైంది. కాకపోతే ఇక్కడ మునిగింది కార్గో షిప్. అప్పటివరకూ తన ప్రయాణాన్ని సజావుగా కొనసాగించిన ఆ నౌక ఒక్కసారిగా బోల్తా పడి మునిగిపోయింది. బలమైన ఈదురు గాలుల కారణంగానే ఈ ప్రమాదం సంభవించినట్లు తేలింది. లెస్బోస్ ద్వీపం సమీపంలో ఈ ఘటన జరిగింది. ఆ వివరాల్లోకి వెళితే ఉప్పుతో లోడ్ చేయబడిన ఈ కార్గో షిప్ ఈజిప్ట్‌లోని దేఖీలా నుంచి ఇస్తాంబుల్‌కు బయలుదేరింది. ఇది ప్రభుత్వానికి చెందిన ఓడ. ఇందులో మొత్తం 14 మంది సిబ్బంది ఉన్నారు. వారిలో ఇద్దరు సిరియన్ పౌరులు, నలుగురు భారతీయులు, ఎనిమిది మంది ఈజిప్షియన్లు ఉన్నారు. ఈ నౌక ఎక్కడైతే మునిగిందో అక్కడ ఈదురు గాలుల వేగం 'బ్యూఫోర్ట్ స్కేల్‌లో' 9-10కి చేరుకోవడంతో శనివారమే గ్రీస్‌లోని అనేక ప్రాంతాల్లో నౌకలు పోర్టులకే పోర్టులకే పరిమితమయ్యాయి. కానీ ఈ కార్గోషిప్ మాత్రం వాతావరణ పరిస్థితుల్ని లెక్క చేయకుండా తన ప్రయాణాన్ని కొనసాగించింది. ఈ క్రమంలోనే ఆదివారం తెల్లవారుజామున లెస్‌బోస్‌కు నైరుతి దిశలో 4.5 నాటికల్ మైళ్ల (8.3 కి.మీ.) దిగువకు ఈ కార్గో షిప్ పడిపోయింది. దీంతో అందులోని 14 మంది సిబ్బంది గల్లంతయ్యారు.

ఈ కార్గోషిప్ మునిగిన విషయం తెలిసి ఐదు కార్గోషిప్‌లు, మూడు కోస్ట్‌గార్డ్ నౌకలు, వైమానిక దళం, నేవీ హెలికాప్టర్‌లతోపాటు నేవీ ఫ్రిగేట్ సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. ఇదిలా ఉండగా ఆలివర్ తుఫాన్ అడ్రియాటిక్ సముద్రం నుంచి గ్రీస్‌వైపు కదులుతున్నందున వాతావరణ శాఖ 'పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయని' శనివారమే హెచ్చరికలు జారీ చేసింది. బహుశా ఈ హెచ్చరికల్ని సీరియస్‌గా తీసుకొని ఉంటే.. ఆ కార్గో షిప్ మునిగిపోకుండా సురక్షింతంగా ఉండేది.

# సాయుధ తిరుగుబాటు అంచున సియారా లియోన్

## దేశవ్యాప్తంగా కర్ఫ్యూ..!



**సియెర్రా లియోన్,నవంబరు 27 :** మరో ఆఫ్రికా దేశం సాయుధ తిరుగుబాటు అంచుకు చేరింది. ఆదివారం సియర్రా లియోన్‌లో అరాచకం చోటు చేసుకుంది. ఇప్పటికే తిరుగుబాట్లతో సతమతమవుతున్న ఆఫ్రికా ఖండం ఇప్పుడు మరో ప్రభుత్వం కూల్చివేతను చవిచూసేందుకు సిద్ధమైంది. తాజాగా సియారా లియోన్ ఆదివారం గుర్తు తెలియని సాయుధులు మిలటరీ బ్యారక్స్‌పై దాడి చేసి ఆయుధాలను అపహరించారు. అంతేకాదు. పలు జైళ్లపై దాడులు చేసి భారీ సంఖ్యలో ఖైదీలను విడిపించుకుంటూన్నారు. ఈ విషయాన్ని అక్కడి ప్రభుత్వంలోని సివిక్ ఎడ్యుకేషన్ మినిస్టర్ ధ్రువీకరించారు. సాయుధులు ఫ్రీ టౌన్ పడెంబా రోడ్‌లోని జైలును కూడా బద్దలు కొట్టారని వెల్లడించారు. 'ఈ పరిస్థితిని తప్పించేందుకు మా దళాలు ఎదురు దాడులు చేస్తున్నాయి. సాయుధులు కొందరు ఖైదీలను అదుపులోకి తీసుకుంటుండగా మిగిలిన వారిని వదిలేస్తున్నారు' అని ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. ఈపరిణామాల నేపథ్యంలో ఆదివారం ఉదయం నుంచి దేశవ్యాప్తంగా నిరవధిక కర్ఫ్యూ విధిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అధ్యక్షుడు జులియస్ మాదా బయో ఈ ఘటనలను బ్యారెక్స్ వద్ద భద్రతా ఉల్లంఘనలుగా అభివర్ణించారు. గుర్తుతెలియని దుండగులు సైనిక ఆయుధాగారాన్ని స్వాధీనం చేసుకోవడానికి యత్నించారని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనపై పశ్చిమాఫ్రికా ఆర్థిక సమూహం ఆందోళన వ్యక్తం చేసింది. 'సియోర్రా లియోన్‌లో ఆయుధగారాన్ని ఆక్రమించుకుని శాంతిని భగ్నం చేయడానికి యత్నాలు జరుగుతున్నట్లు తెలిసింది. అక్కడి ప్రభుత్వంలో రాజ్యాంగవ్యతిరేకంగా జరిగే ఏ మార్పును మేము సహించబోం' అని పేర్కొంది. మరోవైపు దేశ సైనికులు భారీ ఆయుధాలతో ఫ్రీ టౌన్ నగరానికి చేరుకున్నట్లు అంతర్జాతీయ పత్రికలు కథనాలు వెలువరించాయి. దాడి చేసిన వారిలో చాలా మందిని ఇప్పటికే అరెస్టు చేసినట్లు ఆ దేశధ్యక్షుడు ప్రకటించారు. ఆఫ్రికాలోని సాహిల్ ప్రాంతంలో ఇప్పటికే బుర్కినా ఫాసో, మాలి, చాడ్, సూడాన్ సైనిక పాలనలోకి జారిపోయారు. ఇటీవల నైగర్ పూర్తిగా సైనిక పాలకుల చేతిలోకి వెళ్లిపోయింది. ఇక ఈ ఏడాది జూన్‌లో సియర్రా లియోన్‌లో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడు బయో తిరిగి ఎన్నికయ్యారు.

ఈఎన్నికల్లో పారదర్శకత లోపించింది. అంతర్జాతీయ పరిశీలకు మొదటి నుంచి తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఇక అమె రికా, ఐరాపా సమాఖ్య, తిరుగుబాట్లు జరిగే కొద్ది రష్యా, వాగ్నర్ గ్రూపు ప్రాబల్యం గణీయంగా పెరుగుతోంది. పశ్చిమ దేశాల ఆందోళనకు ఇదే ప్రధమ కారణం.

# స్టూడెంట్ వీసాకు అమెరికా కొత్త నిబంధనలు

## దరఖాస్తుల దుర్వినియోగాన్ని అరికట్టడానికే మార్పులు



**న్యూఢిల్లీ, నవంబరు 27:** అమెరికాలో చదువులకు వీసా కోసం దరఖాస్తు చేసుకునే భారత విద్యార్థులకు ముఖ్య గమనిక. విద్యార్థి వీసాల దరఖాస్తులకు యుఎస్ ఎంబసీ కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ఈ మార్పులు సోమవారం నుంచి అమలులోకి వచ్చాయి. ఎఫ్, ఎం, జె వీసాల కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఈ మార్పులను గుర్తుంచుకోవాలని అమెరికా రాయబార కార్యాలయం వెల్లడించింది. ఈ వీసాల అకడెమిక్, ఒకేషనల్, ఎక్స్ఛేంజ్ స్టూడెంట్స్ కోసం జారీ చేస్తుంటారు. వీసా దరఖాస్తుల్లో మోసాలు, అపాయింట్‌మెంట్ సిస్టమ్ దుర్వినియోగాన్ని అరికట్టేందుకే ఈ నిబంధనలు తీసుకొచ్చినట్లు యుఎస్ ఎంబసీ తెలిపింది.

**కొత్త నిబంధనలు ఇలా..** ఈ వీసాల కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ ప్రొఫైల్ క్రియేషన్, వీసా అపాయింట్‌మెంట్ షెడ్యూల్ చేసుకునేప్పుడు సొంత పాస్‌పోర్టు సమాచారాన్నే వినియోగించాలి. తప్పుడు పాస్‌పోర్టు నంబరు ఇస్తే ఆ దరఖాస్తులను వీసా అప్లికేషన్ సెంటర్ల వద్ద తిరస్కరిస్తారు. అలాంటి వారి అపాయింట్‌మెంట్లను రద్దు చేస్తారు. వారు వీసా ఫీజులను కూడా కోల్పోవాల్సి ఉంటుంది. తప్పుడు పాస్‌పోర్టు నంబరుతో ప్రొఫైల్ క్రియేట్ చేసుకున్నవారు మళ్లీ సరైన నంబరుతో కొత్త ప్రొఫైల్‌ను క్రియేట్ చేసుకోవాలి. అప్పుడు అపాయింట్‌మెంట్ కోసం బుక్ చేసుకోవాలి. ఇందుకోసం మళ్లీ వీసా ఫీజులను చెల్లించాల్సి ఉంటుంది. పాత పాస్‌పోర్టు పోవడం లేదా చోరీకి గురైతే కొత్త పాస్‌పోర్టు తీసుకున్నవారు, కొత్తగా పాస్‌పోర్టును పునరుద్ధరించుకున్న వారు పాత పాస్‌పోర్టుకు సంబంధించిన ఫొటోకాపీ లేదా ఇతర డాక్యుమెంటేషన్లను అందించాలి. అప్పుడే వారి అపాయింట్‌మెంట్‌ను ప్రాసెస్ చేసేందుకు అనుమతి లభిస్తుంది.

ఎఫ్, ఎం వీసాల కోసం దరఖాస్తు చేసుకునేవారు తప్పనిసరిగా స్టూడెంట్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ప్రోగ్రామ్ ధ్రువీకరించిన స్కూల్ లేదా ప్రోగ్రామ్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలి. ఇక జె వీసాల కోసం దరఖాస్తు చేసుకునే వారు అమెరికా విదేశాంగశాఖ అనుమతి ఉన్న సంస్థ నుంచి స్పాన్సర్‌షిప్‌ను పొందాలి. స్టూడెంట్ వీసా కోసం దరఖాస్తు చేసుకోవాలని భావిస్తున్న విద్యార్థులు ఈ మార్పులను దృష్టిలో పెట్టుకోవాలని అమెరికా రాయబార కార్యాలయం సూచించింది. ఈ యేడాది అమెరికా ఎంబసీ రికార్డు స్థాయిలో భారతీయుల వీసాలను ప్రాసెస్ చేసిన విషయం తెలిసిందే.

# సరిహద్దుల్లో టెన్షన్.. సైన్యాన్ని దించిన కిమ్!



**ప్యాంగాంగ్,నవంబరు 27 :** ఉత్తర కొరియా తన సరిహద్దుల్లో గస్తీ కేంద్రాలను పునరుద్ధరిస్తున్నట్లు దక్షిణ కొరియా ఆరోపించింది. ఉత్తర కొరియా తన నిఘా ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టిన వేళ ఉత్తర కొరియా, దక్షిణ కొరియాల మధ్య వివాదం ముదురుతున్నట్లు కనిపిస్తోంది. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు మరింత రాజుకున్నాయి. 2018నాటి ఓ ఒప్పందం ప్రకారం సరిహద్దులో తొలగించిన గస్తీ కేంద్రాలను ఉత్తర కొరియా పునరుద్ధరిస్తున్నట్లు సియోల్ ఆరోపించింది. సైన్యంతోపాటు భారీ ఎత్తున ఆయుధాలనూ మోహరించినట్లు పేర్కొంది. సైనిక ఘర్షణలను తగ్గించేందుకు గాను 2018 నాటి ఓ ఒప్పందం ప్రకారం ఇరుదేశాలు గతంలో తమ సరిహద్దుల్లో 11 చొప్పున గార్డు పోస్టులను తొలగించాయి. ఉత్తర కొరియా నిఘా ఉపగ్రహ ప్రయోగానికి ప్రతిగా 2018 నాటి ఈ ఒప్పందాన్ని పాక్షికంగా నిలిపేస్తున్నట్లు దక్షిణ కొరియా ఇటీవల ప్రకటించింది. దీన్ని కనీసం రక్షణ చర్యగా పేర్కొంటూ తమ నిఘా విమానాలు తిరిగి సరిహద్దుల్లోని నోఫ్లై జోన్‌లో ఎగురుతాయని తెలిపింది. దీన్ని ఉత్తర కొరియా తప్పుపట్టింది. ఇకపై ఆ ఒప్పందానికి తామూ కట్టుబడి ఉండబోమని తెలిపింది. ఈ క్రమంలో సరిహద్దుల్లో గస్తీ కేంద్రాల పునరుద్ధరణ, కందకాల నిర్మాణం వంటి పనులను గుర్తించినట్లు ద.కొరియా సైన్యం మీడియాకు తెలిపింది. ఉత్తర కొరియా అక్కడ సైన్యాన్ని, భారీ ఆయుధాలను మోహ రించినట్లు గుర్తించినట్లు చెప్పింది. ఈ పరిణామల నడుమ సరిహద్దుల్లో ఉత్తర కొరియా కార్యకలాపాలను నిశితంగా పరిశీలించాలని దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్‌సుక్ యోల్ తన సైన్యాన్ని ఆదేశించినట్లు అధ్యక్షకార్యాలయం తెలిపింది. ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు దృఢమైన సంసిద్ధతను కొనసాగించాలని సూచించారు. ఇదిలా ఉండగా ఉత్తర కొరియా నిఘా ఉపగ్రహ ప్రయోగాన్ని దోఇన కొరియా, అమెరికా తదితరదేశాలు తీవ్రంగా ఖండించిన విషయం తెలుసిందే. దీన్ని శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రెచ్చగొట్టే చర్యగా పేర్కొన్నారు.



# గుజరాత్‌లో వడగండ్ల వాన..పిడుగుపాటుకు 20మంది మృతి

**గాంధీనగర్,నవంబరు 27:** గుజరాత్‌లో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. పలు చోట్ల పిడుగులుపడి 20 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. అకాల వర్షాలతో గుజరాత్ రాష్ట్రం అతులాకుతలమైంది. రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల ఆదివారం వర్షం కురిసింది. కొన్నిచోట్ల వడగండ్లు పడ్డాయి. ఇక పలు ప్రాంతాల్లో పిడుగులు పడి 20మంది మృతిచెందినట్లు రాష్ట్ర ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ అధికారులు సోమవారం వెల్లడించారు. గుజరాత్ మొత్తం 252 తాలుకాలో 234చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిశాయి. సూరత్, సురేంద్రనగర్, ఖేడా, తాపి, భరూచ్‌లో16గంటల్లో రికార్డుస్థాయిలో 50-117మి.మీ వర్షపాతం నమోదైంది. రాజ్‌కోట్, మోర్బీ జిల్లాల్లో కొన్ని వడగండ్లు కురిశాయి. దీంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. సౌరాష్ట్ర ప్రాంతంలో ఫ్యాక్టరీలు మూతబడ్డాయి. దాహోద్ జిల్లాలో పిడుగు పాటుకు నలుగురు, భరూచ్‌లో ముగ్గురు, తాపిలో ఇద్దరు మృతిచెందినట్లు అధికారులు తెలిపారు. అహ్మదాబాద్, అమ్రేలీ, సూరత్, సురేంద్రనగర్ తదితర ప్రాంతాల్లో పిడుగులు పడి మరో11 మంది మరణించినట్లు పేర్కొన్నారు. అకాల వర్షాలతో పలువురు మృతి చెందడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. అటు రాజస్థాన్, మహారాష్ట్రలోనూ నిన్నటి నుంచి వర్షాలు కురుస్తున్నాయి. ఈశాన్య అరెబియా సముద్రంలో తుఫాను ఏర్పడే అవకాశాలున్నట్లు భారత వాతావరణశాఖ వెల్లడించింది. దీంతో గుజరాత్, రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో సోమవారం కూడా వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ అంచనా వేసింది.

# ఉత్తరకాశీ టన్నెల్..31 మీటర్ల వర్టికల్ డ్రిల్లింగ్ పూర్తి

**డెహ్రాడూన్, నవంబర్ 27:** ఉత్తరకాశీలోని సిల్క్యారా సొరంగంలో ప్రస్తుతం నిలువుగా డ్రిల్లింగ్ జరుగుతోంది. ఇప్పటి వరకు 31 మీటర్ల మేర డ్రిల్లింగ్ జరిగినట్లు అధికారులు చెప్పారు. సుమారు 86 మీటర్ల కింద 41 మంది కార్మికులు చిక్కుకుని ఉన్నారు. ఆ కార్మికులను రక్షించేందుకు వర్టికల్ డ్రిల్లింగ్ చేస్తున్న విషయం తెలిసిందే. 800, 900 మిల్లీమీటర్లు లేదా 1.2 మీటర్ల వెడల్పు ఉన్న పైప్‌లైన్ వేసేందుకు డ్రిల్లింగ్ జరుగుతోంది. అయితే ప్రస్తుతం ఉత్తరాఖండ్‌లో వాతావరణం అనుకూలంగా లేదు. రాబోయే రెండు రోజుల్లో వర్షాలు, స్నోఫాల్ ఉంది, నవంబర్ 27వ తేదీన వర్ష సూచన ఉన్నట్లు వెదర్‌శాఖ వార్నింగ్ ఇచ్చింది. దాదాపు 100 గంటల్లో 86 మీటర్ల లోతు డ్రిల్లింగ్ చేయనున్నట్లు రోడ్లశాఖ అదనపు కార్యదర్శి అహ్మద్ తెలిపారు. ఒకవేళ ఎటువంటి ఆటంకం ఎదురుకాకుంటే అనుకున్న సమయానికి డ్రిల్లింగ్ పూర్తి అవుతుందన్నారు. అయితే ఏదో ఒక దశలో మాత్రం డ్రిల్లింగ్ మెషీన్ నీడిల్‌ను మార్చాల్సి ఉంటుందన్నారు. మాన్యువల్ డ్రిల్లింగ్ పైప్‌లో ఏర్పడే శిథిలాల్ని తొలగిచేందుకు ర్యాట్ హోల్ మైనింగ్ టెక్నిక్ ద్వారా తొలగించనున్నారు. భారతీయ ఆర్మీకి చెందిన మద్రాస్ ఇంజనీరింగ్ గ్రూపుకు చెందిన ఇంజినీర్ల బృందం డ్రిల్లింగ్ పనులు పర్యవేక్షి స్తుంది. ఈ బృందంలో ఆరు మంది స్పెషలిస్టులు ఉన్నారు.



# గ్లోబల్ సౌత్ దేశాల మధ్య న్యాయ సహకారం అవసరం

## సిజెఐ జస్టిస్ చంద్రచూడ్

**హైదరాబాద్, నవంబరు 27ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరిని న్యాయం అందించేందుకు గ్లోబల్ సౌత్‌లోని దేశాల మధ్య న్యాయపరంగా సహకారం అవసరమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజేఐ)జస్టిస్ డివై చంద్రచూడ్ అన్నారు. యాక్సెస్ టూ ఎయిడ్ అనే అంశంపై సోమవారం ఢిల్లీలో జరిగిన గ్లోబల్ సౌత్ దేశాల న్యాయమూర్తులు, న్యాయ నిపుణులు, న్యాయాధికారుల అంతర్జాతీయ సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేశారు. జాతీయ న్యాయసేవల సంస్థ, ఇంటర్నేషనల్ లీగల్ ఎయిడ్ ఫౌండేషన్, యూనిసెఫ్, యూఎన్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ సంయుక్తంగా ఈ అంతర్జాతీయ సదస్సు ఏర్పాటు చేశాయి. ఈ సందర్భంగా చంద్రచూడ్ మాట్లాడుతూ న్యాయ సహాయం అందించే విషయంలో గ్లోబల్‌నార్త్ గుత్తాధిపత్యం కనిపిస్తోందన్నారు. ఆర్థిక, వాణిజ్య సంబంధాలకు అతీతంగా గ్లోబల్ సౌత్ దేశాల మధ్య న్యాయ అవసరాలు విస్తరించేందుకు ఈ సదస్సు తోడ్పడుతుందని చెప్పారు. అందువల్ల ఈ సదస్సు తొలి అడుగుగా చరిత్రాత్మకం కానుందన్నారు. ఈ సదస్సు ద్వారా 69 దేశాల మధ్య న్యాయవ్యవస్థల మధ్య పరస్పర సహకారాన్ని అందించేందుకు తోడ్పడుతుందని చంద్రచూడ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు నేను గ్యారంటీ

## మాజీ ఎంపి విజయశాంతి

**మోడీ, కెసిఆర్ కుల రాజకీయాలు చేస్తున్నారు**

**బిసిలకు సీట్లు ఇవ్వరుకాని సిఎంను ఎలా చేస్తారని బిజెపిపై ఫైర్**

**ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ పార్టీ భారీ రోడ్ షో**

**కాంగ్రెస్‌కే ఓటు వేయలని రోడ్‌షోకు వచ్చిన ప్రజలతో అమ్మవారిపై ప్రమాణం చేయించిన విజయశాంతి**

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 27, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలకు అధికారంలోకి వచ్చిన వెంటనే అమలయ్యేల నేను గ్యారంటీ అని మాజీ ఎంపి, కాంగ్రెస్ పార్టీ క్యాంపెయిన్ కమిటీ కో ఆర్డీనేటర్ విజయశాంతి ప్రజలకు హామీనిచ్చారు. అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు సంబంధించి తాను గ్యారంటిగా ఉంటానని బాండ్ పేపర్‌పై సంతకం చేసారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డిని గెలిపించాలని సోమవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించి రోడ్ షోలో విజయశాంతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ప్రజలను ఉద్దేశించి ఆమే మాట్లాడుతూ మోడీ, కెసిఆర్ కుల రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కులాలలు మతాల పేరుతో రాజకీయం చేస్తున్నవారిని ప్రజలు గమనించాలన్నారు. బిసిలకు సీట్లు ఇవ్వని బిజెపి బిసి సిఎం చేస్తామని చెప్పాడం హాస్యస్పదంగా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో ప్రజలు అదోగతి పాలయ్యారని విమర్శించారు. పేదల బ్రతుకులు మార్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కేసిఆర్‌కు రెండు సార్లు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసారని విమర్శించారు. తెలంగాణలో బాగుపడింది కెసిఆర్ కుటుంబం ఆ పార్టీ ఎమ్మెల్యేలు మాత్రమేనని అన్నారు. కెసిఆర్, మోడీ మధ్య రహస్య ఒప్పందం ఉందని లేకపోతే కవితను లిక్కర్ స్కాంలో ఎందుకు అరెస్టు చేయడంలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ బిజెపిని ఘోరంగా ఓడించాలని ప్రజలకు విజయశాంతి పిలుపునిచ్చారు.



సోమవారం ఇబ్రహీంపట్నంలో జరిగిన రోడ్ షోలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహిళలు

**కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సోనియా గాంధి ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని, ఆరు గ్యారంటీలకు తాను గ్యారంటీగా ఉంటానని బాండ్ పేపర్‌పై సంతకం చేసి మరీ ప్రజలకు హామినిచ్చారు.

అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం ద్వార మహిళలకు ప్రతి నెల రూ.2500లు, రూ.500లకే వంట గ్యాస్, ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం, అదేవిదంగా ఇళ్లు లేని పేదలకు ఇంటి స్థలం, నిర్మాణానికి రూ.5క్షల ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలి పారు. చేయూత పథకం ద్వార నెలకు రూ.4వేల పింఛన్, ఆరోగ్య శ్రీ ద్వార రూ.10లక్షల వరకు వైద్యం, గృహజ్యోతి పథకం ద్వార ప్రతి కుటుంబానికి 200ల యూనిట్ల ఉచిత కరెంటు ఇవ్వన్నున్నట్లు చెప్పారు. రైతు భరోస ద్వార రైతులకు రూ.15వేలు పంట పెట్టుబడి సహాయం, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు ఆర్థిక సహాయం, వరి పంటకు ప్రతి క్వింటాకు రూ.5వందలు బోనస్ ఇవ్వన్నున్నట్లు చెప్పారు. యువవికాసం సథకం ద్వార విద్యార్థులకు రూ.5లక్షల విద్యా భరోస, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు హామీనిచ్చారు. ఇబ్రహీంపట్నంలో రోడ్లన్ని అద్వానంగా ఉన్నాయని ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. మంచిరెడ్డి కిషన్ రెడ్డి భూ బకాసూరుడని ఆరోపించారు. ఇబ్రహీంపట్నం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమన్నారు. ప్రజలందరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

మల్‌రెడ్డి రంగారెడ్డి , విజయశాంతి సమక్షం లో బిఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, మేతరి సంఘం జిల్లా అధ్యక్షుడు ఇందూరి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. రోడ్ షోలో టిపిసిసి ప్రదాన కార్యదర్శి చిలుక మదుసూధన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్‌పర్సెన్ కప్పరి స్రవంతి, సీనియర్ నాయకులు గురునాథ్ రెడ్డి, మల్‌రెడ్డి రామ్ రెడ్డి, కప్పరి లక్ష్మయ్య, కొత్తకుర్మ మంగమ్మశివకుమార్, మండల అధ్యక్షుడు జడల రవీందర్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు అకుల ఆనంద్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# 900 అక్రమ అబార్షన్లు చేసిన డాక్టర్ అరెస్ట్



**బెంగళూరు, నవంబర్ 27:** అక్రమరీతిలో అబార్షన్లు చేసిన ఓ డాక్టర్‌ను, ల్యాబ్ టెక్నీషియన్‌ను కర్ణాటక పోలీసులు అరెస్ట్ చేశారు. గత మూడేళ్ల నుంచి ఆ డాక్టర్ సుమారు 900 మందికి అక్రమంగా అబార్షన్లు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. డాక్టర్ చందన్ బల్లాల్‌తో పాటు టెక్నీషియన్ నిసార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మైసూర్ జిల్లాలో ఉన్న ఆసుపత్రిలో పేషెంట్ నుంచి 30 వేలు తీసుకుని అబార్షన్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. గత వారమే ఆ ఇద్దర్నీ అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో హాస్పిటల్ మేనేజర్ మీనా, రెసెప్షనిస్ట్ రిజ్మా ఖాన్‌ను ఇప్పటికే అరెస్టు చేశారు. అబార్షన్ల రాకెట్‌కు సంబంధించిన సమాచారాన్ని పోలీసులు రిలీజ్ చేశారు.

28-11Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:30 AM Page 1



# సాధికార బస్సుయాత్రకు పోటెత్తిన జనం



**శ్రీకాకుళం, నవంబర్ 28 ప్రభాతవార్త** ఉత్తరాంధ్ర జిల్లాలో విజయవంతంగా సాగుతున్న సామాజిక సాధికార బసుస యాత్రకు శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గంలో జనం ప్రభంజనంలా పోటెత్తారు. బస్సు యాత్రలో భాగంగా వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులకు అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రజాప్రతినిదులు పరిశీలించారు. అనంతరం చిలకపాలెం జంక్షన్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు స్పీకర్ తమ్మినేని సీతారాం, డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర, మంత్రులు ధర్మాన ప్రసాదరావు, సీదిరి అప్పలరాజు, వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు హాజరయ్యారు. పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ మత్స్యకారులను సిఎం జగన్ అక్కున చేర్చుకుని రాజ్యాధికారం ఇచ్చారని, ఓ మత్స్యకారుడుని పార్లమెంట్‌కు పంపిన ఘనత జగన్‌దేనని ప్రకటించారు. బీసీలు, ఎస్సీ, ఎస్టీలు మైనార్టీలు ఎవరి వద్ద చేయి చాపకూడదని జగన్ సంకల్పించి సంక్షేమ పథకాలను నిరంతరాయంగా జగన్ కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. పుట్టిన పిల్లాడు దగ్గర నుంచి పండు ముసలి వరకు సంక్షేమాన్ని అందిస్తూ చేయూతనిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మాత్రమేనని వెల్లడించారు. ప్రజలంతా ఆలోచించి జగన్‌ను సీఎంగా మరోసారి గెలిచేందుకు ఆశీర్వదించాలని కోరారు. చంద్రబాబు తన హయాంలో ఎనాడైనా ఒక్క పోర్టుకు గానీ, హార్బర్‌ను గానీ ప్రారంభించారా అని సీదిరి అప్పలరాజు ప్రశ్నించారు. మత్స్యకారుల సంక్షేమానికి జిల్లాకో హార్బర్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించుకున్నారు. లోకేష్ జగన్‌కు భయాన్ని పరిచయం చేస్తాడట, నీ బాబువల్లే కాలేదు నీవేం చేయగలవు. ఢిల్లీ వెళ్లి దాక్కున్నావు అని ఎద్దేవా చేశారు.

రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ చంద్రబాబు పాలన ఎంత లోపభూయిష్టంగా ఉందో జగన్‌ను సిఎం చేస్తే ఎలాంటి పాలన చేస్తామో గతంలోనే చెప్పామని ఇప్పుడు నాలుగున్నరేళ్ల తర్వాత వైసీపీ అప్పుడు ఏం చెప్పింది ఇప్పుడు ఏం చేసిందో వివరించేందుకు బస్సు యాత్ర ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. రాజ్యాంగ బద్ధమైన పాలనను జగన్ చేస్తున్నారని, ప్రభుత్వంలోనూ, పాలనలోనే వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మత్స్యకారుల ప్రయోజనాలకు కాపాడేందుకు పని చేస్తున్నారని అందుకే హార్బర్, షిష్ ల్యాండింగ్ సెంటర్‌ను ఈ ప్రాంతానికి మంజూరు చేశారన్నారు. పేదలకు సాయం చేస్తుంటే చంద్రబాబు అన్యాయమని చెబుతూ తనకు మరోసారి అధికారం కావాలని అడుగుతున్నాడని, మీ పీక కోసేవాడికి అవకాశం ఇచ్చి మన పీక మనమే కోసుకుంటామా అని ధర్మాన ప్రసాదరావు ప్రజలను ప్రశ్నించారు. విశాఖను ఎగ్జిక్యూటివ్ రాజధానిని కాకుండా అడ్డుకుంటూ అన్యాయం చేస్తున్న చంద్రబాబును ఈ ఎన్నికల్లో మట్టి కరిపించాలని కోరారు.

### విశాఖను రాజధాని కాకుండా అడ్డుకుంటున్న బాబును ఎన్నికల్లో మట్టి కరిపించాలి :ధర్మాన

**ప్రజలే జగన్ బలం.. ఆయనే జనం ఆత్మబలం : డిప్యూటీ సిఎం రాజన్నదొర** ఈ సందర్భంగా జరిగిన భారీ బహిరంగ సభలో డిప్యూటీ సిఎం రాజన్నదొర మాట్లాడుతూ ఎచ్చెర్ల సామాజిక సాధికార యాత్రకు వచ్చిన జనమే టీడీపీకి హెచ్చరికలు జారీ చేస్తుందన్నారు. ప్రజలే జగన్ బలం, ఆయనే అందరికీ ఆత్మబలం అని పిలుపునిచ్చారు. రాజకీయం, వర్గాలు లేకుండా అందరికీ మేలు చేయడానికే జగన్ నాలుగున్నరేల్లుగా పరితపిస్తున్నారన్నారు. టీడీపీ హయాంలో ఏ వర్గానికి గుర్తింపు లేకుండా పోయిందని, గిరిజనులకు మంత్రి పదవి కూడా ఇవ్వకపోతే జగన్ ఏకంగా ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చి గౌరవించారన్నారు. చేయి చేయి కలిపి ఏకమై జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సి న బాధ్యత ఉందన్నారు.

స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ సామాజిక సాధికార బస్సు యాత్రకు భారీగా జనం పోటెత్తుతుండటం టీడీపీ హయాంలో జరిగిన అన్యాయానికి ప్రజలు తీర్చుకుంటున్న ప్రతీకారమని పేర్కొన్నారు.

అన్ని కులాలు, మతాలకు సమాన హక్కులు, అధికారులు, సంపద పంచి పెట్టాలని బాబా సాహెబ్ అంబేద్కర్ పేర్కొన్నప్పటికీ ఇన్నాళ్లు ఆచరణకు నోచుకోలేదని జగన్ సిఎం అయిన తర్వాత అన్ని వర్గాలకు న్యాయం చేయాలని సంకల్పించి సామాజిక సాధికారతను సాధించడానికి **చిత్తశుద్ధితో పని చేస్తున్నారని కొనియాడారు.** ఎచ్చెర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో కనివినీ ఎరుగని రీతిలో అన్ని వర్గాల ప్రజలకు చేయూతనిస్తూ సంక్షేమ పాలనను జగన్ చేస్తున్నారని కొనియాడారు.

# శైవక్షేత్రాల్లో కార్తీక శోభ
## శివుడికి పంచామృతాలతో అభిషేకాలు



అమరావతి, నవంబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి: కార్తీక మాసం రెండోసోమవారం పౌర్ణమి సందర్భంగా రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగాయి.. తెల్లవారుజామునే ఆలయానికి భక్తులు తరలివచ్చారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు గట్టి చర్యలు తీసుకున్నారు. శ్రీకాకుళం జిల్లాలో ప్రముఖ శైవక్షేత్రం శ్రీముఖ లింగం దేవాలయానికి భక్తులు తాకిడి పెరిగింది.. పండితులుస్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అన్నమయ్య జిల్లాలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయాలు భక్తులతో రద్దీ పెరిగింది.. తెల్లవారుజామున నుంచి ఆలయాలకు భక్తులు వచ్చి దీపాలు వెలిగించి పూజలు చేశారు.. అనంతపురం జిల్లాలో ఉరవకొండ గనిమఠంలో కార్తీక దీపోత్సవం నిర్వహించారు.. తూర్పుగోదావరి జిల్లాలోని శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి.. నదీ తీరాల్లో కార్తీక కాంతులు , భక్తి శ్రద్ధలతో దీపారాధనలు చేశారు.. బాపట్ల జిల్లా చీరాల, వేటపాలెం, చినగంజాం, పర్చూరు, మార్టురు, ఇంకొల్లు ప్రాంతాల్లోని శివాలయాలు భక్తులతో కిక్కిరిశాయి.. చీరాలోని భ్రమరాంబకా మల్లీఖార్జునస్వామి , పేరాలోని పునుగు రామలింగేశ్వరస్వామి ఆలయాల్లో గరళకంఠునికి అభిషేకాలుచేశారు.. ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించారు. పశ్చిమ గోదావరి జిల్లాని శివాలయాల్లో భక్తుల రద్దీకన్పించింది.తణుకు అంతర్భాగం సజ్జాపురంలో సోమేశ్వరస్వామికి పూజలు, పాలాభిషేకాలు చేశారు.. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని శివాలయాల్లో భక్తులు పూజలు పెద్దఎత్తున నిర్వహించారు.. కార్తీక సోమవారం పౌర్ణమి కావటంతో మహిళలు ఉదయాన్నే పూజలుచేశారు.. కర్నూలులో సప్తగిరి నగర్‌లో శివాలయం ఆవరణలో మహిళలు పెద్దఎత్తు కార్తీక దీపారాధనలు చేశారు.. మాలధరించిన స్వాములు శివునికి అభిషేకం నిర్వహించారు.. శ్రీకాళహస్తిలో, అరుణాచలంలో పెద్దఎత్తున కార్తీక పూజలు చేశారు.. ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో కార్తీక సోమవారం సందర్భంగా శివాలయంలో శివుడికి పాలతో, పంచామృతాలతో అభిషేకాలు జరిపారు.. పెద్దసంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

# బిసి, ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం రాజ్యాంగ పదవులు కల్పించిన ఘనత జగన్‌కే దక్కుతుంది

### - రాయలసీమలో 8 ఎంపి స్థానాలు ఉంటే 5 ఎస్సీ, బిసిలకే ఇచ్చారు
### - తాడిపత్రి బస్సు యాత్రలో మంత్రి ఆలమూరు నాగేశ్వరరావు

**అనంతపురం, నవంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏలూరులో జరిగిన బిసి డిక్లరేషన్‌లో 50 శాతం రాజ్యాంగ పదవులు బిసిలకే ఇస్తానన్న జగనన్న హామీ మేరకు పదవులు ఇచ్చారని మంత్రులు ఆలూరు నాగేశ్వరరావు, ఉషాశ్రీ చరణ్‌లు పేర్కొన్నారు. వెస్‌ఆర్‌సిపి సాధికార సామాజిక బస్సు యాత్రలో భాగంగా తాడిపత్రిలో బస్సు యాత్రను చేపట్టారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్రకు మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆలమూరు నాగేశ్వరరావు, ఉషాశ్రీ చరణ్ అనంతపురం, హిందూపురం, బాపట్ల ఎంపిలు తాలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, నందిగామ సురేష్, అనంతపురం, రాయదుర్గం, పెనుకొండ ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, శంకర్‌నారాయణ, వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, రాష్ట్ర పాఠశాల విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పోరేషన్ అధ్యక్షులు నదీమ్, రజక అభివృద్ధి సంస్థ చైర్మన్ చాకలి రంగన్న, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎడిసిసి బ్యాంకు చైర్మన్ లీలత, యాదవ కార్పోరేషన్ చైర్మన్ హరీష్‌యాదవ్, కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కూరగాయల మార్కెట్ సీమపంలోని ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రారంభించారు. అనంతరం శ్రీ ఉగ్రామలింగేశ్వర స్వామి ఆలయంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైఎస ఆర్‌సిపి కార్యాలయం వద్ద నుంచి సామాజిక బస్సు యాత్ర ప్రారంభమైంది. ఎమ్మెల్యే పెద్దారెడ్డి కుమారులు హర్షవర్ధన్‌రెడ్డి నుంచి సాయిప్రతాప్‌రెడ్డిలో పాదయాత్రతో సుమారు 2వేల మంది కార్యకర్తలు కలిసి వైఎస్ఆర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసి బస్సు యాత్ర సభ ప్రాంగణానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డి ముఖ్య అతిథులందరూ బస్సు యాత్రలో బయల్దేరి సిద్ది భాష దర్గా వద్దకు వచ్చిన వెంటనే ఎమ్మెల్యే పెద్దారెడ్డి కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ దర్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అక్కడ గజమాలవేసి ముఖ్య అతిథులను సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఏలూరు బిసి డిక్లరేషన్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మీదకు పూర్తి స్థాయిలో అమలు చేశారన్నారు. యాదవ కులానికి గుర్తింపు ఇచ్చి న లుగురు ఎమ్మెల్యేలు నలుగురు ఎమ్మెల్సీలు ఇచ్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. చంద్రబాబునాయుడు బిసిలను రాజ్య సభకు పంపలేదన్నారు. చంద్రబాబు సిద్ధాంతం దాచుకో..దోచుకో అన్నారు. నాలుగున్నర సంవత్సరాలలో సామాజిక సాధికారత అంటే ఏంటో జగన్‌మోహన్‌రెడ్డి చేసి చూపించారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఇంగ్లీష్‌లో మాట్లాడుతుంటే ప్రపంచమంతా ఏపి వైపు చూస్తోందని వారిని చూసి చంద్రబాబు సిగ్గుపడాలన్నారు. బిసిలకు రాజకీయ పదవులు కట్టబెట్టిన జగన్‌మోహన్‌రెడ్డిని చూసి టిడిపి నాయకులుంతా సిగ్గుడాలని పేర్కొన్నారు. మంత్రి ఉషాశ్రీ చరణ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసిలకు రాజకీయ బిక్ష ప్రసాదించింది జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎ స్సీ, ఎస్టీ, బిసిలు ఎలాంటి రాజకీయ కుటుంబం నుంచి రాకపోయినప్పటికీ తమ పార్టీలో సీట్లు ఇచ్చి గెలిపించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. సామాజిక సాధికారత అంటే ఏమిటో జగన్ చెప్పి చేయిస్తున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలందరి వద్దకు నేరుగా వెళ్తున్నాయన్నారు. తాడిపత్రిలో జెసి సోదరులు బిసి, ఎస్సీ, ఎస్టీలు అంటే తక్కువ చూపు చూసేవారని కురవ కులంలో పుట్టిన తనకు రాజకీయ అనుభవం లేకపోయినా ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిపించి మంత్రి పదవి కట్టబెట్టారన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి వైఎస్ఆర్‌సిపి పార్టీకి ఓట్లు వేసి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసి పెద్దారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య మాట్లాడుతూ.. జెసి సోదరుల రాక్షస పాలన పెద్దారెడ్డి అంతం చేశారన్నారు. యాదవ కార్పోరేషన్ చైర్మన్ హరీష్ యాదవ్ మాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డి బిసి డిక్లరేషన్ ఏర్పాటు చేసి బిసి, ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగ బద్ధ పదవులు కట్టబెట్టి ఉన్నత స్థానాన్ని కల్పించారన్నారు. యావ కులాన్ని రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి జగన్‌మోహన్‌రెడ్డి చేసిన కృషి యాదవులు మరువలేవన్నారు. ఎంపి తలారి రంగయ్య మాట్లాడుతూ.. రాయలసీమలో 8 ఎంపి స్థానాలు ఉంటే ఐదు స్థానాలను బిసి, ఎస్సీ, ఎస్టీలకు కేటాయించి పార్లమెంట్‌కు పంపిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. సామాజిక సాధికారత ఒక్క జగన్‌మోహన్‌రెడ్డి వల్లే సాధ్యమని నిరూపించారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి బిసి, ఎస్సీ, ఎస్టీలకు ఇస్తున్న ప్రాధాన్యత ఏ పార్టీ ఇవ్వలేరన్నారు. రావాలి జగన్ కావాలి జగన్ అనే నినాదంతో ప్రజల్లో ఉత్సాహాన్ని నింపారన్నారు. పైన జగన్ కింద జనం మధ్యలో ఫ్యాన్ తిరుగుతూ ఉండాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డి మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల సమయంలో చైర్మన్ స్థానాన్ని సంవత్సరానికి ఒకరికి కేటాయిస్తానని జెసి ప్రభాకర్‌రెడ్డి ప్రకటించి హామీని తుంగలో తొక్కారన్నారు. ఎన్నికల సమయంలో యాక్టింగ్ చేసుకుంటూ సేవ్ తాడిపత్రి అని కన్నీరు కారుస్తూ ప్రజల వద్దకు వెళ్లి వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన టిడిపి నాయకులందరిని తీసుకొని ఒక చోట సమావేశపరిచి తాము పార్టీ మారమని ముస్లింలచే ఖురాన్, క్రైస్తవులచే బైబిల్, హిందువులచే భగవద్గీతపై ప్రమాణం చేయించి మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారన్నారు. మీరు ఎవరైనా చైర్మన్ అయితే ఎమ్మెల్యే భయపెట్టి పదవి నుంచి దించేస్తారని కౌన్సిలర్లకు చెప్పి తానే మున్సిపల్ చైర్మన్‌గా కొనసాగుతున్నారన్నారు.



తాడిపత్రి బస్సు యాత్రలో పాల్గొన్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎ మ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఇతర నేతలు ఆలూరు సాంబశివారెడ్డి తదితరులు

# సీమలో తిరిగే కొన్ని రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 27 ప్రభాతవార్త** రాయలసీమలో నైరుతీ రైల్వేలో జరుగుతున్న రైలు మార్గం అభివృద్ధి పనుల కారణంగా దక్షిణాది వైపు రాకపోకలు సాగించే మరికొన్ని రైళ్లను తాజాగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)-బాసంపల్లే స్టేషన్ల మధ్య వంతెన పటిష్ట పనులను ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 1 వరకు 63 రోజులపాటు చేపట్టనున్న విషయం తెలిసిందే.

**.తాజాగా రద్దు చేసిన రైళ్లు :**

.ప్రతి మంగళవారం యశ్వంతపూర్ నుంచి బైరంగీయాకు బయల్దేరే నెంబర్ 05216 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 05, 12, 19, 26, జనవరి 02, 09, 16, 23, 30 వరకు, ప్రతి సోమవారం యశ్వంతపూర్ నుంచి ముజఫర్‌పూర్‌కు బయల్దేరే నెంబర్ 05272 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 04, 11, 18, 25 జనవరి 01, 08, 15, 22, 29 వరకు, ప్రతి మంగళవారం యశ్వంతపూర్ నుంచి డాక్టర్ అంబేద్కర్ నగర్ మహౌవ్‌కు బయల్దేరే నెంబర్ 19302 వీక్లీ ఎక్స్‌ప్రెస్ డిసెంబర్ 05, 12, 19, 26, జనవరి 02, 09, 16, 23, 30, వరకు ప్రతి శని, మంగళ, గురువారాల్లో యశ్వంతపూర్ నుంచి మచిలీపట్నంకు బయల్దేరే నెంబర్ 17212 కొండవీడు ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 02, 05, 07, 09, 12, 14, 16, 19, 21, 23, 26, 30, జనవరి 02, 04, 09, 11, 13, 16, 18, 20, 23, 25, 27, 30 ఫిబ్రవరి 01 వరకు, ప్రతి శని, సోమ, గురు వారాల్లో యశ్వంతపూర్ నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 12736 గరీభ్ రథ్ ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ డిసెంబర్ 02, 04, 07, 09, 11, 14, 16, 18, 21, 23, 26, 28, 30 ఫిబ్రవరి 01 వరకు ప్రతి శనివారం యశ్వంతపూర్ నుంచి పూరికు బయల్దేరే నెంబర్ 22884 పూరి వీక్లీ ఎక్స్‌ప్రెస్ డిసెంబర్ 02, 09, 16, 23, 30, జనవరి 06, 13, 20, 27 తేదీల్లో, బెంగుళూరు నుంచి ధర్మవరం వెళ్లే నెంబర్ 06595 మెమో రోజు వారి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 01 నుంచి ఫిబ్రవరి 01 వరకు, ప్రతి శుక్రవారాల్లో సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) నుంచి హౌరా వెళ్లే నెంబర్ 22832 వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలును, చెన్నై నుంచి సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) వెళ్లే నెంబర్ 12691 ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 02, 08, 15, 22, 29 జనవరి 05, 12, 19, 26 తేదీల్లో రద్దు చేశారు. హిందూపురం నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07694 డైలీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 01 నుంచి ఫిబ్రవరి 02 వరకు గుంతకల్లు నుంచి హిందూపురం వెళ్లే నెంబర్ 07693 డైలీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 01 వరకు రద్దు చేశారు. షోలాపూర్ ను ఒచి హాసన్ వె ళ్లే నెంబర్ 11311 డైలీ ఎక్స్‌ప్రెస్‌ను, కాచిగూడ నుంచి యలహంక వెళ్లే నెంబర్ 18603 డైలీ ఎక్స్‌ప్రెస్‌ను, కాచిగూడ నుంచి హుబ్లీ/ వాస్కోడి గామాలకు వెళ్లే న ఎ ంబర్ 17603/17225/18047 డైలీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 30 నుంచి జనవరి 31 వరకు రద్దు చేశారు. ప్రతి శుక్రవారం సాయినగర్ షిర్డి నుంచి చెన్నైకు వెళ్లే నెంబర్ 22602 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్08, 15, 22, 29 జనవరి 05, 12, 19, 26 జనవరి 02 వరకు రద్దు చేశారు. ప్రతి గురువారం లక్నో నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 22684 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 07, 14, 21, 28, జనవరి 04, 11, 18, 25 వరకు, ప్రతి శనివారం జాబల్‌పూర్ నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 12194 వీక్లీఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 02, 09, 16, 23, 30 జనవరి 06, 13, 20, 27 తేదీల్లో, ప్రతి ఆది, గురువారాల్లో కోర్బా నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 12252 బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను డిసెంబర్ 03, 07, 10, 14, 17, 21, 24, 28, 31, జనవరి 04, 07, 11, 14, 18, 21, 25, 28 ఫిబ్రవరి 01ల వరకు రద్దు చేశారు. ప్రతి బుధవారం హజరత్ నిజాముద్దీన్ నుంచి కోయంబత్తూరుకు బయల్దేరే నెంబర్ 12648 కొంగు వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 29, డిసెంబర్ 06, 13, 20, 27, జనవరి 03, 10, 17, 24, 31 వరకు, ప్రతి శనివారం బైరంగీయ నుంచి యశ వ్ంతపూర్‌కు వెళ్లే నెంబర్ 05215 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 02, 09, 16, 23, 30 జనవరి 06, 13, 20, 27ల వరకు ప్రతి శు క్రవారం ముజఫర్‌పూర్ నుంచి యశ్వంతపూర్‌కు వెళ్లే నెంబర్ 05271 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 01, 08, 15, 22, 29 జనవరి 05, 12, 19, 26 వరకు, అగ్డోరీ (గౌహతి) నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 00636 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 04, 11, 18, 25 జనవరి 01, 08, 15, 22, 29, ఫిబ్రవరి 05ల వరకు రద్దు చేశారు. సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 06516 రోజువారి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 01 నుంచి ఫిబ్రవరి 01 వరకు రద్దు చేశారు. ప్రతి ఆదివారం డాక్టర్ అంబేద్కర్ నగర్ మహౌవ్ నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 19301 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 03, 10, 17, 24, 31 జనవరి 07, 14, 21, 28 వరకు, ప్రతి శుక్ర, సోమ, బుధవారాల్లో, మచిలీపట్నం నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 17211 ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 01, 04, 06, 08, 11, 13, 15, 18, 20, 22, 25, 27, 29 జనవరి 01, 03, 05, 08, 10, 12, 15, 17, 19, 22, 24, 26, 29, 31 వరకు రద్దు చేశారు. ప్రతి శుక్రవారం పూర్తి న ఉంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 22883 వీక్లీ ఎక్స్ ప్రెస్‌ను డిసెంబర్ 01, 08, 15, 22, 29, జనవరి 05, 12, 19, 26 వరకు, ప్రతి శుక్ర, ఆది, బుధవారాల్లో సికింద్రాబాద్ నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 12735 గరీభ్ రథ్ ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును డిసెంబర్ 01, 03, 06, 08, 10, 13, 15, 17, 20, 22, 24, 27, 29, 31 తేదీల్లో రద్దు చేసామన్నారు.

# రాష్ట్రంలో రూ.3100కోట్లు వ్యయంతో 28 విద్యుత్తు సబ్‌స్టేషన్లు

### - వర్చువల్ విధానంలో కడపలో 750 మెగా వాట్ల సోలార్‌ప్లాంట్ పనులు ప్రారంభం



ఇంధనశాఖ కార్యదర్శి విజయానంద్

ఏర్పాటుకు సీఎం జగన్ శంకుస్థాపన

**విజయవాడ,నవంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు రంగ చరిత్రలో సరికొత్త రికార్డు నెలకొననుందని ఏపీ ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు.ఒకే సారి రాష్ట్రంలో 28 ఏపీ ట్రాన్స్కో సబ్‌స్టేషన్లు, కడపలో 750 మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్,అనంతపురంలో 100 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనల మెగా ఈవెంట్‌ను ఈ నెల 28న ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ చేతుల మీదుగా వర్చువల్ విధానంలో నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.సోమవారం విజయవాడలో విద్యుత్తు సౌధలో ఎండీ ఏపీ జెన్కో,జెఎండీ ఏపీ ట్రాన్స్కో కెవీఎన్ చక్రధర్‌బాబు, జెఎండి విజిలెన్స్ సెక్యూరిటీ బి,మల్లారెడ్డి ఆయా డిస్కంల సీఎండీలు ఐ పృధ్వీతేజ్, జె.పద్మజనార్ధనరెడ్డి, కె.,సంతోషరావు, ఏపీ సోలార్ పవర్ కార్పోరేషన్ ఇంచార్జిజ ఎండీ/సీఈవో కమలాకర్‌బాబు, ఏపీ ట్రాన్స్కో గ్రిడ్ డైరెక్టర్ ఏవీకే భాస్కర్, డైరెక్టర్ ఫైనాన్స్ టీ.వీరభద్రరెడ్డి ఇతర ఉన్నతాధికారులతో విజయానంద్ సమీక్షను నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తం రూ.3100కోట్లు విలువైన ఏపీ ట్రాన్స్కోకు చెందిన 28 సబ్‌స్టేషనుల్లో 16 సబ్‌స్టేషన్లు శంకుస్థాపన,12 సబ్ స్టేషన్లు ప్రారంభోత్సవం సీఎం వర్చువల్‌గా నిర్వహిస్తారన్నారు.

కడపలో 750 మెగా వాట్ల సోలార్ ప్లాంట్, ఏటా 1500మిలియన్లు విద్యుత్తు ఉత్పత్తికి అంచనా వేసామన్నారు.

రాష్ట్రంలో సోలార్ ప్లాంట్లు ద్వారా సంవత్సరానికి 12 లక్షల కార్బన్ ఉదా ్గరాలను తగ్గించేందుకు కృషి జరుగుతుందన్నారు.



# డిఫార్మసీ కోర్సుల ప్రవేశాల కౌన్సిలింగ్ షెడ్యూల్ వెల్లడి

**విజయవాడ,నవంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** పాలిటెకి ్నకల్ కళాశాలల్లో డిఫార ్మసీ కోర్సుల ప్రవేశాల కౌన్సిలింగ్ షెడ్యూల్‌ను సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు.సోమవారం ఆమె వివరాలను ఒక ప్రకటన ద్వారా తెలిపారు.ఇంటర్ అర్హతతో పాలిటెక్నిక్ కళాశాలల్లో రెండు సంవత్సరాల డిప్లమో ఇన్ ఫార్మసీ అడ్మిషన్ల కోసం ఈ నెల 29,30 తేదిల్లో ఆన్‌లైన్‌లో ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు,దృవీకరణ పత్రాల పరిశీలన కోసం నిర్దేశించామన్నారు.నవంబరు 30 నుంచి డిసెంబరు 2వ తేది వరకు మూడు రోజుల పాటు విద్యార్థులు ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చునన్నారు. 4వ తేదిన సీట్లు కేటాయింపు ఉంటుందన్నారు. డిసెంబర్ 5,6,7 తేదిల్లో సీట్లు పొందిన వారు ఆయా సంస్థల్లో వ్యక్తిగతంగా రిపోర్టు చేయవలసి ఉందన్నారు.ఇప్పటికే విద్యాసంవత్సరం ఆలస ్యమైనందున 5వ తేది నుంచే తరగతులు ఆరంభం అవుతాయన్నారు.

# ప్రధాని మోడీ రోడ్‌షో ఎఫెక్ట్..
## నగరంలో పలుచోట్ల వాహనాల మళ్లింపు.. భారీగా ట్రాఫిక్‌జాం

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రం లో అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోది సోమవారం సాయంత్రం నగరంలోని ఆర్టీసీ చౌరస్తా నుంచి కాచిగూడ చౌరస్తా వరకు నిర్వహించిన రోడ్ షో కారణంగా పరిసర ప్రాంతాలలో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. ప్రధాని నరేంద్ర మోది సహా బిజెపి ప్రముఖు లు పాల్గొన్న ఈ సభకు వేల సంఖ్యలో ప్రజలు తరలిరాగా ఈ నేపథ్యంలో పోలీసులు ఉత్తర, మధ్య మండలాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధించి వాహనాలను ఇతర మా ర్గాలలో మ ళ్లించారు. ఇదే సమయంలో మోది రోడ్ షో కోసం వచ్చిన బిజెపి నాయకులు, ఆయా ప్రాంతాల ప్రజల వాహనాలు రహదారులపై అడ్డదిడ్డంగా ఆపేయడం తో అనేక చోట్ల తీవ్ర ట్రాఫిక్ జాం ఏర్పడింది. దీంతో ఈ మార్గాలలో సాధారణ ట్రాఫిక్ నరకాన్ని తలపించింది. ట్రాఫిక్ జాంను నివారించేందుకు పోలీసులు తమ వం తు ప్రయత్నాలు చేసినా ఒకేసారి, ఒకే సమయంలో వందల సంఖ్యలో వాహనాలు రోడ్లపై నుంచి పార్కింగ్ కేంద్రాలకు తరలించడం వారికి కూడా కష్టంగా మారింది. దీంతో ట్రాఫిక్ జాం నగరంలోని ఇతర మార్గాలపైనా తీవ్ర ప్రభావం చూపింది.

హైదరాబాద్ వాసులకు మరోసారి ట్రాఫిక్ కష్టాలు ఎదురయ్యాయి. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రధాని మోది నగరంలో రోడ్ షో నిర్వహించగా దీని కారణంగా ప లుచోట్ల పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించి ఆయా ప్రాంతాలలోని సాధారణ ట్రాఫిక్‌ను ఇతర మార్గాల గుండా మళ్లించారు. కాగా ఈ రోడ్ షోకు భారీ సంఖ్యలో జన ం వస్తారని, వందల సంఖ్యలో వాహనాలు వస్తాయని తెలిసినా కూడా పోలీసు శాఖ పటిష్టమైన ఏర్పాట్లు చేయక పోవడంతో వాహనదారులు నానాయాతనకు గురయా ్యరు. మోది రోడ్ షో కోసం మధ్యాహ్నం మూడు గంటల నుండే ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేశారు. తెలుగు తల్లి ప్లై ఓవర్ నుంచి ఇందిరా పార్క్ మార్గాన్ని మూసి వే యగా ఈ మార్గంలో వెళ్లే వాహనాలను లోయర్ ట్యాంక్‌బండ్ నుంచి గోషాల వైపు మళ్లించారు. దీంతో తెలుగుతల్లి ప్లై ఓవర్‌పై వేల సంఖ్యలో వాహనాలు నిలిచి పో వడం, ఇదే సమయంలో ఇందిరా పార్క్ నుంచి తెలుగుతల్లి ప్లై ఓవర్ వైపు వచ్చే వాహనాల సంఖ్య కూడా భారీగా వుండడంతో రెండు వైపుల నుంచి వచ్చిన వాహనా లను లోయర్ ట్యాంక్‌బండ్ మార్గంలో మళ్లించడంతో ఈ మార్గంలో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. గోషాల మార్గంతో పాటు ఇందిరా పార్క్ మార్గం కూడా వాహనాలతో నిండిపోవడంతో ఈ మార్గంలో సాధారణ ట్రాఫిక్ తీవ్ర ఇబ్బందులో పడింది.

మరోవైపు మోది రోడ్ షో నేపథ్యంలో ఆర్టీసీ చౌరస్తా నుంచి కాచిగూడ చౌరస్తా వరకు గల మార్గాన్ని పోలీసులు మధ్యాహ్నం నుంచే దిగ్బంధించడంతో ఈ మార్గాలకు రెండు వైపుల వున్న వారు బయటకు వెళ్లలేక పోయారు. ఆర్టీసీ చౌరస్తా, కాచి గూడ చౌరస్తాలకు దూరంగా వున్న ప్రాంతాలలోనూ మోది రోడ్ షో సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు విధించడంతో అక్కడి ప్రజలు, వాహనదారులు ఇబ్బందులకు లోన య్యారు. ఇక మోది రోడ్ షోకు వచ్చిన వారు తమ వాహనాలను ఎక్కడపడితే అక్కడ ఆపివేయడంతో మొదలైన ట్రాఫిక్ కష్టాలు అంతకంతకూ తీవ్రమై వాహనదారుల కు ప్రత్యక్ష నరకాన్ని చూపాయి. పోలీసులు తెలిపిన దాని ప్రకారం రోడ్ షోక్‌కు వచ్చిన వారు తమ వాహనాలను వారికి సూచించిన ప్రాంతాలలోనే ఆపాల్సి వున్నా అ లా జరగలేదు.

వందల సంఖ్యలో వాహనాలు ఏకకాలంలో రహదారులపై రెండు నుంచి మూడేసి లేన్లలో ఆపడంతో సాధారణ ట్రాఫిక్ ముందుకు కదలలేక పోయాయి . దీంతో ట్రాఫిక్ గజిబిజిగా మారింది.

దీని కారణంగా లిబర్టి నుంచి హిమాయత్‌నగర్ వైపు వెళ్లే మార్గం, గన్‌ఫౌండ్రీ వద్ద రెండు వైపుల వున్న మార్గాలు ట్రాఫిక్ జాం లో చిక్కుకున్నాయి.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
మంగళవారం, 28 నవంబర్, 2023


## 2వ వైజాగ్ జిల్లా స్థాయి బాస్కెట్‌బాల్ పురుషుల టోర్నమెంట్

ముఖ్య అతిథిగా ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల


11లో

## క్రీడల పట్ల చిన్ననాటి నుంచే ఆసక్తిని కనబర్చాలి

ఇంటర్ డిస్ట్రిక్ట్ అంతర్ జిల్లాల బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ జట్టుకు అభినందనలు : ఎంపీ, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి


11లో

## ఘనంగా వరహాపుష్కరిణిలో పుణ్యహారతి


11లో

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి

## హారతులు పడుతున్న మహిళలు

గడపగడపకు విశేష స్పందన -19వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంపీ ఎంవివి

విశాఖపట్నం, నవంబర్ 27, ప్రభాతవార్త

ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీసేందుకు నిత్యం ప్రజల మధ్యలోనే నియోజకవర్గం ఎమ్మెల్యేలు సమన్వయకర్తలు ప్రజా ప్రతినిధులు మెసిలేలా ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తలపెట్టిన గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సచివాలయాల పరిధిలోని గడపగడపలకు వెళ్లి ప్రజల కష్టసుఖాలను తెలుసుకోవడం ద్వారా విశేష స్పందన లభిస్తుందని విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పునియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణఅన్నారు. ఈమేరకు స్థానిక జీవీఎంసీ మిగతా 11లో



## ఐఐఎం వైజాగ్‌కు అరుదైన అవార్డు

మహిళల స్టార్టప్‌లను ప్రోత్సహిస్తున్నందుకు గుర్తింపు


11లో

## నారా లోకేష్‌ను కలిసిన గంటా శ్రీనివాసరావు




11లో

## గడపగడపలో జగనన్న సంక్షేమ పాలన అందించడమే ప్రభుత్వ ధ్యేయం : ముత్తంశెట్టి




11లో

## విశాఖ జూ పార్కులో విషాదం

విధుల్లో ఉన్న యానిమల్ కీపర్‌పై ఎలుగుబంటి దాడి -మృతి చెందిన యానిమల్ కీపర్


11లో

## ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు



విశాఖపట్నం, నవంబర్ 27, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం లో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్రనెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు సోమవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈసందర భంగా నియోజకవర్గం నుంచి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజుకి స్వయంగా వచ్చి విన్నవించారు వారి వద్ద నుంచి సంబంధిత వినతిపత్రాలు దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిస్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## ఓటర్ల జాబితా సవరణలో పారదర్శక విధానాలు పాటించాలి

రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ, ఓటర్ల జాబితా పరిశీలకులు జె.శ్యామలరావు -గాజువాక, పశ్చిమ, ఉత్తర అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ కేంద్రాల తనిఖీ

విశాఖసిటీ,నవంబర్ 27, ప్రభాతవార్త

ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శక విధానాలు అవలంభించాలని ఎన్నికల కమిషన్ నిబంధనలు తప్పకుండా పాటించాలనిరాష్ట్ర ఉన్నత విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ,విభాఖపట్నంజిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు జె.శ్యామలరావుచ ఆదేశించారు. ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనలో భాగంగా సోమవారం ఉదయం విశాఖ చేరుకున్నారు. అనంతరం ఆయన గాజువాక, పశ్చిమ, ఉత్తర అసెంబ్లీ నియోజకర్గాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను అకస్మికంగా తనిఖీ చేసారు. జాబితాలను సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా మిగతా 11లో



స్థల యజమానులకు ఇబ్బంది లేకుండా

## 100 అడుగుల రోడ్డు విస్తరణ పనులు

ఎమ్మెల్యే నాగిరెడ్డి, విశాఖ వైకాపా ఉపాధ్యక్షులు దామా


12లో

డిసెంబర్ 15 నుండి

## ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు

జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి


12లో

ఎన్నికల ప్రక్రియలో

## నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదు

ఓటరు నమోదు -తొలగింపు ప్రక్రియ పక్కాగా జరగాలి : జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్


12లో

## భక్తి శ్రద్ధలతో కార్తీక పౌర్ణమి పూజలు




ఆరిలోవ, నవంబర్ 27, ప్రభాతవార్త

పవిత్ర కార్తీక పౌర్ణమి రెండో సోమవారం సందర్భంగా ఆరిలోవ ప్రాంతంలో పలు శివాలయాలు భక్తులు తాకిడితో కిటకిటలాడాయి. స్థానిక 12వ వార్డు పెదగదిలిలో ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో ఆలయ అధ్యక్షులు కోలా బంగారయ్య ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి, జ్వాలాతోరణం, కార్తీక మాసం రెండో సోమవారం పూజలు వైభవంగా జరిగాయి. వెకువజాము నుండే భక్తులు స్వామిని దర్శించుకుని పంచామృత అభిషేకాలు చేశారు. ఆరిలోవ శాంతిభద్రతల ఎస్.ఐ సూర్యనారాయణ తన కుటుంబ సభ్యులతో కలిసి శివున్ని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తులు ధ్వజ స్తంభం, జమ్మి చెట్టు వద్ద దీపాలు వెలిగించి పూజలు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన నిర్వహించారు.

## మాజీ ముఖ్యమంత్రి నుంచి నియామక పత్రం తీపుకుంటున్న కోన గురవయ్యాయాదవ్

కశింకోట, నవంబరు 26 ప్రభాతవార్త



సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా రాష్ట్ర తెలుగు యాదవ మహాసభ అధ్యక్షుడు కోన గురవ య్యయాదవ్‌ను ఆపార్టీ అధినేత ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ నియమించి ఉత్తర్వులు జారీ చేసినట్లు గురవయ్య యాదవ్ ప్రభాతవార్తకు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా కోన గురవ య్యయాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు తిరిగి సమాజ్‌వాదీ పార్టీని క్షేత్ర స్థాయి నుంచి బలోపేతం చేస్తానని తెలిపారు. సమాజ్‌వాదీ పార్టీ ద్వారా రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు న్యా యం జరుగుతాదని గురువయ్యయాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పాశం వెంకటేశ్వరులు, పార్టీ నాయుకులు బొట్టా మధుయాదవ్, నాగార్జునయాదవ్, ద్రవి డదేశం పార్టీ అధ్యక్షులు కృష్ణారావు, నాయుడుపేట సుధాకర్‌యాదవ్, తిరుపతి చంద్రరావు పాల్గొన్నారు.

## రోడ్డును పరిశీలిస్తున్న ఎంపీ సత్యవతి

కశింకోట, నవంబరు 27, ప్రభాతవార్త



ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకంలో భాగంలో నిర్మించిన వెదురు పర్తి, మునగపాక వయా పెదపాడు మీదుగా సుమారు 4.3 కోట్లతో నిర్మాణం లో ఉన్న రోడ్డును ఎంపి బివి. సత్యవతి సోమవారం పర్యటించి పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆమే మాట్లాడుతూ డిసెంబరు నేలాఖరికి దాదాపు పూర్తి అవుతుందని తెలియ జేసారు. ఈ రోడ్డు మార్గంలో గల వంతెనలు వెడల్పు చేసి పునర్నిరా ్మణం చేయుటకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశిస్సులతో కేంద్ర నిధులు 5.8 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. భవిష్యత్తులో ఈ రోడ్డు గ్రామీణ ప్రాంతాల ప్రజలు, రైతులు తమ పంటలను మండల, జిల్లా కేంద్రాలకు తీసుకురావడానికి ప్రయోజనంగా ఉంటుందని ఆశా భావాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, మునగపాక ఎంపీపీ జయలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

## వలస కార్మికులకు ఎయిడ్స్‌పై అవగాహన

కశింకోట, నవంబరు 27, ప్రభాతవార్త




ఎయిడ్స్ వ్యాదిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని మొబైల్ ఐసిటిసి కౌన్సిలర్ అర్జున్ సూచించారు. సోమవారం ఆంధ్ర ప్రదేశ్ ఎయిడ్స్ కం ట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణసంస్థ ఆదేశాల మేరకు ఎసిసిఇపిటి ఎన్‌జిఓ మరియు సీడ్ మొబైల్ ఐసిటిసి ఆధ్వర్యంలో తాళ్లపాలెం చెట్టినాడ్ కంపెనీలో వలస కార్మికులకు ఎచ్ఐవి/ఎయిడ్స్ పరిక్షలు నిర్వహించారు. ఈ సంధర్భంగా మొబైల్ ఐసిటిసి కౌన్సిలర్ అర్జున్ మాట్లాడుతూ హెచ్ఐవి/ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తూ 48 మందికి రక్త పరిక్షలు నిర్వహించామని తెలిపారు. ఎసిసిఇపిటి ఎన్జీఓ ప్రాజెక్టు మేనేజరు గుండుపల్లి దిల్లేశ్వరి మాట్లాడుతూ సుఖవ్యాధులు ఎలా వ్యాపిస్తాయో కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చెట్టినాడ్ ఎజిఎం హెచ్ఆర్ ఎం. నరసింహారాజు, ఎల్‌టి కె. కిషోర్‌కుమార్, యాక్సెప్ట్ ఎన్జీఓ జె. వెంకట మోహన్, కౌన్సిలర్ ఆర్. కాంచన తదితరులు పాల్గొన్నారు.

## మగవారు కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించాలి

### -డా॥యామినిప్రియ

రాజవొమ్మంగి, నవంబరు 27, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడ వరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం సమావేశం జరిగింది. ఈసందర్భంగా డా. యామిని మాట్లాడుతూ మగవారు కుటుంబ నియంత్రణపై ఈనెల 21 తేదీ నుండి వచ్చే నెల 24తేదీ వరకు కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసరు వీడివల్లి ప్రసాద్ మాట్లాడుతూ దోమలు నియంత్రణలో దోమతెరలు వినియోగంపై ఎప్పటికప్పుడు పరిశీలన చేసి అవగాహన కల్పించాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే చేయాలన్నారు. మాతా శిశు సంరక్షణ, చిన్నపిల్లలకు చలికాలంలో వచ్చే వ్యాధులు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు అని డా.యామిని ప్రియ వెల్లడించారు. ఈకార్యక్రమం లో డా.యామిని ప్రియ, హెల్త్ఎడ్యుకేటర్ సుధాకర్, హెచ్‌వి వెంకటరమణ, హెల్త్అసిస్టెంట్ కంచెం శ్యామూల్, రాజబాబు, యం.యల్.హెచ్.పిలు రమ్య, నర్సవ్వతి, మురళి, భవాని, లక్ష్మి, కుమారి, ఎఎన్ఎమ్‌లు పాల్గొన్నారు.

## నేడు వెలగలపాలెంలో ప్యామిలీ డాక్టరు కార్యక్రమం : డా.యామినిప్రియ

రాజవొమ్మంగి, నవంబరు 27, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం పంచాయతీ వెలగలపాలెం గ్రామంలో మంగళవారం ప్యామిలీ డాక్టరు కార్యక్రమం జరుగుతుందని డా.యామినిప్రియ తెలిపారు. అనారోగ్య సమస్యలులతో ఉన్నవారు, గర్భవతులు, బాలింతలు, బిపి, సుగర్ వ్యాధులతో సతమతమవుతున్నవారు వైద్యసేవలను పొందాలన్నారు.

## కూనవరం మండలంలో ఎసైన్మెంట్ భూములకు పట్టాలు పంపిణీ

### - 6 గ్రామాలలోని 38 లబ్దిదారులకు 98 ఎకరాల పంపిణీ

కూనవరం , నవంబర్ 27, ప్రభాతవార్త :



కూనవరం మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం రోజున 38 మంది లబ్దిదారులకు 98 ఎకరాల ఎసైన్మెంట్ భూములకు పట్టాలను ఎమ్మెల్సీ అనంత బాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మీ చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని పోలగూడెం, బోదునూరు, మెట్లరామవరం, గండికొత్తగూడెం, పైడిగూడెం, జి.వెంకటాయపాలెంలోని గిరిజన రైతులకు పట్టాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అనంతబాబు మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు పర్చడంతో పాటు గిరిజనుల అభివృద్ధి ఇప్పటికే ఈ ప్రభుత్వం ఎసైన్మెంట్ భూమి, కొండపోడు పట్టాలను వేల ఎకరాల్లో పంపిణీ చేసిందని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ అనసూయ, జెసిస్ కన్వీనర్ ఆవుల మరియాదాస్, జడ్పీటిసి గుజ్జా విజయ, ఎంపిపి పాయం రంగమ్మ, వైసిపి మండల కన్వీనర్ ఆలూరి కోటయ్య, ఎంపిటిసి కొమ్మాని అనంతలక్ష్మి, మేరుకులం కార్పొరేషన్ డైరెక్టర్ దీకొండ గంగాధరరావు, ఆర్య కటిక కార్పొరేషన్ డైరెక్టర్ అరవా వెంకట రామారావు, సొసైటీ డైరెక్టర్ నోముల కొండలరావు, ఇంటి పుల్లయ్య, అరవా దివాకర్, సున్నం అభిరాం తదితరులు పాల్గొన్నారు.

## రెండో కార్తీక సోమవారం భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

### వేకువ జామునుండే స్వామివారికి ప్రత్యేక అభిషేకములు

విశాఖసిటీ నవంబర్ 27, ప్రభాతవార్త



కార్తీక మాసం రెండో సోమవారం పరమ శివుని దర్శనం కోసం శివాల యాలవద్ద భక్తులు క్యూ కట్టారు. శివాలయాలలో వేకువజామునుండే మహాశివుని కి ఆలయ అర్చకులు పాలు, పలుపండ్ల రసాలతో అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు చేశారు. స్వామిదర్శనం చేసుకొనేందు భక్తులు క్యూకట్టారు ఆలయ గంటస్థాంభాలవద్ద భక్తులు ఉసిరికాలపైన , నేతి దీపాలు వెలిగించి మెక్కులు తీర్చుకున్నారు. రెండో సోమవారం కావడంతో మహిళలు పెద్దమొత్తంలో ప్రత్యేక పూజలు చేసి ఉదయం నుండి ఉపవాసములు కూడా చేసి సాయంత్రం కూడా పూజలు చేసి ప్రసాదములు స్వీకరించారు. కొన్ని శివాలయాలకు విద్యుత్ అలంకరణ , పూలతో , మామిడి ఆకులతో అలంకరణ చేసి శోభాయమానంగా అలంకరిం చారు. పరమశివునితో పాటు అమ్మవారిని కూడా భక్తులు పూజలు చేశారు. అల్లిపురం , శంకరమఠం . కేఆర్ఎం కాలనీ శివాలయంలో , పోర్టుసాలిగ్రామపురం కొండపై ఉన్నా శివాలయం, వన్‌టౌన్ లో ఉన్న శివాలయం తోపాటు అన్ని శివాలయాలలో పూజలు చేశారు. తమను ఏకష్టం రాకుండా చల్లగా చూడాలని ఆ భగవంతుని ప్రార్థించారు. నేతి దీపాల అలంకరణ తో ఆలయాలు దేదీప్యమానంగా కనిపించాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆయా ఆలయాలలో సిబ్బంది తగిన చర్యలు తీసుకున్నారు. స్వామివారి దర్శినం తరువాత భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## సంక్షేమంతోనే ప్రతిఇంటా అభివృద్ధివెలుగులు!

### శరభన్నపాలెం'గడప'లో ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి-ఆర్‌బికె భవనప్రారంభం

కొయ్యూరు, నవంబర్27, ప్రభాతవార్త



రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ సంక్షేమపథకాలతో ప్రతీఇంటా వెలుగులు కనిపిస్తున్నాయని పాడేరుఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి అభివర్ణించారు. సోమవారం మండలంలోని శరభన్న పాలెంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి గ్రామంలోని 250గడపగడపలను సందర్శించి స్థానిక సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ నాలుగున్నరేళ్లకాలంలో వైసిపిప్రభుత్వం అమలుచేసిన సంక్షేమపథకాలు ద్వారా లబ్ధిపొందినవారి వివరాలను ఆరాతీసారు. సిఎంజగన్ ఎటువంటి వివక్షలేకుండా అర్హులందరికీ సంక్షేమపథకాలను అమలుచేస్తూ పేదలపక్షపాతిగా నిలిచారన్నారు. మరలా 2024సాక్వత్రిక ఎన్నికల్లో సిఎంగా జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. తరువాత గ్రామంలోని రైతుభరోసాకేంద్ర భవనాన్ని ప్రారంభించి, అర్హులందరికీ ఆర్‌ఓఎఫ్ఆర్ పట్టాలను అందజేసారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ-రైతులసంక్షేమమే లక్ష్యంగా జగన్ ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. భూమిలేని నిరుపేద ఉండకూడదన్నదే సిఎంజగన్ తపన అని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, స్థానిక ఎంపిటిసి సోమ గాంధీ, సర్పంచ్ కిముడుసత్యనారాయణ, వైస్ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటి నూకాలమ్మ, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, వైసిపిమండలాధ్యక్షుడు జల్లిబాబులు, జెసిఎస్ కన్వీనర్ బండిసుధాకర్, ఎఎంసిడైరెక్టర్ అచ్యుత్, పిఎసిఎస్‌చైర్మన్ సుమర్లసూరిబాబు, ట్రైకార్‌డైరెక్టర్ సుమర్లసరస్వతి, జిల్లాప్రచారవిభాగ కమిటి అధ్యక్షుడు ధోనిబాబ్జీ, మండలమహిళ అధ్యక్షురాలు సద్దాసావిత్రి, సర్పంచులు బాలకృష్ణ. కూడారాజుబాబు, వైస్‌సర్పంచులు పి.రాజుబాబు, త్రిమూర్తులు, కాళ్లవనంబాబు, ఎంపిటిసిలు మల్లేశ్వరి, సోషల్‌మీడియా కన్వీనర్ గాడిఅచ్చిరాజు, సీనియర్‌నేతలు గాడిఅచ్చిరాజు, పుల్లయ్య, అప్పనగజ్జయదొర, పొత్తూరుతాతారావు, జోరంగిరామారావు, లాలంశేఖర్, పాటిశేఖర్, నర్సింహమూర్తి, కన్నారావు, అబ్దుల్, భీమరాజు, రామరాజు, పలువురుమండలస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామవాలంటీర్లు, వైసిపికార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తాగునీటిసమస్య పరిష్కారానికే అధికప్రాధాన్యత

### మర్రివాడలో వాటర్‌ట్యాంకు ప్రారంభంలో ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి

కొయ్యూరు, నవంబర్27, ప్రభాతవార్త



గ్రామాల్లో తాగునీటిసమస్య పరిష్కారానికే వైసిపిప్రభుత్వం అధికప్రాధాన్యతనిస్తుందని పాడేరుఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని మర్రివాడలో ప్రధాన మంత్రి జల్‌జీవన్‌మిషన్ ద్వారా రూ. 25లక్షల వ్యయంతో నిర్మించిన 20వేలలీటర్ల సామర్థ్యంగల వాటర్‌ట్యాంకును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ-మర్రివాడ గ్రామానికి అనేకమార్లు వచ్చినప్పుడు తాగునీటిసమస్య పరిష్కరించాలంటూ తనకు ప్రజలు విన్నవించిన నేపథ్యంలో ఈ వాటర్‌ట్యాంకును మంజూరుచేసామన్నారు. గ్రామంలో ఇంటింటికీ 112కుళాయిలు ఏర్పాటుచేసామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికసర్పంచ్ మాదలసత్యవతి, ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ, వైసిపిమండలాధ్యక్షుడు జల్లిబాబులు, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, జెసిఎస్‌కన్వీనర్ బండిసుధాకర్, ట్రైకార్‌డైరెక్టర్ సరస్వతి, పిఎసిఎస్‌చైర్మన్ సుమర్లసూరిబాబు, సీనియర్‌నేత గాడిసత్యనారాయణ, పొత్తూరుతాతారావు, గాడిఅచ్చిరాజు, జోరంగిరామరావు, పాటిశేఖర్, లాలంశేఖర్, నర్సింహామూర్తి, సచివాలయసిబ్బంది, గ్రామవాలంటీర్లు పాల్గొన్నారు.

## రబీపంటవివరాలను ఈక్రాప్‌లో నమోదుచేసుకోవాలి!

### రైతులకు మండలవ్యవసాయాధికారిణి ఉమాదేవి సూచన

కొయ్యూరు, నవంబర్27, ప్రభాతవార్త



ప్రస్తుత రబీసీజన్‌కు సంభంధించి రైతులంతా తాము సాగుచేస్తున్న పంటల వివరాలను రైతుభరోసాకేంద్రం సిబ్బంది సాయంతో ఈక్రాప్‌లో నమోదు చేసుకోవాలని మండలవ్య వసాయా ధికారిణి ఉమాదేవి సోమవారం ఒకప్రకటనలో సూచించారు. ప్రస్తుత రబీసీజన్‌లో రైతులు 312హెక్టార్ల సాధారణ సాగువిస్థీర్ణానికిగాను 180హెక్టార్లలో వరి, మినుములు, పెసలు, రాజ్‌మాచిక్కుళ్లు సాగుచేయడం జరిగిందని ఆమె వివరించారు. ఈ పంటలకు సంభంధించి పంటవిస్థీర్ణం, పంటరకం, రైతుయొక్క ఆధార్‌కార్డు, పట్టావివరాలను విధిగా ఈక్రాప్‌లో నమోదుచేసుకోవాలని వ్యవసాయాధికారిణి ఉమాదేవి వివరించారు.

## మదర్స్‌కమిటీల ఏర్పాటు,శిక్షణాకార్యక్రమం



కొయ్యూరు, నవంబర్27, ప్రభాతవార్త

కొయ్యూరు ఐసిడిఎస్‌ప్రాజెక్టు పరిధిలో నాడునేడు ఫేస్2బిలో అంగనవాడి కేంద్రాల సొంతభవనాల మరమ్మతుల నిమిత్తం మంజూరైన నిధులఖర్చుకై సోమవారం మదర్స్‌కమిటీలను ఏర్పాటుచేసి, కమిటీసభ్యులకు సిడిపిఓ విజయ కుమారి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కమిటీల్లో సభ్యులుగా నియమితులైన మండలవిద్యాశాఖాధికారి, ప్రధానోపాధ్యాయులు, సచివాలయ ఇంజనీరింగుఅసిస్టెంట్లు, ఐసిడిఎస్‌సూపర్‌వైజర్లు, అంగనవాడి కార్యకర్తలు, అలాగే 5సంవత్సరాల వయస్సులోపు పిల్లలు కలిగిన తల్లులకు శిక్షణాకార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా సిడిపిఓ విజయకుమారి మాట్లాడుతూ- ప్రాజెక్టుపరిధిలో సొంతభవ నాలుగల 65అంగనవాడికంద్రాలకు నిధులు మంజూరయ్యాయన్నారు. వీటిలో టాయ్‌లెట్‌లకొరకు 16,20,000లు , అలాగే తాగునీటి కల్పనకు రూ.35,40,150లు, విద్యుదీ కరణకుగాను రూ.8,75, 850 లు, ఇక పెయింటింగ్‌కుగాను రూ.13,55,000లు మంజూరైనట్టు సిడిపిఓ విజయకుమారి వివ రించారు. ఈ నిధులను ఖర్చుచేసే విధానాంపై మదర్స్‌కమిటి సభ్యులకు శిక్షణనిచ్చినట్టు ఆమె తెలిపారు.

## 'గంజాయి'సాగును పూర్తిగా విడనాడండి..!

### 3ఎకరాల్లోని గంజాయిని ధ్వంసంచేసిన పోలీసులు

కొయ్యూరు, నవంబర్27, ప్రభాతవార్త

గంజాయిసాగును గిరిజనులు పూర్తిగా విడనాడాలని కొయ్యూరుసిఐ ఎ.స్వామినాయుడు, మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ గిరిజనులను కోరారు. ఆపరేషన్ పరివర్తనలో భాగంగా జిల్లాఎస్పీ తుహీన్‌సిన్హా, చింతపల్లి అడిషనల్ ఎస్పీ ప్రతాప్‌శివకిశోర్ ఆదేశాలమేరకు సోమవారం మండలంలోని బూదరాళ్ల పంచాయితీ, అన్నవరం, నల్లబిల్లి, గేదెరొబ్బ గ్రామశివార్లలో గిరిజనులు సాగుచేస్తున్న సుమారు 3ఎకరాల్లోని గంజాయిపంటను తమ సిబ్బందితో కలిసి సిఐ స్వామినాయుడు, ఎస్ఐ లోకేస్‌కుమార్ ధ్వంసంచేసారు. అటుపై సాగుచేస్తున్న గిరిజనులను గుర్తించి, ఇకపై గంజాయిసాగు మానుకోవాలని, లేదంటే పట్టా రద్దుచేయబడుతుందని హెచ్చరించారు. గంజాయిని సాగుచేసి జైలుపాలుకావద్దని హితవుపలికారు. కార్యక్రమంలో పలువురు పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

## జెండర్ ఆధారిత హింస వ్యతిరేక జాతీయ కార్యక్రమం

### లింగ వివక్షతకు ముగింపు అంటూ ర్యాలీ



రాజవొమ్మంగి, నవంబరు 27, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగిలో సోమవారం మండల మహిళా సమైఖ్య ఆధ్వర్యంలో జెండర్ ఆధారిత వ్యతిరేక జాతీయ కార్యక్రమం జరిగింది. మహిళా సంఘాలు, అంగన్‌వాడీ వర్కర్లు ఈసందర్భంగా లింగవివక్షతకు ముగింపు అంటూ ర్యాలీని నిర్వహించి మానవహారాన్ని చేసారు. వెలుగు సిసి నిర్మల మాట్లాడుతూ ఆడ, మగ తేడా ఉండరా దన్నారు. ఆడపిల్లలను కూడా చదివించాలన్నారు. వివాహ వయస్సు వచ్చే వరకూ ఆడ పిల్లకు పెళ్ళి చేయరాదని తెలిపారు. ఈజాతీయ కార్యక్రమాలను నెలరోజులు పాటు మండలంలో అన్ని ప్రాంతంలో చేయడం జరుగుతుందన్నారు. ఆడపిల్లలను చది విద్ధాం, వివాహ వయస్సు వచ్చిన తరువాతే పెళ్ళి చేద్దాం, మహిళలపై ఎటువంటి హింసనైన ఎదు రిద్ధాం అంటూ ప్రతిజ్ఞ చేసారు. నెల రోజులు పాటు రక్తహీనత నివారణ, బాల్యవివాహాలు నిర్మూలన వంటి కార్యక్రమాలను చేయడం జరుగుతుందని వెలుగు సిసి పూర్ణిమ తెలిపారు. ఈకార్యక్రమంలో సిసిలు నిర్మల, పూర్ణిమ, విఓఏలు ఈశ్వర్లమ్మ, నూకరత్నం, అంగన్‌వాడీ వర్కర్లు కలింకోట వెంక టలక్ష్మి, చిన్ని కుమారి, రత్నం, నూకరత్నం, రాజేశ్వరి, నర్సివేణి, వీరలక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.

## చెరుకుంపాలెంలో ప్యామిలీ డాక్టరు కార్యక్రమం



రాజవొమ్మంగి, నవంబరు 27, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం గ్రామంలో సోమవారం ప్యామిలీ డాక్టరు కార్యక్రమం జరిగింది. 30 మంది రోగులకు జెడ్డంగి పిహెచ్‌సి డా.నాగార్జున వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. గర్భవతులు పాటించాల్సిన ఆరోగ్య జాగ్రత్తలుపై డా.నాగార్జున అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డా. నాగార్జున, యం.యల్.హెచ్.పి రమ్య, హెల్త్ఎడ్యుకేటర్ సుధాకర్, హెచ్.వి.రమణ, హెల్త్అసిస్టెంట్ కంచెం శ్యామూల్, 104 డిఇఓ శ్రీనివాస్, పైలెట్ శివకనకరాజు, ఎఎన్ఎమ్, అంగన్వాడీవర్కర్లు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## డిజిటల్ టెక్నాలజీ బ్రోచర్ విడుదల

జగదాంబ, నవంబర్ 27, ప్రభాతవార్త



నగరానికి చెందిన ప్రముఖ స్వచ్ఛందసేవా సంస్థ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న డిజిటల్ వీడియోస్ సంస్థ అధినేత, జాతీయ అవార్డుగ్రహీత డాక్టర్ మణిభూషణ్ ఆధ్వర్యంలో సోమవారం విజయనగరం రింగ్‌రోడ్డులో ఉన్న లియో పారడైజ్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన క్రెడాయ్ ఎక్స్పోలో రియల్ ఎస్టేట్ రంగ అభివృద్ధికి సహాయపడే డిజిటల్ టెక్నాలజీ బ్రోచర్‌ను టీం సమక్షంలో విడుదల చేసారు. ఈ సందర భంగా డాక్టర్ మణిభూషణ్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందితే అన్ని రంగాలకు ఊపిరిపోసినట్టు అవుతుందని కన్‌స్ట్రక్షన్‌లోగాని, అమ్మకాల్లో గాని, సమూలమార్పులు వచ్చినందువల్ల డిజిటల్ టెక్నాలజీ ద్వారా, రియల్ ఎస్టేట్ రంగ పెట్టుబడిదారులు తమ సమాచారాన్ని ఎప్పటికప్పుడుచేరవేసి వ్యాపార అభివృద్ధికి ఈ టూల్స్ ఉపయోగించుకోవాలని కోరారుఈ రంగంలోఉపాధి కోసం ఎవరైనా వచ్చిన వారికి ఉచితంగా శిక్షణ , ఉపాధి కల్పిస్తామని నిరుద్యోగ యువత ఉద్యోగం కోసం రిజిస్ట్రేషన్ సెల్ 9848418582లో సంప్రదించాని కోరారు.

## అడ్వెంచర్ టూరర్ ది ఆల్ న్యూ హిమాలయన్‌ను విడుదల చేసిన రాయిల్ ఎన్‌ఫీల్డ్

విశాఖపట్నం, నవంబర్ 27, ప్రభాతవార్త

వినియోగాల మధ్య సంపూర్ణ సమతుల్యతతో రాయల్ ఎన్‌ఫీల్డ్ నేడు తన అడ్వెంచర్ టూరర్‌ను బ్రాండ్‌కు సంబంధించిన అతిపెద్ద మోటార్ సైక్లింగ్ ఫెస్టివల్ మోటోవెర్స్ సరికొత్త హిమాలయన్‌ను విడుదల చేసింది. అన్ని రోడ్లను రహదారులు లేని ప్రాంతాలను కూడా దృష్టిలో ఉంచుకుని తయారు చేశారు. ఈనెల ప్రారంభంలో సరికొత్త హిమాలయన్ ప్రపంచ ప్రజల కోసం ప్రదర్శించగా భారతదేశంలోని రిటైల్‌లో బుకింగ్‌లకు అందుబాటులోకి రాగా మార్చి 2024నుంచి ఐరాపో వ్యాప్తంగా లభిస్తుంది. హిమాలయన్ 3విభిన్న వేరియంట్‌లతో బలమైన విడుదలైంది. హిమాలయాల మూలకాల నుంచి ప్రేరణ పొందిన 5రంగుల పాలెట్ కాజా బ్రౌన్ స్లేట్ సిరీష్ పాపీ బ్లూ , మోటార్ సైకిల్ ను విడుదల చేసిన సందర్భంగా రాయల్ ఎన్‌ఫీల్డ్ సీఈఓ బి గోవిందరాజు మాట్లాడుతూ కొత్త హిమాలయన్ ను తయారు చేసి విడుదల చేయడం ద్వారా మేము మా సముదాయపు రైడింగ్ అనుభవాలతో గ్లోబట్రాటర్‌లు అన్వేషకులు అథ్లెట్‌లతో నిమగ్నమయ్యాము.

## నవనిర్మాణసమితి సౌజన్యంతో.. రక్షితమంచినీటి పథకం



కొయ్యూరు, నవంబర్27, ప్రభాతవార్త

నవనిర్మాణసమితి సౌజన్యంతో మండలంలోని మారుమూల బూదరాళ్లపంచాయితీ, కిండంగి గ్రామంలో నిర్మించిన రక్షితమం చినీటి పథక వాటర్‌ట్యాంకును సోమవారం నవని ర్మాణసమితి ప్రతినిధులతో కలిసి సర్పంచ్ సాగినముత్యాలమ్మ ప్రారంభించారు. ఈ సంధర్భంగా సర్పంచ్ ముత్యాలమ్మ మాట్లాడుతూ-గ్రామంలో తాగునీటిఎద్దడి సమస్యను తెలుసుకుని పరిష్కరించిన నవనిర్మాణసమితి ప్రతినిధులకు ప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయితీవార్డు సభ్యుడు సాగినసంజీవ్, స్థానిక ఎంపిటిసి వంతలకుమారి, వంతమర్రిగ్రామపెద్ద వంతలనారాయణ, సంస్థమేనేజర్ ఎం.వీరనాయుడు, సూపర్‌వైజర్ జి.సత్యనారాయణ, కమిటిసభ్యులు పి.శంకర్, ఎస్. చిరంజీవి, పి.మోహన్, జి.బేసు, ఎస్.బాబూరావు, అలాగే గ్రామపెద్దలు, యువతీయువకులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మారుమ్రోగిన శివాలయాలు

### భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు శ్రీ ఉమానీలకరంఠేశ్వర ఆలయానికి పోటెత్తిన భకులు





పాడేరు, నబంవర్27, ప్రభాతవార్త:


కార్తీక సోమవారం కావడంతో శ్రీ పరమేశ్వరుని దర్శించుకోవడానికిభక్తులు పాడేరు పట్టణంలో ఉన్న శివాలయాలకు సోమవారం తెల్లవారు జామునుంచే వచ్చి శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి స్వామివారి ఆశిస్సులు పొందారు. పాడేరుపట్టణంలో ఉన్న శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామివారి ఆలయానికి, పిఒ బంగ్లా ఎదురుగా ఉన్న శ్రీ త్రిలింగేశ్వర శివాలయానికి, పాతపాడేరులో ఉన్న శివాలయానికి, అలాగే మత్స్యగుండంలో ఉన్న శ్రీ మత్స్యలింగేశ్వర ఆలయానికి ఇలా పాడేరు ఏజెన్సీలో ఉన్న అన్ని శివాలయాలకు భక్తులు వెళ్లి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి శ్రీ పరమేశ్వరుని ఆశిస్సులు పొందారు. ఏజెన్సీలో ఏ శివాలయాలు చూసినా భక్తులతో కిక్కిరిసిపోయింది. దీంతో శివాలయాల్లో శంభోశంకర హర హర మహదేవ అంటూ శివనామస్మరణతో మారుమోగాయి.

**పాడేరు శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్త జనం:**

కార్తీక సోమవారం కావడంతో పురాతన శివాలయం పాడేరు శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు సోమవారం తెల్వ్వారు జామునుంచే బారులు తీరారు. దీంతో ఆలయం ప్రాంగణం అంతా భక్తులతో కిక్కిరిసిపోయి కిటకిటలాడింది. శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామిని దర్శించు కోవడానికి భక్తులు వందలాదిగా హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు, శ్రీ ఉమానీలకంఠేశ్వర అన్ని దేవుళ విగ్రహాలు అందుబాటులో ఉండటంతో భక్తులు ఈ ఆలయానికి అధిక సంఖ్యలో వచ్చి శ్రీ ఉమానీలకంఠేశ్వరుని దర్శించుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించుకుంటున్నారు. కార్తీక సోమవారం కావడంతో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్‌డా. నరసింగరావు శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చి ప్రత్యేక అభిషేకాలను, పూజలను నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి చేతుల మీదుగా ప్రసాదాన్ని పంపిణీ చేసారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయధర్మకర్త కొట్టగుళ్లి సింహాచలంనాయుడు పర్యవేక్షణలో అధ్యాత్మిక బృంధం సభ్యులు, ఆలయ ప్రధానకార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, ఆధ్యాత్మిక బృంధ సభ్యులు కొట్టగుళ్లి రామారావు, బాలన్నమాస్టర్, కొట్టగుళ్లి పోతురాజు, బలరామ్ మజ్జి, సిద్దినాతి కొండలరావు, ముకుందరావు, శివరాత్రి శ్రీనివాస్‌కుమార్, బాబురావు ఏర్పాట్లు చేసారు. అధిక సంఖ్యలో శివాలయానికి భక్తులు రావడంతో కిక్కిరిసిపోయింది.

## అలరించిన శివకోటి మధుర స్వరాలాపన

జగదాంబ, నవంబర్ 27, ప్రభాతవార్త



నగరానికి చెందిన సుస్వరమాలిక వ్యవస్థాపకులు, గాయకుడు శివకోటి జగదీష్‌కుమార్ స్వరాలాప నతోపాటు సహగాయనీ మణుల సహకారంతో ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో నిర్వహించిన మూడు గంటల సినీ సంగీత విభావరిని ఘనంగా నిర్వహించారు. కళారంగ ప్రముఖులు ఫెడరేషన్‌ఆఫ్ ఆంధ్రా ఆర్టిస్ట్ ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ సన్‌మూర్తి , శ్యామ్‌సుందర్, వెంకటేష్ మాష్టారు, కార్యదర్శి వర్రె నాంచారయ్య తదితరులు పాల్గొని జ్యోతిప్రజ్వలనతో కార్య క్రమాన్ని ప్రారభించారు. ఈ సందర్భగా గాయకుడు శివకోటి జగదీశ్వరరావు పలు సినిమా పాటలను సహగాయనీమణులతో కలిసి మధురంగా ఆలపించారు.

## మంత్రినేత ఘణపాఠి శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి బంగారు ఆభరణాలు బహుకరణ

విశాఖపట్నం, నవంబర్ 27, ప్రభాతవార్త



విశాఖపట్నం వాస్తవ్యులు మంత్రినేత ఘణపాఠి వారు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవా రికి 67 గ్రాముల 200 మిల్లిగ్రాముల ఒక బంగారు గోలుసు, ఒక తెల్లరాళ్ళ బంగారు మామిడి పిందెల నెక్లెస్‌లను ఆలయ కార్యనిర్వ హణాధికారిణి కె శిరీష కి అందజేయడం జరిగింది వీరికి శ్రీ అమ్మవారి దర్శనం అనంతరం ప్రసాదం అందజేయ డం జరిగింది. ఈకార్యక్రమంలో ధర్మకర్తల మండలి ధర్మకర్తలు ఎం ధనలత, బి అనురాధ, ఎస్ సతీస్, సహాయ కార్యనిర్వహాణాధికారి కె తిరుమలేశ్వ రరావు పాల్గొన్నారు.

## జస్వంత్ షాపింగ్ మాల్ లో భారీ అగ్నిప్రమాదం

### సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ముత్తంశెట్టి





విశాఖపట్నం, నవంబర్ 27, ప్రభాతవార్త

తగర పువలస షిరిడీ సాయిబాబా గుడి దగ్గరలో ఉ న్న జస్వంత్ షాపింగ్ మాల్‌లో ఆదివారం రాత్రి 10గంటల సమ యంలో పొగ రావడాన్ని గమనించిన స్థానికులు పోలీసు వారికి సమాచారం అందించారు. వెంటనే దగ్గరలో ఉన్న ఫైరింజన్ తో పాటు విజయనగరం విశాఖపట్నం జిల్లాలో ఉన్న ఫైరింజన్స్ తీసుకువచ్చి ఉదయం వరకు మంటలు అదపులోకి తీసుకువచ్చారు. విషయం తెలిసు కున్న స్థానిక శాషనసభ్యులు, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సంఘటనా స్థలానిన చేరుకుని బాధి తులను ఓదార్చారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ ప్రమాదం ఏ కారణంగా జరిగిందో తెలుసు కొన నివేదిక అందజేయ్యాలని తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగ కుండా షాపింగ్ మాల్స్ లో తగు జాగ్రత్తలు పాటించే విధంగా అధికారులు చర్యలుతీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు ప్రమాదం జరిగిన స్థలంలో పర్యటించారు.

## యువగలం విజయవంతం కావాలని టీడీపీ కార్యాలయంలో ప్రార్ధనలు



విశాఖసిటీ,నవంబర్ 27, ప్రభాతవార్త

నారా లోకేష్ నిర్వహిస్తూన్నా యు వ గళం విజయవంతం కావాలని సోమ వారం ఎన్‌టీఆర్ భవన్‌లో ప్రార్ధనలు నిర్వహించారు. రాజోలులో మొదలైన యువగళం విజయవంతం కావాలని విశాఖ పార్లమెంట్ క్రిష్టియన్ ఆధ్వర్యంలో జిల్లా తెలుగుదేశం కార్యాలయంలో ప్రత్యేక ప్రార్ధనలు చర్చి ఫాదర్ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షడు ఊరుకూటి డేవిడ్ మాట్లాడుతూ డిసెంబరు నెలాఖరు వరకు పాదయాత్ర జరుగుతున్న సందర్భంగా యూవత్ ఆంధ్రరాష్ట్ర క్రైస్తవ ప్రజల నారా లోకేష్ పక్షాన ఉంటూ ఆయనతో నడవడానికి సిద్ధంగా ఉన్నారని అందులో భాగంగా గతంలో వైయస్ కుటుంబం పాదయాత్ర చేసినప్పుడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఇటువంటి ఇబ్బంది కలగజేయలేదని ఆయన గుర్తుపెట్టుకున్నారు , యువనేత లోకేష్‌కి సహకరించాలని అన్నారు. తిరిగి మొదలైన యువగళం పాద యాత్రకు అడ్డంకులు కలిగించిన అవాంతరాలు సృష్టించి క్రైస్తవ సమాజం ఊరుకునే ప్రసక్తే లేదని మరోకసారి క్రైస్తవ సమాజం పక్షాన విశ్వాఖపట్నం డేవిడ్ హెచ్చరించారు. విశాఖపట్నంలో పాదయాత్ర ముగించునున్న లోకేష్ యువ గళం పాదయాత్రకు వస్తున్నటువంటి ఆదరణ ఓర్వలేక నారాచంద్రబాబు నాయుడు పై అక్రమ అరెస్టులు చేయడం వలన మధ్యంతరంగా ఆగిపోయిన యువకుల పాదయాత్ర పునఃప్రా రంభిం కావడం హార్షణీయమని అన్నారు. రాజోలు అమలాపురం, ముమ్మిడివరం, కాకినాడ పట్టణ, కాకినాడ గ్రామీణం,పిఠాపురం, తుని నియోజకవర్గాల మీదుగా అనకాపల్లి జిల్లాలా మీదుగా విశాఖ పట్నం కి పాదయాత్ర చేరుకుటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనారిటీ నాయ కులు రాష్ట్ర ఉపాధ్యకులు శివచౌదరి పాస్టర్ మోజేష , పాస్టర్ రాజుపాలు, పాస్టర్ ప్రభుదాస్, వినోద్ కు మార్, డి.శేఖర్, కండెల రాజు, కృష్ణంరాజు, కృపానందం, అంతోని, తిమోతి.జాన్‌పాల్ పాల్గోన్నారు.

## జగనన్నకు చెబుదాంకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలి

### -అర్జీదారుల నుండి 206 వినతులు -జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున

జగదాంబ, నవంబర్ 27, ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కార దిశగా నిర్వహిస్తున్న జగనన్నకుచెబుదాం కార్యక్రమానిక అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని జిల్లాకలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున అధికారులను ఆదేశించారు. అర్జీదాఉల నుండి స్వీకరించే వినతులపై తక్షణ పరిష్కారానికి అధికారు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. సోమవారం కలెక్టర్‌కార్యాలయ సమావేశ మందిరంలో జగనన్నక చెబుదాం (స్పందన) కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. దీనిలో భాగంగా ప్రజల నుంచి 206 వినతులను స్వీకరించిన కలెక్టర్ పలు అంశాపై సంబంధిత అధికారులకుమార్గదర్శకాలు, సూచనలు జారీ చేసారు.

## వైసీపీ ప్రభుత్వం రజకలుకు చేసింది ఏమీ లేదు

### మాజీ చైర్మన్ రాజమండ్రి నారాయణ



విశాఖసిటీ,నవంబర్ 27, ప్రభాతవార్త

రజకులకు వైసీపీ చేసింది శూన్యం అని రజక కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాజమండ్రి నారాయణ అన్నారు, సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో నారాయణ మాట్లాడుతూ రజకులకు న్యాయం చేసింది టీడీపీ మాత్రమే అని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నుండి ఇప్పటి వరకూ ప్రభుత్వం రజకులకు ఏమి చేసిందో చెప్పాలని డిమాండ్ చేసారు. ఎప్పుడైనా సమీక్ష చేసారా అని ఆయన ప్రశ్నించారు. రజకులపై అనేక దాడులు జరిగితే తీసుకున్న చర్యలు చెప్పాలని ఆయన రాష్ట్ర బిసి మంత్రి మతి భ్రమించి మాట్లాడుతున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా తొంభై శాతం రజకులు తెలుగుదేశం పార్టీకి మద్దతు పలుకుతున్నారని చెప్పారు. ఆదివారం జరిగిన సమావేశంలో రజకులపై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని తెలిపారు. విశాఖపట్నం పార్లమెంట్ రజక సాధికారిక కమిటీ కన్వీనర్ పాలమూరి గురునాధరావు మాట్లాడుతూ రజక కార్పొరేషన్‌కి చైర్మన్ పాలకవర్గ సభ్యులను నియమించి వారికి కనీసం కూర్చునేందుకు కుర్చీ కూడా ఏర్పాటు చేయకుండా ఆపహాస్యం చేశారని ఆయన తెలియజేశారు. రజకులకి ఏవో చేస్తామని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం లెక్కలు చూపించగలదా అని ప్రశ్నించారు సమావేశంలో విశాఖపట్నం రజక యూత్ కన్వీనర్ చీపురుపల్లి సత్య స్వరూప్ రాష్ట్ర రజక సాధికారిక కమిటీ మెంబర్ రుంకాన నూకరాజు రజక నాయకులు గంద్రెడ్డి వెంకటరమణ యల్లంకి కృష్ణ సాగరపు రమేష్ తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా కె ఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ స్నాతకోత్సవం

విశాఖపట్నం, నవంబర్ 27, ప్రభాతవార్త



ప్రముఖ విశ్వవిద్యాలయంగా పరిగనించబడుతున్న కె ఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ తమ పదమూడవ వార్షిక స్నాతకోత్సవాన్ని ఆంధ్రప్రదేశ్ లోని వడ్డేశ్వ రంలోని సందరమైన గ్రీన్‌ఫీ ల్డ్ క్యాంపస్‌లో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం లో అకడమిక ఎక్స లెన్స్ పరంగా ఒక ముఖ్యమైన వేడుకగా గుర్తించబడింది. ఈ కార్యక్రమంలో 4465మంది గ్రాడ్యుయేటింగ్ విద్యార్ధులు తమ ఉన్నత విద్యాప్రమాణాలను విజయవంతంగా పూర్తి చేశారు. వివిధ భాగాలలో 219పిహెచ్‌డి డిగ్రీలు 449పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీలు 3797అండర్ గ్రాడ్యు యేట్ డిగ్రీలతో సహా మొత్తం 4465డిగ్రీల ప్రధానం కార్యక్రమంలో జరిగింది. ఈ విభాగాల్లో 111 మంది ఎంబీఏ గ్రాడ్యుయేట్లు 51మంది ఎంటెక్ గ్రాడ్యుయేట్లు, 40మంది లా గ్రాడ్యుయేట్లు, 2107 మంది బి టెక్ గ్రాడ్యుయేట్లు, 29బిఆర్క్ గ్రాడ్యుయేట్లు 14బి ఫారం గ్రాడ్యుయేట్లు 48బీసీఏ గ్రాడ్యు యేట్లు, 19బీఎస్సీ వీసీ గ్రా డ్యుయేట్లు 28బిఎ గ్రాడ్యుయేట్లు 6బి ఎఫ్ ఏ గ్రాడ్యుయేట్లు 22 ఎమ్మెస్సీ కెమిస్ట్రీ గ్రాడ్యుయేట్లు , 10ఎమ్మెస్సీ సిఎఫ్ సి ఎ గ్రాడ్యుయేట్లు , 63 ఎంసీఏ డిగ్రీలు ఉన్నారు.

## మధురంగా అఖండ శ్రీరామ నామ సంకీర్తన



జగదాంబ, నవంబర్ 27, ప్రభాతవార్త

సిద్దాంజనేయ స్వామి వారి ఆలయం లో కార్తీక మాసం సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు, ఆలయ కమిటి వారి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 9గంటల నుంచి ప్రారంభమైన అఖండ శ్రీరామ నామ సంకీర్తన సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించిన అఖండ శ్రీరామనామ సంకీర్తన హనుమాన్ చాలీషా కార్యక్రమం ఆద్యంతం అందరిని అలరించింది.గాయనీ, గాయకులు సీతాపతిరావు, వెంకటరాజశేఖర్,సుబ్రహ్మణ్యం, మణిప్రకాష్, వీరయ్య పవన్,కొండూరి గాయత్రి, శ్రీరామనామ సంకీర్తన హనుమాన్‌చాలీసా మధురంగా గానం చేసారు. వీరికి తబలావెంకటరామ్, హార్మోనియం భాస్కరరావు,ఆర్గాన్ లింగమూర్తి, తబలా లక్ష్మీనారాయణ,ప్యాడ్స్ విశ్వనాథ్ సంగీత వాద్య సహకారం అందించారు. కార్యక్రమం అనంతరం ఆలయ అర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు ఆలయ చైర్మన్ పెనుమత్స సుబ్బరాజు కళాకారులను ఘనంగా సత్కరించారు.

## ఉత్తరాంధ్రపై వైసీపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

విశాఖసిటీ,నవంబర్ 27, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు పర్యవేక్షణకు రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం విశాఖలో ప్రభుత్వ కార్యాల యాలు ఏర్పాటుకు జీవోను విడదల చేసిందని, ఎన్నికలు సమీపించిన తరు ణంలో ఆఘమేఘాల మీద ఇందుకు కార్యచరణ చేపడుతోందని జగన్‌మో హన్‌రెడ్డి అధికారం చేపట్టి నాలుగు న్నర సంవత్స రాలు అయిందని ఇంతవరకు ఉత్తరాంధ్ర ప్రజల సంక్షేమం. అభివృద్ధి గుర్తుకురాలేదా అని ఎన్నికలు వస్తేనే గుర్తుకు వస్తూందా అని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు ప్రశ్నించారు. మద్దిల పాలెం సిపిఎం జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.గంగారావుతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ వాస్తవంగా ఉత్తరాంధ్ర ప్రజలు తీవ్ర అన్యాయానికి గురువుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్ర విభజన సందర్భంగా ఆంధ్రరాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని పూడ్చుడానికి పార్లమెంటు సాక్షిగా ఏపి పునర్విభనజ చట్టం అయిందని దీనిని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తుంగలో త్రొక్కిందని ఆయన చెప్పిరు. ఏపికి ప్రత్యేక హోదా వెనుకబడిన ఉత్తరాంధ్ర రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ .విశాఖ కేంద్రంగా ప్రత్యేక రైల్వేజోన్ ,పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా చేపట్టి సకాలంలో పూర్తిచేయ డం , గిరిజన యూనివర్శిటీ ఏర్పాటు వంటి విభజన చట్ట హామీలను కేంద్రం అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలకు తీవ్ర ద్రోహం చేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తంచేసారు. తమకు అధికారం ఇవ్వండి కేంద్రంతో పోరాడి వీటి అమలు సాధిస్తానని హామి ఇచ్చిన వైసీపీ ప్రభుత్వం కేంద్రంతో పోరాటం లేదు సరికదా తన రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్రం ముందు సాగిలబడుతోందని ఆయన దుయ్య బట్టారు. అశేషత్యాగాలలో సాధించుకున్న వైజాగ్ స్టీల్ ప్లాంటును విశాఖ ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలకంగా వున్న ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని స్టీల్ ప్లాంట్‌కు స్వంతగనులు కేటాయించడం లేదని ప్లాంటును నష్టాల పాల్జేస్తోందని ఆయన తెలిపారు. 5 వేల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయడం లేదని 8500 మంది నిర్వాశితులకు ఇంత వరకు ఉద్యోగాలు ఇవ్వలేదని ఆయన తెలిపారు. దీనిపై జగన్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కేంద్రం పై పోరాడటంలేదని ఆదానీ తదితర కార్పోరేట్ల ప్రయోజనాల కోసం సంస్కరణలు పేరుతో విద్యుత్ రంగాన్ని ప్రయివేటీకరిస్తూ రైతుల వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగింపు, విద్యుత్ ఛార్జీలు పెంపు , స్మార్ట్ మీటర్లు బిగింపు వంటి నష్టదాయక విధానాలు మోడీ ప్రభు త్వం చేపడితే వీటిని ఎదించి రైతుల, ప్రజల ప్రయోజనాలను కాపాడా ల్సి ందిపోయి వీటిని అన్ని రాష్ట్రాలకన్నా ముందుగా మనరాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అమలు చేసి ప్రజల నడ్డి విరుస్తోందని ఆయన దుయ్యబట్టారు.

## దివ్యాంగులకు ఉచిత ఉపకరణాల పంపిణీ గుర్తింపు శిబిరం

జగదాంబ, నవంబర్ 27, ప్రభాతవార్త

రాజ్యసభ సభ్యులు జివిఎంల్ నరసింహారవు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అలీమ్‌కో సహకారంతో దివ్యాంగలకుఉపకరణములు (కృత్రిమ అవయవములు) వీల్ చైర్‌లు, మోరైజెడ్ ట్రై సైకిళ్లు, క్లచ్చస్, బ్రైండ్ స్టిక్స్, వినికిడి యంత్రాలు, మానసిక వికలాంగులకు కావాల్సి న కిట్స్ ఇవ్వడానికి పంపిణి గుర్తింపు శిబిరాలు వివిధప్రదేశాల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించనున్నట్టు విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలను, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, విశాఖపట్నం జిల్లా సహాయ సంచాలకులు తెలిపారు. దీనిలో భాగంగా 28వ తేదీన దాబాగార్డెన్స్ ప్రభుత్వ మహిళా కళాశాల, దక్షిణ నియోజకవర్గం, 29న ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్ చంద్రంపాలెం, మధురవాడ, భీమిలి నియోజకవర్గం,30న కొత్తగాజువాక ప్రభుత్వ హైస్కూల్, హైస్కూల్ రోడ్, గాజువాక నియోజకవర్గం,1.12.2023 విష్ణుప్రియ ఫంక్షన్ హాల్, భాష్యం స్కూల్ దగ్గ బుచ్చిరాజుపాలెం ఎన్ఎడి కొత్తరోడ్డు దగ్గర విశాఖ పశ్చిమ నియోజకవర్గం,2.12.2023న, ప్రభుత్వ ప్రాధమిక పాఠశాల యన్‌జిజిఒస్ కాలనీ, విద్యుత్‌నగర్ అక్కయ్యపాలెం, విశాఖ ఉత్తర నియోజకవర్గం, 3.12.2023న రామకృష్ణ పాఠశా, సెరెబ్రెల్ పాలసీ క్లినిక్, రామకృష్ణ ఆశ్రమము ఆర్కేబీచ్ దగ్గర విశాఖ అన్ని నియోజక వర్గ మానసిక దివ్యాంగ బాల బాలికల కోసం, 4.12.2023న స్వర్ణభారతి స్టేడియం రేసపువానిపాలెం,బుల్లయ్యకాలేజీ దగ్గర విశాఖ తూర్పు నియోజకవర ం, 5.12.23న గురుదేవ చారిటబుల్ ట్రస్టు ఆవరణ, మంగళపాలెం, కొత్తవలస, ఎస్‌కోట నియోజకవర్గంలలో దివ్యాంగులకు ఉపకరణాల పరికరాల శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. అభ్యర్థులు దివ్యాంగులు పేరు నమోదుకు కావాల్సి న పత్రాలు, 1.సదరన్ సర్టిఫికేట్ (జెరాక్స్), ఆధార్ (జెరాక్స్), తెల్లరేషన్‌కార్డు (జెరాక్స్), పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు 2తో హాజరుకావాలన్నారు.

## 65వ వార్డులో ప్రభుత్వ భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోండి

### -టీడీపీ వార్డు అధ్యక్షుడు రట్టి వాసు విజ్ఞప్తి



విశాఖపట్నం, నవంబర్ 27, ప్రభాతవార్త

గాజువాకలోని 65వ వార్డు సర్వేనెం 86, భానోజీతోట డిఫెన్స్ కాలనీ ఎదురుగా గల ప్రభుత్వ భూ కబ్జాపై చర్యలు తీసుకోవాలని 65వ వార్డు టీడీపీ అధ్యక్షుడు రట్టి వాసు విజ్ఞప్తి చేశారు. డాబాగార్డెన్స్ లోని వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయాంలో టిడ్కో గృహాల నిర్మాణం జరిగిందని ఇంకా సుమారు 15ఎకరాల మిగులు ప్రభుత్వ భూమిని ఆర్ డి వో అండదండలతో స్థానిక వైసీపీ కార్పొరేటర్ నరసింహ పాత్రుడు వారి అనుచరులు అక్రమించి ప్లాట్లుగా విభజించి ప్రభుత్వ భూములను అమ్ముకుంటున్నారని ఆరోపించారు గతంలో దీనిపై కలెక్టర్ ఉన్నతాధికారులకు పిర్యాదు చేయగా కలెక్టర్ స ్పందించి రెవిన్యూ జివిఎంసీ సచివాయంకి భూకబ్జాలను తొలగించడానికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. అప్పుడు నిర్మాణాలను తొలగించడం కూడా జరిగిందన్నారు. భూఅక్రమాలు చేసిన వారిపై సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వ భూమిని కాపాడాని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో అంగ కృష్ణ పి వెంకటేశ్వరరావు, కె అప్పలరాజు, ఎస్ కామేశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రతి సోమవారం ప్రజా రవానా ఉపయోగించండి

### -నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి



విశాఖపట్నం, నవంబర్ 27, ప్రభాతవార్త

కాలుష్య నియంత్రణలో భాగంగా ప్రతి సోమవారం కాలుష్యనియంత్రణ కొరకు ప్రజా రవాణాను ఉపయోగించాలని నగర ప్రజలకు వివిధ కంపెనీలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, ఉద్యోగులకు మేయర్ గొలగాని హరివెంకటకుమారి పిలుపు నిచ్చారు. సోమవారం ఆమె నగర కాలుష్య నిర్మూలనలో భాగంగా ప్రతి సోమవారం వచ్చినట్లుగానే తమ క్యాంపు కార్యాలయం నుంచి ఎపిఎస్ ఆర్టిసి బస్సులో జివిఎంసీ ప్రధాన కార్యాలయానికి చేరుకొని డయల్ యువర్ మేయర్ జగనన్నకు చెబుదాం కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని నగరంలో శబ్ధకాలుష్యం వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా నగర ప్రజలు సాధ్యమైనంత వరకు ప్రజా రావాణాన్ని ఉపయోగించాలని కాలుష్య రహిత వాహనాలను వినియోగించాలని ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలని ఈసందర్భంగా విజ్ఞప్తి చేశారు. కాలుష్య నియంత్రణకు జివిఎంసీ ఇప్పటికే ఎన్నో చర్యలు చేపట్టిందని అందులో భాగంగా ప్రతి సోమవారం ఉద్యోగులతో పాటు అధికారులు నగర ప్రజలు ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే కాలుష్యం నియంత్రణకు స్వచ్ఛంద సంస్థలు పరిశ్రమలు వ్యాపార సంస్థలు విద్యాసంస్థలు సహకరించాలని కోరారు.

## దశాబ్ద కాలంగా ప్రారంభానికి నోచుకోని వినాయకుని గుడి



అగనంపూడి, నవంబర్ 27, ప్రభాతవార్త

అసంపూర్తిగా పడి ఉన్న దేవాలయం దాతల సహాయం కోసం ఎదురు చూపుచూస్తున్న పంచాయితీ పరవాడ బీసీ కాలనీలోని సామాజికి భవనం వద్ద ఉన్న వినాయకుడి దేవాలయం అసంపూర్తిగా పడి ఉంది దశాబ్దకాలంగా ప్రారంభానికి నోచుకోలేదు పదేళ్ళ క్రితం ఇదే కాలనీకి చెందిన ఓ దాత చందాలు సేకరించి ఆలయ నిర్మాణ పనులు ప్రారంభించారు తన శక్తి మేరకు దేవాలయ నిర్మాణానికి నిధులు అందించారు. నిధులు కొరత కారణంగా ఆలయ నిర్మాణం సగంలో ఆగిపోయింది సంవత్సరాలు గడు స్తున్నా ఆలయ నిర్మాణం పూర్తి కాకపోవడంపై కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆలయ నిర్మాణం అర్ధాంతరంగ ఆగిపోవడంతో అది కాస్త శిధిలావస్థకు చేరుకునే దుస్థితి ఏర్పడింది. దాతల సహకారం అందిస్తే ఆలయ నిర్మాణం పూర్తి అవుతుందని కాలనీవాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉంటే ఆలయ నిర్మాణం అసంపూర్తిగా నిలిచి పోవడం పట్ల కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలయ నిర్మాణానికిక ప్రజాప్రతి నిధులు, దాతలు, సహకారం అందించాలని కాలనీ వాసులు కోరుతున్నారు. ఓట్లు కసం ఇంటింటికి తిరిగే రాజకీయ నాయకులు అసంపూర్తిగా ఉన్న దేవాలయాలను కూడా పట్టించుకో వాలని కోరుతున్నారు. ప్రజల సొమ్ముతో గ్రామదేవతలు పండుగల్లో సొంత డబ్బాలు కొట్టుకోవడానికి చూపించే శ్రద్ధ అసంపూ ర్తిగా ఉన్న ఆలయ నిర్మాణాలపై కూడా శ్రద్ధ చూపిస్తే బాగుంటుందని కాలనీ వాసులు కోరుతున్నారు. అవసరమైతే తాము కూడా చందాల రూ పంలో నగదు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని కాలనీవాసులు చెప్ప న్నారు. ఇప్పటికైనా నాయకులు స్పందించి ఆలయ నిర్మాణానికి ముందుకు రావాలని స్థానికులు కోరుతున్నారు.

## రోడ్డు విస్తరణ పరిహార చెక్కులు అందజేసిన కె కె రాజు





విశాఖపట్నం, నవంబర 27, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 51వ వార్డు మాధవధార అంబేద్కర్ కోలనీ 3 ప్రాం తంలో రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్ళు లు షాప్‌లు నష్టపోయిన పలువురికి ప్రభు త్వం నష్టప రిహార చెక్కులను మంజూరు చేసింది. సోమ వారం మాధవధార వుడా కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ చెక్కులను విశాఖ ఉత్తర నియోజవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు , 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ తో కలిసి లబ్ధిదారులకు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజా పక్షాన నిలబడి ఉంటుం దని అన్నారు. ప్రతి ఒక్కరికి నా ్యయం జరిగేలా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఏసిపి రామక్రిష్ణ, టిపిఒ విజయ్‌కుమార్ పార్టీ మండల అధ్యక్షు కృష్ణారావు, మాస్టర్ డైరెక్టర పైడి శ్రీను, సీనియర్ నాయకులు దమయంతి రాణి, రత్నం లక్ష్మణ్, శ్రీను, శ్యామ్ రామ్మోహన్ పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయం లో మాన్యసూక్త హోమం

విశాఖపట్నం, నవంబర్ 27, ప్రభాతవార్త



విశాఖ మెయిన్ రోడ్డు పూర్ణామార్కెట్ దరిలో వేంచేసిన శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో మాన్యసూక్త హోమం ప్రతి నెల పౌర్ణమికి మాన్యుసూక్త హోమం నిర్వహిస్తారు. ఈనేపధ్యంలో సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా దేవాలయంలో మాన్యుసూక్త హోమం ఘనంగా నిర్వహించారు. ఈ హోమం యొక్క రుసుము 516/రూపాయలు సదరు హోమం ప్రతి నెల పౌర్ణమి తిధి నాడు జరుగునని, హోమం ఫలితం నరగోషా శత్రుగోషా రుణబాధ, గ్రహదోషానివారణ, కార్యసిద్ధి కలుగునని దేవాలయం కార్యనిర్వాహణాధికారి అల్లు జగన్నాధరావు తెలిపారు.

## నాటకాల ద్వారా పిల్లలకి నీతి నేర్పాలి

### -పాఠశాలల్లో డిజిటల్ స్క్రీన్లపై నాటక ప్రదర్శనలకు చర్యలు -రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్



విశాఖపట్నం, నవంబర్ 27, ప్రభాతవార్త

నాటకాల ద్వారా విద్యార్థులకు నీతి నేర్పాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమ ర్నాథ్ చెప్పారు. వైజాగ్ జూనియర్ థియేటర్ ఫెస్ట్ ముగింపు కార్యక్రమం స్థానిక విఎమ్మార్డిఏ చిల్డ్రన్ థియేటర్ లో సోమవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మంత్రి అమ ర్నాథ్ మాట్లాడు తూ దేశానికి స్వాతంత్రం రాకముందు సమాజంలో జరుగుతున్న వివిధ అంశాలను పరిగణలోకి తీసికొని నాటక రూపంలో ప్రదర్శించే వారిని చెప్పారు. ఈ నాటకాలలో కూడా విభిన్న విభాగాలు ఉండేవని వివరించారు. నాటక ప్రదర్శన ద్వారా సమాజానికి నీతి బోధించే వారిని చెప్పారు. రాను రాను నాటక రంగం మరుగునపడి దాని స్థానంలో సినిమా రంగం చేరిందని ఆయన అన్నారు. అయితే నేటి విద్యార్థులకు నాటక రంగం గొప్పతనం గురించి తెలియజెప్పాలన్న సంక ల్పంతో వైజాగ్ జూనియర్ థియేటర్ నిర్వాహకులు చేస్తున్న కృషి న మంత్రి అభినందించారు. నేటి సినిమాల్లో నీతి కనిపించడం లేదని దీనివల్ల విద్యార్థులకు సమాజ హితం చేయాల్సి ందేమిటో తెలియకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాటక ప్రదర్శనల ద్వారాచిన్నారులకు నీతిని బోధిం చా లంటే నాటక ప్రదర్శనల ను యాధాతథంగా రికార్డు చేసి అన్ని పాఠశాలలోని ఉన్న డిజిటల్ స్క్రీన్ లపై ప్రదర్శిం చాలని సూచిం చారు. ఈప్రదర్శన ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణ అలవాడాలని ఆయన ఆకాంక్షిం చారు. రాష్ట్రంలోన ఆరు నుంచి పదవ తరగతి విద్యార్థులకు డిజిటల్ స్క్రీన్ ల ద్వారా ఈ నాటకాలను చూపించేందుకు ప్రభుత్వం తరపున కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈవిఎమ్మార్డిఏ జాయింట్ కమిషనర్ వి రవీంద్ర, ఎంఆర్డిఏ డిప్యూటీ కలెక్టర్ డి కీర్తి, కంక టాల మల్లిక్, పైడా కృష్ణ ప్రసాద్, నిర్వాహకులు జి సంధ్య, ప్రియా, ఉప్పలపాటి, ఎస్. శారదపాల్గొన్నారు.

## రాజోలులో లోకేష్ ను కలిసిన బుద్ధ నాగజగదీష్

అగనంపూడి, నవంబర్ 27, ప్రభాతవార్త



యువగళం పాదయాత్ర తిరిగి ప్రారంభం అయిన సంద ర్భంగా రాజోలు పి గన్నవరంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ కలుసుకొని యువ గళం పాదయాత్ర విజయవంతంగా సాగాలని లోకేష్ నాగజగదీష్ అభినందనలు తెలియజేస్తూ అనకా పల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో ఈనెల 25న బీసీ సదస్సు విజయవంతం అయిందని 26 కులాలకు సంబందించిన నాయకులు పాల్గొని బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై సదస్సు లో చర్చిం చారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీలకు న్యాయం జరుగుతుందని అన్ని విధా లుగా ఆదుకుంటామని ఈ సందర్భంగా లోకేష్ నాగజగదీష్‌కి తెలిపారు. ఈకార్యక్రమంలో బోలిశెట్టి శ్రీని వాసరావు, కడిమిశెట్టి నరసింహారావు కాండ్రేగుల సత్యనారాయణ, కాండ్రేగుల గోపికృష్ణ పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ స్పందనకు 37ఫిర్యాదులు



అనకాపల్లి నవంబర్ 27, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) బి విజయభాస్కర్ స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని ఫిర్యాదు దారులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. వీటిలో ముఖ్యంగా భూ తగాదాలు కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ఈకార్యక్రమంలో సీఐ పైడపు నాయుడు, ఎస్సై లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## ఘనంగా అఖండ దీపారాధన

జగదాంబ, నవంబర్ 27,ప్రభాతవార్త



జివిఎంసి 33వ వార్డు వెంకటేశ్వరమెటపై ఉన్న శ్రీగౌరీ గ్రంధాలయంలో శ్రీశ్రీశ్రీ గౌరీ పరమేశ్వరుల లీలా మహోత్సవాలు 76 వసం తాలు పూర్తి చేసుకున్న సందర్భంను పురస్కరించి నిర్వహించిన సంబరాల్లో భాగంగా కార్తీక సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా '101 అఖండ దీపారాధన' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగావిశాఖ దక్షిణ నియోజకవర్గం సమన్వయకర్త గండిబాబ్జి, పార్లమెంట్ ఉపాధ్యక్షులు విల్లూరిడాక్టర్ చక్రవర్తి ఆర్థిక సహాయంతో నిర్వహించిన రోషన్‌లాల్ ఆర్కెస్ట్రా అందరి మన్ననలు పొందింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మాజీ ఎమ్మెల్యే గండిబాబ్జి తనయుడు గండి వంశీ విచ్చేసి గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడూ ఈ సంఘం 76 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా సంఘ సభ్యు లందరిని అభినం దించారు.ఈ సం ఘంద్వారా దైవిక కార్యక్రమాలు చేయడంలోఎల్లప్పుడూ ముందం జలో ఉంటారన్నారు. అనంతరం సంఘ సభ్యులు గండి వంశీని, చక్రవర్తి దంపతులను శాలువతో సత్కరించ గౌరీ పరమే శ్వరుల ప్రసా దాలను అందచేసారు.ఈ కార్యక్రమంలో 33వ వార్డు క్లస్టర్ ఇన్‌చార్జి, టిడిపి రాష్ట్ర బిసి గవర సామాజిక వర్గం సాధికారిక సమితి సభ్యురాలు తిరుమలదేవి చక్రవర్తి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 30న 'కన్యాశుల్కం' నాటక ప్రదర్శన

జగదాంబ, నవంబర్ 27, ప్రభాతవార్త

మహాకవి గురజాడ అప్పారావు రచించిన 'కన్యాశుల్కం' నాటక ప్రదర్శనను ఈనెల 30వ తేదీన మహకవి గురజాడ వర్ధంతిని పురస్కరంచుకుని విశాఖ పోర్ట్ అథారిటి, కె.వి.మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ సంయుక్త నిర్వహణలో 30వ తేదీ సాయంత్రం 6 గంటలకు సాలిగ్రామపురం సీతారామ కళ్యాణమండపంలో దర్శకుడు, నటుడు పి.శివప్రసాద్ దర్శకత్వంలో నిర్వహించనున్నట్టు దర్శకుడు పి.శివప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని, కళాభిమానులు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## చోడవరంలో శ్రీనివాస కళ్యాణం



చోడవరం, నవంబర్ 27, ప్రభాతవార్త

చోడవరంలో పట్టణంలో డిసెంబర్ 10న శ్రీనివాస కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఈ కార్యక్రమం చోడవరం హైస్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి సోమవారం శ్రీనివాస కళ్యాణం కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేశవ స్వామి ఆలయంలో జరిగిన పత్రిక సమావేశంలో ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శనం సీతారామాచార్యులు మాట్లాడుతూ గతంలో 2020 ఫిబ్రవరి 16వ తేదీన సుమారు 10వేల మంది భక్తులతో ఈ కార్యక్రమం నిర్వహించఅన్నారు. అలాగే ఈ ఏడాది తిరుమల నుండి నమూనా దేవాలయం సెట్టింగ్, ఉత్సవ మూర్తులు, పూలమాలలు 12మంది అర్చకులు, తిరుమల నుండే రప్పించి సుమారు 20వేల మంది భక్తులతోనూ, అలాగే నాలుగు రకాల ప్రసాదాలు 600కేజీల వితరణతో, మంచి విద్యుత్ కాంతులతో భక్తులు వీక్షించుటకు 6 ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం వీక్షించేందుకు భక్తులు కూర్చునేందుకు వీలుగా ఏర్పాట్లు కూడా చేస్తున్నా మన్నారు. కాబట్టి ప్రజలంతా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ అలమండ ఈశ్వరరావు, సభ్యులు శరగడం సిమ్ము నాయుడు, శ్రీనివాస శరణాగతి మండలి సభ్యులు ఎం.మహాలక్ష్మి నాయుడు, వీరభద్రరావు, ఉపాధ్యాయుల శ్రీనివాసరావు, రామకృష్ణ, బలరాం, తాతాజీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నతోనే సుపరిపాలన సంక్షేమం సాధ్యం

### పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు -నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగనన్న -ముంచంగిపుట్టు మండలం బాబుసాల పంచాయితీ గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అరకు నియోజకవర్గం ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ -బాబుసాల పంచాయితీలో 570 గడపలను సందర్శించిన ఎమ్మెల్యే



ముంచంగిపుట్టు, నవంబర్ 27, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగనన్నతోనే సుపరిపాలన, సంక్షేమం సాధ్యమవుతుందని, జగనన్నపాలెంలోనే నిరుపేదల కు, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందు తున్నాయని, పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి నిరు పేద కుటుంబానికి జగనన్న సంక్షేమ పథకాలు అంది స్తూ పేదల పాలిట పెన్నిధిగా నిలుస్తున్నారని అరకు నియోజకవర్గం శాసనసభ్యులు చెట్టి పాల్గుణ అన్నారు. సోమవారం ముంచంగిపుట్టు మండలం బాబుసాల పంచాయితీ గ్రామంతో పాటు మత్య పురం, గాదెల పొట్టు గ్రామాల్లో గడపగడపకు జగనన్న ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 570 గడపలను ఆయన సందర్శించి అక్కడ గిరిజనుల సమస్యలను అడిగి తెలుసు కుంటూనే పేద ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. అదేవిధంగా ఆయా పంచాయతీల్లో సంక్షేమ పథకాల పనితీరును నేరుగా గిరిజనులను అడిగి తెలుసుకున్నారు అనం తరం ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి జగనన్న సంక్షేమ పథ కాలు అందిస్తున్నారని జగనన్న పాలనతోనే సుపరిపాలన సంక్షేమం సాధ్యమవుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏ ఒక్కరికైనా సమస్య వస్తే దూరంలో గల మండల కేంద్రంలో గల అధికారి కార్యాలయానికి వెళ్లి సమస్యలు విన్నవించుకునే పరిస్థితి ఉండేదని అయినప్పటి కీ సమస్యలు పరిష్కారం అయ్యేవి కావని ఇప్పుడు జగనన్న పాలనలోనే ప్రజలు ఇబ్బంది పడకుండా గ్రామ వాలంటీర్ వ్యవస్థ సచివాలయ వ్యవస్థ ద్వారా అధికారులను సిబ్బందిని నేరుగా ప్రజల వద్దకు పంపి సమస్యల పరిష్కారానికి సచివాలయ వ్యవస్థను స్థాపించడం జరిగిందన్నారు. ఇప్పుడు ప్రజలు నేరుగా వారి సమస్యలను గ్రామాల్లోనే పరిష్కరించుకుంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామానికి ప్రధానంగా విద్య వైద్యం త్రాగునీరు రహదారి సదుపాయం వంటి మౌళిక సదుపాయాల కల్పనలో జగనన్న ప్రభుత్వం విజయవంతం అయిందని ఆయన అన్నారు. నాడు నేడు పథకం ద్వారా పాఠశాలల భవన నిర్మాణ పనులు మరమ్మత్తు పనులు అదేవిధంగా పలు శాఖలకు సంబంధించి భవన నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయని, ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచడం జరుగుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా ప్రతి గ్రామంలో ప్రత్యేక వైద్య నిపుణులతో మెగా మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసి ప్రతి గ్రామానికి విద్యుత్ వెలుగులు అందే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఇందులో భాగంగా కొన్ని గ్రామాల్లో సోలార్ విద్యుత్తును సైతం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా వివిధ మారుమూల గ్రామాల్లో ప్రజలు త్రాగునీటికి ఇబ్బందులు కలగకుండా వివిధ రకాల త్రాగునీటి పథకాల ద్వారా గ్రామాలకు పైప్లైన్ల ద్వారా ట్యాంకులను ఏర్పాటు చేసి త్రాగునీటిని అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలతో పాటు మరికొన్ని పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు ఆర్థిక భరోసాను కల్పించడం జరుగుతుందన్నారు. ఇన్ని మంచి పథకాలను ప్రవేశపెట్టి నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజలను అన్ని విధాల ఆదుకుంటున్న ముఖ్యమంత్రి జగనన్నను రానున్న ఎన్నికల్లో గెలిపించుకుని మరల ముఖ్యమంత్రిగా చూడాలని అందుకు ప్రజలంతా సహకరించి రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీని అఖండ విజయంతో గెలిపించాలనిఆయన కోరారు. ఆయనతోపాటు వైఎస్సార్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి అరబీరు. జగబంధు, ఎంపీపీ అరిసెల సీతమ్మ, బాబుసాల పంచాయితీ సర్పంచ్ మఠం బం గారమ్మ, సర్పంచుల ఫోరం అధ్యక్షులు వెంగడ. రమేష్, పెదగూడ సర్పంచ్ మండి బాబూరావు, వైసీపీ మండల నేతలు కూడా మత్స్యలింగం, గంపరాయి రామ్మూర్తి, జయదేవ్, సోనియా తిరుపతిరావు, సన్యాసిరావు, కిల్లో పిత్ బాస్, తిరుపతిరావు, మండల అధికారులు ఎంపీడీవో కిరణ్ కుమార్, వెలుగు ఏపీఓ ఎన్.దేవమంగ ఇంజనీరింగ్ అధికారులు జబ్బర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు సిబ్బంది తోపాటు స్థానిక గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ వార్డు వాలంటీర్లు స్థానిక ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు, గృహ సారథులు, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## కార్తీక పౌర్ణమి సందర్భంగా కిటకిటలాడిన మత్స్య లింగేశ్వర స్వామి ఆలయం



హుకుంపేట, నవంబర్ 27, ప్రభాతవార్త

కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రముఖ పుణ్య క్షేత్రం మత్స్యగుండం శ్రీ శ్రీ మత్స్య లింగేశ్వర స్వామి వారి దేవాలయం సోమవారం భక్తులతో కిటకిట లాడింది. తొలి పూజల్లో పంచాయతీ సర్పంచ్ మఠం శాంత కుమారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు, పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమా లు నిర్వహించారు. మత్స్యగుండం వద్ద మత్స్య రూపంలో దర్శనం ఇచ్చే మత్స్యమ్మలను భక్తులు తనివితీరా దర్శించుకుని, తన్మయ్యత్వం చెందారు. తెల్ల వారు జాము నుంచే మత్స్య గుండం దేవాలయం భక్తులతో కళకళ లాడింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా హుకుంపేట ఎంపీడీఓ వెంకటరావు స్వామి వారిని దర్శించుకున్నారు. ఉత్త రాంధ్ర జిల్లా నుంచి కాకుం డా ఒరిస్సా నుండి కూడ భక్తులు విచ్చేసి వారి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు మఠం పంచాయతీ సర్పంచ్, స్థానిక జ్ఞాన సాగర్ అకాడమీ వారి ఆధ్వర్యంలో ఉచిత ప్రసాదం పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు టీ అప్పారావు, వీఆర్ఓ అల్లంగి బాలయ్య, వార్డు సభ్యులు పాంగి మత్స్యకొండబాబు, మఠం సింహచలం నాయుడు, పంచాయితీ యువత రాంబాబు నాయుడు, ఈశ్వర్, నారాయణ, రాజగోపాల్ నాయుడు, సంతోష్, వాసు, భక్తులు పాల్గొన్నారు.

## డ్రోన్‌పై పిచికారి అవగాహన



ముంచంగిపుట్టు, నవంబర్ 27, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం మాకవరం గ్రామ పంచాయితీలో కేంద్ర ప్రభుత్వం వికాషిత్ భారత్ సంకల్ప యాత్రలి కార్యక్రమం చెయ్యటం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వచ్ఛమైన ఎరువులు ఆవు పేడతో, ఆవు మూత్రంతో ఎలా తయారు చేయాలో వాటిని పంట పొలాలలో ఎలా ఉపయోగించాలో అలాగే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలు గురించి, డ్రోన్‌తో ఎలా పిచికారి చెయ్యాలో మాకవరం గ్రామపంచాయతీ ప్రజలకు వీటిపై వివరిస్తూ అవగాహనపరిచారు అలాగే ప్రభుత్వం ఇస్తున్న ఫ్రీ గ్యాస్ దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి మాకవరం గ్రామ పంచాయితీ సర్పంచ్ వంతల గంగాధర్, దోడిపుట్టు సూపర్ సర్పంచ్ శివ, మాకవరం పంచాయితీ కార్యదర్శి చిన్నన, దోడిపుట్టు కార్యదర్శి సుభాష్, వార్డు మెంబర్స్ ప్రహలద్ స్థానిక నాయకులు దొలై పులందర్, కొర్ర గోపాల్ పాంగి రాజేంద్ర, సచివాలయ సిబ్బంది ఆరోగ్య సిబ్బంది వెలుగు సిబ్బంది జిసిసి సిబ్బంది గ్రామ వాలంటర్స్ ఆశ కార్యకర్తలు గ్రామ పెద్దలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భారత్ కో జానో క్విజ్ పోటీలలో శ్రీ ప్రకాష్ విద్యార్థులకు ద్వితీయ స్థానం



పాయకరావుపేట, నవంబర్ 27, ప్రభాతవార్త

దక్షిణాది రాష్ట్రాల పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన భారత్ కో జానో క్విజ్ పోటీలలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించినట్లు ఆ విద్యా సంస్థల అధినేత సిహెచ్.వికె. నరసింహారావు సోమవారం తెలియజేశారు. భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీ ప్రకాష్ విద్యానికేతన్, విశాఖపట్నం లోని కాపులుప్పాడలో ఆదివారం సౌత్ రీజియన్ భారత్ కో జానో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జూని యర్ల విభాగంలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు –అజితేష్ త్రిపాఠీ (8వ తరగతి), కామిరెడ్డి గణేష్ పార్ధు (7వ తరగతి) ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్విజ్ పోటీలలో విద్యార్థులకు భారతదేశ పురాతనం సహా అధునిక వైభవం, భారతదేశ సాహిత్యం, సంస్కృతీ, సాంప్రదాయాలు, వర్తమాన వ్యవహారాలు అనే అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించారన్నారు. ఇందులో దక్షిణ భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్నాటక, గోవా రాష్ట్రాల నుండి ప్రాంత్ స్థాయి విజేతలు 8 బృందాల విద్యార్థులు పాల్గొనగా తమ విద్యా సంస్థల విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించడం హర్షణీయమని విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె. నరసింహ రావు తెలిపారు. క్విజ్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్.విజయ్ ప్రకాష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.

## యువత కోసమే యువగళం....

### టిడిపి వస్తేనే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, మాజీమంత్రి కిడారి శ్రావణ్ కుమార్



హుకుంపేట, నవంబర్ 27, ప్రభాతవార్త

రాష్ట్ర నిరుద్యోగ యువతీ యువకుల కోసమే నారా లోకేష్, యువగళం పాదయాత్ర చేస్తున్నారని హుకుంపేట మండలం లివిటి గ్రామంలో మాజీమంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పర్యటించి యువకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు రావాలని వైసిపి అసమర్థ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు చైతన్యం చేసే కార్యక్రమం నారా లోకేష్ చేస్తున్నారని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ అధికారంలో రావాలని వైసీపీ ప్రభుత్వంలో ఒక ఉద్యోగం కూడా లేదని చదువుకున్న నిరుద్యోగులు అందరూ ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో రావాలంటే యువతి యువకులు ఎంతో కీలకమని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం గెలుపుకు యువతీ యువకులు కృషి చేయాలని యువతీ యువకులను పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ సాగర సుబ్బారావు, జిల్లా అధికార ప్రతినిధి సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంటరీ ప్రెసిడెంట్ సామర్ల సత్యనారాయణ దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, గూడ సూపర్ సర్పంచ్ కంబిడి జ్ఞాన ప్రకాష్ టిడిపి పెదబయలు మండల ప్రధాన కార్యదర్శి పాంగి నాగేశ్వరరావు ఐటీడీపీ నియోజకవర్గ కన్వీనర్ ఉబ్బేటి శివసాగర్ తెలుగు యువత నాయకులు చెప్పాలి శంకర్ క్లస్టర్ ఇంచార్జి గడుతుల మురళి పార్టీ నాయకులు వెచ్చింగి నానిబాబు బాకూరు రవి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో విజయవాడకు విశాఖ ఉక్కు పోరాట సమితి నాయకులు

### సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే పల్లా



గాజువాక, నవంబర్ 27,ప్రభాతవార్త

విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ విజయవాడలో జరిగే విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు, విజయవాడ కి నిరసనకు ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో కార్మిక నాయకులు, విశాఖ ఉక్కు పోరాట సమితి నాయకులు సోమవారం బస్‌లో తరలివెళ్లారు. వీరికి గాజువాక మాజీ శాసన సభ్యులు, విశాఖ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు, పల్లా శ్రీనివాసరావు సంఘీభావం తెలుపుతూ, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు, విశాఖ స్టీల్ ప్లాంట్ ఎట్టి పరిస్థితులలో ప్రయివేటు పరం కానివ్వమని, ఉక్కు పోరాట కమిటీకి తెదేపా ఎప్పుడు మద్దతుగా ఉంటుందని అన్నారు.

## ప్రధాని మోది సభకు తరలివెళ్లిన గాజువాక బీజేపీ నాయకులు కరణంరెడ్డి నరసింగరావు బృందం



గాజువాక, నవంబర్ 27,ప్రభాతవార్త

కరీంనగర్‌లో జరిగే బీజేపీ ఎన్నికల ప్రచారానికి గాజువాక బీజేపీ కో-ఆర్డినేటర్ కర్ణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో ఆదివారం గాజువాక నుంచి బయలుదేరి కరీంనగర్ వెళ్లారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ పార్టీ పెద్దల సూచనల మేరకు దేశ ప్రధాని నరేంద్రమోదీ కరీంనగర్ భారీ బహిరంగ సభలో పాల్గొన్నామని నరసింగరావు తెలిపారు. అనంతరం తెలంగాణ మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు గంధం కరుణాకర్ నాయుడుని కలసి బీజేపీ అభ్యర్థులకు మద్దతు కోరామని తెలిపారు. కరీంనగర్ మంకమ్మతోట ప్రాంతంలో ఓటర్లను కలసి బండి సంజయ్‌కి ఓటు వేయాలని కోరుతూ ప్రచారం చేసామని తెలిపారు. జిల్లా కార్యదర్శి బొండా యల్లాజీరావు, మండల అధ్యక్షులు కానూరు అప్పలరాజు, పాతర్లపల్లి అప్పలరాజు, శశికుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటనగరం తీరంలోకి వ్యర్ధ జలాల పైప్‌లైన్ దారుణం

### మండల టిడిపి అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు -మత్స్యకారుల ఉద్యమానికి అండగా ఉంటాం



పాయకరావుపేట, నవంబర్ 27, ప్రభాతవార్త

మండలంలోని వెంకటనగరం సముద్ర తీరంలో వ్యర్ధ జలాల పైప్ లైన్‌ను వ్యతిరేకిస్తూ మత్స్యకారులు చెబట్టే ఉద్యమానికి టిడిపి అండగా ఉంటుందని మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు భరోసా ఇచ్చారు. కాకినాడ జిల్లాలో ఏర్పాటవుతున్న ప్రత్యేక ఆర్థిక మండలి (ఎస్ఇ జెడ్)లో భాగంగా అరబిందో, దివిస్ సహా మూకుమ్మడి మందుల పరిశ్రమలకు సంబంధించిన వ్యర్థాలు సుమారు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న మండలంలోని వెంకటనగరం గ్రామ సమీపంలో గల సముద్రంలో కలిపే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన పైప్‌లైన్ పనులను చుట్టు పక్కల తీరు గ్రామాల మత్స్యకారులు అడ్డుకున్న విషయం తెలిసిందే. దీనిపై తీవ్రంగా స్పందించిన రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు, అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వంగలపూడి అనిత అదేశాల మేరకు మండలం టిడిపి అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు ప్రధాన కార్యదర్శి బొంది కాశీ విశ్వనాథ్ సహా ఆ పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం మత్స్యకార బాధిత వెంకటనగరం తీర గ్రామాన్ని అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు మాట్లాడుతూ వెంకటనగరం గ్రామస్తులకు ఇబ్బంది కలిగించే వ్యర్ధ జలాల పైప్‌లైన్లు వ్యతిరేకిస్తూ మత్స్యకారులు చేబట్టే ఉద్యమానికి తెలుగుదేశం పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు. గతంలో ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసిన డెక్కన్ ఫైన్ కెమికల్ పరిశ్రమ సహా, హెటెరో పరిశ్రమ యాజమాన్యాలు అప్పట్లో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో స్థానికులకు ఉద్యోగావకాశాలతో పాటు ఈ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్న హామీలు నెరవేర్చలేదన్న విషయాన్ని సందర్భంగా ఆయన గుర్తు చేశారు. స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదు సరి కదా అదే పరిశ్రమలతో ఈ ప్రాంతం వాసుల ఆరోగ్య పరిస్థితిలు విషమంగా తయారయ్యాయన్నారు. ఈ నేపథ్యంలో ఎక్కడో పరిశ్రమలు ఉంటే వాటి వ్యర్థాలను 20 కిలోమీటర్ల దూరంలో గల సముద్రంలో కలపాలన్న ప్రభుత్వ నిర్ణయానికి టిడిపి పూర్తిగా వ్యతిరేకమని చిట్టిబాబు అన్నారు. స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని, మత్స్యకారులు సహా ప్రజలకు హాని కలిగించే పరిశ్రమల ఏర్పాటును వ్యతిరేకిస్తూ వెంకటనగరం తీర గ్రామ వాసులకు మద్దతుగా అసెంబ్లీ ఇంచార్జ్ అనిత ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఉద్యమం చేపట్టనున్నట్లు మండల టిడిపి అధ్యక్షులు చిట్టిబాబు అల్టిమేటం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వంకా సత్యనారాయణ, ఆ పార్టీ నాయకులు కంకిపాటి వెంకటేశ్వరరావు, గారా కృష్ణ ప్రసాద్, తాతారావు వంకా శివ, హరి, త్రిమూర్తులు, గాలిబాబు, పేర్రాజు, మత్స్యకారులు పలువురు పాల్గొన్నారు.

## అడ్డతీగల యుటిఎఫ్ ఆధ్వర్యంలో వన సమారాధన

### పాల్గొన్న ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు



అడ్డతీగల, నవంబర్ 27,ప్రభాతవార్త

అడ్డతీగల మండల యూటీఫ్ అధ్యక్షుడు కుంజం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పైడి పుట్ట వద్ద కార్తీక వన సమారాధన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీచర్స్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ కలిసి ఇటువంటివి చేయడం వల్ల ఉపాధ్యాయులలో ఐకమత్యం పెరుగుతుందని, ప్రస్తుత కాలంలో ఎన్నో పని ఒత్తిడిలు ఉన్న ఇటువంటి వాటిలో ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు పాల్గొనడం వలన మనస్సు ఉత్తేజమవుతుందని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంతా తమ కుటుంబ సభ్యులతో హాజరై వన సమారాధనలో ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. ఉపాధ్యాయులకు నిర్వహిం చిన వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. గతంలో అడ్డతీగల మండలంలో పనిచేసినటువంటి పూర్వ ఉపాధ్యాయులు ఉమా శంకర్, కనిగిరి శ్రీనువాస్ తదితరులు పాల్గొన్నారు. అడ్డతీగల మండల ప్రధాన కార్యదర్శి కె.వి.రాఘవులు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ సిపిఎస్ రద్దు చేయుటకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఎంఈఓ శ్రీనివాస్, అల్లూరి సీతారామ రాజు జిల్లా అధ్యక్షుడు విల్సన్ బాబు, జిల్లా కోశాధికారి కె.కృష్ణ, జిల్లా కార్యదర్శి జి.తేజోరావు, యుటి ఎఫ్ మండల మహిళా అధ్యక్షులు జేబీవీ రమణమ్మ, మహిళా కార్యదర్శి కమలారత్నం, కార్యవర్గ సభ్యులు నాగప్రసాద్, చిన్నిబాబు, మండల ట్రెజరర్ జగదీష్, జిల్లా ఆడిట్ కమిటీ నెంబర్ బి మంగరాజు, ఎఫ్ డబ్ల్యు ఎస్.డైరెక్టర్ దొరబాబు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులందరికీ యుటిఎఫ్ మండల శాఖ తరపున అభినందనలు తెలియజేశారు.

## అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక


### ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సుబ్బారావు వెల్లడి



పాడేరు,నవంబర్27, ప్రభాతవార్త

కార్తీక పౌర్ణమి సోమవారం పురస్కరించుకొని పాడేరు ఆర్టీసి లో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధి కోసం శ్రీ అయ్యప్ప స్వామి నూతన కమిటీని ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సుబ్బారావు అధ్యక్షతన సోమవారం ఎన్నికలు జరిగాయి. ఈ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి నియమితులు కాగా అయ్యప్ప స్వామి నూతన కమిటీ కార్యదర్శిగా ఇమ్మడిశెట్టి అనిల్ కుమార్, పాడేరు ఉప సర్పంచ్ భూరెడ్డి రామానాయుడు, వర్మ సత్తిబాబు, పూసర్ల గోపిలను ఎన్నుకున్నారు. కమిటీ ప్రధాన కార్యదర్శులుగా రోబ్బి రాము, వాసవి రాము (హార్డ్వేర్స్) కొణతాల సతీష్ ఎన్నుకున్నారు. ట్రెజరర్లుగా వుడా నాగేశ్వరరావు, యువతి క్లాత్ షోరూం త్రినాధ్, జాయింట్ సెక్రటరీగా దాము, కొల్లి ఈశ్వరరావు, ఎస్ఎంఎస్ యూత్, ఫాలో మీ యువత వారు, వాసవి క్లబ్ సంఘం సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిన్ని దొర టీచర్స్ సంఘం పెద్దలు, వర్తక సంఘం పెద్దలు ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా పెద్దలు, కాంట్రాక్టర్స్ అండ్ బిల్డర్స్, కార్ యూనియన్, వ్యాన్ అండ్ జీప్ యూనియన్ అండ్ ఆటో యూనియన్, స్థానిక గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం



ఎస్.రాయవరం, నవంబరు 27, ప్రభాతవార్త

మండలంలోని ధర్మవరం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగినట్టు స్థానిక ఎస్ఐ పి ప్రసాదరావు తెలిపారు. సోమవారం సాయంత్రం విశాఖ నుండి అడ్డరోడ్డు వెళుతున్న కారు ముందు వెళ్తున్న కారుని ఢీ కొట్టింది. దాని వెనకాల వస్తున్న మినీ లోడ్ వ్యాన్ కారును ఢీకొట్టి అదుపు తప్పి డివైడర్ ఎక్కి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టడంతో మిని వ్యాన్ క్యాబిన్ నుజ్జు నుజ్జయి దాని లోపల ఉన్న వ్యక్తికి తీవ్ర గాయాలు అయినట్లు ఎస్ఐ తెలిపారు. స్థానికులిచ్చిన సమాచారంతో హుటాహుటిన ఘటనా స్థలికి చేరి క్షతగాత్రుడిని అంబులెన్స్‌లో నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ పి ప్రసాదరావు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



నర్సీపట్నం, నవంబర్ 27, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ 2వ వార్డుకు చెందిన శృంగ వరపు రాజేష్ బ్రెయిన్ ఆపరేషన్ నిమిత్తం రూ.1.50 లక్షల సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరైంది. ఈ మేరకు సోమవారం నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబానికి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, పట్టణ వైసిపి అధ్యక్షులు ఏకా శివ, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, వార్డు కౌన్సిలర్ సిరసపల్లి నాని తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం మున్సిపాలిటీలో పారిశుధ్య పనులు చేపట్టాలి



నర్సీపట్నం, నవంబర్ 27, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీలో పారిశుద్య పనులు చేపట్టాలంటూ సోమవారం జనసేన పార్టీ నాయకులు ఆర్డీవో జయరాం, కమిషనర్ రవిబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనసేన టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో గడిచిన రెండేళ్లుగా కాలువలలో పూడిక తీయడం లేదన్నారు. తొమ్మిది నెలలకు పైగా డ్రైనేజీలు శుభ్రం చేయడం లేదన్నారు. దీని వల్ల దోమలతో ప్రజలు విష జ్వరాలు బారిన పడుతున్నారన్నారరు. మున్సిపాలిటీ శానిటేషన్ సిబ్బందికి అనేక సార్లు ఈ విషయంపై ఫిర్యాదు చేసినా తగు చర్యలు తీసుకోలేదన్నారు. రోజూ చెత్త సేకరణ సరిగ్గా జరగడం లేదన్నారు. ఫాగింగ్ చేయకపోవడం వల్ల దోమలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే మున్సిపాలిటీలో పారిశు ద్య పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, టౌన్ నాయకులు మారిశెట్టి రాజా, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు డాక్టర్ నారాయణరావు, సీనియర్ నాయకులు రేగుబళ్ల శివ, మాకవరపాలెం నాయకులు నమ్మి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహం-2 విద్యార్థులకు లంచ్ బాక్సులు పంపిణీ



నర్సీపట్నం, నవంబర్ 27,ప్రభాతవార్త

నర్సీపట్నంలో గల గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహం-2లో ఉంటూ పట్టణ పరిధిలో చదువుకుంటున్న 100 మంది పేద గిరిజన విద్యార్థులందరికీ లంచ్ బాక్సులు అందించాలని హాస్టల్ వార్డెన్ టి.మల్లేష్ అరకు ఎంపీ గొడ్డేటి మాధవిని కోరడం జరిగింది. దీనిపై స్పందించిన ఎంపీ ఈ విషయాన్ని నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్ కు తెలిపిన వెంటనే వారు హుటాహుటిన గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహం2కు చేరుకుని ఎంపీ ఆదేశాల మేరకు లంచ్ బాక్సులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులకు లంచ్ బాక్సులు పంపిణీ చేసినందుకు అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, శివప్రసాద్ దంపతులకు ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ శివప్రసాద్కు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్లు కొరుప్రోలు పృథ్వీరాజ్, లోకేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సన్నిధి గొల్ల కిషోర్ యాదవ్ దంపతులకు సత్కారం



గాజువాక, నవంబర్27, ప్రభాతవార్త

శ్రీ మురళీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో తిరుమల శ్రీవారి ఆలయంలో శ్రీవారిని తొలి దర్శనం చేసుకునే సన్నిధి గొల్ల కిషోర్ యాదవ్ దంపతులను సోమవారం ఘనంగా సత్కరించారు. శాలువ కప్పి పుష్పగుచ్ఛానిచ్చి ఘనంగా సన్మానించారు. ఆదివారం విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విశాఖ బీచ్ గోకుల పార్కులో జరిగిన యదుమేళ,రాధా కృష్ణ మహోత్సవాలకు సన్నిధి గొల్ల కిషోర్ యాదవ్ దంపతులు విచ్చేసారు. అనంతరం విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 61వ వార్డు పారిశ్రామిక ప్రాంతం వెంకన్నపాలెంలోని శ్రీమురళీకృష్ణ యాదవ సంఘం ప్రతినిధులు ఆహ్వానం మేరకు వెంకన్నపాలెంకు విచ్చేసిన సందర్భంగా సన్నిధి గొల్ల దంపతులను ఘనంగా సత్కరించినట్లు మురళీకృష్ణ యాదవ్ సంఘం ప్రతినిధులు తెలియజేశారు. ఈ సందర్భంగా సన్నిధి గొల్ల కిషోర్ యాదవ్ మాట్లాడుతూ శ్రీవారి తొలి దర్శనం సన్నిధి గొల్లకు లభించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు తెలిపారు. శ్రీవారిని వేడుకుంటే సకల పాపాలు నశిస్తాయని అన్నారు. సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ సన్నిధి గొల్ల కు సత్కారం చేయడం పారిశ్రామిక ప్రాంత యాదవులకు లభించిన గొప్ప అవకాశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంతానికి యాదవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిపాలన సౌలభ్యం కోసమే పక్క భవనాలు



చోడవరం, నవంబర్ 27, ప్రభాతవార్త


చోడవరం మండలం వెంకన్నపాలెం గ్రామంలో రూ.43 లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాలను సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పక్క భవనాలు ఉండాలని ఉద్దేశంతో కావలసిన ప్రభుత్వ కార్యాలయాలకు భవనాలు నిర్మిస్తూ ప్రభుత్వ ఉద్యోగులకు అటు ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రజల ముంగిటికే పాలన అందిస్తున్నారని చెప్పారు. రానున్న రోజుల్లో కూడా మరింత మంచి పాలన అందుకోవాలంటే మరల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఆదరించాలని వైసీపీని గెలిపించాలని కోరారు. ఈ నాలుగు నెలల కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ముఖ్యమంత్రిగా అండగా నిలవాలని కోరారు. పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖండేపల్లిలో ధర్మశ్రీ ఇష్టా గోష్టి సమావేశం



చోడవరం, నవంబర్ 27, ప్రభాతవార్త

చోడవరం మండలం ఖండిపల్లిలో సోమవారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ కార్యకర్తలతో ఇష్టా గోష్టి సమావేశం నిర్వహించారు. చోడవరం నుంచి ఎనిమిది కిలోమీటర్లు కాలినడకతో కండీపల్లి వెళ్లిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా స్థానిక సమస్యలపై చర్చించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చేపట్టిన కార్యక్రమాలపై కూడా చర్చించారు. రానున్న ఎన్నికల్లో కందిపల్లి గ్రామంలో వైఎస్ఆర్సిపికి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా స్థానిక నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరించాలన్నారు.



మండలంలోని అమలాపురం సచివాలయ భవనాన్ని పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు చేతుల మీదుగా ప్రారంభించిన దృశ్యం.... మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహామూర్తితో పాటు పలువురు అధికారులు పార్టీ నాయకులు పాల్గొన్నారు. (నక్కపల్లి, ప్రభాతవార్త)

## 2వ వైజాగ్ జిల్లా స్థాయి బాస్కెట్‌బాల్ పురుషుల టోర్నమెంట్

విశాఖపట్నం, నవంబర్ 27, ప్రభాతవార్త



పిఎంజె బాస్కెట్ బాల్ అసోసియేషన్ 2వ వైజాగ్ జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ పురుషుల టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఫైనల్స్ సోమ వారం చిన్నవాల్తేర్‌లోని కోటక్ సలేసి యన్ స్కూల్‌లో జరిగాయి. ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ ఫైనల్స్‌కు కాయల వెంకటరెడ్డి పాల్గొన్నారు. కోటక్ స్కూల్‌లో 32ఏళ్ళపాటు టీచర్‌గా పనిచేసిన పొలిశెట్టి మేరీ జెసింత ఊఎంజెబిఏ సెక్రటరీ చేసి మరణించిన ఆమె జ్ఞాపకార్థం కుమారుడు పొలిశెట్టి వరుణ్ ఈ బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్ వల్ల యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందుతుందని, విశాఖ నగరంలో బాస్కెట్‌బాల్ అభివృద్ధికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. అనంతరం కాయల వెంకటరెడ్డిమాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర యువకులు క్రీడలలో అద్భుతంగా రాణిస్తున్నారు. యువతో ప్రోత్సాహన్ని ఇవ్వడం కోసం ప్రతీ సంవత్సరం ఏపిఎల్ క్రికెట్ మ్యాచ్ టీమ్‌ను తీసుకుంటున్నాం, కబడ్డీ పోటీలకు సహాయం చేస్తున్నాం అలానే ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా నేను ఉన్నాను, మొన్ననే ఢిల్లీలో జరిగిన నేషనల్ స్థాయిలో బాక్సింగ్ లో రన్నర్స్‌గా గోల్డ్ సిల్వర్ మెడల్స్ సాధించారు. నిన్న అనపర్తి లో ఒక స్కూల్‌లో 20లోల ఖర్చుతో బాస్కెట్ బాల్ కోర్టు కట్టించడం జరిగింది. ఇలా అన్ని విధాలుగా క్రీడాకారులకు ప్రోత్సహిస్తూ వస్తున్నాం, గెలపు ఓటములు దైవదీనం మీరు అనుక్షణం ప్రయత్నిస్తూనే ఉండాలి ఏదో ఒక రోజ విజయం సాధిస్తారు. అని వెంకటరెడ్డి క్రీడాకారులకు తెలిపారు. అనంతరం ఆయన చేతుల మీదుగా విజేతకు పిఎంజెబిఏ ట్రోఫీ, నగదు బహుమతి 20వేల రూపాయలు అందజేశారు.రన్నర్స్ ఆఫ్ ట్రూ బాలర్స్‌కు ట్రోఫీ, నగదు బహుమతి 15వేల రూపాయలు, 3వ స్థానం పిఎంజెబిఏ బి జట్టు 10వేల రూపాయలు నగదు బహుమతి అందజేశారు 4వస్థానం జ్ఞానపురం (5000రూపాయల నగదు బహుమతులు అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో కాయల వెంకటరెడ్డి కుమార్డు కాయల రవికృష్ణరెడ్డి విశాఖ బాస్కెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ జి భూషణ్‌రావు, విశాఖ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ట్రనరార్ బి పరశురాములు, కోటక్ స్కూల్ ప్రిన్సిపాల్ కె విజయ్‌శేఖర్ పాల్గొన్నారు.

## క్రీడల పట్ల చిన్ననాటి నుంచే ఆసక్తిని కనబరిచాలి

విశాఖపట్నం, నవంబర్ 27, ప్రభాతవార్త

ఇటీవల గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఆంధ్రప్రదేశ్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 3రోజులపాటు జరిగిన ఎపి స్టేట్ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌లో విశాఖ పురుషుల జట్టు విజేతగా గెలుపొందగా మహిళల జట్టు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుందని విశాఖ బాస్కెట్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎ రామచంద్రరావు తెలిపారు. ఈక్రమంలో సోమవారం లాసన్స్ బే కాలనీ, పార్లమెంట్ సభ్యులు విశాఖ తూర్పు నియోజకవర్గం వైసీపీ పార్టీ క్యాంపు కార్యాలయంలో పార్లమెంట్ సభ్యులు శాఖ తూర్పు నియోజకవర్గం ఎంపీ ఎంవివి సత్య నారాయణ గెలుపొందిన విశాఖ జట్టును అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అదేవిధంగా చిన్ననాటి నుంచే క్రీడలు పట్ల ఆసక్తిని పెంపొందించే దిశగా పిల్లలు తల్లిదండ్రులు ఆసక్తిని కనబరిచేలా వారిని తీర్చిదిద్దాలన్నారు. యువతకు క్రీడల వైపు ప్రోత్సహించడంతోపాటు ఆరోగ్యకరమైన సమాజానికి ఏపి ప్రభుత్వం కూడా కృషి చేస్తుందన్నారు తద్వారా ప్రతిభగల క్రీడాకారులకు అవసరమైన క్రీడా శిక్షణ, ప్రోత్సామాన్ని అందించడానికి ఎంతో వీలుంటుందని ప్రతి క్రీడాంశాన్ని సమర్ధవంతంగా నిర్వహించేందుకు చిన్ననాటి నుంచే అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు.ఏపిఐఐ సి డైరెక్టర్ తూర్పు నియోజకవరగం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, విశాఖ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామ్మోహన నాయుడు ఆంధ్ర రీజన్ మాజీ సెక్రటరీ బొజ్జా రామయ్య తదితరులు పాల్గొని గెలుపొందిన జట్టును అభినందించారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి...

7వ పేజీ తరువాయి..

19వ వార్డు వైసీపీ ఇంచార్జి సూరాడ వెంకటలక్ష్మి దాస్‌తో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సచివాలయము లాసన్స్‌బే కాలనీ ప్రాంతాల్లో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్యనే తిరుగుతు ప్రజల సమస్యలు తెలుసుకోవడం ఆనందంగా వుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నివర్గాల ప్రజల సంక్షేమ కోసం ఆహర్నిశలు పనిచేస్తున్నారని ఆయన నేతృత్వంలో అలుపెరుగని నాయకునిగా నడుస్తున్న ఎమ్మెల్యేగా గెలిపించాలని స్థానిక ప్రజలను కోరారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతానికి సహకరిస్తున్న అధికారులు, నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు సచివాలయ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్‌చంద్ర తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, నగర మహిళా అధ్యక్షురాలు కృపాజ్యోతి వార్డు అధ్యక్షుడు వాడమోదుల గణేష్, చొక్కర శేఖర్‌రావు సూరాడ దాస్, వార్డు మహిళా అధ్యక్షురాలు బెహరా వసంత, వార్డు యూత్ ప్రెసిడెంట్ పేర్ల దుర్గాప్రసాద్, కన్వీనర్లు జీవీఎంసీ అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీరీ సిబ్బంది, గ్రామపెద్దలు పార్టీ శ్రేణులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు ముఖ్య కార యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరహ పుష్కరిణిలో పుణ్యహారతి

సింహాచలం నవంబరు 27, ప్రభాతవార్త

కార్తీక పౌర్ణమి సందర్భముగా పుణ్యనదీ హారతి ఉత్సవాన్ని దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు సింహాచలం క్షేత్రములో అతిపవిత్రమైన ప్రాచీనమైన, శ్రీవరహలక్ష్మినృసింహస్వామి వారి తెప్పమహోత్సవము జరిపించుకోనే, వరాహపుష్కరిణిలో పుణ్యనది హారతి కార్యక్రమమును స్వామి స్వరూప నందేంద్ర స్వామిజీ చేతుల మీదుగా పుణ్యనది హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం సుమారు 4.30ని.లకు కోండదిగువ స్వామివారి అనుబఃదదేవాలయమైన శ్రీవెంకటేశ్వరస్వామివారి ఉత్సవ మూర్తులను పల్లకిలో ఉంచి వేద, వాయిద్యా ఘోషలతో, చత్ర, చామరాలతో దేవకళికలతో, పుణ్యస్త్రీలతో బయలుదేరి సుమారు 5.30ని,ల సమయంలో శ్రీవరాహపుష్కరిణి వద్దకు మూర్తులను వేంచేయింప చేసి. షోడషోపచారములు పూర్తి చేసి నక్షత్రహారతి, కుంభహారతి ఆయురది ప్రార్ధనలు శ్రీస్వామివారికి ,పుష్కరిణికి సమర్పించారు. ఫలములు, పానకములు నివేదన చేసి మహామంగళహారతి, మంగళాశాసనము, అనంతరం ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో శ్రీనివాసమూర్తి, ఏఈఓలు రమణమూర్తి, ఇన్‌చార్జ్ ఏఈఓ పాలూరు నర్సింగరావు, ట్రస్టుబోర్డు సభ్యులు గంట్ల.శ్రీనుబాబు, దినేష్‌రాజు, సంపంగి శ్రీనివాసరావు, శ్రీదేవి,రాజేశ్వరి, ఈఈ రాంబాబు, భక్తులు పాల్గోన్నారు.

## నారా లోకేష్‌ను కలిసిన గంటా శ్రీనివాసరావు

విశాఖసిటీ నవంబర్ 27, ప్రభాతవార్త

నారా లోకేష్ రాజోల్ నుండి నిర్వహిస్తున్నా యువగళం కార్యక్రమంలో సోమవారం మాజీ మంత్రి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు లోకేష్‌ను కలసి శుభాకాంక్షలు తెలిపారు. కొంత దూరం ఆయన లోకేష్‌తో కలసి నడిచారు. అనంతరం ఆయన మట్లాడుతూ బ్రేకులు లేని యువగళం కు ఏవిధంగానైనా ఆపాలని సైకోజగన్ చూసి చంద్రబాబు అరెస్టునుచేసి పైసాచిక ఆనందం పొందారని ఆయన తెలిపారు. తరువాత తిరిగి పాదయాత్ర ప్రారంభిస్తూన్నారని ఆయన యాత్ర దిగ్విజయంగా సాగాలని ఆ భగవంతుని ప్రార్ధిస్తూన్నామని తమ అందరి మద్దతుతో పాటు సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఆయన చెప్పారు.

## గడపగడపలో జగనన్న సంక్షేమ పాలన అందించడం ప్రభుత్వ ధ్యేయం : ముత్తంశెట్టి

విశాఖపట్నం, నవంబర్ 27, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో పద్మనాభం మండలం పాండ్రంగి లో రెండవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పర్యటించడం జరిగింది. పాండ్రంగి లో మొదటి రోజు పర్యటన కు విచ్చేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు కి జై జగన్ జై ముత్తంశెట్టి అని నినాదాలు తో అడుగడుగునా ప్రజలు నాయకులు అభిమానులు సాదరస్వాగతం పలకడం జరిగింది. పర్యటన లో భాగంగా ముత్తంశెట్టి పాండ్రంగి పంచాయితీ పరిధిలో సామ్యవాలసా మునివాని పాలెం, ఏనుగుల పాలెం, గ్రామాల్లో మొదటి రోజు క్లస్టర్‌లు 12) 620ఇళ్ళు గడపగడపకు వెళ్ళి ఈ నాలుగు ఏళ్ళలో వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనపై ప్రజలకు వివరించడంజరిగింది. వైసీపీ ప్రభుత్వ పాలనపై ప్రజలను మీ అభిప్రాయం తెలుపమని ముత్తంశెట్టికి అడగగా వైసీపీ ప్రభుత్వం పాలనలో మేమంతా సంతోషం గా ఉన్నామని ప్రజలు సంతోషం తో హర్షం వ్యక్తం చేయడం జరిగింది. పాండ్రంగి పంచాయితీలో దీర్ఘకాలిక సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ముత్తంశెట్టి శ్రీనివాసరావు అగుగగా ఆయన దృష్టిలో పెట్టిన దీర్ఘకాలిక సమస్యలు పలు కారణాలు చేత సంక్షేమ పథకాలు అమలు కాలేదు వాటిని మరల పునర్వపరిశీలన చేసి అందేలా చేయాలని అలాగే ఏనుగుల పాలెం గ్రామంలో తాగు నీటి సమస్య చేప్పారు. సమస్యలు విన్న ముత్తంశెట్టి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులు కు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. సమస్యలు పరిష్కారంకై శ్రీకారం చుట్టిన ముత్తంశెట్టి కి స్ధానికులు సంతోషం తో దన్యవాదాలు తెలిపారు ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మండలం వైసీపీ శ్రేణులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు సచివాలయం కన్వీనర్ లు గృహసారథులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐఐఎం వైజాగ్‌కు అరుదైన అవార్డు

విశాఖపట్నం, నవంబర్27, ప్రభాతవార్త ప్రతినిధి

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖపట్నం(ఐఐఎం) మరో అరుదైన అవార్డు దక్కించుకుంది. న్యూఢిల్లీలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సంఎటర్‌లో ఆదివారం నిర్వహించిన ఇంటర్నేషనల్ పబ్లిక్ రిలేషన్స్ ఫెస్టివల్ -2023లో ఐఐఎంవీకు అవార్డు ప్రకటించారు. మహిళా పారిశ్రామిక వేత్తల్ని ప్రోత్సాహిస్తూ స్టార్టప్‌లకు చేయూతనందిస్తున్నందుకు పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా అందించిన ప్రతిష్టాత్మక అవార్డును ఐఐఎంవీ ప్రతినిది ఎంఎస్ సుబ్రహ్మణ్యం అందుకున్నారు. ఐఐఎంవీలో మహిళా స్టార్టప్స్‌ని ప్రోత్సాహించేందుకు ఐఐఎంవీ ఫీల్డ్ (ఇంక్యుబేషన్ అండ్ స్టార్టప్స్)ను ఏర్పాటు చేశారు. ఇందులో మొదటిబ్యాచ్‌లో 20 మంది మహిళా పారిశ్రామికవేత్తలు సాగించిన విజయాలకు సంబంధించిన వివరాలతో బ్రేకింగ్ బౌండరీస్ అనే పుస్తకాన్ని ముద్రించారు. ఈ పుస_్తకం ప్రీమియర్ బిజినెస్ స్కూల్ అవార్డును సొంతం చేసుకుంది. అవార్డు సాధించడంపై ఐఐఎంవీ డైరెక్టర్ ఆచార్య ఎం.చం ద్రశేఖర్ అభినందనలు తెలిపారు. ఐఐఎంవీ ఫీల్డ్‌లో 90 మందికిపైగా మహిళా పారిశ్రామిక వేత్తలు తమ స్టార్టప్స్‌ను అభివృద్ధి చేస్తున్నారని ఆయన తెలిపారు.

## ఓటర్ల జాబితా సవరణలో పారదర్శక విధానాలు పాటించాలి

7వ పేజీ తరువాయి..

పరిశీలించారు. మార్పులు చేర్పులు, తొలగింపు నోటీసుల జారీ తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు, ఓటర్లు పోలింగ్ కేంద్రాల నిష్పత్తి కొత్త ఓటర్ల చేరికలపై ఆరా తీశారు. గాజువాక నియోజకవర్గ పరిధిలోని అక్కిరెడ్డిపాలెంలో జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ముందుగా తనిఖీ చేసారు. అక్కడ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. 154 నుంచి 162 వరకు గల పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్న పొరపాట్లు కూడా జరగడానికి వీలులేదని, జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. అనంతరం పశ్చిమ నియోజకర్గ పరిధిలో మర్రిపాలెం సౌత్ రైల్వే ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఉత్తర నియోజకవర్గ సరిధిలోని సీతమ్మధార పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసారు. ఓటర్ల తొలగింపు విషయంలో జాగురూకత వహించాలని డూప్లికేట్ ఓట్లను తొలగించే క్రమంలో నోటీసులు జారీ చేయాలని సదరు ఓటరు అంగీకరం తీసుకున్న తర్వా మాత్రమే చర్యలు తీసుకోవాలని చెప్పారు. నోటీసులు జారీ చేసిసంబంధిత రశీదును భద్రంగా ఉంచాలని రికార్డులను పక్కా నిర్వహించాలని సూచించారు. ఎలాంటి వివాదాకు తావ్వకుండా జాబితా సవరణ ప్రక్రియను పారదృకంగా నిర్వహించాలని ఆదేశించారు. అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని చెప్పారు. ఈ పర్యటనలో ఆర్టీవో సాహెబ్ ,ప్రత్యేక ఉపకలెక్టర్లు లక్ష్మారెడ్డి, అఖిల, తహాశీల్దార్లు ఆనంద్ కుమార్, కె.జయ, శ్రీవల్లీ, ఇతర రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## జాతీయ స్థాయిలో స్టార్ పెర్ఫార్మర్ అవార్డులను సాధించిన ఆర్ఐఎన్ఎల్

విశాఖసిటీ నవంబర్ 27, ప్రభాతవార్త



జాతీయస్థాయిలో ఆర్ఐఎన్ఎల్ 2019 నుండి 21 ఆర్థిక సంవత్సరాలకు ప్రతిష్టాత్మక ఈఈ పిసీ స్టార్ పెర్ఫార్మర్ అవార్డులను సాధించి నట్లు డీజీఎం (కార్పొరేట్ కమ్యూనికేషన్స్) ద్వారం స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంజనీరింగ్ ఎగుమతి ప్రమోషన్ కౌన్సిల్ (ఈఈపిసి) ఇటీవల న్యూఢిల్లీలో నిర్వ హించిన ఒక కార్యక్రమంలో 2019 నుండి 21 ఆర్థిక సంవత్సరాలో ప్రాథమిక ఇనుము ఎగుమతిలో లార్జ్ ఎంటర్‌ప్రైజ్ విభాగంలో రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) ప్రతిష్టాత్మకమైన స్టార్ పెర్ఫార్మర్ అవార్డులను జమ్మూ అండ్ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా చేతుల మీదుగా అందుకున్నారు. సోమవారం ఆర్ఐఎన్ఎల్‌లో అంతర్జాతీయ వాణిజ్య విభాగం (ఎగుమతుల విభాగం) అధికారులు, మార్కెటింగ్ విభాగాధిపతి, మార్కెటింగ్ శా యొక్క ఇతర సీనియర్ అధికారులను కలిసిన సందర్బంగా సిఎండి అతుల్ భట్ ఆర్ఐఎన్ఎల్ డైరెక్టర్ (వాణిజ్య) డికె మహంతితో పాటు అంతర్జాతీయ మార్కెట్‌లో తన ఉనికిని మెరుగుపరుకుకోవడానికి ఆర్ఐఎన్ఎల్ యొక్క అంతర్జాతీయ వాణిజ్య విభాగం చేపడుతున్న కార్యక్రమాలను అభినందించినట్లు తెలిపారు. ఈప్రతిష్టాత్మక స్టార్ పెర్ఫార్మర్ అవార్డులు అంతర్జాతీయ వాణిజ్యంలో, విజయవంతమైన ఎగుమతి పనితీరులో రాణిస్తున్న సంస్థలకు అందజేయబడతాయని ఆర్ఐఎన్ఎల్ యొక్క త్యున్నత ఉత్పత్తులు, వాటియొక్క అద్భుతమైన నాణ్యత డెలివరీ షెడ్యూల్ వల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో అత్యంత ప్రసిద్ధిగాంచాయని తెలియజేశారు. 2019-20 ఆర్థిక సంవత్సరంలో రూ 1623 కోట్ల, 2020 ఆర్థిక సంవత్సరంలో 3941 కోట్ల విలువైన ఉత్పత్తులను ఆర్ఐఎన్ఎల్ ఎగుమతి చేసిందని ఆయన వివరించారు.

## గొర్రెలు, మేకల పెంపకందార్లకు ఆరోగ్య సంరక్షణ కార్డులు పంపిణీ



మాడుగుల, నవంబర్ 27, ప్రభాతవార్త

జీవాల ఆరోగ్య పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య సంరక్షణ కార్డులు పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం మాడుగుల గ్రామానికి చెందిన గుంపాన అప్పారావు బర్నికాన అప్పారావుకు చెందిన 120 మేకలకు ఆరోగ్య సంరక్షణ కార్డులను సహాయ సంచాల కులు డా.చిట్టినాయుడు పంపిణీ చేశారు. మండలంలో ఇప్పటివరకు 2260 గొర్రెలు, మేకలకు 113 కార్డులు, 3056 పశువులకు 784 కార్డులు పంపిణీ చేయటం జరిగిందన్నారు. ఈక్యూఆర్ కోడ్ కలిగిన హాలోగ్రామ్ స్టిక్కర్లు అంటించిన ఆరోగ్య సంరక్షణ కార్డులు గొర్రెలు, మేకలకు ప్రతి 20 జీవాలకు 1 కార్డు ఇవ్వబడునన్నారు. రైతులకు ఇచ్చే కార్డు లో 20 పేజీలు కలిగి ఉంటుంది. అందులో ప్రతి గొర్రె, మేక ఆరోగ్య స్థితి నమోదు చేయబడునన్నారు. ఈ కార్డులో ప్రతి జీవానికి అందించిన వాక్సిన్, నట్టలు నివారణ మందుల పంపిణీ చేసిన వివరాలు, భీమా వివరాలు, జీవాల అమ్మకాలు, కొనుగోలు వివరాలు నమోదు చేయబడుననీ తెలిపారు. కాబట్టి రైతులందరు తమ రైతు భరోసా కేంద్రంలోని పశు వైద్య సహాయకుని వద్ద ఈ కార్డులు తీసుకోవాలని ఏడి సూచించారు.

## విశాఖ జూ పార్కులో విషాదం

ఆరిలోవ, నవంబర్ 27, ప్రభాతవార్త

విశాఖ ఇందిరా గాంధీ జంతు ప్రదర్శన శాలలో సోమవారం ఉదయం విషాద సంఘటన చోటుచేసుకుంది. అవుట్ సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వర్తిస్తున్న బనవారపు నగేష్ (23)ను హిమాలయ బ్లాక్ బేర్ (జిహ్వాన్) అనే ఎలుగుబంటి దాడి చేసింది. ఈ దాడిలో నగేష్ అక్కడిక్కడే మృతిచెందాడు. జూ క్యూరేటర్ నందనీ సలారియా తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... బూర్జవలస, దత్తిరాజేరు మండలం, విజయనగరం జిల్లాకు చెందిన బనవారపు నగేష్ అనే యువకుడు రెండేళ్ళ నుండి అవుట్ సోర్సింగ్ పద్ధతిలో అనిమల్ కిపర్‌గా పనిచేస్తూ ఉండేవాడు. రోజు వారిలాగే సోమవారం ఉదయం ఎలుగుబంటి నైట్‌క్రాల్‌ను శుభ్రపరిచే క్రమంలో నైట్‌క్రాల్ గేట్ తెరిచి ఉండడంతో నగేష్‌పై ఎలుగుబంటి అతి కృరంగా దాడి చేసింది. సాధారణ రౌండ్స్‌లో భాగంగా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్.. సెక్యూరిటీ గార్డును బ్లాక్ బేర్ కీపర్ గురించి అడిగారు. అయితే ఎన్క్లోజర్ ను శుభ్రం చేసేందుకు వెళ్ళినట్లు తెలిపారు. అప్పటికే ఎలుగుబంటి తెరచి ఉన్న గేట్ వద్ద ఉండడం గమణించిన జూ సిబ్బంది ఆ ఎలుగుబంటిను తేనెతో ఆకర్షిస్తూ ఎన్‌క్లోజర్‌లోకి పంపించి గేటును మూసివేశారు. అనంతరం నైట్ క్రాల్‌ను తనిఖీ చేయుగా నగేష్ తలపై, చేయి, ఛాతి ఎడమ భాగంలో తీవ్రగాయాలతో శవమై కనిపించడంతో జూ అధికారులు అయోమయానికి గురయ్యారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం కెజిహెచ్ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై ఆరిలోవ సీఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టి కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు. మృతిచెందిన నగేష్‌కు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ తరుపునుండి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియాను పిసిసిఎఫ్ అండ్ సిడబ్యూఎల్‌డబ్యూ, ఏపీ ఆమోదించినట్లు క్యూరేటర్ తెలపారు. ఈ ఎలుగుబంటిను మిజోరం రాష్ట్రం నుండి గత ఏడాది ఈజ్వాల్ జూ నుంచి విశాఖ జూకు తీసుకువచ్చారు.

## ఉమాచంద్ర మౌళీశ్వరునికి అభిషేకములు

జగదాంబ, నవంబర్ 27, ప్రభాతవార్త



డాబాగార్డెన్స్‌లోగల దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ శివరామకృష్ణ దేవాలయం ఇఒ జివి రమాబాయి చైర్మన్, ట్రస్టీల సారథ్యంలో ఉమాచంద్రమౌళీశ్వరునికి ఆలయ అర్చనలు, అమ్మవారికి కుంకుమ ఆర్చనలు ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆలయ సన్నిధిలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# విశాఖ సిగలో అందాల సిరి.. కైలాసగిరి




విశాఖపట్నం, ప్రభాతవార్త

**మీరు ప్రకృతి ప్రేమికులైతే కైలాసగిరి మీకు మరచిపోలేని అనుభవాలను పంచుతుంది. విశాఖపట్టణానికి పర్యాటక మణిహారంగా భాసిల్లుతున్న కైలాస గిరికి మరో పేరుకూడా ఉంది. ఇది చాలా మందికి తెలియని ఓ నిజం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రధాన పర్యాటక ఆకర్షణ కలిగిన నగరంగా విశాఖపట్నంకు ప్రత్యేక గుర్తింపు ఉంది.దీనికి కారణం ఇక్కడ ఉరే పర్యాటక ప్రదేశాలే అని చెప్పడంలో ఎంత మాత్రం సందేహం లేదు. నగరంలో అడుగు పెట్టింది మొదలు తిరుగు ప్రయాణం అయ్యే వంకూ ఇక్కడ సందర్శించే అనేక ప్రదేశాలు టూరిస్టులకు ఎన్నో మరపురాని జ్ఞాపకాలను అందిస్తాయి. వీటిలో ప్రముఖంగా చెప్పుకోదగ్గ ప్రదేశాల్లో కైలాసగిరి ఒకటే. పేరుకు తగినట్టే భువిపై ఉన్న కైలాసంలా ఈ ప్రాంతం అనిపిస్తుంది. విశాఖ నగరానికి ప్రధాన ఆకర్షణగా, ఏ మూల నుంచి చూసినా కనిపించే విధంగా ఈ పర్వత ప్రాంతం ఉంటుంది.

### కైలాస గిరికి మరో పేరు ఉందని తెలుసా?

విశాఖ కైలాసరికి దేశ, విదేశీ పర్యాటకుల తాకిడి ఎప్పుడూ అధికంగా ఉంటుంది. అంతగా దేశ వ్యాప్తంగా ఈ ప్రాంతం పేరుగాంచింది. అయితే కైలాసగిరికి మరో పేరుకూడా ఉంది. అదే థామస్ ఫౌల్లీ. ఇది చాలా మందికి తెలియని విషయం. విశాఖపట్నం జిల్లాలో స్కాటిష్ జడ్జి అయిన జాన్ రెయిడ్ థామస్ పేరు మీద ఈ ప్రాంతానికి ఆ పేరు మీద ఈ ప్రాంతానికి ఆ పేరు వచ్చింది. 1830 కాలంలో ఆయన ఇక్కడ బంగ్లాను నిర్మించి నివాసం ఏర్పరుచుకున్నట్లు విశాఖపట్నం జిల్లా గెజిటీర్ ద్వారా తెలుస్తుంది. ఆయన తరువాత అనేక మంది బ్రిటిష్ అధికారులు ఈ ఆశ్రయాన్ని వినియోగించుకున్నారు. దీంతో ఈ ప్రాంతం థామస్ ఫౌల్లీగా అప్పట్లో ప్రసిద్ధి చెందింది. కైలాసగిరి ప్రకృతి అందాలు ఎంతటి ఎరినైనా ముగ్ధలను చేస్తాయనడానికి ఇది ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు.



### కోర్కెలు తీర్చే కైలాస నాథుడు

కైలాస నాథుడి ఆలయం వలన ఈ ప్రాంతానికి కైలాసగిరిగా పేరు వచ్చిందని చెబుతారు. ఓంకార స్వామీజీ అనే వ్యక్తి తన తపో శక్తిని ధారపోసి 1951 జనవరి 21న కైలాస నాధుని శివలింగాన్ని ప్రతిష్ట చేశారు. అప్పటి నుంచి ఈ ప్రాంతం దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెందుతూ వస్తుంది. ఇక్కడ పరమశివుణ్ణి మనసారా ఏదైనా కోరుకుంటే అది ఖచ్చితంగా నెరవేరుతుందనే నమ్మకం ఉంది. ఈ ఆలయం చుట్టూ 11 ప్రదక్షిణలు చేసి కోరిక కోరుకోవాలి. ఆ కోరిక నెరఎరిన తరువాత మళ్లీ 108 ప్రదక్షిణలు చేయాలని ఆలయం వద్ద భక్తులకు సూచిస్తారు.

### తెలుగు చరిత్ర తెలిపే తెలుగు మ్యూజియం

కైలాస గిరిపై పర్యాటకును ఆకర్షించే ప్రదేశాల్లో తెలుగు మ్యూజియం ఒకటి. తెలుగు జాతి చరిత్ర. సంస్కృతి సాంప్రదాయాల గురించి ఇక్కడ ప్రదర్శిస్తారు. కొండపై 6 ఎకరాల స్థలంలో ప్రపంచ తెలుగు సూఖ్య వారు విశాఖ నగర అభివృద్ధి సంస్థ సహకారంతో 2016 నవంబర్ 19న తెలుగు సాంస్కృతిక నికేత నం (తెలుగు మ్యూజియం)ను ఏర్పాటు చేశారు. భావి తరాలకు తెలుగు భాష, సంస్కృతిని పదిల పరిచే వేదికగా దీనిని చెబు తారు. ఈ సౌండ్ మరియు లైట్ మ్యూజియంలో సినీ నటుడు సాయి కుమార్ గొంతుతో కూడిన తెలుగు చరిత్ర ఆడియోను, చరిత్రలోని వివిధ ఘట్టాలను ప్రదర్శిస్తారు. తెలుగు, ఆంగ్ల భాష ల్లోనూ ఈ ప్రదర్శన ఉంటుంది. మ్యూజియంలోకి ప్రవేశించిన వెంటనే దివంగత మాజీ ముఖ్యమంత్రి, సినీ నటుడు ఎన్టీఆర్ విగ్రహం కనిపిస్తుంది. అక్కడి గోడలపై తెలుగు జాతి ఔన్నత్యాన్ని ఇనుమడింప జేసిన ప్రముఖుల జనన, మరణ తేదీలతోకూడిన చిత్రాలనుకూడా ఏర్పాటు చేశారు. తెలుగు వైభవాన్ని కళ్లకు కట్టే ఓ అద్భుత ప్రదేశంగా తెలుగు మ్యూజియం పర్యాటకులను ఆకట్టుకుంది.

### వినోదానికి కేరాఫ్

విశాఖ కైలాసరిని వినోదానికి కేరాఫ్‌గా చెబుతారు. సముద్ర మట్టానికి 360 అడుగుల ఎత్తులో 380 ఎకరాల విస్తీర్ణంలో విసరించి ఉన్న ఈ ప్రదేశంలో పర్యాటకులు ఎంతో అమూల్యమైన సమయాన్ని గడుపుతారు. ఎత్తైన తెల్లని శివపార్వతుల విగ్రహ రూపాలు టరిస్టులను విపరీతం గా ఆకట్టుకుంటాయి. ఇక్కడ ఫొటోలు దిగేందుకు సందర్శ కులు ఆసక్తి చూపిస్తారు. 2014లో వచ్చిన హుద్ హుద్ తూఫాన్‌లో కైలాసరిలో అనేక ప్రదేశాలు దెబ్బతిన్నా ఈ శివ పార్వతుల విగ్రహాలు మాత్రం చెక్కు చెదరకపోవడం విశేషం. కైలాసరిలో వివిధ పర్యాటక ఆకర్షణలను వీక్షించేందుకు టాయ్ ట్రైన్ అందుబాటులో ఉంటుంది. ఇందులో ఏసీ, నాన్ ఏసీ అనే రెండు విభాగాలు ఉంటాయి. ఏసీ బోగీల్లో పెద్లకు రూ.110, పిల్లలకు (4 నుంచి 8 సంవత్సరాల లోపు) రూ.80, నాన్ ఏసీ బోగీల్లో పెద్దలకు రూ.80, పిల్లలకు రూ.50లు, రుసుము వసూలు చేస్తారు. కుటుంబ సభ్యులు, పిల్లలు, స్నేహితులతో కలిసి ఇందులో సరదాగా షికారు చేయడం ఎంతో బాగుంటుంది. కైలాస గిరిలో పిల్లలకోసం ప్రత్యేక పార్కులు, ఆట ఎరికరాలు అందుబాటులో ఉంటాయి. గుర్రపు స్వారీను కూడా ఇక్కడ ఎంజాయ్ చేయవచ్చు. పిల్లల నుంచి పెద్దల వరకూ అందరినీ ఆకర్షించే అమ్యూజ్‌మెంట్ పార్క్ మరో అదనపు ఆకర్షణ. ఇందులో పెద్దలకురూ.40, పిల్లలకు రూ. 20 (3 ఏళ్ల లోపు) ప్రవేశ రుసుము వసూలు చేస్తారు. వాతావరణ విషయాలను తెలుసుకునే డాప్లర్ వెదర్ రాడార్ స్టేషన్‌నుకూడా కైలాసరిలో పర్యాటకులు వీక్షించవచ్చు. పార్క్ ముందు భాగంలో ఉండే టైటానిక్ వ్యూ పాయింట్ నుంచి సాగర తీర అందాలను చూడడం ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. వేసవి కాలం, శీతాకాలం సమయాల్లో కైలాసగిరికి టూరిస్టుల తాకిడి అధికంగా ఉంటుంది. కైలాస గిరి మ్లె మార్గం, రోడ్డు మార్గం, రోప్ వే మార్గం ద్వారా పర్యాటకులు చేరుకోవచ్చు. వీటిలో రోప్ వే ప్రయాణం టరిస్టులకు మరపురాని విధంగా ఉంటుంది. నగర అందాలను వీక్షిస్తూ సాగే ఈ ప్రయాణాన్ని పర్యాటకులు తప్పక ఆస్వాదించి తీరాలి. ఇందులో రానూ పోను పెద్దలకు రూ.75, పిల్లలకు రూ.40 రుసుము వసూలు చేస్తారు.

### ఎలా చేరుకోవాలి...

విశాఖపట న్నం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి 10.5 కిలోమీటర్లు. రైల్వే స్టేషన్ నుంచి 11.7 కిలోమీటర్లు, ఎయిల్ పోర్ట్ నుంచి 18 కిలోమీటర్లు దూరంలో కైలాసగిరి పర్యాటక ప్రాంతం



ఉంటుంది. ఇక్కడికి పర్యాటకులు బస్సు, ఆటో, క్యాబ్ రవాణా ద్వారా సులభంగా చేరుకోవచ్చు. కైలాస గిరి భారత దేశంలోని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నంలో ఉన్న ఒక కొండపైన ఉన్న ఉద్యాన వనం. ఈ పార్క్ విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ చేత అభివృద్ధి చేయబడింది. ఇది 380 ఎకరాల (150 హెక్టార్లు) భూభాగం, ఉష్ణమండల చెట్లతో కప్పబడి ఉంటుంది. 360 అడుగుల (110 మీ.) వద్ద ఉన్న కొండ, విశాఖపట్నం పట్టణాన్ని విస్తరిస్తుంది 2003లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కైలాసరిని ఉత్తమ పర్యాటక ప్రదేశంగా గుర్తించింది. సగటున, సుమారు మూడు లక్షల మంది భారతీయ, విదేశీ పర్యాటకులు ప్రతి సంవత్సరం ఈ ఉద్యానవ నాన్ని సందర్శిస్తారు. వాతావరణాన్ని కాపాడటానికి, వుడా ఈ కొండను ప్లాస్టిక్ రహిత మండలంగా ప్రకటించింది. ఒక కేబుల్ కారులో కొండ పైభాగానికి




చేరుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో ఇది మొదటిది.



## ఎపి స్టేట్ మాస్టర్ అథ్లెట్స్‌కి టీషర్ట్‌లు పంపిణీ



మాధవధార, నవంబర్27, ప్రభాతవార్త

43వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ డిసెంబర్ 9, 10 తారీకుల్లో ప్రకాశం జిల్లాలో జరగబోయే పోటీల్లో పాల్గొనబోయే క్రీడాకారులకు ఆదివారం మురళీనగర్ వాకర్స్ పార్క్‌లో వాకర్స్ క్లబ్ అధ్యక్షులు పల్లా చంద్రమౌళి, నిమ్మగడ్డ బుచ్చయ్య, వెటరన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మంగ వరప్రసాద్, కోశాధికారి ఎం.రామారావు, కార్యదర్శి ఎల్వి సుధాకర్, వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ రాజు ఆధ్వర్యంలో టీషర్టులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా 43వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ మాస్టర్ అథ్లెటిక్స్‌లో పాల్గొంటున్న వెటరన్ అథ్లెట్స్ వీరభద్రరావు, ఎస్.జల ఉష, ఎం.బాలరాజు, శశి కుమార్, డి.సరోజినిలను పలువురు అభినందించారు.

## విద్యార్థి వినియోగదారులకు అవగాహన కార్యక్రమం

పెదబయలు, నవంబర్ 27, ప్రభాతవార్త



విద్యార్థి వినియోగదారులకు అవగాహనా కల్పిస్తున్న పి.శివ ప్రసాద్ స్థానిక గిరిజన సంక్షేమ రెసిడెన్షిల్ బాలుర పాఠశా లలో సోమవారం వినియోగదారుల హక్కులపై ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ డిఎస్ శంకర్ రావు ఆధ్వర్యంలో వినియోదారులు హక్కులు చట్టాల గూర్చి ఈనెల నవంబర్ 22 నుండి డిసెంబర్ 8 వరకు అవగాహనా కల్పించు నిమిత్తం స్థానిక వినియోగదారుల సంఘీజం అధ్యక్షులు పాంగి శివకుమార్ ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులకు అవగాహనా కల్పించారు. ప్రిన్సిపాల్ డిఎస్ శంకర్ రావు మాట్లాడుతూ కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు పొందాలని వినియోగదారుల హక్కులు కల్తీ వస్తువుల వినియోగం నష్టాలు ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.



## బైబిల్ శాంతి సందేశం కార్యక్రమం

పెదబయలు, నవంబర్ 27,ప్రభాతవార్త

శాంతి సందేశం అందిస్తున్న పాస్టర్ శెట్టి కృష్ణారావు, స్థానిక అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘ భవనంలో సోమవారం పాస్టర్స్ ఫేలోషిప్ కర్మేల్ ప్రార్థన టీమ్ ఆధ్వర్యంలో క్రిస్తావా కూడికలు ఏర్పాటు చేసి విశ్వాసకులకు బైబిల్ శాంతి సందేశం ఉదయం పదిగంటల నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు బోధించారు. కలియుగం కాలం నడుస్తున్న తరుణంలో ప్రజలు క్రమ శిక్షణతో మెలగాలని ప్రార్థించారు. శాంతిసందేశంనకు వచ్చిన విశ్వాసకులలకు విందు ఏర్పాటు చేసారు.

## అరకులోయలో సామాజిక సాధికారిత సంఘీభావ బైక్ ర్యాలీ



అరకులోయ, నవంబర్ 27, ప్రభాతవార్త

సీఎం వైఎస్ జగన్ సామాజిక సాధికారిత యాత్రకు సంఘీభావంగా సోమవారం అరకులోయలో వైసిపి సీనియర్ నాయకులు పాంగి చిన్నారావు, సమర్ది భాస్కరావు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ జరిగింది. స్థానిక రాజధాని జంక్షన్ నుండి ప్రధాన రహదారి మీదుగా అల్లూరి సీతారామరాజు పబ్లిక్ స్కూల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారావు, భాస్కరరావులు మాట్లాడుతూ నాలుగున్నరేళ్లుగా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో అన్ని సామాజిక వర్గాలకూ పెద్దపీట వేసి, సముచిత స్థానాన్ని కల్పించి, గౌరవప్రదంగా నిలబెట్టిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి అందరూ మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. జగనన్నతోనే సామాజిక న్యాయం, గ్రామ స్వరాజ్యం సిద్ధించిన విషయాన్ని ప్రజలకు తెలియజేయాల్సిన ఆవశ్యకత ఉందని తెలియజేశారు. సీఎం వైఎస్ జగన్ సామాజిక సాధికారితకు సంఘీభావంగా బైక్ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్‌తోనే సాధ్యమని, రాబోయే 2024 ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగనే కావాలని అన్నారు. వైసిపి ప్రభుత్వం పాలనలో సంక్షేమ పథకాలు నేరుగా ఇంటి వద్దకే చేరుతున్నాయని చెప్పారు. ప్రస్తుత సంక్షేమ పథకాలు కొనసాగాలన్న, కొత్తవి రావాలన్నా అది వైసిపి ప్రభుత్వంతోనే సాధ్యమని, రాబోయే ఎన్నికలలో ప్రజలు వైసీపీకి మద్దతు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గుడివాడ ప్రకాష్‌రావు, పండొాయి అశోక్ కుమార్, పాంగి పరశురాం, వంతాల గురు నాయుడు, పల్టాసింగి విజయ్ కుమార్, అప్పలరాజు, సుందరరావు, రేగం రమేష్, రాంప్రసాద్, ప్రసాద్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమానికే తొలి ప్రాధాన్యత

గాజువాక, నవంబర్ 27,ప్రభాతవార్త



అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. జీవీఎంసీ 65 వ వార్డులో సుమారు 79.21 లక్షల వ్యయంతో భానోజీ తోట, కెవెల్ రావు నగర్, వాంబే కోలనీ, టిఎన్ఆర్ నగర్ ప్రాంతాల్లో చేపట్టనున్న సీసీ రోడ్లు, కాలువలు, మెట్ల మార్గాలకు వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడుతో కలిసి సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ కొండవాలు ప్రాంతాల ప్రజల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి వాటికి అంచనాలు రూపొందించి పనులు చేపడుతున్నామని చెప్పారు. కొండవాలు ప్రాంతాల్లో ప్రజలు మెట్ల మార్గం సరిగ్గా లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వారి అవసరాలను పరిగణలోకి తీసుకొని పనులు చేపట్టడంపై సంతోషం వ్యక్తం చేశారు. జోనల్ డీఈ అప్పారావు, వార్డు నాయకులు మద్దాల అప్పారావు, లోకనాథం, మంగునాయుడు, జెర్రీ గణేష్, జుత్తు లక్ష్మీ, మంత్రి ముంజలు, సింగంపల్లి దేముడు, సుందరరావు, పరశురాం, గొల్లపల్లి రాంబాబు, పుష్ప, దేవి, ఆర్మీ సతీశ్, ఎల్సీ రమణ, శానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మారుమ్రోగిన శివాలయాలు

గాజువాక, నవంబర్ 27,ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో గల కణితి కాలనీ శివాలయంలో కార్తీక మాసం రెండవ సోమవారం, కార్తీక పౌర్ణమి 250సం.కి ఒక్కసారి వచ్చే మహా పర్వదినం సందర్భంగా ఉదయం 4 నుంచి శివాలయంలో పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా కార్యదర్శి, సచివాలయం కన్వీనర్ దుగ్గుడ దానప్పలు కుటుంబ సమేతంగా పాల్గొని శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృతాభిషేకం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రం జిల్లా గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా అవ్వాలని ఆయన పరిపాలనలో రాష్ట్రం ఇంకా అభివృద్ధి చెందాలని ఆయనకి రాష్ట్ర ప్రజలకు ఆ పరమశివుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయలో భక్తిశ్రద్ధలతో కార్తీక మాసం రెండవ సోమవారం పూజలు



అరకులోయ, నవంబర్ 27, ప్రభాతవార్త

అరకులోయలోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సహిత మల్లేశ్వర స్వామి దేవాలయం (శివాలయం)లో కార్తీకమాసం రెండవ సోమవారం పూజలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి. కార్తీక మాసం సందర్భంగా శివాలయంలో ప్రతిరోజు ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు వెంకన్న, మూర్తి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. దీనిలో భాగంగా రెండవ సోమవారం వేకువ జాము నుండి శివాలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అలాగే భక్తులు శివ పార్వతులను దర్శించుకున్నారు, ఆలయ అర్చకులకు స్వయం పాకములు అందించారు. కాగా కార్తీకమాసం రెండవ సోమవారం కావడంతో భక్తులు శివాలయానికి అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. దీంతో శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సహిత మల్లేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది.

## జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో రాజ్యాంగ దినోత్సవం ప్రతిజ్ఞ

అరకులోయ, నవంబర్ 27, ప్రభాతవార్త



అరకులోయలో జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో సోమవారం రాష్ట్ర హైకోర్టు సూచనల మేరకు ఇంఛార్జి జడ్జి శివకిరణ్ ఆదేశాల మేరకు రాజ్యాంగ దినోత్సవం ప్రతిజ్ఞ కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా న్యాయవాదులు రత్నారావ్, ప్రభాకర్, సింహాచలం, మురళి, శ్రీనివాస్, కోర్టు సిబ్బంది పాల్గొని రాజ్యాంగం గురించి మాట్లాడి, రాజ్యాంగానికి కట్టుబడి వుంటామని ప్రమాణాలు చేశారు.

## ఉపమాక శివాలయంలో ప్రత్యేక పూజలు



నక్కపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో శివాలయం మూడవ కార్తీక సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారుజాము నాలుగు గంటలకు ప్రత్యేక పూజలు, అభిషేకములు భక్తులు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఇదిలా ఉండగా మండలంలోని వేంపాడు, గుడివాడ, రాజయ్యపేట, జానకయ్యపేట తదితర గ్రామాల్లో ఉన్న శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## డిసెంబర్ 15 నుండి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త

డిసెంబర్ 15వ తేదీ నుండి ఫిబ్రవరి మూడవ తేదీ వరకు 51 రోజులు జిల్లా మొత్తం ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలతో సంబరంగా ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చైర్మెన్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఆడుదాం ఆంధ్రా గోడపత్రిక (పోస్టర్)ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 15సం.లు పైబడిన యువతను క్రీడలలో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో దానితోపాటు ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకునేందుకు ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను గ్రామ వార్డు మండల నియోజకవర్గ ఆపై రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు 51 రోజుల పాటు జిల్లాలో 572 గ్రామ,వార్డు సచివాలయాలలో, 24 మండలాల్లో, 7 నియోజక వర్గాలలో, ఆపై జిల్లా, రాష్ట్ర స్థాయిలో మ్యాచ్‌లు నిర్వహించబడతాయన్నారు. తొలుత గ్రామ, వార్డు స్థాయి పోటీలు నిర్వహించబడతాయని, ఇందులో గెలుపొందిన జట్టు మండల స్థాయికి ఎంపిక కాబడు తుంది మండల స్థాయిలో గెలుపొందిన జట్లు నియోజకవర్గ స్థాయికి, నియోజకవర్గ స్థాయిలో గెలుపొంది న జట్లు జిల్లా స్థాయికి, జిల్లా స్థాయిలో గెలుపొందిన జట్లు రాష్ట్ర స్థాయికి ఎంపిక అవుతాయని వివరించారు. జట్ల మధ్య పోటీ క్రీడలు క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ మరియు ఖో–ఖోబీ వ్యక్తిగత పోటీ క్రీడలు యోగా, టెన్ని కాయిట్, మారథాన్ క్రీడలను నిర్వహించబడుతుందన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు, ట్రోఫీలు, పతకాలు అందజేస్తారని నియోజకవర్గ, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి పోటీలలో గెలుపొందిన వారికి నగదు బహుమతులు ఇస్తారని వెల్లడించారు. జిల్లాలో పోటీల నిర్వహణకు 5 క్రీడాంశములకు కావలసిన సామాగ్రిని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ సచివాలయములకు అందిస్తారని చెప్పారు. పోటీల నిర్వహణకు కావలసిన క్రీడా మైదానాలు, స్టేడియాలు సంసిద్ధం చేశామని గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలలో 20 మంది స్పోర్ట్స్ వాలంటీర్స్‌ను ఎంపిక చేసి 5 క్రీడాంశములలో పోటీల నియమ నిబంధనలపై శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. జిల్లా శిక్షకులు, ఫిజికల్ డైరెక్టర్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లకు శాప్ అధికారులచే 15 క్రీడాంశముల నియమ నిబంధనలు, వాహనలో శిక్షణ, ఆడుదాం ఆంధ్ర పోటీలపై చర్చా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఆడుదాం ఆంధ్ర పోటీలు అనకాపల్లిలో డిసెంబర్ 15 నుండి ప్రారంభమై ఫిబ్రవరి 3న విశాఖపట్నంలో రాష్ట్ర స్థాయి సంబరాలతో ముగుస్తాయని తెలిపారు. ఆడుదాం ఆంధ్ర టోర్న మెంట్‌కి సంబంధించి క్రీడాకారుల రిజిస్ట్రేషన్ ఈనెల 27 నుండి ప్రారంభించడమైనదని, 15సం.ల పైబడిన యువతి యువకులు వారికి సమీపంలో ఉన్న సచివాలయంలో నమోదు చేసుకోవచ్చన్నారు. హెచ్‌టిటిపి://ఏపిఆడుదాం ఆంధ్రా.ఏపి.జివోవి.ఇన్/లాగిన్ రిజిస్టర్ కోసం 1902 నంబర్‌కి కాల్ చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, డిఆర్ఓ, బి.దయానిధి, గ్రామ వార్డు సచివాలయాల (జి.ఎస్.వి.ఎస్) ప్రత్యేక అధికారి మంజులవాణి, జడ్పీ సీఈవో పోలి నాయుడు, డ్రామా పిడి సందీప్, జిల్లా క్రీడాధికారి వేణుగోపాల్ పాల్గొన్నారు.

## సాగు నీటికై రైతుల పోరాటం



ఎస్.రాయవరం, నవంబరు 27, ప్రభాతవార్త

సాగునీటికై రైతులు పోరాటం సాగిస్తున్న పరిస్థితి మండలంలో నెలకొన్నాయి. సోమవారం ఉదయం మండలంలోని పల్లపు గ్రామాలైన వెంకటాపురం, కర్రివానిపాలెం రైతులు ధర్మవరం గ్రామం వద్ద వరహానదిలో నీటికై ఒకరికొకరు ముఖాముఖి అయ్యారు. తమ గ్రామంలోని పంట పొట్ట దశలో ఎండిపోతున్నదని తమకు నీరు రానివ్వకుండా చేస్తున్నారంటూ వెంకటాపురం గ్రామస్థులు ఆరోపించారు. ఏటిలో ఇసుక బస్తాలతో ఒడ్డు వేసి తమ గ్రామానికి తీసుకువెళ్ళేందుకు ఏర్పాటు చేయగా, కర్రివానిపాలెం గ్రామరైతులు అభ్యంతరం తెలిపారు. దీనిపై ఇరువర్గాల రైతులు వాదోపవాదాలు జరిగి ఒకదశలో ఉద్రిక్తతకు దారితీసింది. విషయం తెలుసుకున్న పాయకరావుపేట సబ్ డివిజన్ ఇరిగేషన్ డిఈ జగదీష్ ఎస్.రాయవరం సెక్షన్ ఏఈ చిన్నారావులు వచ్చి పరిస్థితిని సమీక్షించారు. పల్లపు గ్రామాలైన వాకపాడు, పిట్లపాలెం, కర్రివానిపాలెం, ఉప్పరాపల్లి, వెంకటాపురం గ్రామాల పరిధిలో రెండువేల ఎకరాలకు నీరు అవసరం ఉన్నదన్నారు. ఈ ఐదు గ్రామాల రైతులకు నీటి లభ్యతను బట్టి ఎన్ని రోజులు కేటాయించాలని రైతుల సమక్షంలో నిర్ణయిస్తామని డిఈ జగదీష్ తెలిపారు. తీవ్ర వర్షాభావం కారణంగా ఈ ఏడాది సాగునీటికి ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. రైతులు సమన్వయం పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు అమలకంటి అబద్ధం, పినపోతుల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీల పరిష్కారం వేగవంతం : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త

స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీలను మరింత వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి దరఖాస్తులు, ఫిర్యాదులు స్వీకరించారు. తిరస్కరించిన వారికిచ్చే సమాధానంలో అందుకు గల కారణాలను వివరించాలన్నారు. ఈరోజు స్పందనకు 301 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ఎక్కువగా భూ సమస్యలు, రేషన్ కార్డుల దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్‌తో పాటు జెసి ఎం.జాహ్నవి డిఆర్ఓ బి. దయానిధి, ఎస్.డి.సి.ఏ. మహేష్, డ్వామా పీడీ ఇ.సందీప్, దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపమాక వెంకన్న దర్శించుకున్న ఎండోమెంట్ డిసి

నక్కపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త



నక్కపల్లి మండలం ఉపమాక వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని సోమవారం ఎండోమెంట్స్ డిప్యూటీ కమిషనర్ సుజాత దర్శించుకున్నారు. ఆమెకు ఎండోమెంట్స్ అధికారులు, ఉపమాక దేవస్థానం అర్చకులు కొట్టుముక్కల ప్రసాదాచార్యులు ఆలయ సాంప్రదాయ ప్రకారం స్వాగతం పలికారు. డిప్యూటీ కమిషనర్ కుటుంబ సభ్యుల గోత్రనామాలతో ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉపమాక ఆలయ క్షేత్ర విశిష్టతను ప్రధాన అర్చకులు ప్రసాదాచార్యులు డిసికి ఒప్పిస్తాయిలో వివరించారు. అనంతరం శేష వస్త్రం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆమె వెంట దేవస్థానం ఆఫీస్ అసిస్టెంట్ గురవయ్య, ఎండోమెంట్స్ ఇన్స్‌పెక్టర్ రాజు, రిటైర్డ్ ఈవో రంగనాథ స్వామి పాల్గొన్నారు.

## మా పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించండి : స్పందనలో కలెక్టర్‌కు వినతి

నక్కపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త



పదవ తరగతి పరీక్షలు దగ్గురుపడుతున్నాయి సబ్జెక్టు వారీగా బోధించేందుకు ఉపాధ్యాయులు లేరని తక్షణమే నియమించాలని జిల్లా కలెక్టర్కు సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో విన్నవించుకున్నారు. మండలంలోని డిఎల్ పురం ఉన్నత పాఠశాల చైర్మన్ ప్రసాదుల శ్రీను ఉపాధ్యాయులు బదిలీల ద్వారా పాఠశాలలో బోధించే వారి సంఖ్య తగ్గిపోయిందని ఎవరు ఇక్కడికి రాకపోవడం వలన సబ్జెక్టు బోధించే ఉపాధ్యాయులు లేకుండా పోయారని కలెక్టర్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఉపాధ్యాయులను డిప్యూటేషన్ ద్వారా ఇతర ప్రాంతం నుంచి నియమించినప్పటికీ విధుల్లో చేరలేదని కలెక్టర్‌కు వివరించారు. తక్షణమే పాఠశాల పరిస్థితి దృష్టిలో పెట్టుకుని ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. స్పందించిన కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారితో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## రెండో వారం భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు




మాడుగుల, నవంబర్ 27, ప్రభాతవార్త

కార్తీకమాసం రెండోవారం సోమవారం శివాలయాలని భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచి భక్తులు ఆలయాలకు చేరుకున్నారు. శివ నామస్మరణతో ఆలయ ప్రాంగణాలు మారు మోగాయి. మురపక్క కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని అనేకమంది భక్తులు ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు దీపదానాలు వంటి వివిధ కార్యక్రమాలను నిర్వహించుకున్నారు. మాడుగుల గల ఉబ్బలింగేశ్వర స్వామి, కృష్ణ భూపాలేశ్వర స్వామి, స్వర్గ లింగేశ్వర స్వామి, భీమలింగేశ్వర స్వామి, వాసవి శివాలయాల్లో పెద్ద ఎత్తున భక్తులు స్వామిని దర్శించుకున్నారు. వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు కార్తీక వన సమారాధన కార్యక్రమం కూడా నిర్వహించుకున్నారు. అలాగే మాడుగుల మండలంలో గల ఎం కోడూరు కేజే పురం పెట్టగడ్డ, జంపిన, వీరవల్లి, కృష్ణం పాలెం, వి జే పురం శివాలయాల్లో కూడా కార్తీక మాసం రెండవ వారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.

## స్థల యజమానులకు ఇబ్బంది లేకుండా 100 అడుగుల రోడ్డు విస్తరణ పనులు

### ఎమ్మెల్యే నాగిరెడ్డి, విశాఖ వైకాపా ఉపాధ్యక్షులు దామా

గాజువాక నవంబర్ 27,ప్రభాతవార్త



కుర్మాన్నపాలెం నుంచి దువ్వాడ వంతెన వరకు జరుగు తున్న 100 అడుగుల రోడ్డు విస్తరణ పనులలో స్థల యజమానులకు ఎటువంటి సమస్యలు లేకుండా చేస్తామని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. గాజువాక జోనల్ కార్యాలయంలో సోమవారం 86వ వార్డులో జరుగుతున్న 100 అడుగుల రోడ్డు నిర్మాణం కొరకు రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న, స్థల యజమానులతో వారి సమస్యలపై సమీక్షా కార్యక్రమము నిర్వహించారు. గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలం, విశాఖ జిల్లా వైకాపా ఉపాధ్యక్షులు, 86వ వార్డు ఇంచార్జ్ ధామా సుబ్బారావులు పలు సమస్యలను చర్చించారు. ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో ఉన్న సమస్యలను పరిష్కరించి, స్థల యజమానులకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన రోడ్డు నిర్మాణము పూర్తి చేయవలసిందిగా అధికారులను కోరారు. రోడ్డు స్థల యజమానులు, జీవీఎంసీ అధికారులు, పాల్గొన్నారు.

## పార్థసారథి కొండపై తుప్పలు, దొంగలు తొలగింపు

మాడుగుల, నవంబర్ 27, ప్రభాతవార్త



మాడుగులలో అతి పురాతనమైన దేశంలో రెండో దేవాలయంగా పేరొందిన శ్రీ పార్థసారథి స్వామి వారి కొండపై తుప్పలు దొంగలు తొలగించే కార్యక్రమాన్ని స్వచ్ఛందంగా ప్రారంభించారు. ఆలయం దేవాదాయ శాఖ పరిధిలో ఉన్నప్పటికీ ఆలయ నిర్వహణకు అధికారులు పట్టించుకోకపోవడంతో భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పర్వదినాల్లో భక్తులతో పాటు పర్యాటకులు అనేకమంది వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి కొండపైకి వెళ్లి స్వామివారిని దర్శించుకుంటారు. ఆ సమయంలో భయభ్రాంతులకు కూడా గురవుతుంటారు. సుమారు 500 మెట్లు పైనుంచి కొండమీదికి వెళ్లాల్సి ఉంది. అయితే మెట్ల మార్గంలో ఇరువైపులా పత్తి ఎత్తున తప్పులు దొంగలు పెరిగిపోవడంతో పాటు, విషసర్పాలు కూడా సంచరిస్తుంటాయి దీంతో భక్తులు కూడా ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా కార్తీకమాసంలో పూజ ప్రాంతాల నుంచి ఇక్కడికి వన సమాధాన కార్యక్రమాలకు పర్యాటకులు భక్తులు వస్తుంటారు. దీంతో వారికి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు మాడుగులకు చెందిన సామాజిక సేవా కార్యకర్త, మన్యం జ్యోతి సేవా సంఘం అధ్యక్షుడు మండల సతీష్ స్పందించి మెట్లకు ఇరుపక్కల కొండమీద తుప్పలు డొంకలు తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీంతో పలు దాతలు కూడా ముందుకు వచ్చి అతనికి సహకారం అందిస్తున్నారు. అయితే ప్రభుత్వం ఈ చొరవ తీసుకుంటే మరి అభివృద్ధి సాధించవచ్చు అని చెబుతున్నారు. గతంలో ఈ కొండమీద గల మెట్లకు సతీష్ ఆధ్వర్యంలోనే అభివృద్ధి పనులు నిర్వహించారు. సీతారామ స్వామి ఆలయ పున నిర్మాణ పనులను కూడా చేపట్టారు. ఈ నేపథ్యంలో మరల కొండపై పేరుకున్న తుప్పలు డొంకలు తొలగించి ప్రజలకు అనుకూలమైన వాతావరణం కల్పిస్తున్నందుకు గ్రామస్తులు అభినందనలు తెలుపుతున్నారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

### తగ్గుముఖం పడుతున్న నేరాలు - దిశా యాప్ సద్వినియోగపరచుకోండి : డీఎస్పీ సుబ్బరాజు




మాడుగుల, నవంబర్ 27, ప్రభాతవార్త

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలను సులభంగా మోసం చేస్తున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అనకాపల్లి డిఎస్పి వి.సుబ్బరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే దగ్గరలో గల పోలీస్ స్టేషన్ కానీ, సచివాలయానికి కానీ వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. సోమవారం సాయంత్రం మాడుగుల పోలీస్ స్టేషన్ సందర్శించిన కొద్దిసేపు విలేకరులతో మాట్లాడారు. ఈ సైబర్ నేరాలు అదుపు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెబుతూ నేరం జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే 1912 నెంబర్ ద్వారా ఆన్లైన్లో నేరం చేసిన వాడు ఖాతా సీజ్ చేయడం జరుగుతుందని చెప్పారు. కాబట్టి సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే దిశా యాప్ ను కూడా సద్వినియోగపరచుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ యాప్‌లో ఎస్ ఓ ఎస్ సిస్టం ద్వారా అన్ని వివరాలు తెలుసుకోవచ్చని కాబట్టి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ఇక 2021తో పోల్చితే 2022–23లో నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టిందని వివరించారు. చెక్ పోస్ట్ ఏర్పాటుతోపాటు ప్రత్యేక నిఘా వంటి వివిధ కార్యక్రమాలు చేపట్టడంతో నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టిందని డిఎస్పి చెప్పారు. అలాగే గంజాయి అక్రమ రవాణా అని కూడా అరికట్టడం జరిగిందని, ఇందు నిమిత్తం నర్సీపట్నం, మాడుగుల ఏజెన్సీ ముఖద్వారాల పర్యవేక్షణకు తగు నిఘాకు ఒక మొబైల్ టీంతో పాటు, ఒక ఎస్సై నలుగురు సిబ్బందితో మరో టీంని కూడా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ఎక్కడికి అక్కడ పర్యవేక్షణ జరుపుతున్నామని ఆయన వివరించారు. అలాగే రోడ్డు ప్రమాదాలు నివారణ కూడా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రజలు కూడా ఏమైనా నేరాలు తమ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అంతకుముందు మాడుగుల స్టేషన్లో వార్షిక తనిఖీల్లో భాగంగా రికార్డులు పరిశీలించారు. కె కోటపాడు సిఐ తాతారావు, ఎస్సై దామోదర నాయుడు పాల్గొన్నారు.

## ప్రతీ పేద కుంటుంబంలో చిరునవ్వులు చూడటమే వైసిపి ప్రభుత్వ ధేయం

### ఎం.ఎల్.సి అనంతబాబు, ఎంఎల్ఏ ధనలక్ష్మి

వి.ఆర్.పురం, నవంబర్ 27,ప్రభాతవార్త



రాష్ట్రంలోని ప్రతీ పేద కుంటుంబంలో చిరునవ్వులు చూడటమే, వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని, ఎం.ఎల్.సి అనంతబాబు, ఎం.ఎల్.ఏ నాగులపల్లి ధనలక్ష్మిలు స్పష్టం చేశారు. సోమవారం ఎం.ఎల్.సి అనంత బాబు, ఎం.ఎల్.ఏ ధనలక్ష్మిలు విఆర్ పురం మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా రాజుపేట సచివాలయం భవనాన్ని వారు లాంఛనంగా ప్రారంభించారు. సచివాలయ ప్రాంగణంలో స్దానిక సర్పంచ్ వడ్డానపు శారద అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వారు వివరించారు. గడపగడపకు మన ప్రభుత్వం, రాష్ట్రానికి జగనన్న మళ్ళి ఎందుకు కావాలి కార్యక్రమాల గురించి మాట్లాడారు. గత ప్రభుత్వంలో జరగని అభివృద్ధి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసి చూపించారాన్నారు. వైఎస్ఆర్ బీమా, అమ్మ ఒడి, విద్యావసతి, దీవెన, చేయూత, ఇలా అనేక ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, అమలుచేసిన ఘనత ముఖ్యమంత్రి జగనాన్నకే దక్కుతుందన్నారు. అర్హులైన వారకి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించి, ప్రజల మన్ననలు పొందిన ప్రభుత్వం తమదని వారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు చిచ్చడి మురళి, ఆ పార్టీ మండల పార్టీ కన్వీనర్ మాది రెడ్డి సత్తిబాబు, జేసిఎస్ కన్వీనర్ బొడ్డు సత్యనారాయణ, వైఎస్ ఎంపిపి ముత్యాల భవాని, సీనియర్ నాయకులు మాచర్ల గంగయ్య, ఎస్.సి, ఎస్.టి విజిలెన్స్ మాన టరింగు సభ్యులు చిక్కాల బాలు, మాజీ మండల కన్వీనర్ పోడియంగోపాల్, ఆ పార్టీ నాయకులు ముత్యాల గౌతం, మోడెం నరేష్, ముంజపు రాము, రెడ్డిమల్ల శ్రీనివాస రావు, మాచర్ల వెంగలరావు, చీమల కాంతారావు, మామిడి రాజు, బాలాజీ, రేవు బాలరాజు, గృహ సారథులు, స్దానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రకియలో నిర్లక్ష్యంగా వ్యవహరించ కూడదు

### ఓటరు నమోదు - తొలగింపు ప్రక్రియ పక్కాగా జరగాలి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్


పాడేరు, నవంబర్27, ప్రభాతవార్త

ఎన్నికల ప్రక్రియలో నిర్లక్ష్యం ప్రదర్శించ వద్దని నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ ఆదేశించారు. ఓటరు నమోదు, తొలగింపు ప్రక్రియ పక్కాగా పూర్తి ఆదేశించారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా సబ్ కలెక్టర్లు, తహశీల్దారులతో కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఫారం-6, ఫారం- 7, ఫారం-8లపై సమీక్షించారు. అరకు వ్యాలీ నియోజక వర్గంలో ఫారం-6లు 740, పాడేరు నియోజక వర్గంలో 1936, రంపచోడవరం నియోజక వర్గంలో 465 వెరసి 3141 పెండింగిలో ఉన్నాయని రెండు రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. అరకు నియోజక వర్గంలో ఫారం-7లు 1224.అరకు నియోజక వర్గంలో 1220, రంపచోడవం నియోజక వర్గం 708 మొత్తం 2052 ఫారంలు పెండింగిలో ఉన్నాయని చెప్పారు. అరకు నియోజక వర్గంలో ఫారం 8లు 4515, పాడేరు నియోజకవర్గంలో 1805, రంపచోడవరం 1564 మొత్తం 7884 ఫారాలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని రెండు రోజుల్లో పరిష్కరించాలని చెప్పారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలు పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. 6,7,8 ఫారాలను త్వరగా పరిష్కరించే విధంగా బూత్ స్థాయి అధికారులను ఆదేశించాలని అన్నారు. ఫోటో గ్రాఫ్, డెమోగ్రాఫ్‌లకు సంబంధించి ఒకే విధంగా ఉన్న ఎంట్రీల వివరాలను సంబంధిత ఓటర్లకు పంపించి వారి నుండి ఫారం-7లను సేకరించి 15 రోజుల్లోగా సవరించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 537 జీరో నంబరు గృహాలలో 9140 మంది ఓటర్లు ఉన్నారని వారి నుండి ఫారం 7లను సేకరించి సవరించాలని చెప్పారు. జాయింట్ కలెక్టర్ జె.శివశ్రీనివాసు, పాడేరు, రంప చోడవం సబ్ కలెక్టర్లలు వి.అభిషేక్, శుభం బన్సల్, డి.ఆర్.ఓ. పి.అంబేద్కర్, కె.ఆర్.ఆర్‌సి, ఎస్.డి.సి. మురళి, 22 మండలాల తహశీల్దారులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు తగదు

### గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర

పాడేరు,నవంబర్27, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు ఐటీడీఏ ముందు కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు (సిహెచ్‌డ బ్ల్యులు) రిలే నిరాహార దీక్షలకు 4వ రోజు కొనసాగింది. గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర మద్దతు తెలుపుతు మాట్లాడుతూ కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని ఆశ వర్కర్లతో సమానంగా పనిచేస్తున్నప్పటి కీ ఇచ్చే జీతంలో సిహెచ్‌డబ్ల్యుకు 4వేలు ఆశలకు 10వేలు ఇస్తూ రూ.6 వేల వ్యత్యాసం తగదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ ఇటువంటి వ్యత్యాసం లేదని అల్లూరి జిల్లా పాడేరు ఐటీడీఏ పరిధిలో 750 మంది కమ్యూనిటీ వర్కర్లకు ఈ వ్యత్యాసం ఉందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి అనేక మార్లు ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వానికి సమస్యలు పరిష్కరించాలని కోరిన కనీసం స్పందించలేదని అన్నారు. సిహెచ్డబ్ల్యులకు ఇచ్చే నెల జీతం 4వేలు కుటుంబ పోషణ సరిపోవడం లేదని ఇచ్చే జీతం కూడా ప్రతి నెల చెల్లించడం లేదని ఒకవైపున ధరలు ఆకాశాన్ని అంటుతున్న సిహెచ్ డబ్ల్యులకు ఇచ్చే వేతనం పెరగడం లేదని ఆశ వర్కర్లతో సమానంగా జీతాలు ఇచ్చి యూనిఫాం, సెల్ ఫోన్లు, మెడికల్ కిట్లు ఇవ్వలన్నారు. సిహెచ్ డబల్యుల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని సిహెచ్డబ్ల్యులు చేస్తున్న సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగుతాయని అన్నారు. సమస్య పరిష్కరం అయ్యేంతవరకు గిరిజన సంఘం మద్దతు ఇస్తుందన్నారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల సంఘం కిల్లో పార్వతమ్మ, టి మోదకొండమ్మ, జె సావిత్రి, కాంతమ్మ,నాగమణి కే చిన్ని, బి.లక్ష్మి. పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



శృంగవరపుకోట, నవంబర్ 27 ప్రభాతవార్త

కార్తీక పౌర్ణమి వేడుకలు సందర్భంగా సోమవారం భక్తుల శివనామస్మరణతో శివాలయాలు మారుమోగిపోయాయి. ఎస్.కోట శివారు కొండ ప్రాంతంలో ఉన్న పుణ్యగిరి, ధర్మవరం శ్రీసన్యాసస్వేశ్వరస్వామి ఆలయం, కొత్తూరు, వెంకటరమణపేట, గోపాలపల్లి, రాజీపేట, తాటిపూడి అలాగే మండల సమీపంలో కాశీపట్నం శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారు నాలుగు గంటల నుంచి ఆయా శివాలయాలకు భక్తులు పోటెత్తారు. ముఖ్యంగా తాటిపూడి, కాశీపట్నం, శివాలయాలు వద్ద అధిక సంఖ్యలో భక్తులు బారులు తీరారు. ఆయా శివాలయాలు సమీపంలో గోస్తనీనది తీరాలు ఉండటం భక్తులు స్నానాలకు అనుకూలంగా ఉండటంతో నదీస్నానం చేసి అనంతరం ఆయా శివాలయాలకు చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొత్తం మీద కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తుల శివనామస్మరణతో శివాలయాలు మారుమోగిపోయాయి.

# నా మొదటి ఓటు జనసేనకే అంటూ ప్రచార కార్యక్రమం

రామభద్రపురం, నవంబర్ 27 ప్రభాతవార్త



మండలంలో ఆరికతోట గ్రామంలో మొదటి ఓటు జనసేనకే అంటూ ప్రచార కార్యక్రమాన్ని జనసేన నాయకులు కనకల శ్యామ్, అల్లు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అది నాయకత్వం పిలుపు మేరకు పై కార్యక్రమాన్ని న్విహిస్తున్నామన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో నాలుగు లక్షలకు పైగా యువత నూతన ఓటర్లగా నమోదై తొలిసారి ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. ఈ ఎన్నికలలో వారి ఓట్లు కీలకం కానుందన్నారు. రాబోయే ఎన్నికల్లో మొదటి ఓటును వినియోగించుకోనున్న యువతలో చైతన్యం నింపేలా నా మొదటి ఓటు జనసేనకే కార్యక్రమం న్విహిస్తున్నామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రతీ ఓటు కీలకమని ప్రజల ఆలోచన విధానానికి ఓటు ప్రతిభింబమన్నారు. చట్టసభలకు ఎవరిని పంపించాలో అన్నది ఓటు తోనే సాధ్యపడుతుందన్నారు. యువత అంతా మొదటి ఓటును జనసేన పార్టీకి వేసి పవన్ కల్యాణ్‌కు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి పవన్‌కల్యాణ్‌తోనే సాధ్యపడుతుందన్నారు. ప్రస్తుత పాలక ప్రభుత్వంలో ఆరాచకం రాజ్యమేలుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వల్లూరు జగదీష్, పొందూరు సత్యనారాయణ, కోమటిపల్లి సత్యనారాయణ, సూరాబత్తుల సాయి, తాడుతూరి తేజ, సమ్మెట్ల సతీష్, దత్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలి

పాచిపెంట, నవంబర్ 27 ప్రభాతవార్త



మండలంలో కొటికిపెంట పంచాయతీ పరిధిలో గల ఓడిసెలమడ, కొత్తపేట గిరిజనులు సాగు చేస్తున్న భూములకు పట్టాలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పైగిరిజన గ్రామాల్లో సుమారు యాభై మంది గిరిజన రైతులు దశాబ్దాలు కాలంగా తమ గ్రామాల పరిసర ప్రాంతాల్లో గల కొండ కోనల్లో సాగు చేస్తున్న అప్పటికీ పలుమార్లు సంబంధిత అధికారులకి తమ గిరిజన సమస్యలు తెలియజేసినప్పటికీ స్పందించకపోవడంతో గ్రీవెన్స్‌డే సందర్భంగా మండల తహశీల్దార్ కార్యాలయం చేరుకుని నిరసన వ్యక్తం చేస్తూ తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ విషయంపై మండల తహశీల్దార్ ఎం.రాజశేఖర్ స్పందించి తప్పనిసరిగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి ఈ సమస్యను పరిష్కరించి సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వడానికి కృషి చేస్తానని సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడుకి గిరిజనులకు హామీ ఇచ్చార. తహశీల్దార్ స్పందించినందుకు సర్పంచ్‌తో పాటు గిరిజన రైతులు సంతోషం వ్యక్తం చేసి వెనుదిరిగారు. ఈ కార్యక్రమం కోటికిపెంట సర్పంచ్ అప్పలనాయుడు ఆధ్వర్యంలో జరిగింది.

# యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎన్నిక



గరివిడి, నవంబర్ 27 ప్రభాతవార్త

యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా మండలానికి చెందిన డి.రాము, ఎ.సత్యశ్రీనివాస్, చీపురుపల్లికి చెందిన గొర్లె పద్మావతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే జిల్లా కార్యదర్శిగా సూరి శ్రీనివాసరావు, జిల్లా గౌరవాధ్యక్షులుగా మీసాల అప్పలనాయుడు ఎన్నికయ్యారు. జిల్లాపరిషత్ సమావేశ భవనంలో జరిగిన ఆంధ్రరపదేశ్ ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ 49వ కౌన్సిల్ సమావేశంలో నాయకులు ఎన్నికయ్యారు. గరివిడి, చీపురుపల్లి మండలాలకు చెందిన నేతలు రాష్ట్ర జిల్లా స్థాయి కార్యవర్గంలో ప్రాధాన్యత కల్పించడం పట్ల మండల యుటిఎఫ్ అధ్యక్షుడు మీసాల రవికుమార్, కార్యవర్గ సభ్యులు జి.పద్మ, జి.లక్ష్మణ, ఐక్య సత్యనారాయణ, డి.సతీష్, బి.బంగార్రాజు, బి.రాజశేఖర్, ఎం.సూర్యనారాయణ, కోట్ల రమణ, త్రినాద్, వరప్రసాద్, ఎం.వి.రమణ తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

# గడపగడపకు కార్యక్రమం



భోగాపురం (డెంకాడ), నవంబర్ 27 ప్రభాతవార్త

డెంకాడ మండలంలో మహంతిపేట గ్రామంలో జనసేన పార్టీ ఇన్‌చార్జి లోకం మాధి గడపగడపకి జనసేన కార్యక్రమంలో గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ జనసేన సిద్ధాంతాలు, మేనిఫెస్టోని వివరించడం జరిగింది. వచ్చే ఎన్నికల్లో జనసేన ప్రభుత్వ స్థాపన కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజల వారి సమస్యలు తెలియజేస్తూ గత 30 సంవతసరాల బట్టి ప్రభుత్వాలు మారిన మాకు రోడ్డు వేయడం లేదని విద్యార్థినిలు చదువుకోవడానికి వెళ్ళాలన్నా ఆటో కార్మికులు ఆ రోడ్డులో వెళ్ళడానికి భయపడి రావడం లేదు. అలాగే రాత్రి వేళలో ట్యూషన్ నుంచి రావాలంటే కనీసం వీధి దీపాలు కూడా లేవని ఆమెకు తెలపడంతో తప్పకుండా జనసేన ప్రభుత్వం రాగానే రోడ్డు వేయిస్తామని అదేవిధంగా ప్రతి ఇంటికి మంచీనీళ్ళు కొళాయి వచ్చేలా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పైల శంకర్, రామ్‌లక్ష్మణ్ శ్రీనివాస్ మురళి, సీతంనాయుడు, శ్రీను, లక్ష్మణ్, శివసంతోష్, ఈశ్వరరావు, పైడిరాజు, శ్రీను, సురేష్, రాజ్‌కుమార్, వీర మహిళలు మాధవి, రాజేశ్వరి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ కూరగాయలు ఉత్పత్తులు అమ్మకాలు

గుర్ల, నవంబర్ 27 ప్రభాతవార్త



స్థానిక వైఎస్సార్ క్రాంతి పథకం కార్యాలయం ఆవరణలో గరిడ, జమ్ముపేట గ్రామాల్లో సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్దతుల ద్వారా పండించే కూరగాయలు అమ్మకాలు స్టాళ్ళను వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు సోమవారం ఈ సందర్భంగా మాట్లాడారు. మన ప్రాంతంలో పండిన స్వచ్ఛమైన కూరగాయలు ప్రతీ ఒక్కరూ కొనుగోలు చేసి రైతులకు సహకరించాలన్నారు. ఈ కూరగాయలు ఎటువంటి రసాయని ఎరువులు వినియోగం చేయనివని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల పండించే కూరగాయలను స్పందన కార్యక్రమం కొచ్చిన అధికారులు, వివిధ శాఖాధికారులు కొనుగోలు చేశారని తెలిపారు. ఇక నుంచి ప్రతి సోమవారం ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పండించే కూరగాయలు అమ్మకాలు జరుపుతున్నట్లు ఎపిఎం నారాయణరావు తెలిపారు. వ్యవసాయ అధికారి తిరుపతిరావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ సాగు ద్వారా కూరగాయలు పంటలు వాడకం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటాయని వివరించారు. అలాగే జీవన పరిమాణం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కల్యాణి, ఎపిఎం నారాయణరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిట్కో ఇళ్లు ఇవ్వకుండా టీడీపీ అండ్‌కో కుట్రలు

సాలూరు, నవంబర్ 27 ప్రభాతవార్త



సాలూరు మున్సిపల్ పరిధిలో ఉన్న చంద్రంపేట సమీపంలో వైకాపా ప్రభుత్వం టిట్కో ఇల్లు నిర్మించి ఇల్లు లేని నిరుపేదలకు అందించారని దృఢ సంకల్పంతో ఉంటే టీడీపీ నాయకులు అడుగడుగునా ఆటంకం కల్పిస్తూ అడ్డుకుంటున్నారని పట్టణ వైసిపి నాయకులు ఆరోపించారు. సోమవారం ఉదయం టిట్కో ఇల్లు సమీపంలో మున్సిపల్ చైర్మన్ పువ్వల ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు పార్టీ నాయకులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ ప్రభుత్వం పేదల సంక్షేమం పాలన సాగిస్తుందని, పేదలకు ఒక్క రూపాయికే టిట్కో ఇల్లు నిర్మించి అందించాలని చూస్తుంటే టీడీపీ అండ్‌కో ఆందోళన చేపట్టి వారి స్వార్థం కోసం నిరసన కార్యక్రమాలు చేసే అడ్డుకుంటుందని విమర్శించారు. నియోజకవర్గ ప్రజల ఎంతో అభిమానంతో నాలుగుసార్లు పీడిక రాజన్నదొరను గెలిపించి ఎమ్మెల్యని చేస్తే ఆయన మంత్రిగా డిప్యూటీ సీఎంగా ఎదిగి పేదల కష్టాలను తీరుస్తూ పని చేస్తున్నారన్నారు. వైఎస్సార్ పార్టీ ప్రభుత్వంపై కుట్రలు, వ్యతిరేక విధానాలను దేశం నేతలు విరమించకుండా అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజల ఆగ్రహానికి గురవుతారని హెచ్చరించారు. జరజాపు సూరిబాబు, గిరి రఘు, గొర్లె వెంకటరమణ, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# జూ పార్కులో యువకుడు మృతి

దత్తిరాజేరు, నవంబర్ 27 ప్రభాతవార్త



ఇందిరాగాంధీ జూపార్కులో సోమవారం ఉదయం ఓ విషాద సంఘటన చోటు చేసుకుంది. దత్తిరాజేరు మండలం టి.బూర్జువలస గ్రామానికి చెందిన మృతుడు బానవరపు నగేష్ (25) విధులు నిర్వహిస్తుండగా ఎలుగుబంటి దాడి చేసి మృతి చెందాడు. విశాఖ జిల్లా జూపార్క్‌లో అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వహిస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామస్తులు సమాచారం మేరకు ఎలుగుబంటి బోనులో ఉందనుకుని అతడు మేత వేస్తుండగా ఈ ఘటన సంభవించింది. ఎలుగుబంటి బోనుకు వేసి ఉన్న తలుపులు ఎప్పుడు తెరుచుకున్నాయి. ఎవరు తెరచి ఉంచారో తెలియాల్సి ఉంది. జూ ఉన్న సందర్శకులు అందరూ చూస్తుండగానే ఈ ఎలుగుబంటి ఆ యువకుపై దాడి జరగడంతో సందర్శకులు భయాందోళనకు గురయ్యారు. సంఘటనను గుర్తించిన జూ అధికారులు వెంటనే స్పందించి ఆ ఎలుగుబంటిని బందించారు. తీవ్రగాయాల పాలైన నగేష్‌ను ఆసుపత్రికి తరలిస్తుండగా అతని మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ప ఈ సంఘటనతో జూలో సందర్శకులు అయోమయానికి గురయ్యారు. జూలో సిబ్బదికి సందర్శకులకు భద్రత కరువైందని ప్రజలు బావిస్తున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు నమోదు చేసి ఆరిలోవ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# వృద్ధాప్య పెన్షన్, మెడికల్‌బోర్డు క్యాంప్‌లపై జడ్పీచైర్మన్ సమీక్ష



విజయనగరం అర్బన్, నవంబర్ 27 ప్రభాతవార్త

అర్హత ఉండి ఆధార్‌కార్డులో టెక్నాకల్ సమస్య వల్ల పెన్షన్ పొందని వృద్దుల కోసం మెడికల్ బోర్డు ద్వారా పెన్షన్ అందించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆలోచనని ఆయన అన్నారు. సోమవారం తన కార్యాలయంలో సంబంధిత అదికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జిల్లాలో మెడికల్ బోర్డు క్యాంప్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సార్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్య సిబ్బంది, జిల్లాపరిషత్ సీఈఓ, పిడి డిఆర్‌డిఎతో ఎందుకు ఇలా జరుగుతుందన్నదానిపై సమీక్షించారు. ఈ విధానం వల్ల అర్హులైన వారు ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని, ఈ విధానాన్ని సత్వరమే పరిష్కరించాలని అధికారులను కోరారు. అనంతరం రామభద్రపురం మండలం కోటశిర్లాంకు చెందిన అల్తి సింహాచలం అనే వికలాంగునికి ఎలక్ట్రికల్ వాహనాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సార్వజన, సూపరింటెండెంట్, డిఆర్‌డిఎ పిడి తదితరులు పాల్గొన్నారు.

### డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామిని

# ఘనంగా సన్మానించిన విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం



విజయనగరం అర్బన్, నవంబర్ 27 ప్రభాతవార్త

నగరపాలక సంస్థ కార్యాలయం జంక్షన్‌లో సద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహాన్ని ఏర్పాటుకు సహకరించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామిని విశ్వబ్రాహ్మణ సంఘం సంక్షేమ సంఘం ఘనంగా సత్కరించారు. సోమవారం కోలగట్ల స్వగృహానికి చేరుకున్న విశ్వబ్రాహ్మణ ప్రతినిధులు ఆయనకు పుష్పగుచ్ఛాలు, పలు రకాలతో కూడిన ఫలాలను అందజేసి అభినందించారు. శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర జానా ప్రసాద్, నాల్గవ డివిజన్ కార్పొరేటర్ ఇరువురు మాట్లాడుతూ తమ సామాజిక వర్గాన్ని గుర్తించి సముచిత స్థానం కల్పించిన మహోన్నత వ్యక్తి కోలగట్లేనని కొనియాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తమ వర్గానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి డైరెక్టర్ స్థానాన్ని కల్పించడం మరువలేనిదన్నారు. అదేవిధంగా నగరంలో ఏ కార్యక్రమం తలపెట్టిన డిప్యూటీ స్పీకర్ కోలగట్లవి సహాయ సహకారాలు తమ వర్గానికి అందిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో మళ్ళీ ఎమ్మెల్యే కోలగట్ల, సీఎంగా జగన్ కొనసాగుతారన్నారు. ఈ కార్యక్రమంలో వరహాచారి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు జిల్లా క్రీడాకారులు

విజయనగరం అర్బన్, నవంబర్ 27 ప్రభాతవార్త



డిసెంబర్ 1 నుంచి 3వ తేదీ వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్‌లో సబ్‌జూనియర్ క్యాడెట్ జాతీయస్థాయి తైక్వాండో పోటీలు జరుగుతున్నాయి. ఈ పోటీలకు విజయనగరం జిల్లా నుంచి 12 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. వీరి ఈనెల 18,19 తేదీల్లో జరిగిన రాష్ట్రతైక్వాండో పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించి జాతీయస్థాయిపోటీలకు అర్హత సాధించారన్నారు. జిల్లాకు చెందిన పునిత్, కుశాల్, సంకీర్తన, సద్విక్, నిశ్చశ్రీ, శృతి, దేవాన్, కమల్ తదితరులు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని వీరికి జిల్లా తైక్వాండో అధ్యక్ష కార్యదర్శులు గురాన అయ్యలు, సి.హెచ్ వేణుగోపాల్‌లు అభినందనలు తెలిపారు. విజయం సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

# గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలి

### తెలుగుదేశం పార్టీ వినతి పత్రం అధికారులు అందజేత


విజయనగరం, అర్బన్, నవంబర్ 27 ప్రభాతవార్త



ప్రభుత్వం మౌళిక సదుపాయాల కల్పనలో ఘోరంగా విఫలమైందని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు. దీనికి సంబంధించి సోమవారం కావడంతో గ్రీవెన్స్‌లో కలెక్టర్ నాగలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల్లో వీధిలైట్లు, పారిశుద్ధ్యం, నీటి సరఫరా వంటి కనీస మౌళిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. వీటిని కూడా అందించలేని ప్రభుత్వం ఏ ప్రభుత్వమని ప్రశ్నించారు. కొన్ని కొన్ని గ్రామాల్లో అయితే పారిశుద్ధ్య పరిస్థితి, మంచినీటి పరిస్థితి ఇంకా అధ్వాన్నంగా ఉన్నాయని, వీధిలైట్లయితే చెప్పనవసరం లేదన్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఇదిలా ఉండగా తెలుగుయువత ఆధ్వర్యంలో కూడా పాఠ్యపుస్తకాలు సకాలంలో అందజేయలేని ఈ ప్రభుత్వం ఒక ప్రభుత్వమేనని తెలుగు యువత అధ్యక్ష, కార్యదర్శులు తీవ్రంగా ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. సంవత్సరంలో సగభాగం పూర్తవుతున్న కూడా ఈ ప్రభుత్వం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను సరఫరా చేయలేని దుస్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. ఇలా అయితే చదువులు ఎలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పాఠ్యపుస్తకాలను సరఫరా చేసి విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేయాలని కోరారు. లేని పక్షంలో పెద్దఎత్తున విద్యార్థి సంఘాలను కూడగట్టి ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బెవర భరత్, గొలగాన సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# పాపర్టీ ఎక్స్‌పో కార్యక్రమం





విజయనగరం, అర్బన్, నవంబర్ 27 ప్రభాతవార్త

క్రెడాయి సంస్థ విజయనగరంలో ప్రాపర్టీ ఎక్స్‌పో అనే మంచి కార యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ డెప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జిశ్రీనివాసరావు సంయుక్తంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రెడాయి సంస్థ అనగానే దేశంలోనే మంచి నిర్మాణ సంస్థగా పేరుగాంచిందన్నారు. అదేవిధంగా విజయనగరంలో క్రెడాయి సంస్థ జిల్లాలో నమ్మకంగా బలంగా ఉందన్నారు. ఈ సంస్థతో మాకు మంచి అనుబంధం ఉందని, సంస్థకు ఎప్పుడూ ఏ అవసరం వచ్చిన మీ వెన్నంటే ఉంటామని హామీ ఇచ్చారు. క్రెడాయి సంస్థకు ఉపయోగపడే విధంగా మేము పని చేస్తున్నాము కాబట్టి మారుమూల ప్రాంతాల్లో సైతం మీరు వ్యాపారం చేయగలుగుతున్నారని సంస్థను ఉద్దేశించి అన్నారు. క్రడాయి సంస్థలో స్తలాన్ని కొంటే రోడ్లు, డ్రైన్స్, మంచినీటి సదుపాయయం కల్పిస్తున్నందు వల్ల మీ పాపర్టీ కొనేందుకు వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రెడాయి సంస్థ ప్రతినిధి సుభాష్‌చంద్రబోస్, విజయనగరం మేయర వెంపడాపు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సుస్వరం బమిడిపాటి వీణానాధం

బొబ్బిలి, నవంబర్ 27 ప్రభాతవార్త

కేంద్ర పర్యాటక శాఖ కేంద్ర సంగేత నాటక ఆకాడమీ ఆద్వర్యంలో కృష్ణవేణీ సంగీత నీరాజనం కార్యక్రంలో భాగంగా నిర్వహించిన ప్రముఖ వీణా విద్యాంసులు భమిడి పాటి కనక దుర్గాప్రసాదు వీణ కచేరి ఆద్యాంతం శ్రోతలను రంజిపం జేసింది. సత్సంప్రాదాయ సంగీతానికి అద్దం పడుతూ కనక దుర్గప్రసాదు పలు కీర్తలను వీణపై పలికించిన తీరు ఆహుతుల మన్ననలను అందు కొంది. బొబ్బిలి శ్రీవేణుగోపాలస్వామిదేవాలయం లో జరిగిన కచేరికి మృదంగం పైవంకాయల వెంకటరమణ మూర్తి మెర్సింగ్‌పై గొట్టిముక్కల వెంకటేష్ కచేరిని రక్తికట్టించింది.జిల్లా పర్యాటక అధికారి లక్ష్మీణారాయణ, ఎంపిడిఓ రవికుమార్ , ఇఒఆర్‌డి అల్లు బాస్కరరావు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

# దగ్గుబాటి పురందేశ్వరి పర్యటనను విజయవంతం చేయండి



విజయనగరం అర్బన్, నవంబర్ 27 ప్రభాతవార్త

దగ్గుబాటి పురందేశ్వరి పర్యటనను విజయవంతం చేయండని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన విజయనగరం బిజెపి జిల్లా అధ్యక్షుడు నడికుదిటి ఈశ్వరరావు ఈ నెల 28వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటల నుంచి తోటపాలెంలోని సాయిబాలాజీ ఫంక్షన్‌హాల్ పోలింగ్‌బూత్ కమిటీలు, శక్తి కేంద్ర కమిటీలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జిల్లా అధికార ప్రతినిధి భవిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా ప్రదాన కార్యదర్శి ఉప్పలపాటి శ్రీనివాసవర్మలతో కలిసి మీడియాతో మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి విచ్చేస్తున్నారన్నారు. భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టి మొట్టమొదటిసారిగా విచ్చేస్తున్న ఆమె ఘన స్వాగతం కోసం భారీ గజమాలతో స్వాగతం పలికి అనంతరం మల్లూరు జంక్షన్, రైల్వేస్టేషన్, ఎన్.సి.ఎస్ సినిమాహాల్, కన్యకాపరమేశ్వరికోవెల, గంటస్తంభం, పైడితల్లమ్మవారి కోవెల, దర్శనం అనంతరం కోట వద్ద ఉజ్వల గ్యాస్ లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు అందజేస్తారన్నారు. అనంతరం లయన్స్‌క్లబ్ మీదుగా బాలాజీ జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి సాయి బాలాజీ జంక్షన్ వరకు బారీ ర్యాలీతో పాటు ఆమె సాయి బాలాజీ పంక్షన్‌హాల్‌కు చేరుకుంటారన్నారు. ఈ కార్యమ్రంలో పార్టీ అభిమానులు, కార్యకర్తలు పర్యటనను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మన్నెం సురేష్, మజ్జి రమేష్, ప్రదాన కార్యదర్శి మన్నెం శ్యామ్‌సుందర్, గొలగాన రమేష్ యాదవ్‌లు పాల్గొన్నారు.

# రైతులకు ఆదుకోవాలి!

వేపాడ, నవంబర్ 27 ప్రభాతవార్త

వరిపంటను నష్టపోయిన రైతులకు తక్షణమే ఆదుకోవాలని కోరుతూ విజయనగరం జిల్లా కలెక్టర్ ఎ.నాగలక్ష్మికి వినతి పత్రాన్ని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ అందజేశారు. సోమవారం విజయనగరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ ఆధ్వర్యంలో ఎస్.కోట నియోజకవర్గం రైతులతో కలిసి వినతి పత్రాన్ని అందజేసినట్లు మండల టీడీపీ అధ్యక్షుడు గొంప వెంకటరావు తెలిపారు. ఎస్.కోట, వేపాడ, ఎల్.కోట, కొత్తవలస,, జామి గల మండలాల్లో వర్షాభావ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం వల్ల ప్రాంతాల్లో పంటలు పండక రైతులు ఆర్థికంగా నష్టపోయారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా గుర్తించి ఒక ఎకరాకు 40 వేలు రూపాయలు నష్టపరిహారం, ఇవ్వాలని డిమాండ్ చేశారు. నీటి వనరులు ఉన్నచోట రైతులు పంపుసెట్ మిషన్లతో నీరు తోడుకుని పండించిన పంట ఈ మధ్య కాలంలో కురిసిన అకాల వర్షాలు వల్ల చేతికి వస్తాదనుకున్న పంట నీట మునగడమే కాకుండా మొలకలు వచ్చాయి. దీంతో రైతులు రాత్రి, పగలు అన్న తేడా లేకుండా కష్టపడి, అధిక వడ్డీలకు అప్పులు చేసి నష్టపోయారు. చేతికి వస్తుందని అనుకున్న పంట ఒక పక్క కరువు వల్ల కొంత మంది రైతులు, మరోపక్క పండిన పంట ఆకాల వర్షాలు వల్ల నీటి మునిగి చేతికి రాక నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో రైతులు దిక్కుతోచనని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ నేపథ్యంలో నీట మునిగిన పంటను, ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని నష్టపోయిన రైతాంగంను ఆర్థికంగా ఆదుకోవాలని, నియోజకవర్గంలో గల అధికారులను క్షేత్రస్థాయిలోకి పంపించి జరిగిన నష్టాలను అంచనా వేసి రైతులకు తగు న్యాయం చేయాలని కోరినట్టు వెంకటరావు తెలిపారు.

# బస్సుయాత్ర స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

కురుపాం, నవంబర్ 27 ప్రభాతవార్త



కురుపాంలో ఈ నెల 29న జరిగే సామాజిక సాధికారక బస్సు యాత్ర సభా స్థలాన్ని మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి, మన్యం జిల్లా వైసిపి అధ్యక్షులు శత్రుచర్ల పరిక్షత్‌రాజ్ సోమవారం పరిశీలించారు. ముఖ్యంగా బస్సుయాత్ర జరిగినంత సేపు ప్రజలకు ఎట్టి ఇబ్బందులు జరగకుండా చూడాలని సి.ఐ సత్యనారాయణకు సూచనలు చేశారు. అలాగే వచ్చిన వాహనాలు పార్కింగ్ సౌకర్యం కోసం సాయిబాబా మందిరం ఎదురుగా ఉండే గ్రౌండ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పద్మావతి, జడ్పీటీసీ సుజాత, సర్పంచ్ గార సుజాత, ఎంపిటిసిలు బంగారునాయుడు, స్వామి, సంతోషి, జిల్లా కో అప్షన్ సభ్యుడు నిసార్, మాజీ జడ్పీటీసీ కోటేశ్వరరావు, జిల్లా అదికార ప్రతినిధి శెట్టి నాగేశ్వరరావు, మండల కో ఆప్షన్ సభ్యుడు జిల్లాని, వైస్ సర్పంచ్ షేక్ ఆదిల్, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ద్యానంతోనే మానసిక ప్రశాంతత : మాజీ కేంద్ర మంత్రి




శృంగవరపుకోట, నవంబర్ 27 ప్రభాతవార్త

ధ్యానంతోనే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి తెలిపారు. కార్తీకపౌర్ణమి సందర్భంగా మండలంలోని రాజీపేటలో శ్రీగాయత్రి శంబలనగరి (నాన్నగారి ఆశ్రమం) ఆద్యాత్మిక చైతన్య క్షే త్రంలో సోమవారం ఆకాశదీపం ప్రజ్వలన కార్యక్రమం అత్యంత అద్బుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిల్లి కృపారాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా గాయత్రిమాత అమ్మవారిని ఆమె దర్శించుకున్నారు. ఉదయం 3 గంటల నుంచి గాయత్రి హోమంతో పలు పూజా కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం ఆరు గంటలకు కనీవినీ ఎరుగని రీతిలో ఆకాశదీపం అఖండ జ్యోతి కార్యక్రమం నిర్వహించారు. 300 కేజీల ఆవు నెయ్యి, తొమ్మిది కేజీల కర్పూరం, 300 మీటర్ల దీపం ఒత్తుతో అఖండ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఎస్.కోట మండలంలో పాటు విజయనగరం, విశాఖ జిల్లాల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అదేవిధంగా శంబలగనిరికి సంబందించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఉన్న నాన్నగారి శిష్యులు కూడా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా శంబలనగరిలో తొమ్మిది అడుగుల ఎత్తు, 1800 కేజీల పంచలోహాలతో ఏర్పాటు చేసిన శ్రీ గాయత్రి మాత మందిరాన్ని అలాగే 999 కేజీలతో ఏర్పాటు చేసిన గ్రానైట్ శివలింగాన్ని భక్తులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొత్తం మీద ఆకాశ దీపం ప్రజ్వలన కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట టీడీపీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి, ఉత్తరాంధ్ర ఆర్మీ రిజర్వ్ సూపరెండెంట్ రామ్మోహనరావు, విశాఖ ప్రాణ షిప్పింగ్ చైర్మన్ జి.సాంబవివరావు, పలువురు ప్రజాప్రతినిధులు, వేలాది మంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలో 50మంది కొట్టక్కి గ్రామస్తులు చేరిక

బొబ్బిలి, నవంబర్ 27ప్రభాతవార్త



బొబ్బిలి నియోజకవర్గం రామబంద్రపురం మండలంకు చెందిన 50మంది కార్యకర్తలు వైఎస్ఆర్ పార్టీనుంచి తెలుగు దేశంపార్టీ కండువా కప్పుకున్నారు. సోమవారం స్థానిక కోట ఆవరణలో తెలుగు దేశంపార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జీ ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయన) ఆధ్వర్యంలో తెలుగు దేశంపార్టీ కండువా కప్పి సాధరంగా పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా గ్రామనానికి చెందిన నాయకులు మాట్లాడుతూ నమ్ముకొని ఉన్న పార్టీ మమ్ములను నట్టే ముంచిందని పార్టీ జెండా మోసిన వారికి మొండి చేయ చూపి మమ్ములను వెనకు నెట్టారని అన్నారు.అందు కారణం చేత మేము మానాయకులు చెప్పినవిధంగా మళ్ళీ తెలుగుదేశం పార్టీ మాతల్లిపార్టీఅని అన్నారు. మాకుటుంబాలంతా తెలుగు దేశంపార్టీ విజయానికి కృషి చేస్తామని అన్నారు. బేబినాయన నాయకత్వంతో తెలుగు దేశంకు పూర్వవైభవం వస్తుందని వారు అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మంనాయుడు, కర్రోతు తిరుపతినాయుడు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి నేత రవిశేఖర్‌కు అభినందనల వెల్లువ

నెల్లిమర్ల, నవంబరు 27 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ పోల్‌మేనేజ్ మెంటు కోఆర్డినేటర్‌గా నియమితులైన సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌కు అభినందనల వెల్లువ కొనసాగుతోంది. పార్టీ నగర పంచాయితీ ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ,జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షితో పాటు అధికార ప్రతినిధి కింతాడ కళావతి, పార్టీ నాయకులు మద్దిల శ్రీను, ముడిమంచి లక్ష్మణరావు,మజ్జి ఆదినారాయణ,కాళ్ల సత్యవతి, పొడుగు కృష్ణవేణి తదితరులు సోమవారం రవిశేఖర్ ఇంటికి వెళ్లి దుశ్శాలువ కప్పి అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో పదవులు సాధించాలని ఆకాంక్షించారు.

empty file:Layout 1 1/1/02 5:55 AM Page 1



# చీఫ్‌గెస్ట్‌గా రామ్‌చరణ్

సంతోషం.. సినిమా అవార్డులు... ఏటా నిర్వహించే ఈ వేడును ఇపుడు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ సారి ఈ వేడుకలు సౌత్ఇండియా మొత్తం తిరిగి చూసేలా గోవాలో నిర్వహించేందుకు సురేష్ కొండేటి ప్రణాళికలు సిద్ధంచేశారు.. డిసెంబర్ 2వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు నుంచి డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియం, గోవాలో



జరగబోతున్నాయి.. ఈవేడుక లకు సంబంధించి ఇప్పటికే పెద్దఎత్తున డిజిటల్ ప్రమోషన్స్‌తోపాటు గోవాలో సైతం ఆఫ్‌లైన్ ఆన్‌లైన్ ప్రమోషన్స్ పెద్దఎత్తున జరుగుతునానవయి.. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా మెగాపవర్ స్టార్ రామ్‌చరణ్, ఆర్ఆర్ఆర్ లాంటి బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టి ప్రస్తుతం శంకర్ దర్శకత్వం లో గేమ్ చేంజర్ సినిమా చేస్తున్న ఆయన ప్రస్తుతం మైసూర్‌లో షూటింగ్‌లో ఉన్నారు. సురేష్ కొండేటి తాజాగా మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్‌ను కలిసి ఆయన ను సంతోషం సౌత్ఇండియా అవార్డుల వేడుకకు ముఖ్య అతిథిగా హాజరుకా వాలని కోరితే అందుకు ఆయన సంతోషంగాగ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్రస్తుతం గోవాలో ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ జరుగుతోంది.. దాన్ని అనుసరిస్తూ సంతోషం సౌత్ ఇండియన్ ఫిలిం అవార్డుల వేడుక కూడ ఘనంగా

# సిద్ధు జొన్నలగడ్డ 'టిల్లు స్క్వేర్' రెండో పాట

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ డీజే టిల్లుతో మంచి గుర్తింపు తెచ్చుకుని, సక్సెస్‌ఫుల్ స్టార్‌గా మారారు. ఈచిత్రం ఆయనకు, ఆయన పోషించిన పాత్రకు ఎందరో అభిమానులను సంపాదించి పెట్టింది.. ఇపుడు డీజే టిల్లు చిత్రానికి సీక్వెల్‌గా రూపొందుతున్న టిల్లు స్క్వేర్‌తో అలరించటానికి సిద్ధమవుతున్నారు సిద్ధు.. మల్లిక్ రామ్ ఈచిత్రానికి దర్శకత్వం వహింస్తున్నారు. తన అందం, అభినయంతో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేకస్థానం సంపాదించుకున్న అనుపమ



పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన మొదటి గీతం టికెట్టే కొనకుండా.. పాటలో అనుపమగ్లామరస్ అవతార్ టాక్ ఆఫ్‌ది టౌన్‌గా నిలిచింది.. ఇపుడు రెండో పాటలో కూడ ఆమె ఆకట్టుకుంటోంది. ఇక సిద్ధు జొన్నలగడ్డ పాటకి మరింత ఉత్సాహం తీసుకొచ్చారు. రాధిక.. పాట ఆకర్షణీయగా బీట్‌ను కలిగి ఉంది.. రామ్ మిరియాల తన విలక్షణమైన శైలిలో పాటను సర్వరపరచటమే కాకుండా ఆయనే స్వయంగా ఆలపించారు. ఈ గీతానికి కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ సహనిర్మాతగా వ్యవహరిస్తునాననరు. ఈచిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. ఈచిత్రం 2024 ఫిబ్రవరి 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది

# నవదీప్ సరికొత్తగా ..

సూపర్ టాలెంట్ యాక్టర్ నవదీప్ కొంత విరామం తర్వాత హీరోగా, సరికొత్తగా నవదీప్‌గా 2.0గా కన్పించబోతున్న చిత్రం లవ్..మౌళి. విభిన్నమైన ఈచిత్రానికి అవనీంద్ర దర్శకుడు.. ఈచిత్రాన్ని నైరా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్ బ్యానర్లతోకలిసి నిర్మాణ పనులు టాలీవుడ్ టాలెంటెడ్‌టెక్నీషియన్లుకు అడనగా మారిన సి.స్పేస్ బాధ్యతలు తీసుకుంది.. ఇప్పటిఏ ఈసినిమా నుంచి రిలీజైన నవదీప్ లుక్‌తోపాటు విడుదలైన ఏంతమ్ ఆఫ్ లవ్ మౌళి సాంగ్‌ఉ మంచి స్పందన వచ్చింది. ఈచిత్రంలో చాలా డిఫరెంట్‌గా నవదీప్ కన్పించటంతో ఈసినిమా నవదీప్2.0గా అభిమానులంతా ఒక డిఫరెంట్‌కాన్సెప్ట్‌లో ఉంటుందని మంచి అంచనాలతో ఈసినిమా గురించి ఎదురుచూస్తునాననరు.. తాజాగా విడుదలైన వల్, మౌళి హీరో టీజర్ చూస్తుంటే. వీరి అంచ




నాలను మరింత పెంచేలా ఉంది..నవదీప్ మాట్లాడుతూ, మనం లైఫ్‌లో ఎన్నో చేయాలను కుంటామని, కానీ జరిగేది వేరు అని అన్నారు. మనం పెట్టే పరుగులో ఆ విషయాన్ని గమనించం అనాననరు.. అయితే ఎక్కడో ఒక దగ్గర ఆగి ఆలోచిస్తూ మనకు ఆ విషయం తెలుస్తుందన్నారు. హీరోయిన్ పంఖురి గిద్వాని మాట్లాడుతూ ,నా లైఫ్‌లో నేను చేయలేను అనుకున్న సాహసాలన్నీ ఈచిత్రం షూటింగ్ టైమ్‌లో చేశానని అన్నారు. ప్రేమ గురించి ఎంతో నిజాయితీగా బ్యూటిఫుల్‌గా చెప్పిన లవ్‌స్టోరీ అన్నారు. అందరం ఓ ఫ్యామిలీలా కలిసి ఈచిత్రానికి పనిచేశామని తెలిపారు.. సమావేశంలో నటి భావన, కళా దర్శకుడు కిరణ్ మామిడి తదితరులు పాల్గొన్నారు.




న్యూ ఈవెంట్ పిక్:

ఫిల్మ్‌ఫేర్ ఓటిటి అవార్డుల వేడుకలో ఆలియాభట్, విజయ్‌వర్మ

# నందమూరి కళ్యాణ్‌రామ్ 'డెవిల్'

వైవిధ్యమైన సినిమాలన చేస్తూ తనదైన గుర్తింపు సంపాదించుకున్న టాలీవుడ్ హీరో నందమూరి కళ్యాణ్‌రామ్ ..ఆయన హీరోగానటిస్తున్న తాజా చిత్రం డెవిల్.. ఈచిత్రాన్ని అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా డైరెక్టు చేస్తున్నారు. రీసెంట్‌గా రిలీజైన డెవిల్ మూవీ టీజర్, మాయ చేశావే.. సాంగ్‌కు చాలా మంచిస్పందన వచ్చింది. ఈక్రమంలో మేకర్స్ ఈ సినిమా నుంచి దిస్ ఈజ్ లేడీ రోజ్. అనే లిరికల్ వీడియోను సెకండ్ సాంగ్‌గా రిలీజ్ చేశారు.. ఈ పాటను జవాన్



చిత్రంలో టైటిల్‌ట్రాక్‌తో ఆకట్టుకున్న లేటెస్ట్ సింగింగ్ సెన్సేషన్ రాజకుమారి పాడటం విశేషం.. ఆమె ఎనర్జిటిక్ వాయిస్ పాటకు మరింత ఎట్రాక్షన్‌గా మారింది.. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందించారు.. ఈ పాటకు శ్రీహర్ష ఇమాని సాహిత్యం అందించారు. ఈ పాటలో నందమూరి కళ్యాణ్‌రామ్ తెలుపు రంగు షూట్ డ్రెస్‌లో ఆకట్టుకున్నారు. ఈసాంగ్ థియేటర్స్‌లో ఆడియెన్స్‌కు కళ్లకు విందులా ఉంటుందని మేకర్స్ తెలిపారు.

# ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుంది:

క్రైమ్, సస్పెన్స్ థ్రిల్లర్‌లో క్లూస్‌టీం ప్రాముఖ్యను చూపించేలా తెరకెక్కించిన చిత్రం అధర్వ.. ఈ మూవీని నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో పెగ్గో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మించారు.. ఈమూవీలో కార్తీక్ రాజు, సిమ్రాన్ చౌదరి, ఐరా హీరోహీరోయిన్లుగా నటించారు. ఈచిత్రానికి మహేష్‌రెడ్డి దర్శకత్వం వహించారు. సుభాష్ నూతలపాటి నిర్మించారు. విజయ, ఝాన్సీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లుగా వ్యవహరించారు. డిసెంబర్ 1న ఈచిత్రం థియేటర్లలోకిరానుంది. ఈనేపథ్యంలో మూవీ డైరెక్టర్ మహేష్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.



**అధర్వ కథ ఎలా పుట్టింది? ఈ కథకు మూలం ఏంటి?**

క్లూస్ టీం హెడ్ వెంకన్న గారి ఇంటర్వ్యూని చూశాను.. మామూలుగా ఓక్రైమ్ జరిగినపుడు క్లూస్ టీం చేసే పనే అధికంగా ఉంటుంది. వారు సేకరించేవే కోర్టులోసాక్ష్యాలుగా నిలబడతాయి.. క్రైమ్ కేసుని 70శాతం వరకు క్లూస్‌టీం పరిష్కరిస్తుంటుంది.. అలా క్లూస్‌టీం గురించి ఇంతవరకు ఎవ్వరూ చెప్పలేదు.. వాళ్ల గురించి చెప్పాలని ఈ కథ రాసుకున్నాను.

**ఈచిత్రంలో ఎలాంటి సీన్లు ఎక్కువుగా ఉంటాయి? ఈమూవీ ఏ జానర్‌లో ఉంటుంది?**

అధర్వ క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్ జానర్‌లో ఉంటుంది. మర్డర్, రాబరీ సీన్లతో సినిమాను అల్లుకున్నాను.. చాలా వరకు రియలిస్టిక్‌గా ఉంటుంది.. యదార్ధ సంఘటనలను కూడ ఇందులో వాడుకున్నాం.. కాకపోతే సినిమా కోసం కాస్త ఫిక్షన్ కూడ యాడ్ చేశాను.

**ఈసినిమాకు కారీనతక్ రాజు ఎలా పనిచేశారు? మీరు అనుకున్న రిజల్ట్ వచ్చిందా?**

ఈ మూవీకి నేనుమాత్రమే కొత్తవాడిని.. అందరికీ సినిమాలు చేసిన అనుభవం ఉంది.. కార్తీక్‌రాజు అల్‌రెడీ మూవీస్ చేశాడు.. సీనియర్ ఆర్టిస్టులు కూడ పనిచేశారు. ఈ మూవీకి వార అనుభవం కలిసి వచ్చింది

**ఈచిత్రంలో ఎలాంటి ట్విస్టులు, టర్న్స్ ఉంటాయి?**

ఈచిత్రం సెకండాఫ్‌లో ప్రతి పది నిముషాలకు ఓ ట్విస్ట్ ఉంటుంది.. ప్రీ క్లైమాక్స్, క్లైమాక్స్‌ను ఎవరూ ఊహించరు. ఆ సీన్లకు ప్రేక్షకుడికి ఫుల్ హై వస్తుంది.



# కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లిన 'కాంతార చాప్టర్ 1

కాంతార సినిమా ఎంతటి ఘన విజయంసాధించిందో తెలిసిందే. ప్రస్తుతం కాంతార చాప్టర్1 ఫస్టలుక్ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేలా.. కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లేలా ఈ ఫస్టలుక్ ఉంది.. టీజర్‌లో రిషబ్‌శెట్టి లుక్ చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు.. దర్శకఉడిగా రిషబ్‌శెట్టి క్రియేట్ చేసిన ప్రపంచం ఎలా ఉంబోతోందా? అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. ఇక ఈ టీజర్‌లో విన్పించిన సంగీతం ఇంకా చెవుల్లో మార్మోగుతూనే ఉంది.. ఏడు భాషల్లో కాంతార ఫస్టలుక్ పోస్టర్‌ను, టీజర్‌ను రిలీజ్ చేశారు.. గత ఏడాది కాంతార దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కాంతార చిత్రంలో చూపించిన విజువల్స్ ఆర్ఆర్, ప్రకృతికి మనిషికి ఉండాల్సిన బంధం, ఉన్న సంబంధాన్ని ఎంతో గొప్పగా చూపించారు.. హోంబలే ఫిల్మ్స్ సంస్థ నుంచి వచ్చేచిత్రాలు పాన్ఇండియా స్థాయిలో అలరిస్తున్న సంగతి తెలిసిందే.

# నా కెరీర్‌లో బెస్ట్ క్యారెక్టరైజేషన్ చేశా: నితిన్

టాలెంటెడ్ హీరో నితిన్ హీరోగా వక్కంతం దర్శకత్వంలోశ్రేష్ట్ మూవీస్ ఆదిత్య మూవీస్ అండ్‌ఎంటర్‌టైన్‌మెంట్స్, రుచిత ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సుధాకర్‌రెడ్డి, నికితారెడ్డి నిర్మిస్తున్న చిత్రం ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్. డిసెంబర్ 8న విడుదల కానుంది.. ఈచిత్రం ట్రైలర్‌ను సోమవారం విడుదల చేశారు. ఈసందర్భంగా నితిన్ మాట్లాడుతూ, నటుడిగా నా 21 ఏళ్ల




కెరీర్‌లోఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్.. నా 32వ చిత్ర మన్నారు. నేను చేసిన బెస్ట్ క్యారెక్టరైజేషనన మూవీస్‌లో ఇది నెంబర్ వన్ అవుతుందన్నారు. వక్కంతం వంశీగారు రాసిన కిక్, రేసుగుర్రం, టెంపర్ చిత్రాలన్నీ బావుంటాయన్నారు. వాటిన్నంటికీ తగ్గట్టుగా ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్ మూవీ ఉంటుందన్నారు.. డిసెంబర్ 8న రిలీజ్ అవుతుందని, ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయటమే ఈ మూవీ గోల్ అన్నారు. నాన్‌స్టాప్‌గా అందరినీ నవ్విస్తామన్నారు. స్క్రీన్‌ప్లే కూడ కొత్తగా ఉంటుందన్నారు. మంచి కథ, పాటలు కూడ ఉంటాయన్నారు. అలాగే మంచి డ్యాన్స్ కూడా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నిర్మాత సుధాకర్‌రెడ్డి, డైరెక్టర్ వక్కంతం వంశీ తదితరులు పాల్గొన్నారు.

# 'హరోం హర' పవర్ ఆఫ్ సుబ్రహ్మణ్యం టీజర్

హీరో సుధీర్‌బాబు పాన్ఇండియా చిత్రం హరోం. హర.. సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో ఎస్ఎస్‌సి బ్యానర్‌పై సుమంత్ జి.నాయుడు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రభాస్,మమ్ముట్టి, టైగర్‌ష్రాఫ్, విజయ్ సేతుపతి, కిచ్చి సుదీప్ పవర్ ఆఫ్ సుబ్రహ్మణ్యం పేరుతో



తెలుగు, మలయాళం, హిందీ, తమిళ, కన్నడ భాషల్లో హరోం హర టీజర్‌ను విడుదల చేశారు. హీరోని పోలీసులు అరెస్టు చేయటం తో టీజర్ ప్రారంభమవుతుంది.. అతని మద్దతుదారులు వారిని ఆపటానికి ప్రయత్నిస్తారు. సుబ్రహ్మణ్యంగా సుధీర్‌బాబు, సాధా రణ వ్యక్తి.. కానీ పరిస్థితులు అతన్ని హింసాత్మక మార్గంలో నడపవలసి వస్తుంది.. కథాంశాన్ని రివీల్ చేయకుండా, అన్ని ప్రధాన పాత్రలను, అద్భుతంగా టీజర్ ప్రజెంట్ చేసింది.. సాధారణ వ్యక్తి మంచి శక్తివంతమైన వ్యక్తిగా, ఎదిగే సుబ్రహ్మణ్యం పాత్రను అద్భుతంగా పోషించారు సుధీర్‌బాబు.. తన పాత్రలో చాల లేయర్స్ ఉన్నాయి.. వచ్చే ఏడాది ప్రారంభంలోతెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీలో విడుదల కానున్న ప్రాజెక్టుపై టీజర్ చాలా ఎక్స్‌యిట్‌మెంట్‌ను క్రియేట్ చేసింది.

# 'కూర్మ నాయకి' ప్రారంభం

వర్సటైల్ హీరోయిన్ వరలక్ష్మీశరత్‌కుమార్ ప్రధాన పాత్రలో కె.హర్షవర్ధన్ దర్శకత్వంలో రూపొందుతున్న యూనిక్ సోషియో ఫాంటసీ ఎంటర్‌టైన్‌మెంట్ కూర్మ నాయకి.. రోహన్ ప్రొడక్షన్స్, ఎంఎం క్రియేషన్స్, కాలభైరవ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కె.విజితరావు నిర్మిస్తున్న చిత్రం సోమవారం ప్రారంభమైంది. తొలి సన్నివేశానికి నిర్మాత డివివి దానయ్య క్లాప్ ఇచ్చారు.. లౌక్య సాయి కెమెరా స్విచ్చాన్‌చేశారు. బెక్కం వేణుగోపాల్ తొలి సన్నివేశానికి గౌరవ దర్శకత్వం



వహించారు. హీరో తిరువీర్, శ్రీను గనిరెడ్డి మేకర్స్‌కు స్క్రిప్టు అందించారు. శేఖర్ చంద్ర సంగీతం అందిస్తున్నారు. స్నిగ్ధ మణికాంత్, పూజిత సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.. మూవీ లాంచ్ ఈవెంట్‌లో తిరువీర్ మాట్లాడారు.. ఇప్పటి ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా సోషియో ఫాంటసీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రాన్ని రూపొందిస్తున్నామన్నారు. అన్ని విషయంలో కేర్ తీసుకుని ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారన్నారు. కార్యక్రమంలో కెహర్షవర్ధన్, మణికాంత్ తదితరులు మాట్లాడారు. నిర్మాతలు మాట్లాడుతూ, డివివి దానయ్య గారికి, బెక్కం వేణుగోపాల్‌గారికి హీరో తిరువీర్‌గార్లకు ఈ వేడుకు వచ్చిన అతిథులకు ధన్యవాదాలు అని అన్నారు. కాన్సెప్ట్ చాలా బాగుంటుందన్నారు. తప్పకుండా అందరినీ అలరిస్తుందని అన్నారు.

# ప్రతిఒక్కరికీ నచ్చేలా తీశాను:

**సుడిగాలి సుధీర్‌కు ఉన్న క్రేజ్ అందరికీ తెలిసిందే. తాజాగా ఆయన కాలింగ్ సహస్ర అనే చిత్రంలో నటిస్తున్నారు. షాడోమీడియా ప్రొడక్షన్స్, రాధా ఆర్ట్స్ పతాకాలపై అరుణ్ విక్కి రాలా దర్శకత్వంలో విజేష్ తయాల్, చిరంజీవి పమిడి, వెంకటేశ్వర్లు కాటూరి నిర్మిస్తున్నారు సుధీర్ సరసన డాలీషా హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రాన్ని డిసెంబర్ 1న గ్రాండ్‌గా రిలీజ్ చేస్తునాననరు. ఈసందర్భంగా దర్శకుడు అరుణ్ విక్కిరాలా మీడియాతో మాట్లాడారు.**

**ఈచిత్రం టైటిల్ అర్థమేంటి?**

కాలింగ్ అనేది కంపెనీ పేరు. సహస్ర అనేది హీరోయిన్ పాత్ర పేరు.. కాలింగ్ సహస్ర అనేది కథలోంచి పుట్టిందే. సినిమాకు సరిపోయే టైటిల్‌పెట్టాం.



**సుధీర్‌ను ఇంతవరకు కమెడియన్‌గానే చూశాం... ఈ కథలో ఆయన్ని ఎలా చూడబోతున్నాం?**

కాలింగ్ సహస్ర స్టార్ట్ అయిన తర్వాత పది నిముషాలకు సుధీర్ అనే వ్యక్తిని మీరు మరచిపోతారు.. .ఆయన పోషించే పాత్రలోకి వెళ్తారు.. పాత్రతో కనెక్ట్ అవుతారు.. ఇందులో సుధీర్ కమెడియన్‌గా ఎక్కడా కన్పించడు.. ఇదిఓ ప్రయోగమే.. మీ అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను.

**సుధీర్‌కాకుండా ఇతర పాత్రలకు ఎలాంటి ఇంపార్టెన్స్ ఉంటుంది?**

ఈచిత్రంలో సుధీర్‌తోపాటుగా శివ బాలాజీ గారి పాత్ర , డాలీషా క్యారెక్టర్లకు మంచి పేరు వస్తుంది.. డాలీషా ఓ ఫైట్ సీక్వెన్స్ చేసింది. ఫైట్‌మాస్టర్‌చూసి క్లాప్స్ కొట్టేశారు.

**నిర్మాతలు ఎలా సహకరించారు?**

నిర్మాత ఎంతో సహకరించార. వారు లేకపోతే ఈ సినిమా ఇక్కడి వరకు వచ్చేది కాదు. డిసెంబర్ 1న వస్తున్నామంటే దానికి కారణం కూడ వారే.. యానిమల్‌తో పాటుగా వస్తున్నాం.

**ట్విస్టులు ఎలా ఉంటాయి?**

ఈచిత్రంలో చాలా ట్విస్టులుంటాయి.. ఆ ట్విస్టులు అందరికీ తెలిసినా కూడ థియేటర్‌కు వచ్చిచూస్తారు. ఇందులో మంచి ప్రేమకథ కూడ ఉంటుంది.. ఇందులో నేరుగా సందేశం ఇవ్వం.. కానీ అంతర్లీనంగా ఓ మెసేజ్ ఉంటుంది..

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి





పాలకొండ, నవంబర్ 27 ప్రభాతవార్త

పాలకొండ మండలం అన్నవరం గ్రామ సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో జడ్డు చిన్న (21) మరణించగా, మరో వ్యక్తి కడగల నరేష్ అనే వ్యక్తి పరిస్థితి విషమంగా వుండడంతో శ్రీకాకుళం రిఫర్ చేశారు. అయితే శ్రీకాకుళం వైద్యాధికారులు విశాఖపట్నం తరలించగా అక్కడ కొన ప్రాణంతో ఉన్న రమేష్ మృతిచెందాడు. లారీ, బైక్ ఢీకొన్న సంఘటన ఈప్రమాదం సంభవించింది, వివరాల్లోకి వెళితే పాలకొండ మండలం ఎన్‌కె రాజపురం గ్రామానికి చెందిన ఈ ఇద్దరు వ్యక్తులు పున్నమి కోసం చెరుకు గడలు తీసుకునేందుకు ఆదివారం సాయంత్రం వెళ్లారు. వీరు మేస్త్రీ పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. అన్నవరం సమీపంలో ఎదురుగా వెళ్తున్న లారీను వెలుతురు లేని కారణంగా గమనించక ద్విచక్రవాహనంతో బలంగా లారీను ఢీకొనడంతో ఈ సంఘటన సంభవించింది. దీంతో జడ్డు చిన్న అనే యువకుడు అక్కడికక్కడే మరణించగా కొన ప్రాణంతో వున్న నరేష్‌ను 108 వాహన సదుపాయంతో పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ బి.శివప్రసాద్ సంఘటనపై పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు.

# యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

## అధికార పార్టీ అండదండలతో చేస్తున్నారని నిరసన -నిమ్మక జయక్రిష్ణ ఆధ్వర్యంలో ఆందోళన

పాలకొండ, నవంబర్ 27 ప్రభాతవార్త



పాలకొండ మండలం గోపాలపురం నదీ గర్భాన యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని ఇక్కడి టిడిపి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయక్రిష్ణ ఆధ్వర్యంలో తీవ్ర నిరసన తెలిపారు, ఆదివారం గోపాలపురం ఇసుక ర్యాంప్ వద్దకు చేరుకుని టిడిపి వర్గీయులు ఆందోళన చేయగా ఇంతవరకు ఇక్కడ ఇసుక ర్యాంప్‌కు అనుమతి లేదని, కేవలం అధికార పార్టీ అండదండలతో చేస్తున్నారని నిమ్మక అక్కడి నిర్వాహకులకు ప్రశ్నించారు. తాము అనుమతులతో నడుపుతున్నామని చెప్పిన అనుమతి పత్రం చూపాలని చెప్పడంతో వారుతెల్లముఖం వేశారు. గత నెల రోజులుగా వందలాది వాహనాల ద్వారా ఇసుకను అక్రమంగా తరలించడం అమానుషమని, గోపాలపురం గ్రామానికి నదీ జలాలు అందకుండా పోతున్నాయిని ఆయన వాపోయారు. దీనిపై ఎంత దూరమైనా వెళ్తామని తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కర్నేన అప్పలనాయుడు, మండల అధ్యక్షులు గండి రామినాయుడు, మంగళాపురం నాయకులు వరహాలనాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు



సంతబొమ్మాళి, నవంబర్ 27 ప్రభాతవార్త

కార్తీకమాసం రెండో సోమవారం పర్వదినం సందర్భంగా సంతబొమ్మాళి మండలంలోని పలు శివాలయాలు హరహర మహాదేవ శంభోశంకర అంటూ భక్తులతో కిటకిటలాడాయి. సంతబొమ్మాళి ఉమాపాలేశ్వరస్వామి ఆలయంలో వేకువ జామునుంచే శివునికి పూజలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సకల దేవతలు భజన బృందం శివుని కోసం పలు గీతాలు ఆలపించారు. కాపు గోదాయవలస శివాలయంలో భక్తులు విశేషపూజలు నిర్వహించారు. అలాగే మూలపేట ముక్తేశ్వరస్వామి ఆలయంలో వందలాది మంది భక్తులు శివునికి అభిషేకాలు చేశారు. నౌపడ, బోరుభద్ర, వడ్డివాడ, దండుగోపాలపురం, కొల్లిపాడు, జగన్నాధపురం తదితర గ్రామాల్లో హరహర మహాదేవ శంభోశంకర అంటూ భక్తులు శివునికి పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉమా పాలేశ్వరస్వామి ఆలయంలో యువకులు సేవలు అందించారు.

# రాజపురం బ్రిడ్జి వద్ద వరద నీటి అడ్డుకట్ట తొలగించాలి

## -సబ్ కలెక్టర్‌కి కాంగ్రెస్ నాయకులు వినతి



సంతబొమ్మాళి, నవంబర్ 27 ప్రభాతవార్త

మూలపేట పోర్టు పనులలో భాగంగా రాజపురం నూతన బ్రిడ్జి కోసం మట్టి వేసి పెట్టిన వరద అడ్డుకట్టలను తక్షణమే తొలగించాలని టెక్కలి సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్‌కు సోమవారం కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందించారు. టెక్కలి నియోజకవర్గంలో వంశధార ఆయకట్టు ప్రాంతంలో రైతులకు ప్రతి ఏడాది కరువు, ముంపులతో నష్టపోతున్నారని, నివారణకు తగు చర్యలు ప్రభుత్వం చేపట్టాలని అందులో కోరారు. అలాగే మూలపేట పోర్టు కోసం రాజపురం వద్ద కడుతున్న వంతెనల వద్ద అడ్డంగా మట్టి పోయడం వలన సంతబొమ్మాళి మండలంలో సుమారు ఆరువేల ఎకరాల్లో పండిన పంట ఇంటికి తెచ్చుకునే పరిస్థితి లేదని తంపరలోని వరిపొలాల్లో మూడు అడుగుల నీరు ఉందని, వెంటనే వరద కాలువకు అడ్డంగా ఉన్న మట్టిని తొలగించాలని కోరారు. లేదంటే రోడ్డుపై రైతులు ధర్నాకు దిగే పరిస్థితికి తీసుకు రావద్దని సబ్‌కలెక్టర్‌కు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు కాంగ్రెస్ అధ్యక్షులు కోత మధుసూదనరావు, డీసీసీ జనరల్ సెక్రటరీ డాక్టర్ గోపాలకృష్ణ, టెక్కలి, సంతబొమ్మాళి, నందిగాం, కోటబొమ్మాళి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పొట్నూరు ఆనందరావు, పప్పు జగ్గారావు, కె.వెంకటరమణ, దాట్ల లింగమూర్తి పాల్గొన్నారు.

# ఆక్రమణలో ఆర్‌అండ్‌బి స్థలాలు

## ప్రధాన జంక్షన్‌లు కావడంతో పలు ప్రమాదాలు

ఆముదాలవలస, నవంబర్ 27 ప్రభాతవార్త



ఆమదాలవలస పట్టణానికి కిలోమీటర్ దూరంలో ఉన్న పార్వతీశునిపేట జంక్షన్‌లో ఆర్‌అండ్‌బి రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు పెరుగుతున్నాయి. అలికాం-బత్తిలి ఏబి రోడ్డు నుంచి పాలకొండ ఏబి రోడ్డుకు అనుసంధానంగా ఉండే పార్వతీశునిపేట జంక్షన్ వద్ద అనునిత్యం వాహనాలు రాకపోకలు సాగిస్తున్నందున రద్దీగా ఉంటుంది. బత్తిలి నుంచి వచ్చే వాహనాలు శ్రీకాకుళం వైపు వెళ్లేందుకు ఆమదాలవలస పట్టణాన్ని దరి చేరకుండా అతి తక్కువ సమయంలో చేరుకునే ఏకైక మార్గం ఇదే. ఇలాంటి రహదారిపై నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పార్వతీశునిపేట జంక్షన్ మలుపు వద్ద ఎక్కువ స్థలం వాహన రాకపోకలకు కేటాయించడంతో వాటిని కొందరు ఆక్రమణలు చేసి రహదారి మలుపును మూసి వేస్తున్నారు. రోడ్డుపై పాకలు వేస్తు ముందు వాహనాలను పార్కింగ్ చేయడం వలన వాహన రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. పట్టణానికి దగ్గరగా ఉన్న ఈ జంక్షన్‌లో భూముల ధరలు ఎక్కువగా ఉన్నందున ఆర్‌అండ్‌బి రోడ్డుపై ఆక్రమణలు పెరుగుతున్నాయి. ఈ ఆక్రమణలపై ఆర్‌అండ్‌బి శాఖ అధికారులు పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

# ఇంటింటా మంచినీటి కొళాయి ఎక్కడ?



కాశీబుగ్గ, నవంబర్ 27 ప్రభాతవార్త

పలాస మండలం బొడ్డపాడు పంచాయతీ మామిడిపల్లి గ్రామానికి ప్రభుత్వం చేపడుతున్న ఇంటింటి త్రాగునీరు కొళాయిలలో భాగంగా ఇంత వరకు మామిడిపల్లి గ్రామానికి వాటర్ ట్యాంకు ఏర్పాటు చేయలేదని తక్షణం మామిడిపల్లి గ్రామానికి త్రాగునీరు వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇఇ ప్రసన్న మరియు ఆర్‌డబ్ల్యుఎస్ డీఈలకు వినతిపత్రం ఇస్తూ తక్షణం వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బొడ్డపాడు పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు మురిపింటి కుమార్‌రాజా, సార జోగారావు, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఫ్లెక్సీలను చింపేసిన దుండగులు

కాశీబుగ్గ, నవంబర్ 27 ప్రభాతవార్త



పలాస మండలం కైజోల గ్రామంలో టీడీపీ బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ఫ్లెక్సీను ఏర్పాటు చేశారు. అందులో ముద్రించిన ఆరు పథకాలు మహిళలకు ఆకట్టుకోవడంతో తట్టుకోలేని కొంత మంది అధికార పార్టీ నాయకులు ఇలాంటి చర్యలకు పాల్పడినట్లు టీడీపీ శ్రేణులు అనుమానం వ్యక్తం చేశారు. సంఘటన స్థలాన్ని మండల పార్టీ అధ్యక్షుడు కుత్తుం లక్ష్మణరావు పరిశీలించారు. ఇలాంటి చర్యలు పిరికిపందలే చేస్తారని విమర్శించారు. ఈయనతో పాటు వంకల కూర్మారావు, సవర సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడు ఉన్నతస్థాయిలో ఉండాలి

## రాష్ట్రష ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయం : ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం



ఆముదాలవలస, నవంబర్ 27 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా అణగారిన వర్గాల ప్రజానీకం ముఖాల్లో చిరునవ్వులు చూడటమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయమని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. సోమవారం ఆమదాలవలస మండలం అక్కులపేట మరియు శ్రీనివాసచార్యుల పేట గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి పేదవాడికి తప్పనిసరిగా పెన్షన్ వచ్చేలా పని చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతి నెల ఒకటో తేదీన మీ ఇంటికి వచ్చి మీకు పెన్షన్ ఇచ్చే రోజులు ఉన్నాయా అని ప్రజలను స్పీకర్ తమ్మినేని ప్రశ్నించారు. అలాగే ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పెన్షన్‌ను పెంచుకుంటూ పోతున్నారు. గత ప్రభుత్వంలో ఒక పింఛను కావాలన్నా ఒక రేషన్ కార్డు రావాలన్నా లంచం ఇస్తే గాని పని జరిగేది కాదని అలాంటిది వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎటువంటి అవినీతి లేకుండా సంక్షేమ పథకాలు, పింఛన్లు, రేషన్‌కార్డు వంటివి పార్టీలకతీతంగా అందజేస్తున్నారన్నారు. ప్రభుత్వం వచ్చిన నుంచి ఇప్పటి వరకు ఎటువంటి అవినీతి లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలియజేశారు. స్థానిక నాయకుడు, మాజీ ఎంపీటీసీ గురుగుబెల్లి ప్రభాకరరావు, మెట్ట ఆనందరావు, గురుగుబెల్లి నీలారావు, గురుగుబెల్లి అప్పలనాయుడు, కన్నబాబు తదితర వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం కార్యదర్శి బగాది నాగరాజు, ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, ఈఓపిఆర్‌డి దుంపల గోవిందరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# జిల్లాలో రైతాంగాన్ని ఆదుకుని సాగునీరు అందించాలి

ఆమదాలవలస, నవంబర్ 27 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లాలో రైతాంగాన్ని ఆదుకుని సాగునీరుఅందించే లక్ష్యంతో నిర్మించబడిన ప్రాజెక్టుల ద్వారా సిద్ధించాల్సిన ప్రయోజనాలు రైతాంగానికి అందడం లేదని అలాగే ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల్లో శ్రీకాకుళానికి చెందిన ఒక్క మండలం కూడా లేకపోవడం దౌర్భాగ్యమని ఉద్దానం జీడి రైతులకు మద్ధతు ధర లేక రైతాంగం అలమటించిపోతుందని, టెక్కలి, నందిగాం, మెళియాపుట్టి ప్రాంత రైతాంగాన్ని ఆదుకునేందుకు నిర్మించబడిన ఆఫ్‌షోర్ రిజర్వాయర్‌కు వెంటనే నిధులు మంజూరు చ్యేఆలని అలాగే శ్రీకాకుళం జిల్లాలో తదితర రైతాంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొడ్డేపల్లి సత్యవతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీరావు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆమదాలవలస తహశీల్దార్ ద్వారా రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొడ్డేపల్లి గోవింద గోపాల్, లఖినేని నారాయణరావు, బసవ షన్ముఖరావు, కూన సుందరరావు, బొత్స రవణ, గురుగుబెల్లి కృష్ణమూర్తి, దాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దానం జీడి రైతుల సమస్యలపై సంఘ ప్రతినిదులతో చర్చలకు అంబటి చొరవ



కాశీబుగ్గ, నవంబర్ 27 ప్రభాతవార్త

ఉద్దానం జీడి రైతుల సమస్యలపై సంఘ ప్రతినిదులను మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు వద్దకు తీసుకు వెళ్లి పలు సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు, వ్యాపార వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై కూలంకుషంగా చర్చించడం జరిగిందని స్థానిక కౌన్సిలర్ ప్రతినిధి, లేబర్ యూనియన్ ప్రతినిధి అంబటి ఆనంద్ మీడియాతో మాట్లాడుతూ వివరాలు అందించారు. ఈ చర్చల్లో సంఘ ప్రతినిధులు లేవనెత్తిన పలు అంశాలపై సమావేశంలో మంత్రి డాక్టర్ సీదిరి మాట్లాడుతూ పలు సమస్యలపై సంఘ ప్రతినిధులు లేవనెత్తిన అంశాలను సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరలో అన్ని సమస్యలు పరిష్కార మార్గాలను గురించి క్లియర్ చేస్తామని అన్నారు.

# ఈ సమస్య పరిష్కరించేది ఎవరు?



టెక్కలి, నవంబర్ 27 ప్రభాతవార్త

అధ్యక్షా... ఈ సమస్యను పరిష్కరించేది ఎవరు? అని బిజెపి నాయకులు లింగరాజు చిట్టిబారికి ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్కలి డివిజన్ హెడ్ క్వార్టర్ పోస్టాఫీసు ప్రధాన రహదారిలో భరించలేని వ్యర్థ కంపుతో మురికి నీరు రోడ్డుపైన వరదనీరులా ప్రవహిస్తూ సుమారు సంవత్సరం గడుస్తున్నా పట్టించుకునే అధికారులు గాని నాయకులు గాని కరువయ్యారని అన్నారు.

# పంచాయతీ కార్యదర్శులతో డివిఎల్‌పిఓ సమీక్ష

సంతబొమ్మాళి, నవంబర్ 27 ప్రభాతవార్త



గ్రామ పంచాయతీలలో జరుగుతున్న కార్యక్రమాలపై పంచాయతీ కార్యదర్శులతో టెక్కలి డిఎల్‌పిఓ ఐ.వి.రమణ సోమవారం సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో గ్రామ పంచాయతీలో జరుపుతున్న ఇంటి పన్నులు క్యాష్‌లెస్ ట్రాన జక్షన్స్ స్వామిత్వపై పురోగతి, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన, ప్రధానమంత్రి విక్షిత్ భారత్ తదితర అంశాలపై సమీక్షించి పలు సూచనలు ఇచ్చారు. సంతబొమ్మాళి మండలంలో సంతబొమ్మాళి గ్రామపంచాయతీ, ఖస్ప నౌపడ గ్రామపంచాయతీ తదితర మేజర్‌పంచాయతీలు ఇంటి పన్ను వసూళ్ల లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సిహెచ్ ప్రేమలీల, విస్తరణ అధికారి గోపాలరావు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అలయన్స్ క్లబ్ సభ్యుల వితరణ



ఇచ్ఛాపురం, నవంబర్ 27 ప్రభాతవార్త:

అలయన్స్ క్లబ్ సభ్యులు కంచిలి సీతయ్య ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి రేషన్ సరుకులు అందజేశారు. బత్తుల వెంకటరమణ, కాళ్ల నర్సింహమూర్తి 20 రోజులకు సరిపడా రేషన్ సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లోపింటి నర్సింహమూర్తి, తిప్పన లక్ష్మణరెడ్డి, ఉమాశంకర్, బుజ్జి, వెంకటరావు, రమణ, లోహిదాసు తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన గాత్ర కచేరి

ఇచ్ఛాపురం, నవంబర్ 27 ప్రభాతవార్త



టి.బరంపురం సీతారామ ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన గాత్రకచేరి అలరించింది. ధనవతి, వినోద్‌కుమార్ కచేరి నిర్వహించారు. మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు,సర్పంచ్ కారంగి త్రినాధరెడ్డి, తదితరులు సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో రంగాల కృష్ణారెడ్డి, రంగాల జానకిరాం, దక్కత మోహనరావు, ఏదురు కేదారి, దూపాన నూకరాజు, దూపాన నారాయణ, దక్కత వాసు, నగిరెడ్ల మాదయ్య, పైల రాజారెడ్డి, కప్ప లోహిదాసు, ఎదూరు నారాయణ, నగిరెడ్ల కాళిదాసు తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శ్రీకేష్ బి.లాట్కర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి టెక్కలి నియోజకవర్గంలో పలు సమస్యలు వివరించి ఆ సమస్యలను పరిష్కరించమని కోరిన టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి (ప్రభాతవార్త-టెక్కలి)

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# అగ్నిప్రమాద బాధితునికి వితరణ

ఇచ్ఛాపురం, నవంబర్ 27 ప్రభాతవార్త



మండలం కేదారిపురం గ్రామంలో సంభవించిన అగ్నిప్రమాదంలో నర్సింగశెట్టి పూరిల్లు దగ్ధమైంది. ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, ఎంపీటీసీ జగదీష్, సారధి, తిప్పన నాగరాజు తదితరులు బాధితులను పరామర్శించి నిత్యావసర సరుకులను అందజేశారు.

# ఎయిడ్స్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఇచ్ఛాపురం, నవంబర్ 27 ప్రభాతవార్త



అతి భయంకరమైన ఎయిడ్స్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పి.దేవేంద్రరెడ్డి అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ వారోత్సవాల్లో భాగంగా యూత్ క్లబ్ ఆఫ్ బెజ్జిపురం ఆధ్వర్యంలో రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఐసిటిసి కౌన్సిలర్ రాజశేఖర్ పి.ఎం. మాధవరావు తదితరులు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రొబిన్‌కుమార్ పాడి, నాగేశ్వరరావు, శివ, రేఖ, తదితరులు పాల్గొన్నారు.

# టేకు దొంగలపై పోలీసులకు ఫిర్యాదు

పాతపట్నం, నవంబర్ 27 ప్రభాతవార్త

పాతపట్నం ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో ఉన్న విలువైన టేకు చెట్లును కొంత మంది రాజకీయ దొంగలు పట్టపగలే నరికేసి తీసుకెళ్లి పోతున్నారని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి అన్నారు. ఇటీవల వ్యవసాయ శాఖ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న టేకు చెట్ల దొంగతనం చేసిన ఘటన మరువక ముందే స్థానిక ఐటిడిఎ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న టేకు చెట్లను పట్టపగలే నరికి తీసుకెళ్లిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై కలమట స్పందిస్తూ ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో విలువైన చెట్లు దొంగతనం చేస్తుంటే ఆ శాఖ అధికారులు ఏం చేస్తున్నారని కలమట మండిపడ్డారు. ఇటీవల వ్యవసాయ శాఖ కార్యాలయంలో దొంగతనం చేసిన టేకు చెట్లపై వ్యవసాయ శాఖ అధికారులు పోలీస్‌లకు ఫిర్యాదు ఇవ్వకపోవడం ఏంటని నిలదీశారు. సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడారు. అనంతరం ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో టేకు చెట్లు దొంగతనంపై దొంగల్ని పట్టుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై దర్యాప్తు చేపట్టి తగు చర్యలు చేపడతామని పాతపట్నం సిఐ ఎం.వినోద్‌బాబు, ఎస్సై మహమ్మద్ యాసీన్ తెలిపారు. అనంతరం టీడీపీ నాయకులతో కలిసి అటవీశాఖ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

# భారత్ వికసిత్ సంకల్పయాత్ర

సోంపేట, నవంబర్ 27 ప్రభాతవార్త



సోంపేట ఏంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు అధ్యక్షతన భారత్ వికసిత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ దాసు మాట్లాడుతూ 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో అగ్రస్థాయిలో నిలబడాలనే ఉద్దేశంతో ప్రజల జీవన ప్రమాణస్థాయిని మెరుగుపర్చుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలచే అందజేయబడుతున్న వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలిపారు. అనంతరం ఉజ్వల పథకం ద్వారా కొత్త గ్యాస్ కనెక్షన్ పంపిణీ, పిఎంజెఎవై ఆరోగ్య కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి.వెంకటరమణ, సర్పంచ్ నగిరి ప్రభావతి, ఎంపీటీసీ సభ్యులు మండల కన్వీనర్ మండల అధ్యక్షులు, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శులు, వైద్యశాఖ సిబ్బంది, ముఖ్యనాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# తక్షణమే సచివాలయాలు నిర్మాణం పూర్తి చేయాలి



జలుమూరు, నవంబర్ 27 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాట్కర్ ఆదేశాల మేరకు డిసెంబర్ 15వ తేదీ లోపు మండలంలోని అసంపూర్తిగా ఉన్న సచివాలయాలను పూర్తిగా నిర్మించాలని ఎంపీడీఓ ఎల్.వి.అప్పారావు తెలిపారు. ఈ సమావేశానికి అధ్యక్షులుగా ఎంపీపీ వాన గోపి వ్యవహరించారు. ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ అసిస్టెంట్ వేగంగా నిర్మించుటకు కృషి చేయాలన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తక్షణమే నాకు తెలియజేయాలని ఎంపీపీ వాన గోపి తెలిపారు. ప్రస్తుతం మండలంలో 24 సచివాలయాలకు 13 సచివాలయాలు ఆర్‌బికె 12, వెల్ సెంటర్లు 5 పూర్తిగా నిర్మించినట్లు తెలిపారు. ఇంజనీరింగ్ సిబ్బంది ఈ విషయంలో మీరు పట్టించుకోకపోతే మీకు ఎందుకు జీతాలు ఇవ్వాలని ఎంపిడిఓ ఎల్.వి.అప్పారావు అన్నారు. అందవరం, చల్లవానిపేట, జలుమూరు పాగోడు, రాయిపాడు, టెక్కలిపాడు, తలతరిమా సచివాలయాలు అసంపూర్తిగా ఉన్నట్లు నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీఓ ఇంజనీరింగ్ సిబ్బందికి తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ఇంజనీరు శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి ..జనసేన డిమాండ్

వీరఘట్టం, నవంబర్ 27 ప్రభాతవార్త

పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని జనసేన నాయకులు ఎం.పుండరీకం, జనసేన జానీలు సోమవారం ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విత్తనాలు ఎరువులు, సాగునీరు మొదలగు ఎన్నో అవంతరాలు ఎదుర్కొని ఆరుగాలం శ్రమించి, కష్టించి పండించిన పంట కళ్ల ముందే నాశనం కావడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు వారన్నారు. వరుణ దేవుడు కరుణించకపోవడంతో వంకాయలగడ్డ, పెద్దూరు, హుస్సేన్‌పురం, నీలంపేట, గడభవలస తదితర గ్రామాల్లో వరి పంట పూర్తిగా నాశనం అయ్యిందని అన్నారు. సాగునీరు లేకపోవడంతో పంట పొలాలు బీటలు వారి ఎండిపోయే పరిస్థితి రావడంతో అన్నదాతలు పంటపై పెట్టుకున్న ఆశలు అడియాశలయ్యాయని, పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం అధికారులతో పంట నష్టాలు వేయించి పరిహారం చెల్లించేందుకు చొరవ చూపాలని డిమాండ్ చేశారు.

# హరహర మహాదేవ శంభో శంకర!!

జలుమూరు, నవంబర్ 27 ప్రభాతవార్త



దక్షిణ కాశీగా పేరొందిన శ్రీముఖలింగంలో కార్తీక రెండవ సోమవారం వేకువజాము నుంచి భక్తులు హరహర మహాదేవ శంభోశంకర అంటూ శివున్ని స్మరిస్తూ శ్రీముఖలింగేశ్వరుని దర్శించుకున్నారు. కార్తీక పౌర్ణమి సోమవారం మధ్యాహ్నం వరకు ఉండడంతో భక్తులు స్వామి దర్శనంకు పలు జిల్లాలతో పాటు రాష్ట్రాల నుంచి వచ్చి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. వారాహి అమ్మవారికి పసుపు, కుంకుమపూజలు నిర్వహించారు. భక్తులు స్వామి వారి దర్శనం సులభంగా చేసుకోవడానికి బారికేడ్లు ఏర్పాట్లు చేశారని ఇఓ ప్రభాకరరావు తెలిపారు. ఉచిత ప్రసాద వితరణ, త్రాగునీరు కూడా దేవస్థానం అందించడం జరుగుతుంది. భక్తులు ఎండ బారిన పడకుండా షామియాన్లు, లైటింగు, నాలుగు సోమవారాలు ప్రత్యేక అలంకరణ ఏర్పాటు చేసినట్లు ఇఓ ప్రభాకరరావు తెలిపారు. పోలీసు బందోబస్తు స్థానిక ఎస్సై పారినాయుడు సిబ్బందితో ఏర్పాటు చేశారు. అర్చకులు అచ్యుతరావు, సోమేశ్వరరావు, నాయుడుగారి రాజశేఖరరావు, శ్రీనాధ పాల్గొన్నారు.

# శ్రీముఖలింగేశ్వరున్ని దర్శించుకున్న ఎస్‌పి



జలుమూరు, నవంబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని శ్రీముఖలింగేశ్వరున్ని దర్శించుకున్న జిల్లా ఎస్‌పి జిఆర్ రాధిక. ముందుగా జిల్లా ఎస్‌పి జి.ఆర్.రాధికను పురోహితులు, ఇఓ ప్రభాకరరావు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆమె పేరు మీద గోత్రనామాలు చదివి పసుపు కుంకుమ, పూలుతో పూజలు నిర్వహించారు. వారాహి అమ్మవారికి పసుపు కుంకుమలతో పూజలు చేసి శ్రీముఖలింగేశ్వర స్వామి ప్రత్యేకతను పురోహితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట సిఐ బి.ప్రసాదరావు, ఎస్సై పారినాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

28-11Pg10exHMNWJQE :Layout 1 1/1/02 5:50 AM Page 1



# పాక్‌లో 2025 ఛాంపియన్ ట్రోఫీ




## భారత్ రాకుంటే పరిహారం చెల్లించాల్సిందే

## అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌కు స్పష్టం చేసిన పాక్ బోర్డు

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** పాక్‌లో జరిగే 2025 ఛాంపియన్ ట్రోఫీ మ్యాచ్‌కు సంబంధించి భద్రత, రాజకీయ కారణాలతో తమ దేశ పర్యటనకు భారత్ నిరాకరిస్తే అందుకు పరిహారం చెల్లించాల్సిందేనని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు స్పష్టం చేసింది. 2025లో జరగబోయే ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ హక్కులకు సంబంధించి అగ్రిమెంట్‌ను తమతో చేసుకోవాలని ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌కు (ఐసీసీ) పాకిస్తాన్ క్రికెట్ (పిసిబి) బోర్డు తేల్చిచెప్పింది. ఒక వేళ వివిధ కారణాలను సాకుగా చూపి పాకిస్థాన్‌లో పర్యటించడానికి భారత్ క్రికెట్ జట్టు నిరాకరించినట్లయితే అందుకు తమకు తగు పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేసింది. అయితే ఛాంపియన్స్ ట్రోఫీకి హోస్ట్‌గా పాకిస్థాన్‌ను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ గుర్తించింది. కానీ అందుకు సంబంధించిన ఒప్పందాన్ని మాత్రం ఇంకా చేసుకోలేనది సమాచారం. మరోపక్క 2025 ఛాంపియన్స్ ట్రోఫీని పాకిస్థాన్‌లో నిర్వహించే విషయమై చర్చించేందుకు అహ్మదాబాద్‌లోని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ బోర్డుతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ జకా అష్రఫ్, సిఇఒ సల్మాన్ నసీర్ భేటీ అయ్యారు. భారత్ క్రికెట్ బోర్డు తమ జట్టును పాకిస్థాన్‌కు పంపించేందుకు మరోసారి నిరాకరించే అకాశాలపై ఇందులో చర్చించారు. దీంతో పాటు ఏ పరిస్థితులో నైనా అంతర్జాతీయ క్రికెట్ మండలి ఈ క్రికెట్ టోర్నమెంట్‌పై ఏపక్ష నిర్ణయాలు తీసుకోకూడదని విజ్ఞప్తి చేసింది. భద్రతా కారణాల రీత్యా పాకిస్థాన్‌లో ఆడేందుకు భారత్ నిరాకరిస్తే స్వతంత్ర భద్రతా ఏజెన్సీని నియమించాలని సూచించింది. దీంతో పాటు, భారత్ సమా టోర్నీలో పాల్గొనే జట్టు భద్రతా పరిస్థితులను అంచనా వేయడానికి పాకిస్థాన్ ప్రభుత్వం, భద్రతా అధికారులతో ఏజెన్సీ అనుసంధానం చేయగలదని అంతర్జాతీయ క్రికెట్ మండలికి పాక్ బోర్డు తెలిపింది.

గత రెండేళ్లలో ఎలాంటి భత్రా పరమైన సమస్యలు లేకుండానే అనేక అగ్రశేణి జట్లు పాకిస్థాన్‌లో పర్యటించాయని వెల్లడించింది. ఇదే సమయంలో పాకిస్థాన్, భారత్ ప్రభుత్వాల మధ్య ఉన్న సంబంధాల దృష్ట్యా భద్రత, రాజకీయ కారణాల వల్ల పాకిస్థాన్‌లో ఆడకుండా భారత్ మళ్లీ వెనక్కి తగ్గే అవకాశం ఎక్కువగా ఉందని పాకిస్థాన క్రికెట్ బోర్డు పదే పదే పేర్కొంది.

ఇక ఛాంపియన్స్ ట్రోఫీకి ఆతిధ్యమిచ్చే హక్కులను పాక్ వదలుకోబోదని స్పష్టం చేసింది. అయితే ఇదే సందర్భంలో పాకిస్థాన్‌లో ఇండియన్ క్రికెట్ టీమ్ పర్యటించే విషయమై భారత్ ప్రభుత్వమే తుది నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నట్లు సమాచారం. కాగా ఈ ఏడాదాది అగస్టులో పాక్-శ్రీలంక ఆతిధ్యమిచ్చిన ఆసియా కప్‌లో దాయాది దేశానికి వెళ్లేందుకు భారత్ నిరాకరించింది, భారత్ క్రికెట్ జట్టు మ్యాచ్‌లన్నింటినీ శ్రీలంకలోనే ఆడింది.




# భారత్ పర్యటనకు అఫ్ఘాన్ జట్టు

## షెడ్యూల్ ఖరారు

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** భారత్ పర్యటనకు గాను ఆఫ్గాన్ జట్టు షెడ్యూల్ ఖరారైంది. జనవరి 11వ తేదీ నుండి 17 వరకూ భారత్‌తో ఆఫ్గాన్ జట్టు మూడు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌ను ఆడనుంది. ఈ విషయాన్ని ఆఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు (ఎసిబి) నిర్ధారించింది. భారత్, ఆఫ్గాన్‌లు ఇప్పటి వరకూ అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ), ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) నిర్వహించే మ్యాచ్‌లలో తప్ప నేరుగా తలపడింది ఇప్పటి వరకూ ఏదీ లేదు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక క్రికెట్ సంబంధా లను పెంచుకునేందుకు గాను ఇటీవల ముగిసిన వన్డే వరల్డ్ కప్‌లో అనూహ్యమైన ఫలితాలతో ప్రశంసలు పొందిన ఆఫ్గానిస్థాన్ క్రికెట్ జట్టు తొలిసారి భారత్ పర్యటనకు రానుంది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఆఫ్గానిస్థాన్ భారత్ వేదికగా తలపడుతుండటం ఇదే ప్రధమం. గతంలో ఆఫ్గానిస్థాన్ క్రికెట్ జట్టు 2018లో బెంగుళూరు వేదికగా జరిగిన ఏకైక మ్యాచ్ ఆడేందుకు వచ్చింది కానీ వైట్ బాల్ క్రికెట్‌లో మాత్రం ఇదే తొలిసారి కావడం గమనార్హం. కాగా ఇరు దేశాల మధ్య దైపాక్షిక క్రికెట్ సంబంధాలను పెంచుకునేందుకు ఈ సీరిస్ ఉపయోగపడుతుందని భారత్, ఆఫ్గాన్ క్రికెట్ బోర్డులకు చెందిన ప్రతినిధులు తెలిపారు. వాస్తవానికి ఈ మూడు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌ను ఈ ఏడాది జూన్‌లో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ ముగిసిన తర్వాతే నిర్వహించాలని భావించినా అప్పుడు ఆ నిర్ణయం అమలు చేయడంతో అవాంతరాలు ఏర్పడ్డాయి.

# ఉగాండా చేతిలో జింబాబ్వే ఓటమి

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** ప్రపంచ కప్‌లో నెదర్లాండ్స్, అఫ్గానిస్థాన్ వంటి అసోసియేట్ టీములు ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, పాకిస్తాన్ వంటి అగ్రశేణి జట్లకు మట్టికరిపించిన జ్ఞాపకాలు మరువక ముందే మరో సంచలనం నమోదైంది. తూర్పు ఆఫ్రికా దేశమైన ఉగండా, ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టెస్ట్ హోదా కలిగిన జింబాబ్వేను ఓడించి ఔరా అనిపించింది. మరోపక్క వచ్చే ఏడాది 2024 అంతర్జాతీయ క్రికెట్ మండలి పురుషుల టీ 20 ప్రపంచ కప్ జరుగనున్న నేపధ్యంలో దీనికి వెస్టిండీస్, అమెరికాలు సంయుక్తంగా ఆతిధ్యమివ్వనున్నాయి. ఇందులో భాగంగా ఆఫ్రికన్ రీజియన్ క్వాలిఫయర్స్ పోటీల్లో ఉన్న ఉగండా, జింబాబ్వేను చిత్తు చేసింది. మొదట జింబాబ్వే 138 పరుగులకే కట్టడి చేసిన ఉగండా, అనంతరం లక్ష్యాన్ని 19.1 ఓవర్లలోనే ఛేదించింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 138 పరుగులు చేసింది. జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా 39 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 48 పరుగలతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఉగండా బౌలర్లలో భారత సంతతి ఆటగాడు దినేశ్ నక్రానీ తన 4 ఓవర్లలో 12 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు అనంతరం 137 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఉగండా మరో 5 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. ఉగండా బ్యాటర్లలో అల్పేశ్ రంజానీ 26 బంతుల్లో 40 పరుగులకు 4 ఫోర్లు, 2 సిక్సర్లు, రియాజత్ అలీ షా 28 బంతుల్లో 42 పరుగులతో 5 ఫోర్లు, ఒక సిక్సర్‌తో రాణించాడు. ఈ టోర్నీలో ఉగండాకు ఇది రెండోవిజయం కావడం విశేషం. తొలి మ్యాచ్‌లో టాంజానియాను ఓడించిన ఉగండా, అనంతరం రెండో మ్యాచ్‌లో నమీబియా చేతిలో ఓటమిపాలైంది. ఆ జట్టు తర్వాతి మ్యాచ్‌లలో నైజీరియా, రువాండా, కెన్యాతో తలపడాల్సి ఉంది. ఈ మ్యాచ్‌లలో విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిస్తే ప్రపంచ కప్ క్వాలిఫయర్స్‌లో చోటు దిక్కించుకునే అవకాశం కలుగనుంది.



# ఓటమిపాలైన భారత్ బ్యాడ్మింటన్ జోడీ

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** ఈ ఏడాది ఆరోటైటిల్ సాధించాలని ఎంతగానో ఆశలు పెట్టుకున్న భారత్ బ్యాడ్మింటన్ జోడీ సాత్విక్ సాయిరాజ్, చిరాగ్‌శెట్టి నిరాశను మిగి ల్చారు. చైనా మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్- 750 టోర్నీలో సాత్విక్, చిరాగ్ ద్వయం రన్నరప్‌గా నిలిచింది. 71 నిముషాల పాటు హోరా హోరీగాసాగిన పురుషుల డబుల్స్ ఫైనల్లో ప్రపంచ ఐదో ర్యాంక్ జంట సాత్విక్, చిరాగ్ 19-21, 21-18, 19-21 స్కోర్‌తో ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్‌లో ఉన్న చైనా ఆటగాళ్లు లియాంగ్ వై కెంగ్, వాంగ్ చాంగ్ జోడీ చేతిలో ఓడిపోయింది. విజేతగా నిలిచిన లియాంగ్, వాంగ్ చాంగ్‌లకు 85,100 డాలర్ల ప్రైజ్‌మనీ, 11 వేల ర్యాంకింగ్ పాయింట్లు, రన్నరప్‌లైన సాత్విక్, చిరాగ్‌లకు 40,250 డాలర్ల ప్రైజ్‌మనీ కింద ప్రకటించారు.

# గుజరాత్ టైటాన్స్‌కు కెప్టెన్‌గా శుభమన్



**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** భారత్ క్రికెట్ జట్టు యంగ్ బ్యాటర్ శుభమన్ గిల్ ప్రమోషన్ కొట్టాడు. వచ్చే ఏడాది 2024 ఇండియన్ ప్రిమియర్ లీగ్ పోటీలకు గాను గుజరాత్ టైటాన్‌కు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య, ముంబాయికి ట్రేడవడం వల్ల శుభమన్ గిల్‌కు జట్టు సారధ్య బాధ్యతలను గుజరాత్ టైటాన్స్ యాజమాన్యం అప్పగించింది. రానున్న ఇండియన్ ప్రిమియర్ లీగ్ సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టును నడిపించేందుకు శుభ్‌మన్ గిల్ రెడీ అని గుజరాత్ టైటాన్స్ ట్విట్టర్ వేదికగా సోమవారం పేర్కొంది. ఈ కొత్త జర్నీ స్టార్ట్ చేయనున్న గిల్‌కు శుభాకాంక్షలు అని తెలిపింది. కెప్టెన్‌గా ప్రకటించిన అనంతరం గిల్ స్పందిస్తూ గుజరాత్ టైటాన్స్‌కు కెప్టెన్ కావడం తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. తనపై ఉంచిన నమ్మకంతో కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించిన యాజమాన్యానికి ధన్యవాదాలు అని చెప్పారు. అంతేకాకుండా రెండు సీజన్లు ఆడిన అనుభవంతో జట్టును ముందుకు నడిపిస్తానని స్పష్టం చేశారు. కాగా శుభ్‌మన్ గిల్ తన ఇండియన్ ప్రీమియర్ లీగ్ కెరీర్‌లో 33 ఇన్నింగ్స్‌ల్లోనే 1,373 పరుగులు, 47.34 బంతుల్లో చేశాడు. అందులో 3 సెంచరీలు, 8 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక గత సీజన్‌లోనే 17 మ్యాచ్‌ల్లో గిల్ 890 పరుగులు బాది టోర్నీలోనే అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇక ప్లే ఆఫ్‌లో ముంబయి ఇండియన్స్‌పై శుభమన్ 60 బంతుల్లో 129 పరుగులు చేసి గుజరాత్ గెలుపులో కీలకంగా మారాడు. అయితే ఇప్పటి వరకూ గుజరాత్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన హార్దిక్ పాండ్య నాటకీయ పరిణామాల మధ్య తన ముంబాయి ఇండియన్స్ జట్టులోకి వెళ్లడం విశేషం. దీంతో శుభ్‌మన్‌ను కెప్టెన్సీ వరించింది. గుజరాత్ టైటన్స్ జట్టు తమ కెప్టెన్ హార్దిక్ పాండ్యను అట్టిపెట్టుకున్నట్లు ప్రకటించినప్పటికీ, తదుపరి కొన్ని గంటల్లోనే సంచలన ప్రకటన చేసింది. హార్దిక్ గుజరాత్ టైటాన్స్‌ను వదిలి పెట్టి ముంబాయిలో చేరనున్నట్లు సమాచారం అందిందని తెలిపింది. 2022 ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో గుజరాత్‌ను ఛాంపియన్‌గా, 2023లో రన్నరప్‌గా నిలిపిన కెప్టెన్ మార్దిక్ పాండ్యా రానున్న 2024 సీజన్‌లో ముంబాయి ఇండియన్స్‌కు ఆడేందుకు నిర్ణయించుకుని ఆ దిశగా ఏర్పాట్లు చేసుకున్నాడు అయితే హార్దిక్ పాండ్యాను జట్టులోకి తీసుకున్న ముంబాయి, ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ కామెరూన్ గ్రీన్‌ను బెంగుళూరుకు ఇచ్చేయడం గమనార్హం.

# వాణిజ్యం

# పతనం అంచున చైనా కంపెనీ!


**చైనా, నవంబరు 27:** చైనాలోని అతిపెద్ద ప్రైవేటు ఫైనాన్షియల్ సేవల సంస్థ ఝాంగ్‌ఝీ ఎంటర్‌ప్రైజ్ గ్రూప్ పై అక్కడి అధికారులు క్రిమినల్ కేసులు నమోదుచేశారు. ఈ గ్రూపు దాదాపు 139 బిలియన్ డాలర్ల ఆస్తులను నిర్వహిస్తోంది. ఈ సంస్థలో పలు నేరాలు జరిగినట్లు అనుమానిస్తున్నామని అధికారులు వెల్లడించారు. కొద్ది రోజుల క్రితమే ఈ సంస్థ దివాలా తీసినట్లు ప్రకటించింది. ఈ సంస్థ మొత్తం 12 వరకు అసెట్, వెల్త్ మేనేజ్‌మెంట్ కంపెనీలను నిర్వహిస్తోంది.




చైనాలోని రుణాలు, బ్రోకరేజీ, ఇతర రుణ మధ్యవర్తిత్వం సేవలను అందిస్తూ అతిపెద్ద షాడోబ్యాంక్‌గా ఝాంగ్‌ఝీ నిలిచింది. గత వారం ఈ సంస్థ ఆర్థిక పరిస్థితిపై ఇన్వెస్టర్లకు లేఖలు రాసింది. సంస్థకు 64 బిలియన్ డాలర్ల అప్పులు ఉన్నాయని, ఇవి ఆస్తులను మించిపోయాయని పేర్కొంది. ఈ పరిణామాల నేపథ్యంలో చైనా అధికారులు ఈ సంస్థలోని పలువురిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ఇన్వెస్టర్లు దర్యాప్తునకు, ఆధారాల సేకరణకు పూర్తిగా సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఏమి కేసులు పెట్టారో మాత్రం స్పష్టంగా చెప్పలేదు. వాస్తవానికి ఝాంగ్‌ఝీ వ్యవస్థాపకుడు షీ ఝికూన్ 2021లోనే గుండెపోటుతో మరణించాడు. ఆ తర్వాత మేనేజ్‌మెంట్‌లోనీ కీలక వ్యక్తులు సంస్థను వీడారు. దీంతో నిర్వహణ లోపంతో ఈ సంస్థ తీవ్ర ఇబ్బందిపడింది. చైనాలో షాడోబ్యాంకింగ్ విలువ మూడు లక్షల కోట్ల డాలర్లు ఉంటుందని అంచనా. ఇవి తరచూ దేశంలోని స్థిరాస్తి రంగానికి అవసరమైన రుణాలను వేగంగా సమకూరుస్తుంటాయి. కానీ ఝాంగ్‌ఝీ ఆర్థిక పతనం అంచుకు చేరడంతో ఆ రంగం మొత్తంగా నీలినీడలు కమ్ముకొన్నాయి. చైనా గత కొన్నేళ్లుగా స్థిరాస్తి రంగంలో నాటకీయ అభివృద్ధి కోసం పరుగులు పెట్టిందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో చైనాలోని భారీగా పెట్టుబడులు పెట్టగలిగే వ్యక్తులకు పెద్దమొత్తంలో రాబడులను ఆశపెట్టి ఈ సంస్థలు సొమ్ములను సేకరించాయి. ముఖ్యంగా 2008 ఆర్థిక సంక్షోభం తర్వాత ఈ షాడో బ్యాంకింగ్ సంస్థల వృద్ధి పరవళ్లు తొక్కింది. స్థిరాస్తి రంగం రాణించినంత కాలం వీటికి ఇబ్బందిలేకుండా గడిచింది. ఇక చైనా ఆర్థిక వ్యవస్థ మందగించడంతో సమస్యలు మొదలయ్యాయి. ఝాంగ్‌ఝీ పతనం కేవలం ఆరంభం మాత్రమే అని ఒరియంట్‌కేపిటల్ రీసెర్చి బ్యాంకింగ్ నిపుణుడు ఆండ్రూ కొల్లియార్ అభిప్రాయపడ్డారు. చైనాలో స్థిరాస్తి రంగంలో చిక్కుకుపోయిన సంస్థల్లో దేశ బ్యాంకింగ్ రంగానికి చెందిన 30శాతం నిధులుఉన్నట్లు అంచనా.

# ఫోర్బ్స్ జాబితాలోకి 19 యేళ్ల కుర్రోడు

**ముంబై, నవంబరు 27:** ఒకప్పుడు బిలియనీర్లుగా మారటానికి వ్యాపారులకు అనేక సంవత్సరాలు పట్టేది. కుబేరుడిగా గుర్తింపు తెచ్చుకోవడం కంటే దానిని నిలుపుకోవడం కష్టమని వారు ఇప్పటికీ భావిస్తూనే ఉంటారు. ప్రతి సంవత్సరం ఫోర్బ్స్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న బిలియనీర్ల జాబితాను విడుదల చేస్తుంది. అయితే ప్రస్తుత కాలంలో చాలా మంది యువత వేగంగా సంపద సృష్టించి బిలియనీర్లుగా మారి ఈ జాబితాలోకి వస్తున్నారు. అయితే తాజాగా విడుదలైన లిస్టులో అందరి దృష్టి19యేళ్ల క్లెమెంటే డెల్ వెచియోపై పడింది. ప్రపంచంలో అత్యంత పిన్న వయస్సులో దీనిని అందుకున్న వ్యక్తిగా డెల్ వెచియో నిలిచాడు. క్లెమెంటే తండ్రి ఇటాలియన్ బిలియనీర్ డెల్ వెచియో, అతను ప్రపంచంలోనే అతిపెద్ద కంటి అద్దాల సంస్థ అయిన ఎస్సిలోర్‌లుక్సోటికాకు చైర్మన్‌గా ఉన్నారు. ఆయన 87యేళ్ల వయస్సులో గత యేడాది జూన్‌లో మరణించారు. డెల్ వెచియో నికర సంపద 25.5 బిలియన్ డాలర్లుగా ఉంది. ఈయనకు భార్యతో పాటు ఆరుగురు పిల్లలు ఉన్నారు. వీరిలో 2022లోనే ప్రపంచంలో అత్యంత పిన్న వయస్కుడైన బిలియనీర్‌గా మారిన క్లెమెంటే కూడా ఉన్నాడు. ప్రస్తుతం బిలియనీరుగా గుర్తింపు పొందిన క్లెమెంటే తన తండ్రి లక్సెంబర్గ్‌కు చెందిన డెల్ఫిన్ కంపెనీలో 12.5 శాతం వాటాను కలిగి ఉన్నాడు. ఫోర్బ్స్ ప్రకారం క్లెమెంటే డెల్ వెచియో నికర విలువ 4 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇంత మొత్తంలో సంపదను కలిగి ఉన్నప్పటికీ క్లెమెంటే పూర్తిగా చదువుపైనే దృష్టిపెట్టాడు. సైన్స్ అండ్ టెక్నాలజీ అంటే అతడికి ఎక్కువ మక్కువ. ఇటలీలో అనేక ఆస్తులు, విలాసవంతమైన రియాల్టీ ప్రాపర్టీలు ఉన్నప్పటికీ క్లెమెంటేలో ప్రొఫైల్ మెయింటెన్ చేస్తుంటాడని తెలుస్తోంది.



# 10 నెలల్లో 110 మంది సిఇఒల రాజీనామా..

**న్యూఢిల్లీ, నవంబరు 27:** కరోనా మహమ్మారి తర్వాత భారత్ కార్పొరేట్ రంగంలోభారీ మార్పులు కొనసాగుతున్నాయి. చాలా కంపెనీల్లో అగ్రనాయకత్వ పాత్రలో ఉన్న వ్యక్తులు తమ బాధ్యతలను వీడుతున్నారు. కొవిడ్ తర్వాత భారత దేశంలోని కంపెనీలు సిఇఒ, ఎండి స్థాయి ఉద్యోగులు నిష్క్రమిస్తున్న ధోరణి గణనీయంగా పెరిగింది. 2023 మొదటి 10 నెలల సమయంలో ఎన్ఎస్ఇ-లిస్టెడ్ కంపెనీల బోర్డుల్లో పనిచేస్తున్న 110 మంది మేనేజింగ్ డైరెక్టర్లు లేదా చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లు రాజీనామా చేశారు. 2022లో జనవరి-అక్టోబర్ మధ్య కాలంతో పోలిస్తే అత్యధిక టర్నోవర్ నమోదైంది. 2023లో నమోదైన నిష్క్రమణల్లో ఎక్కువ భాగం పదవీ విరమణల కంటే అత్యధికంగా రాజీనామాల వల్ల జరిగినట్లు డేటా వెల్లడిస్తోంది. అగ్రనాయతకత్వంపై కంపెనీల్లో పెరిగిపోతున్న అంచనాలు, పనితీరులో అసహనం, సంక్లిష్టమైన వ్యాపార వాతావరణం, ప్రతిభ కోసం యుద్ధం వంటి వివిధ ఒత్తిళ్ల కారణంగా అగ్రశ్రేణి రాజీనామాలు పెరిగినట్లు నిపుణులు చెబుతున్నారు. మహమ్మారి సమయంలో తక్కువ అట్రిషన్ అనేది కొవిడ్ తర్వాత మార్పులకు దారితీసింది. పెండెంట్-అప్ అట్రిషన్, వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ మరిన్ని అవకాశాలను సృష్టించడం కంపెనీల సిఇఒ టర్నోవర్ ఇండెక్స్ 2022లో ఐదేళ్ల గరిష్ట రేటు 11.2శాతం నివేదించింది.



# సావరిన్ గోల్డ్ బాండ్స్ ధర రూ.6,132

**న్యూఢిల్లీ, నవంబరు 27:** దేశంలో భౌతిక బంగారానికి డిమాండ్ తగ్గించాలని రిజర్వ్ బ్యాంకు, కేంద్ర ప్రభుత్వం నిర్ణయించాయి. అందుకే పెట్టుబడిదారులకు వీలుగా డిజిటల్ గోల్డ్ కొనుగోలుకు సావరిన్ గోల్డ్ బాండ్లను జారీచేసింది. తాజాగా రిజర్వ్ బ్యాంకుఆఫ్ ఇండియా మొదటి సిరీస్ సావరిన్ గోల్డ్ బాండ్ (ఎస్‌జిబి) విక్రయించాలనుకునే వారికోసం ధరను ప్రకటించింది. 2015లో విక్రయించిన గోల్డ్ బాండ్స్ తొలి సిరీస్ రిడెంప్షన్ నవంబరు 30, 2023న షెడ్యూల్ చేయబడింది. అయితే ఈ బాండ్లను 8 యేళ్ల తర్వాత తిరిగి చెల్లింపుకు సిద్ధమయ్యాయి. అందుకే దీని కోసం రిజర్వ్ బ్యాంకు యూనిట్ విక్రయ ధరను రూ.6,132గా నిర్ణయించినట్లు ప్రకటించింది. భారత ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంకు గోల్డ్ బాండ్లను తొలిసారిగా దేశీయ ఇన్వెస్టర్ల కోసం తీసుకొచ్చిన సమయంలో గ్రాము బంగారం ధర రూ.2,684గా నిర్ణయించడం జరిగింది. అప్పటి మార్కెట్ ధరకు అనుగుణంగా దీనిని నిర్ణయించారు.



# మార్కెట్లలో ఐపిఒ సందడి




**ముంబై, నవంబరు 27:** నవంబరు నెల చివరి వారంలో దేశీయ స్టాక్‌మార్కెట్లు కాస్తబిజీబిజీగా ఉండనున్నాయి. దీనికి ప్రధాన కారణం ఐపిఒలు వరుసగా మార్కెట్లలో అరంగేట్రానికి క్యూ కట్టడమే. దీంతో ఇన్వెస్టర్లు కూడా ఫుల్ జోష్ కొనసాగిస్తున్నారు. ముందుగా ఈవిభాగంలో కలరెంట్స్ తయారీ కంపెనీ దీపక్ కెమ్‌టెక్స్ రూ.23 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీని కోసం ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధర రూ.76-80గా కంపెనీ నిర్ణయించింది. ఇది సబ్‌స్క్రిప్షన్ కోసం నవంబరు 29న తెరుచుకుంటోంది. అలాగే ఫోర్జెడ్ కాంపొనెంట్స్ మేకర్ ఎంఎంఐపిసి ఫోర్జింగ్ కూడా ఈ సమయంలో పబ్లిక్ ఇష్యూని ప్రారంభించనుంది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.34.8 కోట్లను సమీకరించాలని భావిస్తోంది. ఇందుకోసం ఐపిఒ ప్రైస్‌బ్యాండ్ ధరను రూ.12-126గా నిర్ణయించింది. భారతీయ దుస్తులు, ఉపకరణాల కోసం ఆన్‌లైన్ డిజిటల్ డైరెక్ట్-టు-కన్స్యూమర్ బిజినెస్ అయిన చెన్నైకి చెందిన నెట్ అవెన్యూ టెక్నాలజీస్ రూ.10.25 కోట్ల ఆఫర్ నవంబరు 30న ప్రారంభించబడుతుంది. ఈ క్రమంలో ఐపిఒ కోసం ఒక్కో షేర్ ప్రైస్ బ్యాండ్ ధరను కంపెనీ రూ.16-18గా నిర్ణయించింది. గ్రాఫిసాడ్స్ ఐపిఒ సైతం బిడ్డింగ్ కోసం నవంబరు 30న తెరుచుకుంటోంది. కంపెనీ మార్కెట్ల నుంచి రూ.53.4 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది. కంపెనీ ఒక్కో షేరును రూ.111 స్థిర రేటు వద్ద విక్రయిస్తోంది. కంపెనీ ఒక మార్కెటింగ్స్, అడ్వర్టైజింగ్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఏజెన్సీ. మారినేట్రాన్స్ ఇండియా ఎస్ఎంఇ సెగ్మెంట్ వస్తున్న లాజిస్టిక్స్ కంపెనీ ఐపిఒ. ఇది మార్కెట్ల నుంచి రూ.10.92 కోట్లను సమీకరిస్తోంది. పిఇటి బాటిల్స్, ప్రీఫారమ్‌ల తయారీదారు స్వస్థిక్ ప్లాస్కాన్ తన రూ.40.76 కోట్ల ఆఫర్‌ను నవంబరు 29న ముగించనుంది. దీని కోసం ఒక్కో షేరు ధర రూ.80-86గా నిర్ణయించింది. ఇక మార్కెట్లోకి వస్తున్న ఐపిఒ ఆరోహెడ్ సెపరేషన్ ఇంజినీరింగ్ కంపెనీది. నవంబరు 16-20 మధ్యకాలంలో ఐపిఒ నుంచి స్పందనను పొందింది. ఇక చివరిగా రాకింగ్ డీల్స్ సర్క్యులర్ ఎకానమీ ఐపిఒ నవంబరు 30న ఎన్ఎస్ఇ ఎమర్జ్‌లో ప్రారంభమవుతుంది. ఇది మార్కెట్ల నుంచి రూ.21 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది.

# రష్యా వాంటెడ్ లిస్ట్‌లో మెటా 'ఆండీ స్టోన్'

**మాస్కో, నవంబరు 27:** అమెరికా టెక్ దిగ్గజం ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా అధికార ప్రతినిధి ఆండీ స్టోన్‌ను రష్యా తమ వాంటెడ్ లిస్ట్‌లో చేర్చింది. ఈ మేరకు తమ ఆన్‌లైన్ డేటాబేస్‌లో ఆండీ పేరును ఆ దేశ హోంశాఖ చేర్చింది. అక్టోబర్‌లో మెటాను రష్యా అధికారిక వర్గాలు ఓ తీవ్రవాద సంస్థగా పేర్కొన్నాయి. ఫలితంగా ఈ సామాజిక మాధ్యమాన్ని ఉపయోగించే తమ దేశ పౌరులపై చర్యలు తీసుకునేందుకు అవకాశం ఏర్పడింది. ఆండీ స్టోన్‌పై ఉన్న అభియోగాలేంటనే విషయాన్ని మాత్రం రష్యా హోంశాఖ తమ డేటాబేస్‌లో పేర్కొనలేదు. కేవలం నేరపూరిత కేసుల్లో అతణ్ని పట్టుకోవాలనుకుంటున్నట్లు మాత్రమే వెల్లడించింది. మెటా నుంచి మాత్రం ఇంకా దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. అయితే స్టోన్ పేరును రష్యా తమ వాంటెడ్ లిస్ట్‌లో 2022లోనే చేర్చిందని ఆ దేశ స్వతంత్ర మీడియా సంస్థ మీడియాజోనా పేర్కొంది. కాగా ఇప్పటి వరకు ఈ విషయాన్ని అధికారికంగా బయటపెట్టలేదని తెలిపింది. 2022 ఫిబ్రవరి 24న ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో రష్యన్లపై హింసను ప్రేరేపించే చర్యలకు మెటా పాల్పడుతోందని రష్యా ఆరోపించింది. ఈ యేడాది మార్చి నుంచి ఆ దేశ ఫెడరల్ ఇన్వెస్టిగేటివ్ కమిటీ మెటాపై దర్యాప్తు ప్రారంభించింది. ఉక్రెయిన్‌లోకి రష్యా బలగాలు ప్రవేశించిన తరుణంలో మెటా పాలసీలో స్టోన్ కొన్ని మార్పులు చేశారు. తమ నిబంధనలు ఉల్లంఘించేలా ఉన్నప్పటికీ, కొంత కఠినమైన కంటెంట్‌ను అనుమతించాలని నిర్ణయించారు. అయితే రష్యా సామాన్య పౌరులపై హింసను ప్రేరేపించే కంటెంట్‌ను మాత్రం నిషేధిస్తామని స్పష్టం చేశారు. మరోవైపు స్టోన్‌పై ఓ రష్యా కోర్టు అరెస్ట్ వారెంట్ కూడా జారీచేసినట్లు కూడా తెలిపింది. తీవ్రవాదాన్ని ప్రోత్సహించిన కారణాలు చెబుతూ కోర్టు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. అయితే ఈ సమాచారం ఎక్కడి నుంచి వచ్చిందనే విషయాన్ని మాత్రం మీడియాజోనా స్పష్టంగా చెప్పలేదు. ఉక్రెయిన్‌లో రష్యా సైనిక చర్యకు ముందు వరకు రష్యా యువతలో ఫేస్‌బుక్,ఇన్‌స్టాగ్రామ్,ఎక్స్‌కు మంచి ఆదరణఉండేది. కానీ స్వతంత్ర మీడియా, విమర్శనాత్మక ప్రసంగాలపై ఆంక్షల్లో భాగంగా వీటిని నిషేధించారు. కేవలం విపిఎన్ ద్వారా మాత్రమే వీటిని యాక్సెస్ చేసుకునే అవకాశము ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.